నామలింగానుశాసన మను

అమరకోశము

(శ్రీ అమరసింహకవి ప్రణీతము.)

త్రికాండము

తెలుగు టీకా, హిందీ - ఇంగ్లీషు పర్యాయపదసహితము.

రాయలు అండ్ కో;

ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు,

కడప : మద్రాసు.

కాపీరైటు] 1951 [వెల: రూ.

AMARAKOSAM - TRIKANDAM

by

SRI AMARASIMHAKAVI

with

Telugu - English - Hindi meanings

ప్రకాశకుల విజ్ఞప్తి

భగవత్కృపవలనఁ జిరకాలవాంఛిత మీనాఁటి కీడేరినది. ఇదిగో అదిగో అనుచు వచ్చిన ఈ ప్రచురణ నేఁటికి ఆంధ్రపాఠకలోకమునకు అర్పింపఁగలుగుచున్నాము.

దీని ప్రచురణ విషయమున చాల జాగైనమాట ఒప్పుకొనక తీఱదు. కాని, అందుకుఁగల కారణములను విషయజ్ఞులైన పాఠకమహాశయులు గ్రహింపకపోరు. అయినను మావంతు మేము చెప్పుట మా ధర్మము.

దీని ముద్రణ మారంభించి రెండేండ్లు దాటినది. ముద్రాశాలవారిని ఎంత తొందఱపెట్టినను, మేమెంత తొందఱపడినను ఆలస్యమయియే తీఱినది. పెద్దగ్రంథ మగుట ఒకటి; మూఁడు భాషాలిపులతో కూడియుండుట రెండు; కాగితములు, కాటుక మొదలైన ముద్రణాసామగ్రికి తలవని తలంపుగా వచ్చిన కటికి కాటకము మూఁడు; ఆఱు మూఁడైనను మూఁడు ఆఱైనను పుస్తకమును మఱెవరును తీర్చని అందచంద ములతోఁ దీర్చవలయునను పట్టుదల నాలుగు—ఇంకను ఇట్టివే మఱెన్నో కారణ ములు చేరి అనుకొనని విధముగా ఇంత జాగు అయినది.

దేశకాలపరిస్థితు లెఱిఁగిన ఆంధ్రమహాజనులు ఈ ఆలస్యమునకు మమ్ము మన్నించి, దీనిని దప్పక ఆదరింతురని ఆశించుచున్నాము. వారి ఆదరప్రోత్సాహ ములతో ఇట్టి ప్రచురణలు ఇంకను ఎన్నిటినో వెలువరింపవలెనను గాఢసంకల్పము మమ్ము నలముకొనియున్నది. ఆ సంకల్పమును సిద్ధింపఁజేయు బాధ్యత సర్వథా ఆంధ్రమహాజనులదే అని విన్నవించుచున్నాము.

ఈ ప్రచురణకు మా ఆదర్శమున కనుగుణముగా సంస్కృత మూలమును శుద్ధముగాఁ బరిష్కరించి, నలుగురికి నచ్చునట్లు తెలుఁగు టీకా వివరణములు సమకూర్చి పీఠిక వ్రాసి యిచ్చిన బ్రహ్మశ్రీ జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మ గారియొక్కయు, బహుళవ్యాసంగములు పెట్టుకొనియు, కార్యభారమును సరకుసేయక ఇందలి సంస్కృతాంగ్లపదములకు అనుగుణమైన హిందీపర్యాయపదములను సమకూర్చి పెట్టిన విద్వాన్ శ్రీ ఎ. సి. కామాక్షిరావు, B. A., B. O. L. గారి యొక్కయు, గ్రంథమునందు తప్పులు పడకుండ ఆద్యంతము చక్కగ చూచిన శ్రీ టి. వి. రంగాచార్లుగారియొక్కయు అవ్యాజానురాగమును ఎంత కొనియాడినను తీఱదు. వారి కివే మా కృతజ్ఞతావందనము లర్పించుచున్నాము.

నాలుగుభాషలలో ఇంత నాణెముగాఁ దీరిన అమరము ఇదివఱకు లేని లోటును ఎంతో కష్టించి, ధనము వెచ్చపెట్టి యీ విధముగాఁ దీర్చి మావంతు విధి మేము నెఱవేర్చినారము. మిగిలిన భారము పాఠకులకే వదలినారము.

కడప,
1-2-1951.

ప్రకాశకులు.

సంకేతముల వివరణము

పర్యాయపదముల యర్థములను, లింగములను దెలుపువానికి రెండువైపుల	( )
అజంతశబ్దములకు ...	అ-ఆ మొదలైనవి
హలంతశబ్దములకు ...	చ్-జ్-త్-ష్-స్ మొదలైనవి
అవ్యయములకు ...	॥అ॥
పుంలింగములకు ...	॥పు॥
స్త్రీలింగములకు ...	॥స్త్రీ॥
నపుంసకలింగములకు ...	॥న॥
పుంస్త్రీలింగములకు ...	॥ప్స॥
పున్నపుంసకలింగములకు ...	॥ప్న॥
స్త్రీనపుంసకలింగములకు ...	॥స్న॥
త్రిలింగమునకు ...	॥త్రి॥
పాఠాంతరములకు ...	॥పా॥
పక్షాంతరములకు ...	॥ప॥
ఏకవచనములకు ...	॥ఏ॥
ద్వివచనములకు ...	॥ద్వి॥
బహువచనములకు ...	॥బ॥
ఉదాహరణములకు ...	॥ఉదా॥

శ్రీరస్తు.

ఉపోద్ఘాతము

సకల జీవకోటిలో మానవజన్మ యుత్తమము. సకల శ్రుతి స్మృతి పురా
కావ్యనాటకాదులయందలి సారంబును గ్రహించి సమాజశిక్ష కనువగురీతి నితర
నడిపించుచుఁ దాను నడచుచు నిహపరలోకసుఖంబుల ననుభవింప నర్హమై
దీ మానవజన్మమని యెల్లరకు సువిదితము. సర్వము శబ్దశక్త్యధీనము. శబ్ద
వివిధ పదార్థ బృంహితము. పదస్వరూపమును 'సుప్తిఙంతంపదమ్' అని వ్యాకర్త
వచించిరి. "ఏకః శబ్దః సుష్ఠు ప్రయుంజానో స్వర్గే లోకే కామధుగ్భవతి" అ
సూత్రమున సుశబ్దము సుప్రయోగమయినయెడ స్వర్గసుఖంబుల ననుభవిం
జేయునను భావ మిందు వ్యక్తము. సకలశాస్త్రములను, నిగమములను నవగతః
చేసికొనవలయునన్నఁ దదర్థబోధ మత్యావశ్యకము. పదములయం దొక శ
యిమిడియుండును. అది మనస్సున కొకవిధమగు ప్రచోదనము గల్గించు
మానవుఁడు దానివలన సకలవిధములగు కార్యముల నిర్వహించుటకు సమర్థు
డగును. వివిధములగు శ్రుతిస్మృతుల యర్థమును గ్రహింపవలయునన్న వ్యాక
ణాదులు తోడ్పడఁగలవు. పెద్ద లిక్కారణముననే వ్యవహారమువలనను, ఆ
వాక్యమువలనను, కోశాదులవలనను, వ్యాకరణంబువలనను, ఉపమానమువలన
వాక్యముల సందర్భమువలనను పదములయొక్క భావమును సులభముగఁ దె
కొనుట కనువగునని వచించిరి. ఈ తోడ్పడువానిలో నొకదానికంటె నొక
యెంతయు వంతుగొని యుపకరించునందురు. ముఖ్యముగా నిఘంటు పర్యా
పదమగు కోశము మిక్కుటముగా నుపకరింపఁగలదని విజ్ఞుల మతము. తర్కించి
చూడఁగా నిదే సత్యమని తోఁచుచున్నది. ఒకే యర్థమును దెలుపు పదము
విరివిగ నుండినను, వాని నేకత్ర సమావేశపఱచి భాషాసేవకులకు సులభము
దోడ్పడి భాషాభివృద్ధిని గలిగించునవి నిఘంటువు లను మాట యథార్థ
ఈ నిఘంటువులందలి పదములన్నియు వ్యుత్పత్తి సహితములై సార్థకముల
యుండును. వీని నభ్యసించుటవలన యథార్థ జ్ఞానము తప్పక యేర్పడఁగలదు.

ఈ యథార్థజ్ఞానము తాను తరించుటకును నితరులఁ దరింపఁజేయుటకును ము
కారణముగా నుండును. శుద్ధమగు పదప్రయోజనమును దెలిసి ప్రయోగించుటకు

ననుకూలత యేర్పడును. ఈ లోకమున భాషాసేవచే లోకసేవ చేయుట, తద్వారా కృతార్థత గలుగుట, సత్పదప్రయోగముచే సుకృత సంపాదన మగుటవలనఁ బుణ్యలోకానుభవమును గలుగుననుట నిర్వివాదాంశము. 'అర్థము తెలియని చదువు వ్యర్థము' అన్నట్లు చదువుట కెంతవచ్చినను, నిరాఘాటముగ సకల గ్రంథములను జదువఁ గల్గినను పదార్థజ్ఞానవిరహితమగు చదువు చూడ నడవియందుఁ గాసిన వెన్నెలవంటిది. భస్మహవ్యమువంటిది. కాఁబట్టియే పదార్థ విజ్ఞానము మనుష్య జన్మమెత్తినవానికి ముఖ్యమనవలయును. మనుష్యులే కాదు, పశువులుకూడ ధ్వనినిబట్టి సకల కార్యకలాపముల నిర్వహించుటకు సమర్థములయి యుండుట మనము లోకమునఁ గాంచుచునే యున్నాము. కనుక శబ్దబ్రహ్మోపాసన మత్యంత మావశ్యకమయిన విషయము. చదువుటకును, వ్రాయుటకును రానివారు కూడఁ బదము విన్నంతమాత్రముననే యర్థావబోధము నొంది ప్రపంచ ప్రవృత్తి యందుత్సాహవంతులై కార్యశూరులగుటకుఁ గారణమేమి? శాబ్దబోధయే. వారి కీజ్ఞాన మెట్లు కల్గినది? కోశములను బఠించియా యనవలదు. ఆప్తవాక్యము ముఖ్యమని యెఱుంగవలయు. తగినవారు నమ్మకముగలవా రీ పదమున కిది యర్థ మని వస్తుజ్ఞానము నెఱుకపఱచి యలవాటుపడునట్లు చేయుటవలన నెవరేమి పల్కినను నందలి యర్థమును గనుగొని మనస్సు ప్రేరేపింపఁగాఁ గార్యవ్యగ్రు లగుచుండుట యని తెలియవచ్చును. ముఖ్యముగా నొక్క విషయ మాలోచిం తము. పసిబాలురు క్రమక్రమముగా భాష నధిగమించి మనము చెప్పిన నడుచు చుండుటకు, మనము పల్కిన పల్కుల యర్థమును గమనించుచుండుటకు హేతు వేమందురు? ఆప్తవాక్యముయొక్క మహిమయే. ఈ విధముగ వృద్ధిపొందిన భాష మఱింత వివేకమును గల్గించి శ్రుతి స్మృతి పురాణాదులందుఁ గల యర్థావ బోధము నొనరింప నెపుడు సమర్థమగునా యనిన నేకార్థబోధకములగు పెక్కు పదములను దెలిసికొనఁ గల్గుటచేతనే యని యెఱుంగనగును. ఇట్టి యేకార్థబోధ కములగునవియే కోశములు, నిఘంటువులు అందురు. ఈ నిఘంటు జ్ఞానము బాల్య మననే యలవడిన భాషాభివృద్ధికిఁ గడుంగడు తోడ్పడునని ముమ్మాటికిఁ జెప్ప వచ్చును.

ఇట్టి నిఘంటువు లన్నిభాషలకును లేవు. కొన్నిభాషలకు మాత్రమే కలవు. కొన్ని నిఘంటువులు నామములు మాత్రమే వివరించును. అవియును క్రమముగఁ గాక యేదో యొక ఫక్కి ననుసరించును. కొన్ని లింగములఁ దెల్పును, అవియును నస్తవ్యస్తముగనే యుండును. సంస్కృతభాషయందు

పెక్కు నిఘంటువులు కలవు. ఒక్కొక్కటి యొక్కొక్క పంథయందున్నది. ఒక్కొక్క తెగకుఁ జేరిన పదముల నొక్కొక్క భాగమున నిమిడించి వానికిఁ దదనుగుణమగు లింగజ్ఞానమును దెల్పు నిఘంటువులలో మిన్న యనందగినది యమరసింహకృతమగు నామలింగానుశాసనమే యని చెప్పవలయును. మేదినీకోశము, విశ్వకోశము, ధనంజయ నిఘంటువు, హారావళి, నానార్థ రత్నమాల మున్నగునవి యెన్ని యుండినను సకలశాస్త్రవేత్తయగు అమరసింహుని నామలింగానుశాసనముతో సరిరావని చెప్పవలయును. మహాపండిత చక్రవర్తియగు అమరసింహుఁడు నామలింగానుశాసనము రచించుటచే నీ గ్రంథరత్నముయొక్క విలువను దేశమున వెలయింపఁదలఁచి పెక్కు వ్యాఖ్యానములు, వివరణములు పండిత ప్రకాండులు గావించిరి. ఇందువలన నీ నామలింగానుశాసన ప్రయోజనము సుస్పష్టమగును. గురుబాలప్రబోధిక (లింగాభట్టీయము), రామాశ్రమీయము, అమరసారము మున్నగునవి యెల్లరకుఁ దెలిసిన విషయమే. అమరసింహుఁడు గ్రంథములనెల్లఁ బఠించి, శోధించి, నిఘంటువులఁ దర్కించి యీ నామలింగానుశాసనమును రచించినాఁడు. దాననే "సమాహృత్యాన్యతంత్రాణి" అని ఘంటాపథముగఁ జెప్పియున్నాఁడు.

ఈ యమరసింహ మహాకవి కాలనిర్ణయాదికము పలువురు పలువిధములుగఁ జేసియున్నారు. చారిత్రకకారుల సిద్ధాంతము మాత్రము క్రీస్తుశకము ఏడవశతాబ్ది యారంభమున నుండవచ్చునని మాత్రము తేలుచున్నది.

"ధన్వంతరిక్షపణకామరసింహ శంఖ
భేతాళ భట్ట ఘటకర్పర కాళిదాసాః
ఖ్యాతోవరాహమిహిరో నృపతే స్సభాయాం
రత్నానివై వరరుచిర్నవ విక్రమస్య"

అను శ్లోకానుసారముగ విక్రమాదిత్యుని సభయందుండు నవరత్నములలోఁ జేర్కొనఁబడిన యమరుఁడు నామలింగానుశాసన కర్త యని తెలియుచున్నది. కొందఱి మతమున క్రీస్తుశకమునకుఁ బూర్వము విక్రమాదిత్యుఁ డుండుటచేఁ దత్సభారత్నముగ అమరసింహుఁడుకూడ నుండుటవలనఁ దత్కాలికుఁడని యెన్నుదురు. ఇదమిత్థమని యింతదనుకఁ గాలనిర్ణయము చేయఁబడలేదు. ఏ కాలమువాఁడైనను సరే యఖండ యశోవిరాజితుఁడగు నీ యమరసింహుఁడు సర్వదా సర్వథా స్మరింపఁదగినవాఁడు, పూజింపఁదగినవాఁడనుట నిర్వివాదాంశము.

అమరసింహుఁడు శబరస్వామి పుత్త్రుఁడు. శూద్రస్త్రీయందు జనించినవాఁడు అని చెప్పుదురు. ఇం దెంత సత్యము గలదో? ఇట్టి ఆకాశపంచాంగముల వంటి కథలను విశ్వాసముంచి మహాకులసంభవుని నిష్టానుసారముగఁ జరిత్రలఁ గల్పించి దూషించుట మంచిదిగాదు. తన గ్రంథమున నించుకైనను దన కులగోత్రములను దెల్పుకొనకపోవుటచే నిట్టి కల్పనల నల్లుట విజ్ఞుల లక్షణముగాదు. ఇతఁడు గొప్ప పండిత వంశమునఁ బుట్టినవాఁడు. చక్కని విద్యాపరిశ్రమ చేసినవాఁడు. సంస్కృత వాఙ్మయాభ్యాసకులకు ఈ మహామహుని నిఘంటు భిక్షయే యాధారమనవలయు.

మతవిషయమునఁ జర్చించినచోఁ దన నిఘంటువగు నీ నామలింగానుశాసనమునందు మొదటనే

“యస్య జ్ఞానదయాసింధో రగాధ స్యానఘా గుణాః
సేవ్యతా మక్షయో ధీరా స్సశ్రియే చామృతాయచ”

అని మంగళమును గావించుటలోఁ బాఠకులకై యెంతటి గొప్పవిషయమును బ్రతిపాదించినాఁడో చూడుఁడు. ఏ మతమునుగాని యే దైవమునుగాని పేర్కొనలేదు. గుణములను బేర్కొన్నాఁడు. ‘యస్య’ యను యచ్ఛబ్దముయొక్క షష్ఠ్యేకవచన మెంత నిగూఢముగా నుంచినాఁడో యోజించిన నెన్నియో భావములు గలవు. పాఠకుల కెట్టి వరములను గోరియున్నాఁడో యెంచిన కొలఁది నఖండముగ ననంతముగఁ గన్పడును. రెండవశ్లోకమునఁ దన గ్రంథమునకుఁ గల నామధేయమును, దత్ప్రయోజనమును సూచించియున్నాఁడే గాని మతమును నిష్టదైవమును బేర్కొనలేదు.

తాను రచింపఁబూనిన నామలింగానుశాసనమున లింగజ్ఞానోపాయము నే మూఁడవశ్లోకమున నుదాహరించినాఁడు గాని తన మతమునుగాని, తన యిష్టదైవమునుగాని తెలుపలేదు. ఇఁక నాలుగవ శ్లోకమునందును, నైదవ శ్లోకమునందును విశేషించి తన నిఘంటువునందలి ద్వంద్వసమాసములందు లింగజ్ఞానముకొఱకును, లింగముల విధించునపుడు లఘుత్వముకొఱకుఁ గొన్ని సంకేతములను వివరించియున్నాఁడు. ఇంతియేగాని తన కులదైవమునుగాని యభిమతమగు మతమునుగాని వివరింపలేదు. మొదటి శ్లోకమునం దుదాహరించిన గురుపాదపద్మస్మరణము సకలాభీష్టదమనుట మాత్రమే యెల్లరకు స్పష్టమగును.

ఇఁక నాలవ శ్లోకము మొదలు స్వర్గవర్గము ప్రారంభము. అందయిన
వ యిష్టదైవమును మొదటఁ జెప్పఁబూనినాఁడా యన్నచో నట్లుగాక స్వర్గమున
వతలను, రాక్షసులనుగూర్చి చెప్పినాఁడు. తర్వాతఁ ద్రిమూర్తులను జెప్ప
ాలు శ్లోకములతో బుద్ధదేవుని, ననఁగా సౌగతమూర్తిని, బర్యాయపదముఁ
లిపియున్నాఁడు. ఆ పిమ్మట నే త్రిమూర్తులను దెల్పెను. కాఁబట్టి యీ సంవి
ముచే నమరసింహ పండితుఁడు బుద్ధమతావలంబి యనియు, జనవిష్ణు సమా
్రయములుగల పదసన్నివేశముచే నూహింపవలసియున్నది. బౌద్ధ, జైన మతః
ా కాలమున వ్యాపించియుండినట్లును, నమరసింహుఁ డా మతమునఁ బరిపూ
ష్ణగలవాఁడయినట్లును విజ్ఞులు తెల్పుదురు. ప్రథమశ్లోకమునఁ గల 'జ్ఞానదరి
ంధోః', 'అక్షయః' మొదలగు పదసామరస్యముచేత హింసారహితుఁడి
ర్వజ్ఞుఁడు, దయాళువు నగు బుద్ధదేవుఁ డీ యమరసింహుని కుపాస్యదైవమ
హించవచ్చును.

మొత్తముమీఁద నే మతమువాఁడైననేమి, యే దైవము నుపాసించువాఁడై
నేమి తాను భాషాసేవ చేయుటయే కాక లోకమునకు సుజ్ఞానభిక్ష పెట్టిన మహా
ారుఁ డమరసింహుఁడే యని కేల్మోడ్పవలయును. కొందఱు బౌద్ధుఁ డందుఁ
ొందఱు జైనుఁ డందురు. కొందఱు వైష్ణవుఁ డందురు. పలువురు పలువిధః
ంగా నీ మహామహుని బేర్కొందురు. ఆ చర్చ యిఁక ననవసరము.

కాలమును గూర్చియుఁ గ్రీస్తునకంటె ముందు నేఁబదియాఱువత్సరమ
ాఁటివాఁడని నిర్వచింతురు. కారణము విక్రమార్క మహీపాలుని యాస్థ
ున నున్నట్లు తెల్పుదురు. చారిత్రకవిషయములు చక్కని యాధారములు దొ
ర నే యిదమిత్థమని తేల్పవచ్చును గాని యూహాప్రపంచముతో నిర్ణయించ
రిహాసజనకమే యనవలయును.

తాను వ్రాసిన గ్రంథమునకు "సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలింగా
శాసనమ్" అని పేరుపెట్టినను, లోకములో మాత్రము "అమరము", "అ
ోశము" అను నామములచేత నే ప్రసిద్ధి నందినది. గ్రంథకర్త నామము తెలిం
వా రీ లోకమున నుండరని విదితమగును. కొందఱు మహాకవులు తమరు
గ్రంథములకుఁ బేళ్లు ప్రత్యేకముగ సార్థకముగ నుంచియున్నను, వారి మహి
చేతను, గ్రంథమునందలి యసమాన ప్రతిభచేతను, వారి నామములచేత నే
గ్రంథములు ప్రథితమగుచున్నవి. కిరాతార్జునీయమునకు భారవి యనిఁ

శిశుపాలవధమునకు మాఘమనియు, భట్టికృతరామాయణమునకు భట్టికావ్యమనియు, అనర్ఘరాఘవమునకు మురారి యనియు నిట్లే పెక్కు గ్రంథములకుఁ బ్రతిభనుబట్టి కవినామములు ప్రసిద్ధములై యుండుట యెల్లరెఱింగిన విషయమే. ఇవ్విధముగనే నామలింగానుశాసనముకూడ అమర మను నామమునఁ బ్రఖ్యాతి కెక్కినది.

"ఇత్యమరసింహకృతౌ నామలింగానుశాసనే" యని కాండాంతములందుఁ జెప్పుటవలన నమరసింహ పండితుని రచన యని తెలిసికొనవచ్చునే గాని సాధారణముగా అమరసింహుఁడు, అమరుఁడు, అమరము అను నామములే ప్రాచుర్యముగఁ గనఁబడును.

మొత్తముమీఁద అమరము పేరు తెలియనివారు లేరనియే చెప్పవచ్చును. ఈ గ్రంథము పర్యాయపదములను బెక్కింటిని లింగజ్ఞానముతోఁ గూడ నేర్పును గావున బాలురచే నభ్యసింపఁజేయనివా రింత దనుక లేరనవలయు. ప్రతి పల్లెటూరియందును నుదయకాలమున నీయమరము బాలురకు బడులలోఁ జెప్పుచునుండుట యలవాటు. ఇటీవలఁ గ్రొత్త విద్యావిధానము వచ్చిన తర్వాత నలవాటు తప్పియుండవచ్చును. అయినను విద్యాభిలాషగలవారెల్లరు నీ గ్రంథమును బఠించియే తీఱవలయును. బాలురచేఁ బఠింపించియే తీఱవలయును.

"అమరము రానివారికి నే నమరను" అని సరస్వతి చెప్పినట్లు పెద్దలు వాడుచుండుట యందఱెఱింగినమాటయే. దీనినిబట్టి భాషలోఁ బాండిత్యము సంపాదింపవలయునన్న నమరమే కంఠపాఠము చేయవలయును. అమరము చదివినవానికే తెలుఁగుబాసయందుఁగూడ భారత, భాగవత, రామాయణాది మహాగ్రంథములు, ప్రబంధములు నర్థమగును. సులభముగఁ జదువుటకును నోటికిఁ బరిపాటి కలుగును. ఉదయము ప్రతిదినము నమరము పఠించుచుండిన భాషావేత్తలగుదురని నా యుద్దేశము.

ఈ నామలింగానుశాసనము మూఁడు కాండములు గలది. మొదటికాండ స్వర్గాది. రెండవది భూవర్గాది. మూఁడవది సామాన్యకాండము. గ్రంథకర్త పాఠకుల శ్రేయమును గోరి మొట్టమొదట దేవతాసంబంధమయిన విషయములు గల స్వర్గాదికాండ రచియించినాఁడు. తర్వాతఁ బ్రాపంచికముగ భూవర్గాది కాండమున భూమి, పుర, పర్వత, కానన, సింహాది జంతు, మనుష్య బ్రాహ్మణాది వర్గములకుఁ దగిన కాండము రచించినాఁడు. ఇందలి విషయమును గాంచిన నీ మహామహుని కెంతటి ప్రాపంచికమగు ననుభవము గలదో యెఱుంగవచ్చును.

తృతీయకాండమున విశేష్యనిఘ్న, సంకీర్ణ, నానార్థ, నానార్థావ్యయాదులు కవికిఁ గల వ్యాకరణాది పాండిత్యకృషిని ప్రబలదృష్టాంతముగాఁ దెల్పుచున్నవి. ఇట్టి మహిమోపేతమగు నీ గ్రంథము సర్వకాలములందుఁ బఠింపఁదగినది; కంఠపాఠము చేయఁదగినది.

అర్థములేని చదువు వ్యర్థమని యింతకుముందే మనవిచేసియున్నాఁడను. ప్రతి పదమునకు వ్యుత్పత్తి సహితముగ నర్థమును దెలిసికొనుట యత్యుత్తమమగు మార్గము. అంత పరిశ్రమలేకయున్నను నీ పదమున కిన్ని పర్యాయపదములున్నవి గదా యని తెలిసికొని వాని యర్థము నాకళించుకొనుటయును ముఖ్యమయిన త్రోవ. అట్లుగాక యూరక గ్రంథమును బఠించి యిది యీ యర్థమునకు సరిపోవుననుకొనుట రసాభాసము. ఒకానొక కవి యమరమును జదివి నాకుఁ గూలంకషమగు పాండిత్యము గలదని యొక విద్యార్థికి "ఇత్యపులు గూయంగ కోనంగుఁడేయంగ అప్యేకదంతుండు ఆడఁదొడఁగె" అని యొకటి యల్లి యర్థమును వివరించుచుండెనఁట. ఎట్లనఁగా: ఇత్యపులు - కోయిలలు : కోకిలః పిక ఇత్యపి అని అమరము. ఇత్యపి యేకవచనము. ఇత్యపులు - కోయిలలు అని యర్థము. కూయుచుండఁగా, కోనంగుఁడు - మన్మథుఁడు : కందర్పో దర్ప కోఽనంగః అని అమరము. కావున కోనంగుఁ డనఁగా మన్మథుఁడు. (బాణములు) ఏయంగః - వేయుచుండఁగా, అప్యేకదంతుఁడు - విఘ్నేశ్వరుఁడు, అప్యేక దంత హేరంబ లంబోదర గజాననాః అని అమరము. అప్యేకదంతుఁ డనఁగా గణపతి. ఆడఁదొడఁగె, నాట్యమాడుట కారంభించెను అని యర్థము వివరించుచుండెనఁట. దానిని మార్గమున వెళ్లుచుండు నొక పండితుఁడు విని నవ్వుకొని "పాపము! ఈ యయ్యవారు అర్థము తెలియని నామలింగానుశాసనము పాఠము చేసెనే" యని చింతించి వెంటనే యటకుఁ జేరి విషయము వివరించెనఁట. కావున సార్థకమగు చదువు వన్నె నిచ్చును.

ఈ యమరమును రాయలు అండ్ కో వారు మొదట బజారుసందుండు అమరము గతులను జూచి చక్కఁగఁ బరిశోధింపఁజేసి ప్రథమకాండము మూలము మాత్రము ముద్రించిరి. తర్వాత దానికే టీక వ్రాయించి ప్రకటింపఁజేసిరి. తర్వాత నామలింగానుశాసనమంతయు ముద్రించుట బాగని తలంచి మూఁడు కాండములను సంశోధింపఁజేసి లోకమున కర్పించిరి. ప్రకృతము మూఁడు కాండములను బ్రాచీన గ్రంథములతో సవరింపఁజేసి యర్థము (టీక) తోఁ బ్రకటించిరి. విశేషించి యిందుఁ దగిన యింగ్లీషు పదములు, వర్తమాన పరిస్థితి

కనుకూలముగ హిందీ పదములు చేర్చి ప్రకటించిరి. సర్వాంగసంశోభితవ ఈ గ్రంథము బాలురకు, బాలికలకు, గ్రంథకర్తలకుఁ, గవులకుఁ, బండితుల భాషాసేవ చేయఁగోరు వారెల్లరకును నవశ్యముగ గ్రహింపఁదగినది; పఠింపదగినది; కంఠపాఠము చేయఁదగినది; చేయింపఁదగినది యని యెవ్వరైన ముమ్మాటికిఁ జెప్పఁగలరు.

భాషాసేవకులారా! భాషాపోషకులారా! ఈ కడప రాయలు అండ్ కో వారి భాషాసేవకుఁ జేదోడు వాదోడై కృతార్థత కల్పింతురని మనవి. ఇ ఈ రాయలు అండ్ కో వారు త్రికాండశేషమునుగూడ లోకమున కర్పించుట కాక ప్రాచీన గ్రంథములను బ్రజలకు ముఖ్యముగ నుపకరించువానిని సంస్కరింపించి, ప్రకటించి, లోకసేవ, భాషాసేవ చేయుదురని కోరుచున్నాను.

వీరికి సర్వశక్తియుక్తుఁడగు భగవంతుఁ డాయురారోగ్య భాగ్యము ప్రసాదించుఁ గాక!

శ్రీ లలితా విలాసము,
కడప,
వికృతి వైకుంఠైకాదశి,
బుధవారము.

ఇట్లు పండిత వశంవదుఁడు,
కావ్యపురాణతీర్థ, విద్వాన్,
జనమంచి వేంకట సుబ్రహ్మణ్య శర
ప్రధానాంధ్రపండితుఁడు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

అమరకోశము, సటీకము

ప్రథమకాండము.

శ్లో. జ్ఞానానంద మయం దేవం నిర్మల స్ఫటికాకృతిమ్,
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవ ముపాస్మహే.

అవ. అమరసింహుఁ డను కవిసార్వభౌముఁడు రచింపఁ బూనిన నామలింగానుశాసన మను నిఘంటువు నిర్విఘ్న పరిసమాప్తి నొందుటకై మంగళమును శిష్యశిక్షార్థము రచించెను:—

శ్లో. యస్య జ్ఞానదయాసిన్ధో రగాధ స్యానఘా గుణాః,
సేవ్యతా మక్షయో ధీరాః సశ్రియే చామృతాయ చ. ౧

టీ. హే అనఘాః=ఓ పాపరహితులారా! అక్షయః=విష్ణువునందు నివాసము-లేక జ్ఞానము గల (బ్రహ్మనిష్ఠుఁడైన)-లేక హింస పెట్టుటలేని, ధీరాః=జ్ఞానమునొసఁగునట్టి, సః=ప్రసిద్ధుఁడైనగురువు, (భవద్భిః=మీచేత,) శ్రియేచ=భాగ్యముకొఱకును, అమృతాయచ=మోక్షముకొఱకును, సేవ్యతామ్ = సేవింపఁబడుఁగాక, జ్ఞానదయాసిన్ధోః=జ్ఞానమునకును, కారణము లేకయే పరులయాపదలను బోఁగొట్టనెంచుట యను దయకును, సిన్ధోః = సముద్రమువంటివాఁడయినట్టి, అగాధస్య = క్రిందఁబడుటలేని (జితేంద్రియుఁడైన), అస్య=ఈ గురువునకును, ఈ = లక్ష్మియు, గుణాః = సత్యము, శౌచము, జ్ఞానము, శాంతి, దాంతి మొదలగు గుణములును (సన్తి = ఉన్నవి).

అర్థాంతరము.

జ్ఞానదయాసిన్ధోః = జ్ఞానమునకును దయకును సముద్రమువంటి వాఁడును, అగాధస్య = ఇంద్రియములకు లోఁబడని, యస్య = ఏ

గురువుయొక్క, గుణాః = దయాశౌచాది గుణములు, అనఘాః = పాపములను బోఁగొట్టునవో, సః = అట్టి, అక్షయః = విష్ణుభక్తుఁడైన (హింసారహితుఁడైన,) ధీరాః = జ్ఞానము నొసంగునట్టి గురువు, శ్రియేచ = సంపదకొఱకును, అమృతాయచ = మోక్షముకొఱకును, సేవ్యతామ్ = కొలువఁబడును గాక.

తా. ఓ పుణ్యాత్ములారా! మీరు ఐహికాముష్మిక సుఖంబులను బొందఁగోరిన, జ్ఞానమునకును, దయకును సముద్రునివంటివాఁడు, జితేంద్రియుఁడు, నైన గురువును సేవింపుఁడు. అతఁడు సంపదయు, దయాదాక్షిణ్యాదిగుణంబులును గలవాఁడు గాన మీకు సకలసంపదల నిచ్చును.

అనఁగా కవి తన గ్రంథమునకుఁ బేరును ప్రయోజనమును దెలుపుట :—

శ్లో. సమాహృత్యాన్యతన్త్రాణి సంక్షిప్తైః ప్రతిసంస్కృతైః,
సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలిఙ్గానుశాసనమ్. ౨

టీ. అన్యతన్త్రాణి - అన్య = వ్యాడివరరుచి మొదలగువారియొక్క, తన్త్రాణి = నామలింగానుశాసనములను, సమాహృత్య = చక్కఁగాచూచి, సంక్షిప్తైః=సంగ్రహింపఁబడిన, ప్రతి సంస్కృతైః= వేర్వేఱుగాఁ గ్రమము గలిగింపఁబడిన, వర్గైః = వర్గములచేత, సమ్పూర్ణమ్ = కొఱఁత లేకుండునట్లు, నామలిఙ్గానుశాసనమ్ = నామలింగానుశాసన మను నిఘంటువు (నామములను, లింగములను విశదీకరించి చెప్పునది), మయా = నాచేత, ఉచ్యతే= చెప్పఁబడుచున్నది.

తా. వ్యాడివరరుచి మొదలగువారిచే రచియింపఁబడిన నిఘంటువులు మిగుల పెద్దవై కొన్ని నామములను మాత్రము బోధించునవియుఁ గొన్ని లింగములను మాత్రము బోధించునవియునుగా నున్నవి. ఆ నిఘంటువుల నెల్ల సంగ్రహించి నామలింగానుశాసన మనుపేర నొక నిఘంటువును వ్యర్థపదములు లేక చిన్నచిన్న

పదములచే విశదమగు నర్థము సూచితమగునట్లు సంపూర్ణముగాఁ జెప్పుచున్నాను.

అవ. లింగజ్ఞానోపాయ మే విధముగా ననఁగా :—

శ్లో. ప్రాయశో రూపభేదేన సాహచర్యాచ్చ కుత్రచిత్,
స్త్రీ పు న్నపుంసకం జ్ఞేయం తద్విశేషవిధేః క్వచిత్. 3

టీ. ప్రాయశః = తఱుచుగా, రూపభేదేన = రూపముయొక్క భేదముచేతను, కుత్రచిత్ = కొన్నితావులందు, సాహచర్యాత్ = ముందువెనుకటి పదముల నుంచుటవలనను, స్త్రీ పుం నపుంసకం = స్త్రీలింగ పుంలింగ నపుంసక లింగములు, జ్ఞేయమ్ = తెలియఁదగినవి. క్వచిత్ = కొన్నిచోట్ల, విశేషవిధేః = ప్రత్యేకముగా ఈ పద మీ లింగ మని చెప్పుటచేతను, తత్ = ఆ స్త్రీలింగ పుల్లింగ నపుంసక లింగములు, జ్ఞేయమ్ = తెలిసికొనఁదగినవి.

తా. కొన్నిచోట్ల రూపభేదముచేతను, (విసర్గ మున్నయెడల పుల్లింగమనియు, దీర్ఘాంతముగ నున్నయెడల స్త్రీలింగమనియు, బిందువుతో నున్నయెడల నపుంసకలింగమనియు) కొన్ని చోట్ల ముందువెనుకటి పదముల సంబంధమువలనను, కొన్ని చోట్ల ప్రత్యేకించి ఈ పద మీ లింగమని చెప్పుటచేతను లింగమును దెలిసికొనవలెను.

ఉదా :—1. రూపభేదము : పద్మాలయా పద్మా, పినాకో ఽజగవం ధనుః—ఇచ్చట 'పద్మా' అని ఆకారాంతమగుటచే స్త్రీ లింగమనియు, 'పినాకః' అని విసర్గముతో నుండుటచే పుంలింగ మనియు, 'అజగవం' అని బిందువుతోఁ గూడియుండుటచే నపుంసక లింగ మనియును దెలియవలయు.

2. విశేషణపదము :—"తత్పరో హానుః" అనుచోటఁ బుంలింగ మయిన తత్పరశబ్దముచేత హానుశబ్దము పుంలింగ మని తెలియవలయు.

3. సాహచర్యమున ననుటకు "భానుః కరః" "వియ ద్విష్ణు పదం" "అశ్వయు గశ్వినీ" ఈ యుదాహరణములందు కరశబ్ద

సాహచర్యముచే భానుశబ్దము పుంలింగమనియు, విష్ణుశబ్ద సాహచర్యముచే వియత్పదము నపుంసక లింగమనియు, అశ్వినీపదసాహచర్యముచే అశ్వయుక్పదము స్త్రీలింగమనియుఁ దెలియవలయు. సాహచర్య మనఁగా స్పష్టమైన లింగము గల పదము ననుసరించుట.

4. విశేషవిధిచేఁ దెలియవలయు ననుటకు ఉదా:—“భేరీ స్త్రీ దున్దుభిః పుమాన్” ఇచ్చట భేరీదుందుభిశబ్దములు వేఱులింగములు గలవగుటచే “భేరీ స్త్రీ” యనియు, “దుందుభిః పుమాన్” అనియుఁ జెప్పఁబడినవి. “రోచిః శోచి రుభే క్లీబే” అనుచో “రోచిః” “శోచిః” అను పదములు రెండును నపుంసకము లని తెల్పుటకై “క్లీబే” = నపుంసకమునందు అని చెప్పఁబడినది.

అవ. పూర్వోక్తవిధులచేత ద్వంద్వసమాసాదులయందు లింగము నెఱుంగరా దనుశంక తొలఁగుటకై :—

శ్లో. భేదాఖ్యానాయ న ద్వన్ద్వో నైకశేషో న సఙ్కరః,
కృతోఽత్ర భిన్నలిఙ్గానా మనుక్తానాం క్రమాదృతే. ౪

టీ. అత్ర = ఈ గ్రంథమునందు, అనుక్తానామ్ = వానివాని పర్యాయములందుఁ జెప్పఁబడని, భిన్నలిఙ్గానామ్ = వేర్వేఱు లింగములు గలపదములయొక్క, భేదాఖ్యానాయ = లింగభేదమును దెలుపుటకు, ద్వన్ద్వః = ద్వంద్వసమాసము, న కృతః = చేయఁబడలేదు ఏకశేషః = ఏకశేషవృత్తియు, న కృతః = చేయఁబడలేదు. క్రమాదృతే = వరుసను దప్పించి, సఙ్కరః = వేఱువేఱు లింగములు గల పదములను గలుపుట, న కృతః = చేయఁబడలేదు.

ఈ నిఘంటువునందు నొక్కచోట లింగనిర్ణయము చేయబడనిపదములు వేఱువేఱులింగములు గలవిగా నుండునేని వాని ద్వంద్వసమాసము ఏకశేషవృత్తియుఁ జెప్పఁబడలేదు.

ఉదా:—‘దేవతాదైవతామరాః’ అని చెప్పఁబడలేదు ఏలయనిన, దేవతాశబ్దము స్త్రీలింగము. దైవతశబ్దము నపుంస[కలింగము, అమరశబ్దము పుంలింగము. ‘దేవతాదైవతామరాః’ అ]

చెప్పియున్నచో ద్వంద్వమునఁ గడపటిపదముయొక్క లింగమే యన్నిటికివచ్చును. కావున నట్లు ద్వంద్వము చెప్పలేదు. నభః ఖం శ్రావణోనభాః = నభశ్శబ్దమునకు ఆకాశమనియును శ్రావణమాసమనియును నర్థము గలదు. ఈ యర్థములలో మొదటి యర్థమున నపుంసకము. రెండవ యర్థమునందుఁ బుల్లింగము. ఏకశేషము చెప్పిన నేలింగమునఁ బదమున్నదో ఆ లింగమే వచ్చును. కాఁబట్టి యా దోషము రాకుండుటకై 'ఖశ్రావణౌ తు నభసీ' యని చెప్పఁబడలేదు. సమానలింగములకును ఒక్కచోట లింగనిర్ణయము చేయఁబడినవానికిని ద్వంద్వైకశేషములు చెప్పఁబడినవి. 'స్వర్గనాకత్రిదివత్రిదశాలయాః' మఱియొకచోటఁ జెప్పఁబడనివైనను అన్నియు పుల్లింగములు కావున ద్వంద్వము చెప్పఁబడినది. 'అప్సరోయక్షరక్షోగంధర్వకిన్నరాః' ఇందు అప్సరస్-స్త్రీలింగము. యక్ష-పుల్లింగము. రక్షస్-నపుంసకలింగము. గంధర్వకిన్నరపదములు పుల్లింగములు. ఇవి యిట్లు వేర్వేఱు లింగములుగలవైనను, ఇతరస్థలములందు వీనికి లింగములు నిర్ణయింపఁబడియుండుటంజేసి ద్వంద్వము చెప్పఁబడినది. క్రమము విడిచి సంకరమును జెప్పఁబడలేదు. అనఁగా బర్యాయములు చెప్పునపు డొక్క పుల్లింగము, ఒక నపుంసకము, ఒక స్త్రీలింగము, ఒక పుల్లింగము - ఇట్లన్నియును గలిపి చెప్పక యే లింగము పదము లారంభింపఁబడునో, వానిని ముగించి పిమ్మట మఱియొక లింగము పదము లారంభింపఁబడును "స్తవః స్తోత్రం స్తుతిర్నుతిః" అనుచోట, స్తవః అను పుల్లింగము, స్తోత్రం అను నపుంసకము, స్తుతిః, నుతిః, అను రెండు స్త్రీలింగములు నొక్కటిగాఁ జెప్పఁబడినవి గాని "స్తుతిః స్తోత్రం స్తవో నుతిః" అని చెప్పఁబడలేదు.

౮వ. లింగములను విధించునపుడు లాఘవముకొఱకు కొన్ని సంకేతములు:—

శ్లో. త్రిలిఙ్గ్యాం త్రిష్వితి పదం మిథునే తు ద్వయో రితి,
నిషిద్ధలిఙ్గం శేషార్థం త్వాన్తాథాది న పూర్వభాక్. ౫

టీ. త్రిలిఙ్గ్యాం = మూఁడులింగములందు, త్రిషు ఇతి పదం = త్రిషు అనుపదము, మిథునేతు = స్త్రీ పుల్లింగములందు, ద్వయోః ఇతి = ద్వయోః అనుపదము, ఉక్తమ్ = చెప్పఁబడినది, నిషిద్ధ లిఙ్గమ్ = నిషేధింపఁబడిన లింగము గలపదము, శేషార్థమ్ = తక్కిన లింగములుగలది, త్వన్తాథాది = "తు" అనుపదము కడపటఁగలది, "అథ" అనుపదము మొదటఁ గలది, పూర్వభాక్ = ముందు పదము లతో నన్వయించునది, న = కాదు.

తా. "త్రిషు" అనుటచే మూఁడు లింగములు గల పదమును, "ద్వయోః" అనుటచే స్త్రీలింగపుల్లింగములు గల పదమును దెలుపును. "త్రిషు స్ఫులిఙ్గోఽగ్నికణః" - ఇచట స్ఫులింగపదము మూఁడులింగములు గలదని తెలుపుటకు "త్రిషు" అని చెప్పఁబడినది. "ద్వయోః జ్వాలకీలౌ" - ఇచ్చట జ్వాలకీలశబ్దములు పుల్లింగ స్త్రీలింగములలో రెండింటియందువచ్చునని తెలుపుటకై "ద్వయోః" అని చెప్పఁబడినది. పెద్దభార్య పతివ్రతయనిన రెండవది చెడ్డది యని యర్థమగునట్లు ఏ పదము ఏ లింగమున రాదనఁబడునో, తక్కిన లింగములలో నది వచ్చునని యర్థము. "వ్రజమస్త్రీ" అనుచోట స్త్రీలింగమును నిషేధించుటచే వ్రజశబ్దము పుల్లింగ నపుంసకలింగ ములలో వచ్చును. 'తు' అను పదము కడపట నున్నపదము ముందు పదముతో నన్వయింపదు. ఉదా:—"పులోమజా శచీంద్రాణీ నగరీ త్వమరావతీ" ఇట నగరీపదము ఇంద్రాణీపదముతో నన్వయింపక, ముందటి యమరావతీపదముతో నన్వయించును. అట్లే 'అథ' పదము మొదట గలది. ముందటిపదముతోఁ జేరదు. ఉదా:—జవో ఽథ శీఘ్రం త్వరితమ్-ఇట శీఘ్రపదము జవపదముతో నన్వయింపక త్వరితపదముతోఁ జేరును.

అమరకోశము

ప్రథమకాండము - స్వర్గవర్గము.

స్వ(రవ్యయం) స్వర్గనా
కత్రిదివత్రిదశాలయాః।
సురలోకో ద్యో దివౌ
(ద్వే స్త్రియాం క్లీబే)
త్రివిష్టపమ్॥ ౬

స్వః॥ అవ్య॥ - స్వర్గః - నాకః-త్రిదివః-త్రిదశాలయః-సురలోకః॥పు॥-ద్యౌః॥ఓ,సీ॥ (ద్యౌః, ద్యావౌ, ద్యావః)-ద్యౌః॥వ్,సీ॥(ద్యౌః,దివౌ, దివః త్రివిష్టపమ్॥న॥—స్వర్గముపేళ్లు, Heaven, Paradise स्वर्ग.

అమరా నిర్జరా దేవా
స్త్రిదశా విబుధా స్సు
రాః। సుపర్వాణస్సుమ
నస స్త్రిదివేశా దివౌక
సః। ఆదితేయా దివిషదో
లేఖా అదితినన్దనాః। ఆది
త్యా ఋభవో ఽ స్వ
ప్నా అమర్త్యా అమృ
తాన్ధసః॥ బర్హిర్ముఖాః
క్రతుభుజో గీర్వాణా
దానవారయః। బృన్దా
రకా దైవతాని (పుంసి
వా) దేవతా స్త్రియాం॥

అమరాః - నిర్జరాః - దేవాః-త్రిదశాః-విబుధాః-సురాః - సుపర్వాణః॥న్॥ - సుమనసః॥స్॥ త్రిదివేశాః - దివౌకసః॥స్॥ - ఆదితేయాః-దివిషదః॥ద్॥-లేఖాః - అదితినన్దనాః - ఆదిత్యాః-ఋభవః॥ఉ॥ - అస్వప్నాః - అమర్త్యాః-అమృతాన్ధసః॥స్॥ - బర్హిర్ముఖాః - క్రతుభుజః జ్॥ - గీర్వాణాః - దానవారయః॥ఇ॥ - బృన్దారకాః॥పు॥ దైవతాని॥న॥ - దేవతాః॥సీ॥ ౨౬—దేవతలపేళ్లు—ఈ దేవతావాచకశబ్దములు తఱచుగా బహువచనమునందే ప్రయోగింపఁబడుటవలన వానిని గ్రంథకర్త ప్రథమా బహువచనాంతములుగా నిర్దేశించెను గాని యివి నిత్యబహువచనాంతములు గావు. Deities, Heavenly Beings देवता.

ఆదిత్య విశ్వవసవ స్తు
షితా ఽఽభాస్వరా ఽ
నిలాః। మహారాజిక సా
ధ్యాశ్చ రుద్రాశ్చ (గణ
దేవతాః) ౧౦

ఆదిత్యా ద్వాదశ ప్రోక్తా విశ్వే దేవా దశస్మృతాః। వసవ శ్చాష్టసంఖ్యాతా షట్త్రింశత్తుషితా మతాః॥ ఆభాస్వరా శ్చతుష్షష్టి ర్వాతాః పఞ్చాశదూనకాః। మహారాజికనామానో ద్వేశతే వింశతి స్తథా। సాధ్యా ద్వాదశవిఖ్యాతా రుద్రా ఏకాదశ

స్మృతాః) ఆదిత్యాః-౧౨, విశ్వేః॥అ॥౧౦, వసవః॥ఉ॥౮, తుషితాః-౩౬, ఆభాస్వరాః॥-౬౪, అనిలాః-౪౯, మహారాజికాః-౨౨౦, సాధ్యాః-౧౨, రుద్రాః, ॥పు,బ॥-౧౧, ఈ ౯ గణదేవతా జాతులపేళ్లు Sets of Divinities देवता गण.

విద్యాధరోఽప్సరో యక్షరక్షో గన్ధర్వకిన్నరాః పిశాచో గుహ్యకస్సిద్ధో భూతో (ఽమీ దేవయోనయః)॥౧౧॥

విద్యాధరః॥పు॥ (మాలిక, అంజనము మొదలగు విద్యలధరించు జీమూతవాహనుఁడు మొదలగువారు)-అప్సరాః స్, స్త్రీ॥ (ఊర్వశి మొదలగు దేవాంగనలు)-యక్షః॥పు॥ (కుబేరాదులు)రక్షః ॥స్,న॥(లంకావాసులగుమాయావులు)-గన్ధర్వః (తుంబురు ప్రభృతులు)-కిన్నరః (అశ్వముఖులు) పిశాచః (కుబేరానుచరులగు మాంసాశనులు)-గుహ్యకః॥ (నిధిరక్షకులగు మాణిభద్రాదులు)-సిద్ధః॥ (విశ్వావసుప్రభృతులు) - భూతః॥ పు॥ (రుద్రానుచరులగుబాలగ్రహాదులు) ౧౦-అమీ =వీరు, దేవయోనయః=దేవతలకుజనించినవారు Demi - Gods and nymphs देवताओंकी संतति.

అసురా దైత్య దైతేయ దనుజేన్ద్రారి దానవాః। శుక్రశిష్యా దితిసుతాః పూర్వదేవాస్సురద్విషః॥ ౧౨॥

అసురాః - దైత్యాః-దైతేయాః-దనుజాః-ఇన్ద్రారయః॥ ఇ॥-దానవాః-శుక్రశిష్యాః - దితిసుతాః పూర్వదేవాః-సురద్విషః॥ ష్, పు, బ॥ ౧౦ - అసురులపేళ్లు, Giants or Titans Demons, राक्षस.

సర్వజ్ఞస్సుగతో బుద్ధో ధర్మరాజస్తథాగతః। సమన్తభద్రో భగవాన్మారజిల్లోకజిజ్జినః॥ షడభిజ్ఞో దశబలోఽ

సర్వజ్ఞః-సుగతః-బుద్ధః-ధర్మరాజః - తథాగతః - సమన్తభద్రః - భగవాన్॥ త్॥ - మారజిత్-లోకజిత్-జినః-షడభిజ్ఞః-దశబలః - అద్వయవాదీ॥ న్॥-వినాయకః-మునీన్ద్రః-శ్రీఘనః-శాస్తా॥ ఋ॥ - మునిః॥ పు॥ ౧౮ - బుద్ధదేవుని

ద్వయవాదీ వినాయకః మునీన్ద్రః శ్రీఘనశ్శాస్తాముని (శ్శాక్యముని స్తుయః)॥౧౫॥ సశాక్యసింహస్సర్వార్థసిద్ధశ్శౌద్ధోదనిశ్చ(సః)। గౌతమశ్చార్కబన్ధుశ్చ మాయాదేవీసుతశ్చ(సః)॥

పేళ్లు Buddha or a Jina, বুদ্ধ দেব.

శాక్యసింహః – సర్వార్థసిద్ధః–శౌద్ధోదనిః – గౌతమః – అర్కబన్ధుః – మాయాదేవీసుతః॥ పు॥ ౬ యః = ఎవఁడు, శాక్యమునిః = "శాకవృక్ష ప్రతిచ్ఛన్నం వాసం యస్మాచ్చ చక్రిరే। తస్మా దిక్ష్వాకువంశా స్తే శాక్యా ఇతిభువిస్మృతాః" అని చెప్పఁబడిన శాక్యవంశమునఁ బుట్టిన బుద్ధావాంతర భేదముగల శాక్యముని కలఁడో; సః=ఆ బుద్ధదేవుని పేళ్లు, (Buddha the founder of the religion named from him.

బ్రహ్మాఽఽత్మభూస్సురజ్యేష్ఠః పరమేష్ఠీపితామహః। హిరణ్యగర్భో లోకేశ స్స్వయమ్భూశ్చతురాననః॥౧౬॥ ధాతాఽబ్జయోని ర్ద్రుహిణో విరిఞ్చిః కమలాసనః। స్రష్టా ప్రజాపతి ర్వేధా విధాతా విశ్వసృ డ్విధిః॥ [శతానన్ద శ్శతధృతి ర్విరిఞ్చోఽజో విరిఞ్చనః॥] ౧౭॥

బ్రహ్మా॥న్॥–ఆత్మభూః – సురజ్యేష్ఠః – పరమేష్ఠీ॥ న్॥ – పితామహః – హిరణ్యగర్భః – లోకేశః – స్వయంభూః–చతురాననః–ధాతా॥ ఋ॥ –అబ్జయోనిః– ద్రుహిణః–విరిఞ్చిః–కమలాసనః – స్రష్టా॥ ఋ॥ ప్రజాపతిః – వేధాః॥స్॥– విధాతా॥ ఋ॥ – విశ్వసృట్॥ జ్॥ – విధిః॥ పు॥ ౨౦॥ – బ్రహ్మదేవుని పేళ్లు [శతానన్దః – శతధృతిః – విరిఞ్చః – అజః – విరిఞ్చనః॥] అధిక పాఠము.

బొంబాయి ప్రతియందుండు అధికపాఠము.

[నాభిజన్మాఽణ్డజః పూర్వోఽనిధనః కమలోద్భవః। సదానన్దో రజోమూర్తి స్సత్యకో హంసవాహనః] Brahma or the Creator, ব্রহ্মা.

విష్ణు ర్నారాయణః కృష్ణో వైకుణ్ఠో విష్టరశ్రవాః। దామోదరో హృషీకేశః కేశవో

విష్ణుః–నారాయణః–కృష్ణః–వైకుణ్ఠః– విష్టరశ్రవాః॥ స్॥ – దామోదరః – హృషీకేశః – కేశవః – మాధవః– స్వభూః – దైత్యారిః–పుణ్డరీకాక్షః – గోవిన్దః – గరుడధ్వజః–పీతామ్బరః–

మాధవస్స్వభూః ౧౮॥ దైత్యారిః పుణ్డరీకాక్షో గోవిన్దో గరుడధ్వజః। పీతామ్బరోఽచ్యుతశ్శార్ఙ్గీ విష్వక్సేనో జనార్దనః॥ ఉపేన్ద్ర ఇన్ద్రావరజశ్చక్రపాణిశ్చతుర్భుజః। పద్మనాభో మధురిపుర్వాసుదేవస్త్రివిక్రమః॥ ౨౦॥ దేవకీనన్దనశ్శౌరిశ్శ్రీపతిః పురుషోత్తమః। వనమాలీ బలిధ్వంసీ కంసారాతిరధోక్షజః। విశ్వమ్భరః కైటభజిద్విధుశ్శ్రీవత్సలాఞ్ఛనః। [గదాగ్రజో ముఞ్జకేశో దాశార్హోదశరూపభృత్]

అచ్యుతః - శార్ఙ్గీ ॥న్॥-విష్వక్సేనః-జనార్దనః-ఉపేన్ద్రః - ఇన్ద్రావరజః-చక్రపాణిః-చతుర్భుజః-పద్మనాభః-మధురిపుః-వాసుదేవః-త్రివిక్రమః-దేవకీనన్దనః-శౌరిః-(సా) సౌరిః-శ్రీపతిః-పురుషోత్తమః-వనమాలీ॥న్॥-బలిధ్వంసీ॥న్॥-కంసారాతిః - అధోక్షజః-విశ్వమ్భరః-కైటభజిత్ - విధుః-శ్రీవత్సలాఞ్ఛనః॥పు॥ ౩౯-విష్ణుదేవుని పేళ్లు. [గదాగ్రజః -ముఞ్జకేశః-దాశార్హః-దశరూపభృత్॥] అధికపాఠము.

బొంబాయి ప్రతియందుండు అధికపాఠము.

[పురాణపురుషో యజ్ఞపురుషోనరకాన్తకః।జలశాయీవిశ్వరూపో ముకున్దో మురమర్దనః॥]

టీ॥ పురాణపురుషః -యజ్ఞపురుషః-నరకాన్తకః-జలశాయీ విశ్వరూపః -ముకున్దః-మురమర్దనః] Sri Vishnu, the pervader and preserver, श्रीविष्णु.

వసుదేవో (ఽస్యజనక స్సఏవా)ఽనకదున్దుభిః

వసుదేవః - ఆనకదున్దుభిః ॥పు॥ ౨ -అస్యజనకః=శ్రీకృష్ణునితండ్రియగు వసుదేవుని పేళ్లు Vasudeva, father of Sri Krishna. वसुदेव.

బలభద్రః ప్రలమ్బఘ్నో బలదేవోఽచ్యుతాగ్రజః। రేవతీరమణోరామః కామపాలోహలాయుధః॥ ౨౩॥ నీలామ్బరో రౌహిణే...

బలభద్రః - ప్రలమ్బఘ్నః-బలదేవః-అచ్యుతాగ్రజః - రేవతీరమణః-రామః-కామపాలః-హలాయుధః - నీలామ్బరః - రౌహిణేయః-తాలాఙ్కః- ముసలీ (పా) ముషలీ-హలీ॥న్॥-సంకర్షణః - సీరపాణిః - కాలిన్దిభేదనః-బలః॥పు॥ ౭-బలరాముని పేళ్లు. Balarama, brother of Sri Krishna...

హలీ। సంకర్షణ స్సీర పాణిః కాలిన్ది భేదనో బలః॥

మదనో మన్మథో మారః ప్రద్యుమ్నో మీనకేతనః। కన్దర్పో దర్పకో౽నఙ్గః కామః పఞ్చశరస్స్మరః॥ ౨౫॥ శమ్బరారి ర్మనసిజః కుసుమేషు రనన్యజః॥ పుష్పధన్వా రతిపతి ర్మకరధ్వజ ఆత్మభూః॥ ౨౬॥

మదనః - మన్మథః -మారః-ప్రద్యుమ్నః-మీనకేతనః -కన్దర్పః-దర్పకః-అనఙ్గః-కామః పఞ్చశరః-స్మరః-శమ్బరారిః-(పా)సమ్బరారిః-మనసిజః - కుసుమేషుః-అనన్యజః-పుష్పధన్వా ॥న్॥ రతిపతిః -మకరధ్వజః-ఆత్మభూః॥పు॥౧౯-మన్మథుని పేళ్లు. శృఙ్గారయోనిః శ్రీపుత్త్రో రుద్రారి, కన్తుకాయజౌ।ఇక్షుచాపో మధుసఖశ్శూర్పకారాతిహృచ్ఛయా టీ। శృఙ్గారయోనిః-శ్రీపుత్త్రః- రుద్రారిః-కన్తుః-కాయజః-ఇక్షుచాపః-మధుసఖః -శూర్పకారాతిః-హృచ్ఛయః] అ.పా॥ Cupid, the god of love. मन्मथ.

బ్రహ్మసూ ర్విశ్వకేతు (స్సా) దనిరుద్ధ ఉషాపతిః [అరవిన్దమశోకంచ చూతంచ నవమల్లికా। నీలోత్పలంచ పఞ్చైతే పఞ్చబాణస్య సాయకాః]

బ్రహ్మసూః - విశ్వకేతుః - (పా) ఋశ్యకేతుః-అనిరుద్ధః - ఉషాపతిః ॥పు॥ ౪ -అనిరుద్ధుని పేళ్లు. Aniruddha, son of Pradyumna. अनिरुद्ध.

అరవిన్దమ్, అశోకమ్, చూతమ్॥న॥, నవమల్లికా॥సీ॥, నీలోత్పలం॥న॥ ౫ - మన్మథుని బాణములు. [ఉన్మాదన స్తాపనశ్చ శోషణ స్తమ్భన స్తథా। సమ్మోహనశ్చ కామస్య పఞ్చబాణాః ప్రకీర్తితాః॥]

లక్ష్మీః పద్మాలయా పద్మా కమలా శ్రీర్హరిప్రియా। [ఇన్దిరా లోకమాతా మా రమా

లక్ష్మీః - పద్మాలయా - పద్మా-కమలా-శ్రీః-హరిప్రియా॥సీ॥౬-లక్ష్మీదేవి పేళ్లు.

(ఇన్దిరా-లోకమాతా-మా-రమా-మఙ్గళదేవతా-భార్గవీ-లోకజననీ-క్షీరసాగరకన్య

మఙ్గళదేవతా। భార్గవీ లోకజననీ క్షీరసాగరకన్యకా]

కా ॥సీ॥ అధికపాఠము.] Lakshmi, Goddess of Prosperity, लक्ष्मी.

(శఙ్ఖో లక్ష్మీపతేః) పాఞ్చజన్య (శ్చక్రం) సుదర్శనం। కౌమోదకీ (గదా) (ఖడ్గో) నన్దకః కౌస్తుభో(మణిః)॥ ౨౮॥ [(చాప) శ్శార్ఙ్గంమురారేస్తు శ్రీవత్సో(లాఞ్ఛనం మతమ్)। (అశ్వాశ్చ) శైబ్యసుగ్రీవ మేఘపుష్ప వలాహకాః। (సారథి) ర్దారుకో (మన్త్రీ) హ్యుద్ధవ (శ్చానుజో) గదః॥]

పాఞ్చజన్యః ॥పు॥ విష్ణుదేవునిశఙ్ఖము, his conch, సుదర్శనమ్ ॥న॥ (ప) సుదర్శనః ॥పు॥ విష్ణుదేవునిచక్రము his discus, सुदर्शन चक्र, కౌమోదకీ ॥సీ॥ విష్ణుదేవుని గద, his mace, गदा, నన్దకః ॥పు॥ విష్ణుదేవుని ఖడ్గము, his sword, तलवार, కౌస్తుభః॥పు॥విష్ణువుధరించు మణి, his jewel, विष्णुकी मणि.

[శార్ఙ్గమ్ ॥న॥ విష్ణుదేవుని ధనుస్సు, his bow, उनका धनुष. శ్రీవత్సః॥పు॥విష్ణుదేవుని యురస్థలమునందలి మచ్చ, Mark on his breast, उनकीछाती पर चिह्न శైబ్యః-సుగ్రీవః-మేఘపుష్పః-వలాహకః॥పు॥౪-శ్రీకృష్ణుని తేరిగుఱ్ఱముల పేళ్లు - దారుకః ॥పు॥ ౧-సారథి పేరు. ఉద్ధవః ॥పు॥ ౧-మంత్రి పేరు గదః ॥పు॥ ౧-తోఁబుట్టువు పేరు॥ అ. పా॥]

గరుత్మాన్గరుడస్తార్క్ష్యో వైనతేయః ఖగేశ్వరః। నాగాన్తకో విష్ణురథస్సుపర్ణః పన్నగాశనః॥

గరుత్మాన్ ॥త్॥-గరుడః-తార్క్ష్యః-వైనతేయః-ఖగేశ్వరః॥-నాగాన్తకః-విష్ణురథః-సుపర్ణః-పన్నగాశనః ॥పు॥ ౯-విష్ణుదేవుని వాహనముగు గరుత్మంతుని పేర్లు. Vehicle of Vishnu, विष्णु का वाहन, गरुड़.

శమ్భురీశః పశుపతిశ్శివశ్శూలీ మహేశ్వరః ఈశ్వరశ్శర్వ ఈశానశ్శఙ్కరశ్చన్ద్రశేఖరః॥ ౩౦॥ భూతేశః

శమ్భుః-ఈశః-పశుపతిః-శివః-శూలీ॥న్॥-మహేశ్వరః-ఈశ్వరః-శర్వః-[పా] సర్వః-ఈశానః-శఙ్కరః-చన్ద్రశేఖరః-భూతేశః-ఖణ్డపరశుః-గిరీశః-గిరిశః - మృడః - మృత్యుఞ్జయః-కృత్తివాసాః ॥స్॥ పినాకీ॥న్॥-ప్రమథా

ఖణ్డపరశు ర్గిరీశో గిరీశో మృడః। మృత్యుంజయః కృత్తివాసాః పినాకీ ప్రమథాధిపః ॥౩౧॥ ఉగ్రః కపర్దీ శ్రీకణ్ఠ శ్శితికణ్ఠః కపాలభృత్। వామదేవో మహాదేవో విరూపాక్ష స్త్రిలోచనః ॥౩౨॥ కృశానురేతా స్సర్వజ్ఞో ధూర్జటిర్నీలలోహితః। హరస్స్మరహరో భర్గ స్త్ర్యమ్బక స్త్రిపురాన్తకః॥౩౩॥ గఙ్గాధరో ఽన్ధకరిపుః క్రతుధ్వంసీ వృషధ్వజః। వ్యోమకేశో భవో భీమః స్థాణూ రుద్ర ఉమాపతిః॥

...ధిపః – ఉగ్రః – కపర్ది ॥న్॥–శ్రీకణ్ఠః–శితికణ్ఠః–కపాలభృత్–వామదేవః–మహాదేవః – విరూపాక్షః–త్రిలోచనః–కృశానురేతాః ॥స్॥–సర్వజ్ఞః–ధూర్జటిః – నీలలోహితః – హరః – స్మరహరః–భర్గః–త్ర్యమ్బకః–త్రిపురాన్తకః – గఙ్గాధరః – అన్ధకరిపుః–క్రతుధ్వంసీ॥ న్ ॥–వృషధ్వజః –వ్యోమకేశః–భవః–భీమః–స్థాణుః–రుద్రః–ఉమాపతిః పు॥ ౪౮ – శివుని పేళ్లు. Siva, the destroyer, शिवजी.

[శ్లో॥ అష్టమూర్తి రహిర్బుధ్న్యో మహాకాలో మహానటః। భస్మాఙ్గరాగో ఽస్థిహారశ్చ గ్రాక్షో నాగకఙ్కణః। కణ్ఠే కాలో ఽర్ధనారీశః కాలకూటాశనో ఽనఘః। కురఙ్గపాణి ర్దిగ్వాసాః కాలకాలో ఽమ్బరామ్బరః। పశ్యల్లలాటః ఖట్వాఙ్గధరః పితృవనేచరః। గజాసురారిః కుహనావటుకో వటమూలగః॥ ఆదిభిక్షు ర్మహామృత్యు ర్భవన్యుర్వృషవాహనః। ఖణ్డేన్దుశిబికో ఽనాది ర్జటిలో బ్రహ్మమూర్ధభృత్॥ నారాయణప్రియః పఞ్చవక్త్రో ద్రుహిణసారథిః। నిగమాశ్వో నదీజారో వేదకౌలేయకో ఽగ్నిదృక్। క్రీడాకిరాతః కైలాస మన్దిరో క్షోబసంహరః। క్షోణీరథో హరిశరో మేరుధన్వామ్బుధీషుధిః]

కపర్దో(ఽస్యజటాజూటః) పినాకో ఽజగవం (ధనుః)। ప్రమథా (స్స్యుః)పారిషదా బ్రాహ్మీత్యాద్యాస్తు మా...

కపర్దః॥పు॥౧–అస్యజటాజూటః=శివుని జటాజూటము, Braided hair, शिव का जट.
పినాకః ॥పు॥–అజగవమ్ ॥న॥ ౨–ఇతని ధనుస్సు Bow. ప్రమథాః॥ పారిషదాః ॥పు॥ బ॥ ౨–నంది మొదలైన ప్రమథగణముల పేళ్లు, Attendants, ...

	సీ, బ॥ ౧-బ్రాహ్మి మొదలయిన సప్తమాతృకలపేళ్లు [బ్రాహ్మీ మాహేశ్వరీచైవ కౌమారీ వైష్ణవీ తథా। వారాహీచైవ చేన్ద్రాణీ చాముణ్డా సప్తమాతరః॥] The divine mothers or Energies of the gods.
విభూతి ర్భూతిరైశ్వర్య (మణిమాదికమష్టధా)	విభూతిః - భూతిః॥సీ॥ఐశ్వర్యమ్॥న॥ 3-అష్టధా(వర్తమానం) అణిమాదికమ్ = అణిమాద్యష్టసిద్ధులపేళ్లు. [అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా। ప్రాప్తిః ప్రాకామ్య మీశిత్వం వశిత్వం చాష్టసిద్ధయః॥] Superhuman power. अलौकिक सिद्धियाँ
ఉమా కాత్యాయనీ గౌరీ కాళీ హైమవతీ శ్వరీ॥3౬॥ శివాభవానీ రుద్రాణీ శర్వాణీ సర్వమఙ్గలా। అపర్ణా పార్వతీ దుర్గా మృడానీ చణ్డికాఽమ్బికా॥ 3౭॥	ఉమా - కాత్యాయనీ -గౌరీ-కాళీ-హైమవతీ - ఈశ్వరీ - శివా-భవానీ-రుద్రాణీ-శర్వాణీ - సర్వమఙ్గలా-అపర్ణా-పార్వతీ-దుర్గా-మృడానీ - చణ్డికా-అమ్బికా॥సీ॥౧౭. శివునిభార్యయగు పార్వతీదేవి పేళ్లు. The wife of Siva and goddess of destruction. शिव की पत्नी पार्वती.
(ఆర్యా దాక్షాయణీ చైవ గిరిజా మేనకాత్మజా)	[ఆర్యా - దాక్షాయణీ-గిరిజా-మేనకాత్మజా-॥సీ॥ అధికపాఠము.]
వినాయకో విఘ్నరాజ ద్వైమాతుర గణాధిపాః। (అ)ప్యేకదన్త హేరమ్బ లమ్బోదర గజాననాః॥	వినాయకః - విఘ్నరాజః-ద్వైమాతురః-గణాధిపః -ఏకదన్తః-హేరమ్బః-లమ్బోదరః-గజాననః-॥పు॥౮-శివునికుమారుడైన వినాయకునిపేళ్లు. Ganesa, the obviator of difficulties, गणेशजी.
కార్తికేయో మహాసేన శ్శరజన్మా షడాననః। పార్వతీనన్దనః	కార్తికేయః - మహాసేనః - శరజన్మా॥౬॥-షడాననః - పార్వతీనన్దనః - స్కన్దః-సేనానీః-అగ్నిభూః-గుహః-బాహులేయః-తారకజిత్ -

స్కన్దస్సేనానీ రగ్నిభూ ర్గుహః॥ బాహులేయ స్తారకజి ద్విశాఖ శ్శిఖి వాహనః। షాణ్మాతుర శ్శక్తిధరః కుమారః క్రౌఞ్చదారణః॥

విశాఖః - శిఖివాహనః-షాణ్మాతురః-శక్తిధరః-కుమారః - క్రౌఞ్చదారణః ॥పు॥ ౧౭- శివుని కుమారుఁడగు కుమారస్వామిపేళ్లు. God of war. कुमार-युद्धका अधिपति षण्मुख.

[శృఙ్గీ భృఙ్గీ రిటి స్తుణ్డీ నన్దినో నన్దికేశ్వరః॥ నన్దికేశ్వరునిపేళ్లు. కర్మమోటీతు చాముణ్డా చర్మముణ్డాతు చర్చికా॥ శివపరిచారకులపేళ్లు.]

ఇన్ద్రో మరుత్వాన్మఘవా బిడౌజాః పాకశాసనః। వృద్ధశ్రవా శ్శునాసీరః పురుహూతః పురన్దరః॥౪౧॥ జిష్ణు ర్లేఖ ర్షభ శ్శక్ర శ్శతమన్యు ర్దివస్పతిః। సుత్రామా గోత్రభి ద్వజ్రీ వాసవో వృత్రహా వృషా॥ వాస్తోష్పతి స్సురపతి ర్బలారాతి శ్శచీపతిః। జమ్భభేదీ హరిహయ స్స్వారా ణ్ణముచి సూదనః॥ సంక్రన్దనో దుశ్చ్యవన స్తురాషా ణ్మేఘవాహనః॥ ఆఖణ్డల స్సహస్రాక్ష ఋభుక్షా

ఇన్ద్రః - మరుత్వాన్ ॥త్॥ -మఘవా॥న్॥ బిడౌజాః ॥స్॥-పాకశాసనః-వృద్ధశ్రవాః॥స్॥-సునాసీరః - పురుహూతః - పురన్దరః-జిష్ణుః-లేఖర్షభః-శక్రః-శతమన్యుః-దివస్పతిః-సుత్రామా॥న్॥ - గోత్రభిత్ ॥ద్॥-వజ్రీ॥న్॥వాసవః-వృత్రహా॥న్॥-వృషా॥న్॥-వాస్తోష్పతిః - సురపతిః - బలారాతిః - శచీపతిః - జమ్భభేదీ॥న్॥ హరిహయః - స్వారాట్ ॥జ్॥-నముచిసూదనః సంక్రన్దనః-దుశ్చ్యవనః-తురాషాట్ ॥హ్॥ మేఘవాహనః - ఆఖణ్డలః-సహస్రాక్షః - ఋభుక్షాః ॥న్॥పు॥3౫ - దేవేంద్రుని పేళ్లు. శ్లో॥ ప్రాచీనబర్హి రహిహా పృతనాషా ట్పులోమజిత్॥ టీక. ప్రాచీనబర్హిః అహిహాన్॥పృతనాషాట్ ॥హ్॥ పులోమజిత్॥ అధికపాఠము] Indra, Regent of the Sky. इन्द्र.

(స్తస్యతు ప్రియా॥౪౨॥ పులోమజా శచీన్ద్రాణీ (నగరీ) త్వమరావతీ। (హయ)ఉచ్చైఃశ్రవా

పులోమజా - శచీ(పా)సచీ-ఇన్ద్రాణీ॥సీ॥3- ఇంద్రుని భార్య పేళ్లు. Wife of Indra. इन्द्रकी स्त्री, शची.

(స్యాత్తో) మాతలిర్నన్దనం (వనమ్)॥ (స్యాత్ప్రాసాదో వైజయన్తో జయన్తః పాకశాసనిః।

అమరావతీ సీ॥ ౧-ఇంద్రుని పట్టణము పేరు. ఉచ్చైఃశ్రవాః ॥స॥ పు॥ అతని గుఱ్ఱము. మాతలిః ॥పు॥ ౧-అతనిసారథి, his charioteer. इन्द्रका सारथी. నన్దనమ్॥న॥ ౧-అతనియుపవనము, his garden. इन्द्र का बाग. వైజయన్తః పు॥ ౧-అతని మేడ his palace इन्द्रका महल. జయన్తః - పాకశాసనిః॥పు॥ ౨-అతని కుమారుడు. ఐరావతః-అభ్రమాతఙ్గః-ఐరావణః - అభ్రమువల్లభః ॥పు॥ ౪ - ఇంద్రుని యేనుఁగుపేళ్లు Indra's elephant. इन्द्रका हाथी

ఐరావతోఽభ్రమాతఙ్గైరావణాభ్రమువల్లభాః॥ ౪౬॥

హ్రాదినీ వజ్ర (మస్త్రీ)స్యాత్కులిశం భిదురం పవిః। శతకోటి స్స్వరుశ్శమ్బో దమ్భోలిరశని (ర్ద్వయోః)॥ ౪౭॥

హ్రాదినీ॥సీ॥ - వజ్రమ్॥ పున॥-కులిశమ్-భిదురమ్ ॥న॥ - పవిః - శతకోటి - స్వరుః(ప)స్వరుః॥స॥ శమ్బః - దమ్భోలిః॥ పు॥-అశనిః॥పున౧౦-వజ్రాయుధముపేళ్ళు. Thunder bolt. वज्र.

వ్యోమయానం విమానో(ఽస్త్రీ) (నారదాద్యా) స్సురర్షయః। (స్యా) త్సుధర్మా దేవసభా పీయూషమమృతం సుధా। మన్దాకినీ వియద్గఙ్గా స్వర్ణదీ సురదీర్ఘికా। మేరు స్సుమేరుర్హేమాద్రీ రత్నసాను స్సురాలయః॥ పఞ్చైతే దేవతరవో మన్దారః పారిజాతకః। సన్తానః

వ్యోమయానమ్॥న॥విమానః-।పున॥ ౨-దేవరథముపేళ్ళు, Air-chariot. हवाईजहाज विमान. సురర్షయః॥ఇ,పు,బ॥ ౧ -నారదుఁడు దేవలుఁడు మొదలుగాఁగల దేవర్షుల పేళ్ళు Divine sages. సుధర్మా (పా)సుశర్మా॥న॥-దేవసభా॥సీ॥౨-దేవసభ, The council of the Gods देव सभा. పీయూషమ్-అమృతమ్ ॥న॥ సుధా ॥సీ॥౩- అమృతముపేళ్ళు, Nectar of Ambrosia अमृत. మన్దాకినీ వియద్గఙ్గా-స్వర్ణదీ సురదీర్ఘికా ॥సీ॥౪- ఆకాశగంగపేళ్లు, The Ganges of the Sky आकाश गंगा. మేరుః-సుమేరుః-హేమాద్రిః-రత్నసానుః-సు

కల్పవృక్షశ్చ (పుంసివా
హరిచన్దనమ్॥ ౫౦॥

రాలయః ॥పు॥ ౫- మేరుపర్వతముపేళ్లు. The extremity of the world's axis, मेरु पर्वत. మన్దారః - పారిజాతకః - సన్తానః - కల్పవృక్షః ॥పు॥-హరిచన్దనమ్॥పు॥ ౫-దేవతల వృక్షముల పేళ్లు, Celestial trees, स्वर्ग के पेड़.

సనత్కుమారో వైధాత్ర స్స్వర్వైద్యా వశ్వినీసుతౌ। నాసత్యా వశ్వినౌ దస్రా వాశ్వినేయౌ చ (తౌపుభౌ) ౫౧॥

సనత్కుమారః-వైధాత్రః॥పు॥ ౨-బ్రహ్మపుత్రుండైన సనత్కుమారుని పేళ్లు, స్వర్వైద్యౌ-అశ్వినీసుతౌ-నాసత్యౌ-అశ్వినౌ-దస్రౌ-అశ్వినేయౌ ॥పు, ద్వి॥ ౬-దేవవైద్యు లయిన యశ్వినీదేవతల పేళ్లు, Physicians of Heaven, स्वर्ग के वैद्य.

(స్త్రియాం బహు) ష్వప్సరస స్స్వర్వేశ్యా (ఊర్వశీముఖాః)। ఊర్వశీ మేనకా రమ్భా ఘృతాచీచ తిలోత్తమా। సుకేశీ మంజుఘోషా చ చిత్రరేఖా సురాంగనాః (హాహా హూహూ శ్చైవమాద్యా) గన్ధర్వా (స్త్రిదివౌకసామ్॥ ౫౨

అప్సరసః ॥స్॥ - స్వర్వేశ్యాః ॥సీ, బ॥ ౨॥ [ఊర్వశి, మేనక, రంభ, ఘృతాచి, తిలోత్తమ, సుకేశి, మంజుఘోష మొదలుగాఁగల] దేవవేశ్యలపేళ్లు. Celestial courtesans स्वर्ग की नाचनेवाली. గన్ధర్వాః॥ (పా) గాన్ధర్వాః ॥పు, బ॥ ౧ - దేవతలలో హాహా హూహూవులు తుంబురు విశ్వావసు చిత్రరథులు మొదలయిన దేవగాయకుల పేళ్లు, Celestial musicians, Quiristers of Heaven, स्वर्ग के गायक.

అగ్ని ర్వైశ్వానరో వహ్ని ర్వీతిహోత్రో ధనఞ్జయః। కృపీటయోని ర్జ్వలనో జాతవేదా స్తనూనపాత్॥ ౫౩

అగ్నిః-వైశ్వానరః-వహ్నిః-వీతిహోత్రః-ధనఞ్జయః - కృపీటయోనిః - జ్వలనః - జాతవేదాః ॥న్॥ తనూనపాత్ ॥ద్, పు॥ బర్హిః ॥స్॥ శుష్మా ॥న్॥ (ప) బర్హిశ్శుష్మా ॥ణ్॥ కృష్ణవర్త్మా॥న్॥ శోచిష్కేశః-ఉషర్బుధః-ఆశ్రయా

బర్హిశ్శుష్మా కృష్ణవర్త్మా
శోచిష్కేశ ఉషర్బుధః
ఆశ్రయాశో బృహ
ద్భానుః కృశానుః పా
వకోఽనలః। రోహి
తాశ్వో వాయుసఖ
శ్శిఖావానా శుశుక్ష
ణిః। హిరణ్యరేతా
హుతభుగ్దహనో
హవ్యవాహనః॥ ౫౬॥
సప్తార్చి ర్దమునా శ్శు
క్ర శ్చిత్రభాను ర్విభా
వసుః। శుచి రప్పిత్తం

శః (పా) ఆశయాశః - బృహద్భానుః - కృశానుః - పావకః - అనలః - రోహితాశ్వః (పా) లోహితాశ్వః - వాయుసఖః - శిఖావాన్ ॥త్॥ ఆశుశుక్షణిః-హిరణ్యరేతాః ॥స్॥ హుతభుక్ ॥జ్॥ దహనః - హవ్యవాహనః - సప్తార్చిః ॥స్॥ దమునాః ॥స్॥ శుక్రః-చిత్రభానుః-విభావసుః-శుచిః ॥పు॥ - అప్పిత్తమ్ ॥న॥ ౩౪ - అగ్నిహోత్రుని పేళ్లు, Fire. अग्नि. [కాలీ, కరాలీ, మనోజవా, సులోహితా, సుధూమ్రవర్ణా, స్ఫులింగినీ, విశ్వదాసా, అనునవి యేడు వరుసగా అగ్నిజ్వాలలు.]

ఔర్వస్తు బాడబో
బడబానలః ॥౫౭॥ (వ
హ్నేర్ద్వయో) ర్జ్వాల
కీలావర్చిర్హేతి శ్శిఖా
(స్త్రియామ్॥) (త్రిషు)
స్ఫులిఙ్గోఽగ్నికణ స్సం
తాప స్సంజ్వర (స్స
మౌ) (ఉల్కా స్యాన్ని
ర్గత జ్వాలా భూతిర్భ
సిత భస్మనీ। క్షారో
రక్షాచ దావ స్తుదవో
వన హుతాశనః॥]

ఔర్వః-బాడబః-బడబానలః ॥పు॥ ౩ బడబాగ్ని పేళ్లు, Submarine fire, वडवानल. జ్వాలః - కీలః ॥పు॥ అర్చిః ॥స్, స్త్రీ॥ - హేతిః ॥స్త్రీ॥ శిఖా ॥స్త్రీ॥ ౫ - అగ్నిజ్వాలపేళ్లు, Flame, ज्वाला. స్ఫులిఙ్గః ॥త్రి॥ - అగ్నికణః ॥పు॥ ౨-మిణుఁగురు పేళ్లు, Spark, चिनगारी. సన్తాపః-సంజ్వరః ॥పు॥ ౨ - వేఁడిమి పేళ్లు, Heat, गर्मी.

[ఉల్కా॥ ౧ - కొఱవిపేరు, A Fire-brand, लूका. భూతిః ॥స్త్రీ॥ - భసితమ్ - భస్మ ॥న్,న॥ క్షారః ॥పు॥-రక్షా ॥స్త్రీ॥ ౫-బూదిపేళ్లు, Ashes, राख. దావః - దవః॥ పు॥ ౨-కారుచిచ్చు పేళ్లు, A forest conflagration, दावानल. అధికపాఠము.]

ధర్మరాజః పితృపతి
స్సమవర్తీ పరేతరాట్।

ధర్మరాజః-పితృపతిః-సమవర్తీ॥న్॥ - పరేతరాట్ ॥జ్॥-కృతాన్తః-యమునాభ్రాతా॥ఋ॥-

కృతాన్తో యమునాభ్రాతా శమనో యమరాడ్యమః॥౫౪॥ కాలో దణ్డధర శ్శ్రాద్ధదేవో వైవస్వతోఽన్తకః।

శమనః - యమరాట్ ॥జ్॥-యమః-కాలః-దణ్డధరః-శ్రాద్ధదేవః-వైవస్వతః-అన్తకః ॥పు॥ ౧౪ యముని పేళ్లు, Yama, the Judge of departed souls, यम.

రాక్షసః కోణపః క్రవ్యాత్క్రవ్యాదోఽస్రప ఆశరః ॥౫౬॥ రాత్రిఞ్చరో రాత్రిచరః కర్బురో నికషాత్మజః। యాతుధానః పుణ్యజనో నైరృతో యాతు రక్షసీ॥

రాక్షసః-కోణపః-(పా) కౌణపః-క్రవ్యాత్ ॥ద్॥ క్రవ్యాదః-అస్రపః (పా) ఆశ్రపః-ఆశరః (పా)ఆసురః-రాత్రిఞ్చరః-రాత్రిచరః-కర్బురః (పా) కర్చరః - నికషాత్మజః - యాతుధానః-పుణ్యజనః-నైరృతః ॥పు॥ యాతు ॥న॥ రక్షః ॥స్, న॥ ౧౫ - నిరృతిపేళ్లు, (రాక్షసవాచకములు) A Giant, राक्षस.

ప్రచేతా వరుణః పాశీ యాదసాం పతిరప్పతిః॥

ప్రచేతాః ॥స్॥ వరుణః - పాశీ॥న్॥-యాదసాంపతిః - అప్పతిః ॥పు॥ ౫ - వరుణుని పేళ్లు, The Regent of water, वरुण देव.

శ్వసన స్స్పర్శనో వాయుర్మాతరిశ్వా సదాగతిః ॥౬౧॥ పృషదశ్వో గన్ధవహో గన్ధవాహోఽనిలాఽఽశుగాః। సమీర మారుత మరుజ్జగత్ప్రాణ సమీరణాః। నభస్వద్వాత పవన పవమాన ప్రభఞ్జనాః॥

శ్వసనః - స్పర్శనః - వాయుః-మాతరిశ్వా ॥న్॥ - సదాగతిః - పృషదశ్వః-గన్ధవహః-గన్ధవాహః-అనిలః-ఆశుగః-సమీరః-మారుతః - మరుత్-జగత్ప్రాణః- సమీరణః-నభస్వాన్ ॥త్॥ - వాతః - పవనః-పవమానః-ప్రభఞ్జనః ॥పు॥ ౨౦-వాయుదేవుని పేళ్లు, Air or Wind, वायुदेव.

[ప్రకమ్పనో మహావాతో ఝంఝావాతస్సవృష్టికః॥ టీక. ప్రకమ్పనః - మహావాతః - ఝంఝావాతః - సవృష్టికః=గాలితో కూడిన వాన అధిక పాఠము.] Violent wind, झंझावात.

ప్రాణోఽపానస్సమా న శ్చోదాన వ్యానౌ చ వాయవః ॥౬౩॥	ప్రాణః-అపానః-సమానః-ఉదానః-వ్యానః ౫. ఇమే=ఇవి, శరీరస్థా=శరీరమునందుండు, వాయవః = వాయువులపేళ్లు, Five vital airs, पंच वायु.
శరీరస్థా ఇమే	[(హృది) ప్రాణో (గుదే)ఽపాన స్సమానో (నాభిసంస్థితః)। ఉదానః (కణ్ఠదేశస్థో) వ్యాన (స్సర్వశరీరగః)॥ నాగశ్చకూర్మ కృకరో దేవ దత్తో ధనఞ్జయః। (వాగ్ద్వారే) నాగ (ఆఖ్యాతః) కూర్మ (ఉన్మీలనేస్మృతః)॥ కృకరా (చ్ఛుతం జ్ఞేయం) దేవదత్తా (ద్విజృమ్భణమ్)। (నజహాతి మృతం వాపి సర్వవాపీ) ధనఞ్జయః॥] అధికపాఠము.
రంహస్తరసీతు రయ స్స్యదః। జవోఽథ	రంహః-తరః ॥స, న॥-రయః-స్యదః-జవః ॥పు॥ ౫ - వేగముతోఁగూడిన గమనముపేళ్లు, Speed, चाल.
శీఘ్రం త్వరితం లఘు క్షిప్ర మరం ద్రుతమ్॥ సత్వరం చపలం తూర్ణ మవిలమ్బిత మాశు చ।	శీఘ్రమ్-త్వరితమ్-లఘు-క్షిప్రమ్-అరమ్-ద్రుతమ్ - సత్వరమ్ - చపలమ్ - తూర్ణమ్-అవిలమ్బితమ్-ఆశు ॥న॥ ౧౧-శీఘ్రముగా, (లేక) శీఘ్రమైనది, Quick or swiftly, जल्दी से.
సతతానారతాశ్రాన్త సన్తతావిరతానిశమ్॥ నిత్యానవరతాజస్ర(మ	సతతమ్-అనారతమ్-అశ్రాన్తమ్-సన్తతమ్-అవిరతమ్-అనిశమ్-నిత్యమ్-అనవరతమ్ - అజస్రమ్॥ ౯. ఎడతెగక (లేక) ఎడతెగనిది, Continuous or Continually, निरन्तर.
ప్య)థాతిశయోభరః। అతివేల భృశాత్యర్థా తిమాత్రోద్గాఢ నిర్భరమ్॥౬౬॥ తీవ్రైకాన్త నితాన్తాని గాఢ బాఢ	అతిశయః-భరః-అతివేలమ్-భృశమ్-అత్యర్థమ్-అతిమాత్రమ్ - ఉద్గాఢమ్ - నిర్భరమ్ - తీవ్రమ్ - ఏకాన్తమ్ - నితాన్తమ్-గాఢమ్ - బాఢమ్ - దృఢమ్ - ౧౪. అతిశయముపేళ్లు, Much or excessive, ज्यादा.

దృఢానిచ। (క్లీబేశీఘ్రా ద్యసత్త్వేస్యా త్త్రిష్వే షాంభేద్యగామియత్)

శీఘ్ర)శబ్దము మొదలు దృఢశబ్దమువఱకుఁ గల శబ్దములలో అతిశయభరశబ్దములు రెండును నిత్య పుంలింగములు. తక్కిన శబ్దములు క్రియావిశేషణములైనను, గుణవాచకములైనను ।న। ఈ శబ్దములలో నేశబ్దము విశేష్యముతోఁ గూడునో యది ॥త్రి॥

కుబేర • స్త్ర్యమ్బకసఖో యక్షరాడ్గుహ్యకేశ్వరః। మనుష్యధర్మా ధనదో రాజరాజో ధనాధిపః॥ కిన్నరేశో వైశ్రవణః పౌలస్త్య నరవాహనః। యక్షైకపిఙ్గైలబిల శ్రీదపుణ్యజనేశ్వరాః॥

కుబేరః-త్ర్యమ్బకసఖః-యక్షరాట్ ॥జ్॥ గుహ్యకేశ్వరః-మనుష్యధర్మా ॥న్॥ - ధనదః- రాజరాజః - ధనాధిపః-కిన్నరేశః-వైశ్రవణః- పౌలస్త్యః-నరవాహనః-యక్షః-ఏకపిఙ్గః- ఐలబిలః-శ్రీదః-పుణ్యజనేశ్వరః-॥పు॥ ౧౭ - కుబేరుని పేళ్లు. Kubera, the God of riches, कुबेर.

(అస్యోద్యానం) చైత్రరథం (పుత్త్రస్తు) నలకూబరః। కైలాసః (స్థాన)మలకా(పూర్విమానంతు)పుష్పకమ్॥ ౭౦ (స్యా) త్కిన్నరః కింపురుష స్తురఙ్గవదనో మయుః। నిధి(ర్నా) శేవధి (ర్భేదాః) పద్మశఙ్ఖాదయో (నిధేః)॥ ౭౧॥ [మహాపద్మశ్చ పద్మశ్చ శఙ్ఖో మకర

చైత్రరథమ్ ॥న॥ ౧-కుబేరుని తోఁటపేరు. నలకూబరః ॥పు॥ ౧ - అతనికుమారుని పేరు. కైలాసః ॥పు॥ ౧ - అతని యునికిపట్టుపేరు. అలకా ॥స్త్రీ॥ ౧ - అతని పట్టణముపేరు. పుష్పకమ్ ॥న॥ ౧-అతని విమానముపేరు. కిన్నరః- కింపురుషః-తురఙ్గవదనః - మయుః ॥పు॥ ౪- కిన్నరులపేళ్లు. కొందఱీ నాలుగును నాలుగు జాతులందురు. నిధిః-శేవధిః॥ (పా) సేవధిః॥ పు॥ ౨-నిధిపేళ్లు, Treasure, निधि. పద్మశఙ్ఖాదయః=పద్మము శఙ్ఖము మొదలైనవి, నిధేః= నిధియొక్క, భేదాః = భేదములు. పద్మము శఙ్ఖము మొదలయినవి తొమ్మిది నిధిభేదము

కచ్ఛపౌ। ముకున్దకున్ద నీలాశ్చ ఖర్వాశ్చ నిధయో నవ॥]	లనుట. Auriferous gems. [మహాపద్మః, పద్మః, శఙ్ఖః, మకరః, కచ్ఛపః, ముకున్దః, కున్దః,నీలః, ఖర్వః ॥పు॥] ఇవి నవనిధిభేదములు. सुवर्णपूर्ण रत्न.
ఇతి స్వర్గవర్గః.	స్వర్గముతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

ద్యోదివౌ (ద్వే స్త్రియా).మభ్రం వ్యోమ పుష్కర మమ్బరమ్॥ నభోఽన్తరిక్షం గగన మనన్తం సురవర్త్మ ఖమ్। వియద్విష్ణుపదం (వాతుపుం) స్యాకాశ విహాయసీ॥ [విహాయ సోఽపినాకోఽపి ద్యు రపి స్యాత్తదవ్యయమ్। తారాపథ శ్శబ్దగుణో మేఘద్వారం మహాబిలమ్॥]	ద్యౌః॥ఓ॥-ద్యౌః-॥వ్॥సీ॥-అభ్రమ్-వ్యోమన్॥ పుష్కరమ్-అమ్బరమ్-నభః ॥స్॥ - అన్తరిక్షమ్ - గగనమ్ - అనన్తమ్-సురవర్త్మ॥న్ ఖమ్-వియత్-విష్ణుపదం ॥న॥ - ఆకాశం-విహాయః ॥స్, ప్న॥ ౧౬ - ఆకాశముపేళ్లు, The sky or atmosphere, आसमान. [విహాయసః-నాకః ॥పు॥ - ద్యుః ॥అవ్య॥ తారాపథః-శబ్దగుణః ॥పు॥ - మేఘద్వారమ్ మహాబిలమ్॥న॥ అధికపాఠము.]
ఇతి వ్యోమవర్గః.	ఆకాశముతోఁ జేరినపదసమూహము ముగిసెను.

దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ హరితశ్చ (తాః)	దిశః॥శ్॥-కకుభః॥భ్॥-కాష్ఠాః-ఆశాః॥అ హరితః॥త్॥సీ॥బ॥ ౫-దిక్సామాన్యనామములు. Quarters of the world, Region, Direction, दिशा.
ప్రాచ్యవాచీ ప్రతీచ్య (స్తాః పూర్వదక్షిణపశ్చిమాః)।	ప్రాచీ-అవాచీ (పా) అపాచీ-ప్రతీచీ॥సీ॥3 వరుసగాఁ బూర్వ East, पूर्व; దక్షిణ South दक्षिण; పశ్చిమ West, पश्चिम దిక్కులపేళ్లు

(ఉత్తరాది) గుదీచీ

ఉదీచీ ॥స్త్రీ॥ ౧-ఉత్తరదిక్కుపేరు, North- उत्तर.

స్యా)ద్దిశ్యంతు (త్రిషు
దిగ్భవే)॥[(అవాగ్భవ)
మవాచీనా ముదీచీన
ముదగ్భవమ్)। (ప్ర
త్యగ్భవం)• ప్రతీచీనం
ప్రాచీనం (ప్రాగ్భవం
త్రిషు)॥]

దిశ్యమ్ ॥త్రి॥ ౧ - దిక్కులందుఁ బుట్టిన వస్తువుపేరు. What is produced in a direction, दिशा का. [అవాచీనమ్ = దక్షిణ దిక్కునఁ బుట్టినది, Southern, दक्षिणी. ఉదీచీన = ఉత్తరదిక్కునఁ బుట్టినది, Northern, उत्तरी. ప్రతీచీనమ్ = పడమటిదిక్కునఁ బుట్టినది, Western, पश्चिमी. ప్రాచీనమ్ = తూర్పు దిక్కునఁ బుట్టినది, Eastern, पूर्वी.]

ఇన్ద్రో వహ్నిః పితృప
తి ర్నైరృతో వరుణో
మరుత్। కుబేర ఈశః
పతయః పూర్వాదీ
నాం దిశాం క్రమా
త్)॥ ౭౬॥

ఇన్ద్రః - వహ్నిః-పితృపతిః-నైరృతః-వరుణః-మరుత్-కుబేరః-ఈశః॥పు॥ ౮ క్రమాత్ = వరుసగా, పూర్వాదీనామ్ = తూర్పు మొదలైన, దిశామ్ = (ఎనిమిది) దిక్కులకు, పతయః = అధిపతులపేళ్లు, Regents of quarters and points, दिक्पालक.

ఐరావతః పుణ్డరీకో
వామనః కుముదోఽఞ్జ
నః। పుష్పదన్త స్సార్వ
భౌమ స్సుప్రతీక (శ్చది
గ్గజాః)॥ (కరి)ణ్యోఽ
భ్రముః కపిలా పిఙ్గలా
ఽనుపమా (క్రమా
త్)। తామ్రపర్ణీ శుభ్ర
దన్తీ చాఙ్గనాచాఞ్జనా
వతీ॥ ౭౭॥

ఐరావతః - పుణ్డరీకః-వామనః-కుముదః-అఞ్జనః-పుష్పదన్తః-సార్వభౌమః - సుప్రతీకః ॥పు॥ ౮-దిగ్గజాః - (వరుసగా నెనిమిది) దిగ్గజములపేళ్లు. Elephants belonging to the Eight Regents, दिक्पाल कों के हाथी.

అభ్రముః-కపిలా-పిఙ్గలా-అనుపమా-తామ్రపర్ణీ-(పా) తామ్రకర్ణీ-శుభ్రదన్తీ, అఙ్గనా అఞ్జనావతీ ॥స్త్రీ॥ ౮ - క్రమాత్ = వరుసగా, కరిణ్యః = అష్టదిగ్గజముల భార్యలపేళ్లు, दिक्पालकों को स्त्रियाँ.

(క్లీబావ్యయ)న్త్వప
దిశం (దిశోర్మధ్యే)

అపదిశమ్ ॥న, అవ్య॥-విదిక్ ॥స్త్రీ॥ ౨-దిశోర్మధ్యే = రెండుదిక్కులనడుమ నుండెడు మూల

విదిక్ (స్త్రియామ్)। అభ్యన్తరం త్వన్తరాలం చక్రవాలం తు మణ్డలమ్॥ ౭౮॥

దిక్కు-పేళ్లు, Intermediate point, बीचका प्रदेश. అభ్యన్తరమ్ - అన్తరాలమ్ ॥న॥ ౨-మధ్యప్రదేశము పేళ్లు, Included space, చక్రవాలమ్ - మణ్డలమ్ ॥న॥ ౨-మణ్డలాకారమైన వస్తువు పేళ్లు, The sensible horizon; or any arc and circumference, गोलाकार जगह.

అభ్రం మేఘో వారివాహః। స్తనయిత్నుర్బలాహకః। ధారాధరో జలధర స్తటిత్వాన్వారిదోఽమ్బుభృత్॥ ఘనజీమూత ముదిరజలముగ్ధూమయోనయః। కాదమ్బినీ మేఘమాలా (త్రిషు మేఘభవే) ఽభ్రియమ్। స్తనితం గర్జితం (మేఘనిర్ఘోషో) రసితాది చ। శమ్పాశతహ్రదాహ్రాదిన్యైరావత్యః క్షణప్రభా॥ తటిత్సౌదామనీవిద్యుచ్చఞ్చలా చపలాఽపి చ। స్ఫూర్జథుర్వజ్రనిర్ఘోషో మేఘజ్యోతిరిరమ్మదః ॥౮౨॥ ఇన్ద్రాయుధం శక్రధను (స్తదేవఋజు) రోహితమ్॥ (వృష్టిర్వర్షం తద్విఘా

అభ్రమ్ ॥న॥-మేఘః-వారివాహః-స్తనయిత్నుః - బలాహకః - ధారాధరః-జలధరః-తటిత్వాన్ ॥త్॥ - వారిదః-అమ్బుభృత్-ఘనః-జీమూతః - ముదిర - జలముక్ ॥చ్॥ ధూమయోనిః ॥పు॥ ౧౫ మేఘము పేళ్లు, A cloud, बादल.

కాదమ్బినీ - మేఘమాలా ॥సీ॥ ౨ మేఘపంక్తి, A line of clouds, मेघोंकी पंक्ति. అభ్రియమ్ ॥త్రి॥ ౧ - మేఘభవే = మేఘమునందుఁ బుట్టిన జలాదులు. స్తనితమ్-గర్జితమ్-రసితమ్ ॥న॥ 3 - మేఘములధ్వని - అనఁగా నుఱుము, The rattling of thunder, मेघ का गर्जन. ఆదిశబ్దముచేత స్వనిత ధ్వనితాదులగు పేళ్లును గలవు. శంపా(పా)సంపా-శతహ్రదా - హ్రాదినీ - ఐరావతీ-క్షణప్రభా-తటిత్ -సౌదామనీ-(సౌ)సౌదామినీ-విద్యుత్ -చఞ్చలా-చపలా ॥సీ॥ ౧౦-మెఱుము, Lightning, बिजली. స్ఫూర్జథుః-వజ్రనిర్ఘోషః (పా) వజ్రనిష్పేషః ॥పు॥ ౨ - వజ్రఘట్టనమువలనఁ గలిగిన మ్రోఁత, A clap of thunder, गर्जन. మేఘజ్యోతిః ॥స్, న॥ - ఇరమ్మదః

తే) వగ్రహాఽవగ్రహౌ (సమౌ) ॥౯౩॥ ధారాసమ్పాత ఆసారః సీకరోఽమ్బుకణః (స్మృతః)। వర్షోపలస్తు కరకా (మేఘచ్ఛన్నేఽహ్ని) దుర్దినమ్॥ ౯౪॥

॥పు॥ ౨-మేఘమునందున్న తేజస్సు, A flash of lightning. ఇన్ద్రాయుధమ్ - శక్రధనుః ॥ష్॥న॥ ౨-ఇన్ద్రధనుస్సు, Rainbow, इन्द्रधनुष. రోహితమ్ ॥న॥ ౧-ఋజు = చక్కఁగా నున్న యాధనుస్సు, Indra's bow unbent. వృష్టిః ॥స్త్రీ॥-వర్షమ్ ॥న॥ ౨-వాన, Rain, वर्षा. వగ్రహః-అవగ్రహః ॥పు॥ ౨ - తద్విఘాతే = ఆవర్షము యొక్క విఘ్నమునందు వర్తించును. అనఁగా ననావృష్టి, Drought, अनावृष्टि. ధారాసమ్పాతః - ఆసారః ॥పు॥ ౨ - జడివాన, A hard shower, मूसलधार वर्षा శీకరః - అమ్బుకణః ॥పు॥ ౨-తుంపురులు, Thin rain. వర్షోపలః ॥పు॥-కరకా ॥స్త్రీ॥ (పా) కరకః ॥పు॥ ౨ - వడగండ్లు, Hail, ओला. దుర్దినమ్ ॥న॥ ౧ - మేఘచ్ఛన్నే = మేఘముచేతఁ గప్పఁబడిన, అహ్ని = దినము, A cloudy day, मेघाच्छादित दिन.

అన్తర్ధా వ్యవధా (పుంసి) త్వన్తర్ధి రపవారణమ్। అపిధాన తిరోధాన పిధానాఽచ్ఛాదనాని చ॥

అన్తర్ధా-వ్యవధా ॥స్త్రీ॥-అన్తర్ధిః ॥పు॥-అపవారణమ్-అపిధానమ్-తిరోధానమ్-పిధానమ్-ఆచ్ఛాదనమ్ ॥న॥ ౭-కప్పుటపేళ్లు, Covering disappearance, or concealment, ढकना.

హిమాంశుశ్చన్ద్రమాశ్చన్ద్ర ఇన్దుః కుముదబాన్ధవః। విధుస్సుధాంశుశ్శుభ్రాంశు రోషధీశో నిశాపతిః॥ ౯౫॥ అబ్జో జైవాతృక స్సోమో గ్లౌర్మృగా

హిమాంశుః - చన్ద్రమాః ॥స్॥ చన్ద్రః - ఇన్దుః - కుముదబాన్ధవః - విధుః-సుధాంశుః - శుభ్రాంశుః-ఓషధీశః-నిశాపతిః-అబ్జః - జైవాతృకః - సోమః - గ్లౌః-మృగాఙ్కః-కలానిధిః-ద్విజరాజః - శశధరః - నక్షత్రేశః-క్షపాకరః ॥పు॥ ౨౦-చంద్రుని పేళ్లు, The moon, चन्द्र.

జ్కః కలానిధిః। ద్విజ
రాజ శ్శశధరో నక్ష
త్రేశః క్షపాకరః॥౧౭॥

కలాతు (షోడశో భా
గో) బిమ్బో (ఽస్త్రీ)
మణ్డలం (త్రిషు)॥

కలా ॥స్త్రీ॥ ౧-చంద్రునియొక్క పదియాఱవ పాలిపేరు, A digit; a phase of the moon; **चन्द्रका सोलहवाँ भाग.** బిమ్బః ॥పు॥ మణ్డలమ్ ॥త్రి॥ ౨ - చంద్ర సూర్య మండలముల పేళ్లు, The disc of the sun or moon; **चन्द्र मण्डल.**

భిత్తం శకల ఖణ్డే
(వాపుం) స్యర్ధో ఽర్ధం
(సమేఽంశకే)॥ చన్ద్రి
కా కౌముదీజ్యోత్స్నా
ప్రసాద (స్తు) ప్రసన్న
తా। కలఙ్కాఙ్కౌ
లాఞ్ఛనంచ చిహ్నం
లక్ష్మ చ లక్షణమ్॥
౧౮॥ [పాఠః కేతు
ర్ధ్వజో లిఙ్గం నిమిత్తం
వ్యఞ్జనం పదమ్। ప్రజ్ఞా
నంచా ప్యభిజ్ఞానం
లలామంచ లలామచ]

భిత్తమ్ ॥న॥ - శకలమ్-ఖణ్డమ్ ॥పు॥-అర్ధః ॥పు॥ ౪-తునుకపేళ్లు, A part, **हिस्सा.** అర్ధ శబ్దము సమాంశమును జెప్పునపుడు ॥న॥, Half, आध. చన్ద్రికా-కౌముదీ-జ్యోత్స్నా ॥స్త్రీ॥ ౩-వెన్నెలపేళ్లు, Moonlight, **चांदनी** ప్రసాదః ॥పు॥-ప్రసన్నతా ॥స్త్రీ॥ ౨-నిర్మలత్వము పేళ్లు, purity; clearness; brightness **निर्मलता.** కలఙ్కః-అఙ్కః ॥పు॥-లాఞ్ఛనమ్-చిహ్నమ్ - లక్ష్మ ॥న॥ - లక్షణమ్ ॥న॥ ౬-గుఱుతుపేళ్లు, A spot or mark; stigma **चिह्न.** [పాఠః ॥స్త్రీ॥-కేతుః-ధ్వజః-లిఙ్గమ్-నిమిత్తమ్ - వ్యఞ్జనమ్ - పదమ్-ప్రజ్ఞానమ్-అభిజ్ఞానమ్-లలామమ్-లలామ ॥న॥ అధికపాఠము.

సుషమా (పరమా శో
భా) శోభాకాన్తిర్ద్యుతి
శ్ఛవిః। అవశ్యాయస్తునీ
హార స్తుషార స్తుహినం
హిమం ॥౧౯॥ ప్రాలే
యం మిహికాచాథ

(అస్యోపరి) ప్రగణ్డ (స్స్యాత్)	ప్రగణ్డః॥ పు॥ ౧-అస్యోపరి=చంకవఱకునున్న మోఁచేతిమీఁదిచేతిపేరు, Humerus, प्रगंड.
ప్రకోష్ట (స్తస్యచాప్యధః)॥ ౩౪౦॥	ప్రకోష్టః॥ పు॥ ౧-తస్యఅధః=మణికట్టువరకు నున్న మోఁచేతి క్రిందటిముంజేతిపేరు, A fore-arm, प्रकोष्ठ.
(మణిబన్ధా దాకని	కరభః॥ పు॥ ౧-మణిబన్ధాత్ =మణికట్టు

ష్ఠం కరస్య) కరభో (బహిః)।

మొదలు, ఆకనిష్ఠమ్ = చిటికెనవ్రేలివఱకు, కరస్య = చేతియొక్క, బహిః = వెలుపలి భాగము, Metacarpus, करपृष्ठ.

పఞ్చశాఖ శ్శయః పాణి

పఞ్చశాఖః-శయః (పా) శమః-పాణిః॥ పు॥ ౩-మణికట్టునుండి వ్రేళ్లతోఁగూడినచేయిపేళ్లు, A hand, हथेली.

స్తర్జనీ (స్యా) త్ప్రదేశినీ॥ ౩౮౧॥

తర్జనీ - ప్రదేశినీ (పా) ప్రదేశనీ॥ స్త్రీ॥ ౨- జుట్టనవ్రేలి పేళ్లు, A fore-finger, तर्जनी.

అఙ్గుల్యః కరశాఖాః (స్స్యుః)

అఙ్గులీ (పా) అఙ్గులిః - కరశాఖా॥ స్త్రీ॥ ౨- సామాన్యముగా వ్రేళ్లపేళ్లు, Fingers, अंगुलियाँ.

(పుం) స్యఙ్గుష్ఠః ప్రదేశినీ। మధ్యమాఽనామికా (చాపి) కనిష్ఠా (చేతి తాః క్రమాత్)॥ ౩౮౨।

అఙ్గుష్ఠః॥ పు॥ పెనువ్రేలు, The thumb, अंगूठा. ప్రదేశినీ॥ స్త్రీ॥ జుట్టనవ్రేలు, Fore-Finger, तर्जनी. మధ్యమా॥ స్త్రీ॥ నడిమివ్రేలు, Middle finger, मध्यमा. అనామికా॥ స్త్రీ॥ దర్భవ్రేలు, Ring finger, अनामिका. కనిష్ఠా॥ స్త్రీ॥ (పా) కనిష్ఠికా, కన్యసా, కనీనీ, కనీనికా = చిటికెనవ్రేలు, Little finger, कनिष्ठा.

పునర్భవః కరరుహో నఖో (ఽస్త్రీ) నఖరో (ఽస్త్రియామ్)।

పునర్భవః (పా) పునర్నవః-కరరుహః॥ పు॥ నఖః॥ ప్న॥ నఖరః॥ ప్న॥ (పా) త్రి॥ ౪-గోరుపేళ్లు, A nail, नाखून.

ప్రాదేశతాలగోకర్ణా (స్తర్జన్యాదియుతే తతే॥ ౩౮౩॥ అఙ్గుష్ఠే)

ప్రాదేశః॥ పు॥ = లోఁడి తెడు, Spithama. తాలః॥ పు॥ గోకర్ణః॥ పు॥ = జుత్తిలి, ఈ ౩-ను, తర్జన్యాదియుతే = వరుసగా జుట్టనవ్రేలు నడిమివ్రేలు దర్భవ్రేళ్లతోఁ గూడి, తతే = పఱుపఁ

బడిన, అఙ్గుష్ఠే = పెనువ్రేలిచేతఁ గొలిచిన, ౩-కొలఁతలపేళ్లు, A short span.

(సకనిష్ఠే స్యా) ద్వితస్తిర్ద్వాదశాఙ్గులః।

వితస్తిః॥ పు॥ (పా)॥సీ॥ ద్వాదశాఙ్గులః॥పు॥ ౨-సకనిష్ఠేస్యాత్ = చిటికెనవ్రేలితోఁగూడ పఱుపఁబడిన పెనువ్రేలిచేఁ గొలిచిన కొలఁత పేళ్లు, జేనెఁడు, A long span.

(పాణౌ) చపేట ప్రతలప్రహస్తా(విస్తృతాఙ్గులౌ)॥ ౩౮౪॥

చపేటః-ప్రతలః-ప్రహస్తః॥ పు॥ ౩-విస్తృతాఙ్గులౌ = చాచినవ్రేళ్లుగల యఱచేతిపేళ్లు, The palm with extended fingers, हथेली.

(ద్వౌ సంహతౌ) సంహతలః (ప్రతలౌ వామదక్షిణౌ)।

సంహతలః (పా) సింహతలః॥ పు॥ ౧-సంహతౌ = చాఁచినవ్రేళ్లుగలిగి కూడియున్న, ద్వౌ వామదక్షిణౌ ప్రతలౌ = ఎడమ కుడి చేతులు రెంటికిని పేరు, అనఁగా మ్రొక్కెడు చేతులు, Both such palm joined.

(పాణిర్నికుబ్జః) ప్రసృతిః

ప్రసృతిః॥ సీ॥ (పా)॥ పు॥ ౧-నికుబ్జః=వంపఁబడిన, పాణిః=అఱచేతిపేరు, చేర, పుడిసిలియు, The palm bent as if to hold a liquid, चुल्लू.

(తౌయుతా)(వఞ్జలిః (పుమాన్)॥ ౩౮౫॥

అఞ్జలిః॥ పు॥ ౧-యుతౌ = వంటికూర్పఁబడిన, తౌ = ఆ రెండు చేతులు, దోసిలి, Both such palms joined, अंजलि.

(ప్రకోష్ఠే విస్తృతకరే) హస్తో

హస్తః॥ పు॥ ౧-విస్తృతకరే=చాపఁబడిన యఱచేయిగల, ప్రకోష్ఠే=ముంజేయి, మూర, A cubit, हाथ.

(ముష్ట్యాతుబద్ధయా। స) రత్ని (స్స్యా)

రత్నిః॥ పు॥ (పా)॥ సీ॥ ౧-ముడువఁబడిన యఱచేతితోఁగూడిన మూరపేరు, పిడిమూర. A short cubit.

దరత్ని (స్తు నిష్క-
నిష్ఠేన ముష్టినా)॥
౩౮౬॥

అరత్నిః॥ పు॥ (పా) సీ॥ ౧-నిష్కనిష్ఠేన= చాఁచిన చిటికెనవ్రేలుగల, ముష్టినా=పిడికిలితోఁ గూడిన యీ మూరపేరు, A cubit from the elbow to the tip of the little finger.

వ్యామో (బాహ్వో
స్సకరయో స్తతయో
స్తిర్యగన్తరమ్)।

వ్యామః॥ పు॥ ౧-సకరయోః=అఱచేతులతోఁ గూడుకొని, తిర్యక్ = అడ్డముగా, తతయోః = చాపఁబడిన, బాహ్వోః = భుజములయొక్క, అన్తరమ్ = నడుముచేరు పేరు, బార, A fathom Orgya.

(ఊర్ధ్వవిస్తృతదోః
పాణినృమానే) పౌరు
షం(త్రిషు)॥ ౩౮౭॥

పౌరుషమ్॥ త్రి॥ ౧ - ఊర్ధ్వవిస్తృతదోః పాణినృమానే=మీఁదికిఁ జాఁపఁబడిన బాహువులతోఁ గూడిన యఱచేతులు గల పురుషుని ప్రమాణమునకు పేరు, మానిసి చేయెత్తు పొడవు, The measure of a man's reach.

కణ్ఠో గలో (ఽథ)

కణ్ఠః - గలః॥ పు॥ ౨ - కుత్తుక పేళ్లు, The throat, कंठ.

గ్రీవాయాం శిరో
ధిః కన్ధరే (త్యపి)।

గ్రీవా-శిరోధిః॥సీ॥కన్ధరా॥సీ॥ ౩-మెడపేళ్లు, The neck, गर्दन.

కమ్బుగ్రీవా(త్రిరే
ఖాసా)

కమ్బుగ్రీవా॥ సీ॥ ౧-త్రిరేఖాసా=మూఁడు రేఖలుగల యీ మెడ పేరు, A conch-shaped neck, कंबुग्रीवा.

ఽవటుర్ఘాటా కృకా
టికా॥ ౩౮౮॥

అవటుః॥ పు॥ ఘాటా - కృకాటికా॥ సీ॥ ౩-పెడతలపేళ్లు, Back of the neck.

వక్త్రాస్యే వదనం
తుణ్డమాననం లపనం
ముఖమ్। (క్లీబే)

వక్త్రమ్ - ఆస్యమ్-వదనమ్-తుణ్డమ్-ఆననమ్ - లపనమ్ - ముఖమ్॥ న॥ ౭-నోటిపేళ్లు, మోము, The mouth; the face, मुंह.

ఘ్రాణం గన్ధవహా ఘోణా నాసా చ నాసికా॥ ౩౮౯॥	ఘ్రాణమ్॥ న॥ గన్ధవహా - ఘోణా-నాసా (పా) నస్యా - నాసికా॥ సీ॥ ౪-ముక్కు పేళ్లు, The nose, नाक.
ఓష్ఠాధరౌ (తు) రదనచ్ఛదౌ దశనవాససీ।	ఓష్ఠః - అధరః - రదనచ్ఛదః॥ పు॥ దశనవాసః॥ స్, న॥ ౪ - పెదవి పేళ్లు, The lips, ओंठ.
(అధస్తా) చ్చిబుకం	చిబుకమ్॥ న॥ ౧-అధస్తాత్ = పెదవిదిగువనున్న గడ్డము పేరు, The chin, चिबुक.
గణ్డౌ కపోలౌ	గణ్డః - కపోలః॥ పు॥ ౨ - చెక్కిలి పేళ్లు, The cheek, गाल.
(తత్పరా) హనుః। ౩౯౦॥	హనుః॥ సీ॥ (పా) పు॥ ౧ - తత్పరా = ఆ చెక్కిళ్లమీఁది భాగమునకుఁగాని వెనుకటిభాగమునకుఁగాని పేరు, వెలిదవుడలును, The jaw, जबड़.
రదనా దశనా దన్తా రదా	రదనాః-దశనాః-దన్తాః-రదాః॥ పు, బ॥ ౪-పండ్ల పేళ్లు, Teeth, दाँत.
స్తాలు (తు) కాకుదమ్।	తాలు॥ ఉ॥ (పా) న్॥ కాకుదమ్॥ న॥ ౨-దవుడల పేళ్లు, తాలువులు, The palate, तालु.
రసజ్ఞా రసనా జిహ్వా	రసజ్ఞా-రసనా-జిహ్వా॥ సీ॥ ౩-నాలుక పేళ్లు, The tongue, जीभ.
(ప్రాన్తావోష్ఠస్య) సృక్వణీ॥ ౩౯౧॥	సృక్వణీ॥ న్॥ (పా) సృక్వ॥ న॥ ౧-ఓష్ఠస్య = పెదవియొక్క, ప్రాన్తౌ = కడపటిభాగముల పేరు, సెలవులు, The corners of the mouth.
లలాట మలికం	లలాటమ్-అలికమ్ (పా) అలీకమ్॥ న॥ గోధిః॥

రూర్ధ్వే దృగ్భ్యాం) భ్రువౌ (స్త్రియామ్)।	భ్రూః॥ స్త్రీ॥ ౧ - దృగ్భ్యాముార్ధ్వే=కంటి మీఁదిభాగముల పేరు, కనుబొమలు, The eye-brows, भौंहें.
కూర్చ (మస్త్రీ భ్రు వోర్మధ్యం)	కూర్చమ్॥ పున్న॥ ౧ - భ్రువోర్మధ్యమ్=కనుబొమల నడుముపేరు, The space between the eye-brows, कूर्च.
తారకా (ఽక్ష్ణః) కనీనికా॥ ౩౫౨॥	తారకా-కనీనికా॥ స్త్రీ॥ ౨-కంటినల్లగ్రుడ్డు పేళ్లు, Pupil of the eye, तारा.
లోచనం నయనం నేత్రమీక్షణం చక్షు రక్షిణీ। దృగ్దృష్టీ	లోచనమ్-నయనమ్-నేత్రమ్-ఈక్షణమ్-చక్షుః॥ స॥ అక్షి॥ న॥ దృక్॥ శ్॥ దృష్టిః॥ స్త్రీ॥ ౮-కన్నులపేళ్లు, An eye, आंख.
చాశ్రు నేత్రాంబు రోదనంచాస్రమస్రుచ॥ ౩౫౩॥	అశ్రు - నేత్రాంబు-రోదనమ్-అస్రమ్(పా) అశ్రమ్-అస్రు॥ ౫-కన్నీళ్ల పేళ్లు, A tear, आंसू.
అపాఙ్గౌ (నేత్రయో రన్తౌ)	అపాఙ్గః॥ పు॥ ౧-నేత్రయోః=నేత్రముల యొక్క, అన్తౌ=కడలపేరు, కడగన్ను, The outer corner of the eye, अपांग.
కటాక్షో (ఽపాఙ్గద ర్శనే)।	కటాక్షః॥ పు॥ ౧-అపాఙ్గదర్శనే=కడగంటి చూపుపేరు, A glance or side-look, कटाक्ष.
కర్ణశబ్దగ్రహౌ శ్రో త్రం శ్రుతిః (స్త్రీ) శ్ర వణం శ్రవః॥ ౩౫౪॥	కర్ణః-శబ్దగ్రహః॥ పు॥ శ్రోత్రమ్॥ న॥ శ్రుతిః॥ స్త్రీ॥ శ్రవణమ్-శ్రవః॥ స, న॥ ౬-చెవులపేళ్లు, The ear, कान.
ఉత్తమాఙ్గం శిరశ్శీ ర్షంమూర్ధా (నా) మస్త కో(ఽస్త్రియామ్)।	ఉత్తమాఙ్గమ్ - శిరః॥ స॥ శీర్షమ్॥ న॥ మూర్ధా॥ న్, పు॥ మస్తకః॥ పున్న॥ (మ)మస్తః॥ ౫-తలపేళ్లు, శిరః-అని అకారాంత పుల్లింగము, The head, शिर.

చికురః కున్తలో వాలః కచః కేశశ్శిరోరుహాః॥ ౩౯౫॥	చికురః-కున్తలః-వాలః-కచః-కేశః-శిరోరుహః॥ పు॥ ౬ – తలవెండ్రుకల పేళ్లు, The hair, बाल.
(తద్వృన్దే) కైశికం కైశ్య	కైశికమ్-కైశ్యమ్॥ న॥ ౨ – తద్వృన్దే=ఆ వెండ్రుకలయొక్క సమూహము పేళ్లు, The hair of head, बाल.
మలకాశ్చూర్ణకున్తలాః।	అలకాః॥ పు॥ (పా) న॥ చూర్ణకున్తలాః॥ పు॥ ౨-కురుల పేళ్లు, నెఱికురులు, Curls, घुंघराले-बाल.
(తేలలాటే) భ్రమరకాః	భ్రమరకాః॥ పు॥ ౧-లలాటే=నొసటిమీఁద వ్రాలెడి, తే=ఆ కురుల పేరు, ముంగురులు, Curls on the forehead, भ्रमरक. (నెఱి కురులు)
కాకపక్షశ్శిఖణ్డకః॥ ౩౯౬॥	కాకపక్షః-శిఖణ్డకః॥ పు॥ ౨-కూఁకటి పేళ్లు, చిప్పకూఁకటి నెఱులు, Locks of hair left at the tonsure, काकपक्ष.
కబరీ కేశవేశోఽ	కబరీ॥ స్త్రీ॥ కేశవేశః॥ పు॥ ౨ – తుఱుము పేళ్లు, కొప్పు, A braid or tress,
థ ధమ్మిల్లః (స్సంయతాః కచాః)।	ధమ్మిల్లః॥ పు॥ ౧-సంయతాః=(మౌక్తిక దామాదులచే) కట్టబడిన,-కచాః=వెండ్రుకల పేళ్లు, కీలుగంటు, Braided and ornamented hair, चोटी, बेणी.
శిఖా చూడా కేశపాశీ	శిఖా-చూడా-కేశపాశీ॥ స్త్రీ॥ ౩ – సిగ పేళ్లు, A lock on the crown of the head, शिखा.
(వ్రతినాం తు) జటా సటా॥ ౩౯౭॥	జటా-సటా॥ స్త్రీ॥ ౨ – వ్రతినామ్=వ్రతుల యొక్క జడ పేళ్లు, An ascetic's clotted hair, जटा.

వేణీ ప్రవేణీ	వేణీ (పా) వేణిః-ప్రవేణీ (పా) ప్రవేణిః॥ సీ॥ ౨-అల్లినజడపేళ్లు, Braided and unornamented hair, वेणी.
శీర్షణ్యా శిరస్యా(విశదే కచే)।	శీర్షణ్యః - శిరస్యః॥ పు॥ ౨-విశదే=ఒకటి నొకటి గలియని, కచే = వెండ్రుకల పేళ్లు, Unentangled hair.
పాశః పక్షశ్చ హస్త శ్చ (కలాపార్థాః కచాత్పరే)॥ ౩౫౭॥	పాశః-పక్షః-హస్తః॥ పు॥ ఈ ౩ ను, కచాత్పరే = కేశపర్యాయములపైఁ బ్రయోగింపఁబడి, కలాపార్థాః = కేశసమూహవాచకములౌను॥ ఉ॥ కచపాశః, కేశపక్షః, కున్తలహస్తః, Much hair.
తనూరుహం రోమ లోమ	తనూరుహమ్-రోమ॥ న్॥ లోమ॥ న్, న॥ ౩ - శరీరమునందుఁ బుట్టిన వెండ్రుకల పేళ్లు, Hair of the body, रोंगटा.
(తద్వృద్ధౌ) శ్మశ్రు పుమ్ముఖే)।	శ్మశ్రు॥ న॥ ౧-పుమ్ముఖే=పురుషుని ముఖమందు, తద్వృద్ధౌ=ఆ వెండ్రుకల వృద్ధియందు వర్తించును, అనఁగా గడ్డమును మీసమును, The beard, डाढी.
ఆకల్ప వేషౌ నేపథ్యం ప్రతికర్మ ప్రసాధనమ్॥ ౩౫౮॥	ఆకల్పః-వేషః(పా) వేశః॥ పు॥ నేపథ్యమ్-ప్రతికర్మ॥ న్॥ ప్రసాధనమ్॥ న॥ ౫ - సువర్ణ వస్త్రమాల్యాదులచేతనయిన యొప్పిదము పేళ్లు, ప్రతికర్మ ప్రసాధనశబ్దములు తిలకపత్త్రరచనాదులకు పేళ్లని కొందఱందురు, Dress or embellishment, वेष
(దశైతే త్రి) ష్వలంకర్తాఽలంకరిష్ణుశ్చ మణ్డితః। ప్రసాధితో	అలంకర్తా॥ ఋ॥ అలంకరిష్ణుః॥ ౨-అలంకరించువాని పేళ్లు, Skilled in adorning, अलंकर्ता. మణ్డితః - ప్రసాధితః - అలంకృతః-

ఉలంకృతశ్చ భూషితశ్చ పరిష్కృతః॥ ౩౯౦॥	భూషితః-పరిష్కృతః॥ ౫ - అలంకరింపఁబడినవాని పేళ్లు, Adorned, भूषित.
విభ్రాడ్భ్రాజిష్ణు రోచిష్ణూ	విభ్రాట్ (జ్)-భ్రాజిష్ణుః - రోచిష్ణుః॥ ౩-భూషణాదులచేతఁ బ్రకాశించుచున్నవాని పేళ్లు, Resplendent, प्रकाशमान. ఈ ౧౦ యు త్రి॥
భూషణం (స్యా) దలంక్రియా।	భూషణమ్॥ న॥ (పా) భూషా-అలంక్రియా॥ స్త్రీ॥ ౨-అలంకరించుట పేళ్లు, Act of adorning, सजाना.
అలంకార స్త్వాభరణం పరిష్కారో విభూషణమ్॥ మణ్డనం (చాథ)	అలంకారః॥ పు॥ ఆభరణమ్॥ న॥ పరిష్కారః॥ పు॥ విభూషణమ్-మణ్డనమ్॥ న॥ ౫-సొమ్ముల పేళ్లు, Ornaments; jewels, आभूषण.
మకుటం కిరీటం (పున్నపుంసకమ్)।	మకుటమ్ (పా) ముకుటమ్॥ న॥ కిరీటమ్॥ ప్న॥ ౨-కిరీటము పేళ్లు, A crest or crown, मुकुट.
చూడామణి శ్శిరోరత్నం	చూడామణిః॥ పు॥ శిరోరత్నమ్॥ న॥ ౨-తలమానికము పేళ్లు, A gem on the crest, चूडामणि.
తరలో (హారమధ్యగః)॥ ౩౯౨॥	తరలః॥ పు॥ ౧ - హారముయొక్క నడిమినాయకము పేరు, The central gem of a necklace, तरल.
వాలపాశ్యా పారితథ్యా	వాలపాశ్యా-పారితథ్యా॥ స్త్రీ॥ ౨-కొప్పున నలంకారార్థమై పెట్టు సువర్ణాదిరచితవలయము పేళ్లు.
పత్త్రపాశ్యా లలాటికా।	పత్త్రపాశ్యా-లలాటికా॥ స్త్రీ॥ ౨-నొసటఁగట్టు బాసికము పేళ్లు, పాపటబొట్టును, ललाट.

కర్ణికా తాలపత్రం (స్యాత్)

కర్ణికా॥ స్త్రీ॥ తాలపత్త్రమ్॥ న॥ ౨-చెవుల కమ్మల పేళ్లు, An ear-ring worn by women, बालियाँ.

కుణ్డలం కర్ణవేష్ట నమ్॥ ౩౬౩॥

కుణ్డలమ్ - కర్ణవేష్టనమ్॥ న॥ ౨-పోఁగుల పేళ్లు, An ear-ring worn by men, बाली.

గ్రైవేయకం కణ్ఠ భూషా

గ్రైవేయకమ్ (పా) గ్రైవేయమ్, గ్రైవం॥ న॥ కణ్ఠభూషా॥ స్త్రీ॥ ౨-మెడనంటుకొన్న సొమ్ముల పేళ్లు, कंठके आभूषण.

లమ్బనం (స్యా) ల్లలన్తికా।

లమ్బనమ్ (పా) లంబమానమ్॥ న॥ లలన్తికా॥ స్త్రీ॥ మెడయందు వ్రేలుచున్న పేరులపేళ్లు, A loose necklace, हार.

(స్వర్ణైః) ప్రాలమ్బి కా౽

ప్రాలమ్బికా॥ స్త్రీ॥ ౧-స్వర్ణైః=బంగారుచేతఁ జేయఁబడిన పేరులపేరు, A golden necklace, सोने का हार.

థోరస్సూత్రికా (మౌక్తికైః కృతా)॥ ౩౬౪॥

ఉరస్సూత్రికా॥ స్త్రీ॥ ౧-మౌక్తికైః కృతా= ముత్యములచేతఁ జేయఁబడిన పేరుల పేరు, A necklace of pearls, मुक्ताहार.

హారో ముక్తావలీ

హారః॥ పు॥ ముక్తావలీ॥ స్త్రీ॥ ౨-ముత్యముల దండ పేళ్లు, A garland of pearls, मुक्तावली.

దేవచ్ఛన్దో (౽సౌ శతయష్టికః)।

దేవచ్ఛన్దః॥ పు॥ ౧-శతయష్టికః=నూటుసరములుగల, అసౌ= ఈ ముత్యముల దండపేరు, A garland composed of 100 strings.

హారభేదా (యష్టి భేదా) ద్గుత్సగుత్సార్ధ గోస్తనాః॥ ౩౬౫॥ అర్ధ

గుత్సః - గుత్సార్ధః-గోస్తనః-అర్ధహారః - మాణవకః॥ పు॥ ఈ ౫ను, యష్టిభేదాత్ = సరములభేదమువలన, హారభేదాః= వేర్వేఱు

హారో మాణవక	హారముల పేళ్లు. అవి వరుసగా, ౩౨, ౨౪, ౪, ౧౨, ౨౦ సరములు గలవి.
ఏకావ (ళ్యేకయ ష్టికా)।	ఏకావళీ॥ సీ॥ ౧–ఒంటిసరముగల హారము పేరు, एकावली.
(సైవ) నక్షత్రమా లా (స్యాత్సప్తవింశతి మౌక్తికా)॥ ౩౬౬॥	నక్షత్రమాలా॥సీ॥ ౧–సప్తవింశతిమౌక్తికా=౨౭ ముత్యములుగల, సైవ=ఆ హారము పేరు, A garland containing 27 pearls, २७ मोतियोंका हार.
ఆవాపకః పారిహా ర్యః	ఆవాపకః–పారిహార్యః॥ పు॥ ౨–సూడిగము పేళ్లు.
కటకో వలయో (౽స్త్రియామ్)।	కటకః॥ పున॥ వలయః॥ పున॥ ౨–కడియము పేళ్లు, ౪ – కడియము పేళ్లని కొందఱందురు, A bracelet, कड़ा.
కేయూరమఙ్గదం (తుల్యే)	కేయూరమ్–అఙ్గదమ్॥ న॥ ౨–బాహుపురి పేళ్లు, Ornament of the arm, केयूर.
అఙ్గులీయక మూ ర్మికా॥ ౩౬౭॥	అఙ్గులీయకమ్॥న॥ (పా) పు॥ ఊర్మికా॥ సీ॥ ౬–ఉంగరము పేళ్లు, A finger ring, अंगूठी.
(సాక్షరా)౽ఙ్గులి ముద్రా (సా)	అఙ్గులిముద్రా॥ సీ॥ ౧ – సాక్షరా=అక్షరములతోఁగూడిన, సా=ఆ యుంగరము పేరు, ముద్దుటుంగరము, A seal-ring, अंगुलि मुद्रा.
కఙ్కణం కరభూ షణమ్।	కఙ్కణమ్॥ పున॥ కరభూషణమ్॥ న॥ ౨–మౌక్తికాదులతోఁ గూడిన కడియము పేళ్లు, A wrist ornament, कंकण.
(స్త్రీకట్యాం) మేఖ లాకాఞ్చీ సప్తకీ రశనా తథా॥ ౩౬౮॥ (క్లీబే)	మేఖలా – కాఞ్చీ (పా) కాఞ్చిః–సప్తకీ – రశనా (పా) రసనా॥ సీ॥ సారసనమ్॥ న॥ ఇవి స్త్రీకట్యామ్=స్త్రీలయొక్క ౫ విధములయిన

సారసనం (చాథ)	మొలనూళ్ల పేళ్లు, వానికి వరుసగా ౮, ౧, ౭, ౧౬, ౩ సరములుండును, A woman's girdle, मेखला.
(పుంస్కట్యాం) శృఙ్ఖలం (త్రిషు)।	శృఙ్ఖలమ్॥ త్రి॥ ౧ - పుంస్కట్యామ్ = పురుషుని మొలనూలుపేరు, A man's belt, कमरबन्द.
పాదాఙ్గదం తులాకోటిర్మఞ్జీరో నూపురో (౭ స్త్రియామ్)॥ ౩౬౯॥ హంసకః పాదకటకః	పాదాఙ్గదమ్॥ న॥ తులాకోటిః॥ సీ॥ మఞ్జీరః॥ పు॥ నూపురః॥ పు॥ హంసకః-పాదకటకః॥ పు॥ ౬-అందెపేళ్లు. ఇచట కొందఱు పాదాంగద తులాకోటిశబ్దములు పెండెరము పేళ్లనియు, హంసకపాదకటకశబ్దములు కాలిసొమ్ము పేళ్లనియు పలికిరి. Ornament of the feet.
కిఙ్కిణీ క్షుద్రఘణ్టికా।	కిఙ్కిణీ-క్షుద్రఘణ్టికా॥ సీ॥ ౨-చిఱుగంటల పేళ్లు, గజ్జెలును, Bells or tinkling ornaments, नूपुर.
(త్వక్ఫల క్రిమి రోమాణి) వస్త్రయోని	త్వక్ = నార, ఫలమ్ = కాయ, క్రిమిః = పురుగు, రోమ॥ న్॥ = వెండ్రుకలు. ఈ ౪ ను, వస్త్రయోనిః = వస్త్రమునకుఁ గారణములు, Materials of cloth.
(ర్దశ త్రిషు)। ౩౭౦॥	ముందుఁ జెప్పఁగల వాల్కాదిశబ్దములు ౧౦॥ త్రి॥ कपडे का साजन.
వాల్కం క్షౌమాది	వాల్కమ్ - క్షౌమమ్॥ ౨-నారచీరపేళ్లు, Made of bark, वल्कल.
ఫాలంతు కార్పాసం బాదరం (చ తత్)।	ఫాలమ్-కార్పాసమ్-బాదరమ్॥ ౩-నూలు చీరపేళ్లు, Made of cotton, सूतीचीर.
కౌశేయం (క్రిమి కోశోత్థం)	కౌశేయమ్॥ ౧-క్రిమికోశోత్థమ్ = పురుగులచేతనైన బుజ్జలనూలుచేతఁ జేయఁబడిన పట్టుచీర మొదలగువానిపేరు, Silken, रेशमी चीर.

రాఙ్కవం (మృగరోమజమ్॥ ౩౭౧॥

రాఙ్కవమ్॥ ౧ - మృగరోమజమ్ = మృగరోమములచేఁ జేయఁబడిన శాలువలు మొదలగువాని పేరు, Woollen.

అనాహతం నిష్ప్రవాణి తన్త్రకం (చ నవామ్బరే)।

అనాహతమ్-నిష్ప్రవాణి-తన్త్రకమ్॥ ౩- నవామ్బరే = క్రొత్తచీర పేళ్లు, New and unbleached cloth, नया कपड़ा.

(తత్స్యా) దుద్గమనీయం (యద్ధౌతయోర్వస్త్రయోర్యుగమ్)॥ ౩౭౨॥

ఉద్గమనీయమ్॥ న॥ ౧-ధౌతయోః = ఉదుకఁబడిన, వస్త్రయోః = వస్త్రములయొక్క, యుగం తత్ = జంట పేరు, A pair of bleached cloths, धुला कपड़ा.

పత్త్రోర్ణం ధౌతకౌశేయం

పత్త్రోర్ణమ్॥ న॥ ౧-ధౌతకౌశేయమ్ = కడిగిన పట్టుచీర మొదలయినవాని పేరు, Bleached silk, धुला रेशमी कपड़ा.

(బహుమూల్యం) మహాధనమ్।

మహాధనమ్॥ న॥ ౧ - బహుమూల్యమ్ = గొప్ప వెలగల చీర పేరు, దొడ్డ వెలగల వస్తువులకన్నిటికిని పేళ్లని కొందఱందురు, Any thing precious, बहुमूल्य चीज.

క్షౌమం దుకూలం (స్యా)

క్షౌమమ్ (పా) క్షోమమ్ - దుకూలమ్॥ న॥ ౨ - వెలిపట్టుచీర పేళ్లు, తెల్లనివలువయును, Woven silk, रेशमी दुपट्टा.

(ద్వే తు) నివీతం ప్రావృతం (త్రిషు)॥ ౩౭౩॥

నివీతమ్-ప్రావృతమ్॥ త్రి॥ ౨ - కప్పుకొను కోక పేళ్లు, A veil or mantle, ओढनी.

(స్త్రియాం బహుత్వే వస్త్రస్య) దశాస్స్యుర్వస్తయో (ద్వయోః)

దశాః॥ స్త్రీ, బ॥ వస్తిః॥ పు॥ ౨-వస్త్రస్య = వస్త్రముయొక్క కొనపేళ్లు, బద్దె, End of a cloth, कपड़े का सिरा.

దైర్ఘ్య మాయామ ఆరోహః	దైర్ఘ్యమ్॥ న॥ ఆయామః-ఆరోహః (పా) ఆనాహః॥ పు॥ ౩ - నిడుపుపేళ్లు, Length, लंबाई.
పరిణాహో విశాలతా॥ ౩౭౪॥	పరిణాహః॥ పు॥ విశాలతా॥ స్త్రీ॥ ౨-వెడల్పుపేళ్లు, Width, चौडाई.
పటచ్చరం జీర్ణవస్త్రం	పటచ్చరమ్ - జీర్ణవస్త్రమ్॥ న॥ ౨-పాతవస్త్రముపేళ్లు, Old cloth, पुराना कपड़ा.
(సమౌ) నక్తకకర్పటౌ।	నక్తకః-కర్పటః॥పు॥ ౨-చినిఁగినవస్త్రముపేళ్లు, మాసినకోకయనియు, Dirty or tattered cloth, फटा कपड़ा.
వస్త్ర మాచ్ఛాదనం వాసశ్చేలం వసన మంశుకమ్॥ ౩౭౫॥	వస్త్రమ్-ఆచ్ఛాదనమ్-వాసః॥స॥ చేలమ్-వసనమ్-అంశుకమ్॥ న॥ ౬-కోకపేళ్లు, నక్తక శబ్దము మొదలు ౮ యు కోకపేళ్లని కొందఱు, Cloth, वस्त्र.
సుచేలకః పటో౽ (స్త్రీస్యాత్)	సుచేలకః॥పు॥పటః॥పు॥ ౨-మంచికోకపేళ్లు, Fine cloth, महीन कपड़ा.
వరాశిః స్థూలశాటకః।	వరాశిః (పా) వరాసిః-స్థూలశాటకః॥ పు॥ ౨-ముదుగుకోకపేళ్లు, Coarse cloth, मोटा कपड़ा.
నిచోలః ప్రచ్ఛదపట	నిచోలః-ప్రచ్ఛదపటః॥పు॥ ౨-పఱుపుపైఁబఱుచుకోకపేళ్లు, A cover or wrapper, चादर.
(స్సమౌ) రల్లకకమ్బలౌ॥ ౩౭౬॥	రల్లకః - కమ్బలః॥ పు॥ ౨ - కంబళిపేళ్లు, A blanket, कंबल.
అన్తరీయోపసంవ్యానపరిధానాన్యధోంశుకే।	అన్తరీయమ్-ఉపసంవ్యానమ్-పరిధానమ్-అధోంశుకమ్॥ న॥ ౪ - కట్టువస్త్రము పేళ్లు, Lower garment, धोती.

(ద్వౌ) ప్రావారోత్తరాసఙ్గౌ (సమౌ) బృహతికా (తథా)॥ ౩౭౭॥ సంవ్యాన ముత్తరీయంచ

ప్రావారః-ఉత్తరాసఙ్గః॥ పు॥ బృహతికా॥ స్త్రీ॥ సంవ్యానమ్ - ఉత్తరీయమ్॥ న॥ ౫-ఉత్తరీయము పేళ్లు, పైని వేసికొను నంగవస్త్రము, Upper garment, दुपट्टा.

చోలఃకూర్పాసకో (ఽస్త్రియామ్)।

చోలః॥పు॥ కూర్పాసకః॥పు॥ ౨-స్త్రీ పురుషుల కఁబుసము పేళ్లు, అవిక పేళ్లని కొందఱు, A bodice, चोली.

నీశార (స్స్యాత్ప్రావరణే హిమానిలనివారణే)॥ ౩౭౮॥

నీశారః॥ పు॥ ౧ - హిమానిలనివారణే = మంచును గాలిని పోఁగొట్టు, ప్రావరణే=పచ్చడముపేరు, A warm cloak,

(అర్ధోరుకం వరస్త్రీణాం స్యా) చ్చణ్డాతక (మంశుకమ్)।

చణ్డాతకమ్॥ న॥ ౧-వరస్త్రీణామ్=వారస్త్రీలయొక్క, అర్ధోరుకమ్=తొడలనుసగము కప్పుచున్న, అంశుకమ్=వస్త్రముపేరు, చల్లాడము, A petty coat, साया.

(స్యాత్త్రి) ష్వాప్రపదీనం (తత్ప్రాప్నోత్యాప్రపదం హియత్)॥ ౩౭౯॥

ఆప్రపదీనమ్॥ త్రి॥ ౧-యత్ =ఏవస్త్రము, ఆప్రపదమ్ = మీఁగాలువఱకు, ప్రాప్నోతి = వ్యాపించునో, తత్ =ఆ వస్త్రముపేరు, అంగీ పావడ మొదలైనది, A dress reaching to the feet, घाघरा.

(అస్త్రీ) వితానముల్లోచో

వితానమ్॥ న॥ ఉల్లోచః (పా) ఉల్లాభః॥ పు॥ ౨ - మేల్కట్టు పేళ్లు, చందువ, An awning, चन्दोवा.

దూష్యాద్యం వస్త్రవేశ్మని।

దూష్యమ్-వస్త్రవేశ్మ॥ న్, న॥ ఈ ౨ ను ఆద్యపదము చేఁ బటకుటీరాదిశబ్దములును గుడారముపేళ్లు, A tent, तम्बू.

ప్రతిసీరా యవనికా

ప్రతిసీరా-యవనికా (పా) జవనికా - తెర

స్యాత్తిరస్కరిణీ (చ సా)॥ 3౨౦॥

స్కరిణీ॥ స్త్రీ॥ 3 - తెరబట్టపేళ్లు, A screen, जवनिका.

పరికర్మాఙ్గసంస్కారః

పరికర్మ॥ న్, న॥ అఙ్గసంస్కారః॥ పు॥ ౨- చందన కుంకుమాదులచే దేహము నలంకరించుకొనుటపేళ్లు, Personal decoration.

(స్యా) న్మార్ష్టి ర్మార్జనా మృజా।

మార్ష్టిః-మార్జనా-మృజా॥ స్త్రీ॥3-దేహము నందలి మురికి పోఁగొట్టుట పేళ్లు, Cleaning the body, मार्जन.

ఉద్వర్తనోత్సాదనే (ద్వే సమే)

ఉద్వర్తనమ్-ఉత్సాదనమ్॥ న॥ ౨-నలుఁగు పేళ్లు, Cleaning with perfumes, उबटन.

ఆప్లావఆప్లవః॥3౨౧॥ స్నానం

ఆప్లావః - ఆప్లవః॥ పు॥ స్నానమ్॥ న॥ 3- స్నానముపేళ్లు, Bathing, स्नान.

చర్చాతుచార్చిక్యం స్థాసకో

చర్చా॥ స్త్రీ॥ చార్చిక్యమ్ (పా) చర్చిక్యం॥ న॥ స్థాసకః॥ పు॥ 3 - కుంకుమము మొదలైన వాని పూఁత పేళ్లు, Smearing the body with fragrant unguents, चर्चा.

(౭థ) ప్రబోధనమ్। అనుబోధః

ప్రబోధనం॥న॥ అనుబోధః॥పు॥ ౨-సుగంధ ద్రవ్యములయం దణఁగియున్న పరిమళమును తైలాదులచేఁ బ్రకాశింపఁజేయుట. Reviving the scent of a perfume.

పత్త్రలేఖాపత్త్రాఙ్గులి (రిమే సమే)॥ 3౨౨॥

పత్త్రలేఖా (పా) పత్త్రరేఖా-పత్త్రాఙ్గులిః॥ స్త్రీ॥ ౨-స్త్రీల స్తనాదులయందు కస్తూరికాదులచే వ్రాయఁబడు మకరికాపత్త్రాదుల పేళ్లు, Delineations with saffron &c. on the breast, cheeks, &c. पत्रभंग.

తమాలపత్త్రతిలక చిత్రకాణి విశేషకమ్। (ద్వితీయం చ తురీయం చ నస్త్రియా)	తమాలపత్త్రం॥ న॥ తిలకం॥ పు॥ చిత్రకం॥ న॥ విశేషకం॥ పు॥ ౪ - నొసటి బొట్టు పేళ్లు, A beauty spot on the forehead, तिलक.
(మథ) కుఙ్కుమమ్॥ ౩౮౩॥ కాశ్మీరజన్మాగ్నిశిఖం వరం బాహ్లీకపీతనే। రక్తసంకోచపిశునం ధీరలోహితచన్దనం॥ ౩౮౪॥	కుఙ్కుమం-కాశ్మీరజన్మ॥ న్॥ అగ్నిశిఖం-వరం-బాహ్లీకం-పీతనం-రక్తం-సంకోచపిశునం (పా) సంకోచం-పిశునం-ధీరం (పా) వీరమ్-లోహితమ్ - చన్దనమ్ (ప) లోహితచన్దనమ్॥ న॥ ౧౧ - కుంకుమపువ్వు పేళ్లు, Saffron, केसरी.
లాక్షా రాక్షా జతు (క్లీబే) యావోఽలక్తో ద్రుమామయః।	లాక్షా-రాక్షా (పా) రక్షా॥ స్త్రీ॥ జతు॥ న॥ యావః-అలక్తః-ద్రుమామయః॥ పు॥ ౬-లక్క పేళ్లు, Lac, लाख.
లవఙ్గం దేవకుసుమం శ్రీసంజ్ఞ	లవఙ్గమ్-దేవకుసుమమ్ - శ్రీసంజ్ఞమ్॥ న॥ ౩ - కరాపువు పేళ్లు, లవంగము, Cloves, लवंग.
(మథ) జాపకం॥ కాలీయకంచ కాలానుసార్యం	జాపకమ్ (పా) జాయకమ్-కాలీయకమ్-కాలానుసార్యమ్॥ న॥ ౩-పచ్చవంటి గంధము పేళ్లు, నల్లని గంధద్రవ్యమని కొందఱు, पीला चन्दन.
(చాథ సమార్థకం)। వంశకాగురు రాజార్హ లోహ క్రిమిజజోఙ్గకం॥ ౩౮౬॥	వంశకమ్ (పా) వంశికమ్-అగురు - రాజార్హమ్-లోహమ్-క్రిమిజమ్-జోఙ్గకమ్॥ న॥ ౬-అగురుపేళ్లు, A gallochum, अगर.
కాలాగుర్వగురుః	కాలాగురు॥ న॥ అగురుః॥ పు॥ ౨-కృష్ణాగురువు పేళ్లు, Black gallochum, काला अगर.
(స్యాత్తు) మఙ్గల్యా	మఙ్గల్యా॥ న॥ ౧-మల్లెపువ్వుల వాసనగల

(మల్లిగన్ధియత్)।

కృష్ణాగరు పేరు, A fragrant sort, कृष्णागर.

యక్షధూప స్సర్జ రసోఽరాల స్సర్వరసావపి॥ ౩౮౭॥ బహురూపో

యక్షధూపః-సర్జరసః-అరాలః (పా) రాలః-సర్వరసః-బహురూపః॥ పు॥ ౬-సజ్జరసము పేళ్లు, Resin, धूप.

(ఉపృథ) వృకధూప కృత్రిమధూపకౌ।

వృకధూపః-కృత్రిమధూపకః॥ పు॥ ౨-అనేక పరిమళవస్తువులచేఁ జేయఁబడిన ధూపము పేళ్లు, Compounded perfume, धूप.

తురుష్కః పిణ్డక స్సిహ్లో యావనో

తురుష్కః-పిణ్డకః-సిహ్లః-యావనః॥ పు॥ ౪ - తురుష్క దేశమునందుఁ బుట్టు అందుగు బంక పేళ్లు, Incense, धूप.

(ఉపృథ) పాయసః॥ ౩౮౮॥ శ్రీవాసో వృకధూపో(ఉపి) శ్రీవేష్ట సరలద్రవౌ।

పాయసః - శ్రీవాసః - వృకధూపః-శ్రీవేష్టః-సరలద్రవః॥ పు॥ ౬-సరళ దేవదారువుల బంక పేళ్లు, Turpentine, तारपीन.

మృగనాభిర్మృగమదః కస్తూరీ

మృగనాభిః॥ పు॥ మృగమదః॥ పు॥ కస్తూరీ॥ స్త్రీ॥ ౩-కస్తూరి పేళ్లు, Musk, कस्तूरी.

(చాథ) కోలకం॥ ౩౮౯॥ తక్కోలకం కోశఫల

కోలకమ్-తక్కోలకమ్ (పా) కంకోలకమ్-(పా) కక్కోలకమ్-కోశఫలమ్॥ న॥ ౩-తక్కోలపు చెట్టు పేళ్లు, దానియొక్క ఫలమని కొందఱు, Bdellium.

(మథ) కర్పూర (మస్త్రియాం)। ఘనసారశ్చన్ద్ర సంజ్ఞ స్సితాభ్రో హిమవాలుకా॥ ౩౯౦॥

కర్పూరమ్॥ పున॥ ఘనసారః-చన్ద్రసంజ్ఞః-సితాభ్రః (పా) సితాభః॥ పు॥ హిమవాలుకా॥ స్త్రీ॥ ౬-కర్పూరము పేళ్లు, Camphor, कर्पूर.

గన్ధసారో మలయజో భద్రశ్రీశ్చన్దనో (ఽస్త్రియాం)।

గన్ధసారః-మలయజః-భద్రశ్రీః॥ పు॥ చన్దనః॥ ప్న॥ ౪ - చందనము పేళ్లు, Sandal wood, चन्दन.

తైలపర్ణికగోశీర్షే హరిచన్దన (మస్త్రియాం)॥ ౩౯౧॥

తైలపర్ణికమ్॥ న॥ ౧ - మిక్కిలి చల్లనైన తెల్లచందనము, White and cool sort, सफेद चन्दन. గోశీర్షమ్॥ న॥ ౧-మిక్కిలి వాసనగల చందనము, Very fragrant sort, सुगंधी चन्दन. హరిచన్దనమ్॥ ప్న॥ ౧-మామిడిపండు వాసనగల పసుపువన్నె చందనము, Yellow sort smelling like a ripe mango, हरि चन्दन. ఈ ౩ ను పసుపువన్నె చందనముపేళ్లని కొందఱు.

తిలపర్ణీతు పత్త్రాఙ్గంరఞ్జనం రక్తచన్దనం। కుచన్దనం

తిలపర్ణీ॥ స్త్రీ॥ (పా) తిలపర్ణి॥ న్, పు॥ పత్త్రాఙ్గమ్-రఞ్జనమ్-రక్తచన్దనమ్ - కుచన్దనమ్॥ న॥ ౫-ఎఱ్ఱని చందనము పేళ్లు, Red sanders, लालचन्दन.

(చాథ) జాతికోశ జాతిఫలే (సమే)॥ ౩౯౨॥

జాతికోశమ్-జాతిఫలమ్॥న॥ ౨-జాజికాయ పేళ్లు, Mace, जावित्री.

(కర్పూరాగరు¦కస్తూరీ తక్కోలై)ర్యక్షకర్దమః।

యక్షకర్దమః॥పు॥ ౧-కర్పూరాగరు కస్తూరీ తక్కోలములతోఁ గూడిన గంధము పేరు, Perfumed paste, चन्दन.

గాత్రానులేపనీ వర్తిర్వర్ణకం (స్యా) ద్విలేపనం॥ ౩౯౩॥

గాత్రానులేపనీ - వర్తిః॥ స్త్రీ॥ ౨ - సుగంధ ద్రవ్యములను జేర్చి మెదిపిన ముద్దపేళ్లు, వర్ణకమ్-విలేపనమ్॥ న॥ ౨-మైపూఁతకై మెదిపిన గంధాదులు, ఈ ౪ మైపూఁతయని కొందఱు, Perfume for the person, लेपन.

చూర్ణాని వాసయోగాః (స్స్యుః)	చూర్ణమ్॥ న॥ వాసయోగః॥ పు॥ ౨-గంధపుఁబొడిపేళ్లు, Perfumed powder, चन्दन धूल.
ర్భావితం వాసితం (త్రిషు)॥	భావితమ్-వాసితమ్॥ త్రి॥ ౨-వాసనగట్టిన వస్తువుపేళ్లు, Perfumed, सुगंधी वस्तु.
(సంస్కారో గంధమాల్యాద్యై ర్యస్స్యాత్త) దధివాసనం॥ ౩౯౮॥	అధివాసనమ్॥ న॥ ౧-గంధమాల్యాద్యైః= గంధమాల్యాదులచే వస్త్రాదులకు, యః సంస్కారః స్యాత్ =ఏ సంస్కారము గలదో, తత్ =దానిపేరు, Adjusting with perfumes, सुगंधित.
మాల్యంమాలాస్రజౌ (మూర్ధ్ని)	మాల్యమ్॥ న॥ మాలా-స్రక్॥ జ్, స్త్రీ॥ ౩-మూర్ధ్ని = శిరస్సునందలి పువ్వులదండ పేళ్లు, A chaplet, हार.
(కేశమధ్యేతు) గర్భకః।	గర్భకః॥ పు॥ ౧-కేశమధ్యే= వెండ్రుకలలో బయటికి తెలియునట్లు ముడిచిన పూదండపేరు, A chaplet worn in the hair, शिरोहार.
ప్రభ్రష్టకం (శిఖాలమ్బి)।	ప్రభ్రష్టకమ్॥ న॥ ౧ - శిఖాలమ్బి =సిగను వ్రేలెడి పూదండపేరు, Suspended from the middle lock.
(పురోన్యస్తం)లలామకం॥ ౩౯౯॥	లలామకమ్॥ న॥ ౧-పురోన్యస్తమ్ =నొసటిమీఁదఁబడునట్లు ముందుఁగట్టిన పూదండపేరు, Falling over the forehead.
ప్రాలమ్బ (మృజులమ్బిస్యాత్కణ్ఠాత్)	ప్రాలమ్బమ్॥ న॥ ౧-కణ్ఠాత్ =మెడనుండి, ఋజులమ్బి = చక్కఁగా జోమ్మున వ్రేలు పూదండపేరు, Hung round the neck, कंठहार.
వైకక్షకం(తు తత్।	వైకక్షకమ్ (పా) వైకక్ష్యకమ్॥ న॥ ౧-

యత్తిర్యక్క్షిప్తము రసి)	ఉరసి=ఱొమ్మున, తిర్యక్=జందెమువలె నడ్డముగా, క్షిప్తం = వైచికొన్న, తత్ = ఆ పూదండ, Worn as a scarf,
(శిఖాం స్వా) పీడ శేఖరౌ॥ ౩౯౬॥	ఆపీడః-శేఖరః॥ పు॥ ౨ - శిఖాను = శిఖ మీఁదఁ జుట్టఁబడిన పూదండపేరు, Tied on the crest, शिखा का हार.
రచనాస్యాత్పరిస్పన్ద	రచనా॥ స్త్రీ॥ పరిస్పన్దః॥ పు॥ ౨-మాల్యాదులచేనైన శృంగారవిశేషమునుబుట్టించుటపేళ్లు, Decoration of hair.
ఆభోగః పరిపూర్ణతా।	ఆభోగః॥ పు॥ పరిపూర్ణతా॥ స్త్రీ॥ ౨-వస్తువులయొక్కగాని గుణాదులయొక్కగాని నిండియుండుటపేళ్లు, Completion,
ఉపధానం తూపబర్హః	ఉపధానమ్॥ న॥ ఉపబర్హః॥ పు॥ ౨ - తలగడపేళ్లు, A pillow, तकिया.
శయ్యాయాం శయనీయవత్ ॥ ౩౯౭॥ శయనం	శయ్యా॥ స్త్రీ॥ శయనీయమ్-శయనమ్॥ న॥ ౩-పఱుపుపేళ్లు, పానుపు, A bed, बिस्तरा.
మఞ్చ పర్యఙ్క పల్యఙ్కాః ఖట్వయా (సమాః)।	మఞ్చః-పర్యఙ్కః-పల్యఙ్కః॥ పు॥ ఖట్వా॥ స్త్రీ॥ ౪-మంచముపేళ్లు, A bedstead, खाट.
గేన్దుకః కన్దుకో	గేన్దుకః-కన్దుకః (పా) కండుకః॥ పు॥ ౨-చెండుపేళ్లు, బంతి, A ball to play with, गेन्द.
దీపః ప్రదీపః	దీపః - ప్రదీపః॥ పు॥ ౨ - దీపము పేళ్లు, A lamp, दीप.
పీఠమాసనం॥౩౯౮॥	పీఠమ్ - ఆసనమ్॥ న॥ ౨ - పీఁట పేళ్లు, A stool, पीठम्.

సముద్గక స్సంపుటకః	సముద్గకః-సంపుటకః॥ పు॥ ౨-కరాటము పేళ్లు, సంపుటము, A casket, संपुट.
ప్రతిగ్రాహః పతద్గ్రహః।	ప్రతిగ్రాహః-పతద్గ్రహః॥ పు॥ ౨ - తమ్మపడిగము పేళ్లు, A spitting pot.
ప్రసాధనీకఙ్కతికా	ప్రసాధనీ-కఙ్కతికా॥ స్త్రీ॥ ౨-దువ్వెన పేళ్లు, A comb, कंघी.
పిష్టాతః పటవాసకః॥ ౩౯౯॥	పిష్టాతః-పటవాసకః॥ పు॥ ౨-చీరలు వాసన కట్టు ద్రవ్యము పేళ్లు, Perfume-powder, सुगंध द्रव्य.
దర్పణే ముకురాదర్శౌ	దర్పణః-ముకురః (పా) మకురః-ఆదర్శః॥ పు॥ ౩-అద్దము పేళ్లు, A mirror, आइना.
వ్యజనం తాలవృన్తకం।	వ్యజనమ్-తాలవృన్తకమ్॥ న॥ ౨ - విసనకఱ్ఱ పేళ్లు, A fan, पंखा.
ఇతి మనుష్యవర్గః.	మనుష్యులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

సన్తతిర్గోత్రజననకులా న్యభిజనాన్వయౌ॥ ౪౦౦॥ వంశో ఽన్వవాయ స్సన్తానో	సన్తతిః॥ స్త్రీ॥ గోత్రమ్-జననమ్-కులమ్॥ న॥ అభిజనః-అన్వయః-వంశః-అన్వవాయః - సన్తానః॥ పు॥ ౯ - వంశము పేళ్లు, Race or lineage, सन्तति.
వర్ణా (స్స్యుర్బ్రాహ్మణాదయః)। (విప్రక్షత్త్రియవిట్ఛూద్రాశ్చాతుర్వర్ణ్యమితిస్మృతం)।	వర్ణః॥ పు॥ ౧ - జాతిపేరు, Tribe or class, वर्ण. బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్య శూద్ర వర్ణములుగూడి చాతుర్వర్ణ్య మనఁబడును.

రాజబీజీ రాజవంశ్యే	రాజబీజీ॥ న్॥ రాజవంశ్యః॥ పు॥ ౨-రాజ వంశమునఁ బుట్టినవాని పేళ్లు, Sprung from a royal family, राजवंशज.
బీజ్యస్తు కులసమ్భవః॥ ౪౦౧॥	బీజ్యః-కులసమ్భవః॥ పు॥ ౨-ఏదైన నొక వంశమునందుఁ బుట్టినవాని పేళ్లు, Sprung from any family.
మహాకుల కులీనార్య సభ్య సజ్జన సాధవః।	మహాకులః-కులీనః-ఆర్యః-సభ్యః-సజ్జనః-సాధుః॥ పు॥ ౬ - మంచికులమునఁ బుట్టినవాని పేళ్లు, Of honourable parentage, कुलीन.
బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో భిక్షు	బ్రహ్మచారీ॥ న్॥ గృహీ॥ న్॥ వానప్రస్థః-భిక్షుః॥ పు॥ ఈ ౪ను వరుసగా బ్రహ్మచారికిని (The unmarried religious student, ब्रह्मचारी); గృహస్థునకును (The married house-holder, गृहस्थ); తపస్వికిని (The hermit, तपस्वी); సన్న్యాసికిని (The ascetic, सन्यासी) పేళ్లు.
(శ్చతుష్టయే)॥ ౪౦౨॥ ఆశ్రమో (౭-స్త్రీ)	ఆశ్రమః॥ పు॥ ౧-ఇది, చతుష్టయే=బ్రహ్మ చర్యము మొదలగు నాల్గింటికిని పేరు, Religious state, आश्रम.
ద్విజాత్యగ్రజన్మ భూదేవ బాడబాః। విప్రశ్చ బ్రాహ్మణో	ద్విజాతిః-అగ్రజన్మా॥ న్॥ భూదేవః-బాడబః-విప్రః-బ్రాహ్మణః॥ పు॥ ౬-బ్రాహ్మణుని పేళ్లు, A man of the sacerdotal class, ब्राह्मण. ద్విజః-ద్విజన్మా అనియును కొందఱు.
(౭-సా) షట్కర్మా (యాగాదిభి ర్యుతః)॥ ౪౦౩॥	షట్కర్మా॥ న్, పు॥ ౧-యాగాదిభిః=యజన (Sacrifice), యాజన (Assisting to sacrifice), అధ్యయన (Study), అధ్యాపన

(Teaching), దాన (benefaction), ప్రతి
గ్రహ (Accepting alms) ములతో
యుతః = కూడిన, అసౌ = బ్రాహ్మణునిపేరు
ब्राह्मण.

విద్వాన్విపశ్చిద్దోషజ్ఞస్సన్ సుధీః కోవిదో బుధః। ధీరో మనీషీజ్ఞః ప్రాజ్ఞస్సఙ్ఖ్యావాన్పణ్డితః కవిః॥ ౪౦౪॥ ధీమాన్ సూరిః కృతీ కృష్టిర్లబ్ధవర్ణో విచక్షణః। దూరదర్శీ దీర్ఘదర్శీ

విద్వాన్॥ స్॥ విపశ్చిత్॥ త్॥ దోషజ్ఞః సన్॥ త్॥ సుధీః-కోవిదః-బుధః-ధీరః-మనీషీ న్॥ జ్ఞః-ప్రాజ్ఞః-సఙ్ఖ్యావాన్॥ త్॥ పణ్డితః కవిః - ధీమాన్॥ త్॥ సూరిః (పా) సూరీ॥న్ కృతీ॥ న్॥ కృష్టిః - లబ్ధవర్ణః - విచక్షణః॥ పు ౨౦ - విద్వాంసునిపేళ్లు, Wise or learne man, विद्वान. దూరదర్శీ॥ న్॥ దీర్ఘదర్శీ॥ న్ పు॥ ౨ - దూరపు ఆలోచన గలవాని పేళ్లు Provident, दूरदर्शी. ఈ ౨౨ ను విద్వా సుని పేళ్లనియు కొందఱు.

శ్రోత్రియశ్ఛాన్దసౌ (సమౌ)॥ ౪౦౫॥

శ్రోత్రియః - ఛాన్దసః॥ పు॥ ౨ - వేదము జదివినవానిపేళ్లు, A priest conversan with scripture, वेद शास्त्र संपन्न.

ఉపాధ్యాయోఽధ్యాపకో

ఉపాధ్యాయః-అధ్యాపకః॥పు॥ ౨-వేదము జదివించువానిపేళ్లు, A teacher, अध्यापक.

(ఽథ స్యాన్నిషేకాదికృ) ద్గురుః।

గురుః॥ పు॥ ౧-నిషేకాదికృత్ =గర్భాధానము పుంసవనము మొదలయిన కర్మములఁ జేయించు తండ్రిపేరు, A spiritual paren गुरु.

(మన్త్ర)వ్యాఖ్యాకృ) దాచార్య

ఆచార్యః॥ పు॥ ౧-మన్త్రవ్యాఖ్యాకృత్ కల్పసూత్రసహితముగా వేదముఁ జదివిం దాని యర్థమును దెలియఁజెప్పువాని పేర An instructor in holy writ, आचार्य.

ఆదేష్టా (త్వధ్వరే) వ్రతీ॥ ౮౦౬॥ యష్టా చ యజమానశ్చ	ఆదేష్టా॥ ఋ, పు॥ ౧-అధ్వరే=యజ్ఞవిషయమున నుపదేశముచేయువాని పేరు, अघेष्ट. వ్రతీ॥ న్॥ యష్టా॥ ఋ॥ యజమానః॥ పు॥ ౩-యజ్ఞముఁ జేయువాని పేళ్లు, ఈ ౪ శబ్దములును యజ్ఞకర్తపేళ్లని కొందఱు, व्रती.
(ససోమవతి) దీక్షితః ।	దీక్షితః॥ పు॥ ౧-సోమవతి=సోమము గల యజ్ఞమునందు కర్తయైన, సః = వాని పేరు, दीक्षित.
ఇజ్యాశీలో యాయజూకో	ఇజ్యాశీలః-యాయజూకః॥ పు॥ ౨ - పలుమాఱు యజ్ఞముఁజేయు స్వభావము గలవాని పేరు.
యజ్వా (తు విధినేష్టవాన్)॥ ౮౦౭॥	యజ్వా॥ న్, పు॥ ౧-విధినా=యథాశాస్త్రముగా, ఇష్టవాన్=యజ్ఞము చేసినవాని పేరు.
(సగీష్పతీష్ట్యా) స్థపతిః	స్థపతిః॥ పు॥ ౧ - గీష్పతీష్ట్యా=బృహస్పతి పేరుగల ఇష్టిచేత యజ్ఞము చేసినవాని పేరు, स्थपति.
సోమపీథీతు సోమపాః।	సోమపీథీ॥ న్॥ (పా) సోమపీతీ॥ న్॥ సోమపాః॥ పు॥ ౨ - యజ్ఞముచేసి సోమపానము జేసినవాని పేళ్లు, सोमपीथी.
సర్వవేదా (స్సయేనేష్టో యాగ స్సర్వస్వదక్షిణః)॥ ౮౦౮॥	సర్వవేదాః॥ స్, పు॥ ౧-సర్వస్వదక్షిణః=తలసొమ్మంతయు దక్షిణగాఁగల విశ్వజిత్ మొదలయిన, యాగః=జన్నము, యేన=ఎవనిచేత, ఇష్టః=చేయబడినదో వాని పేరు.
అనూచానః (ప్రవచనే సాఙ్గేఽధీతీ గురో	అనూచానః॥ పు॥ ౧-గురోః=ఒక గురువు వలన, సాఙ్గేప్రవచనే = షడంగములతో

స్తు యః)।

గూడిన వేదమును జెప్పఁగా, అధీతీ యః= చదివినవాని పేరు.

(లబ్ధానుజ్ఞ)స్సమావృత్తః

సమావృత్తః॥ పు॥ ౧-లబ్ధానుజ్ఞః=వేదాధ్యయనము చేసినవెనుక గురువుచేత గృహస్థాశ్రమముకొఱకు ననుమతిఁ బొందినవాని పేరు.

సుత్వా (త్వభిషవే కృతే)॥ ౪౦౯॥

సుత్వా॥ న్, పు॥ ౧-అభిషవేకృతే=జన్నమునందలి సోమలతను కొట్టి పిడిచినవాని పేరు, सुत्वा.

ఛాత్రాన్తేవాసినౌ శిష్యే

ఛాత్రః-అన్తేవాసీ॥ న్॥ శిష్యః॥ పు॥ 3-శిష్యుని పేళ్లు, A pupil, विद्यार्थी.

శైక్షాః ప్రాథమకల్పికాః।

శైక్షః-ప్రాథమకల్పికః॥ పు॥ ౨-అపుడు చదువ నారంభించిన శిష్యుని పేళ్లు, A novice in Vedas.

(ఏకబ్రహ్మవ్రతాచారా మిథః) స్సబ్రహ్మచారిణః॥ ౪౧౦॥

సబ్రహ్మచారీ॥ న్, పు॥ ౧-ఒకగురువునొద్ద నొకవేదము చదువ నొకవ్రతమునే యాచరించువారికి తమలోఁ దమకు పేరు, Fellow-students, सहपाठी.

సతీర్థ్యాస్త్వేకగురవః

సతీర్థ్యః-ఏకగురుః॥ పు॥ ౨-ఒకగురువునొద్ద వేదముగాని మఱియొకవిద్యగాని చదువువారి పేళ్లు, Spiritual brethren.

(చితవానగ్ని)మగ్నిచిత్।

అగ్నిచిత్॥ పు॥ ౧-అగ్నించితవాన్=అగ్నిచయనము చేసినవాని పేరు, ఆహితాగ్ని, One who has consecrated the sacrificial fire, अग्निचित.

(పారంపర్యోపదేశే స్యా) దైతిహ్య మితి

ఐతిహ్యమ్॥ న॥ ఇతిహ॥ అవ్య॥ ౨-పారంపర్యోపదేశే = పారంపర్యముచేత వచ్చిన

హా (ఉవ్యయం) ॥ ౨౧౧॥

యుపదేశము పేళ్లు, Traditional instruction, ऐतिह्य.

ఉపజ్ఞా (జ్ఞానమాద్యంస్యాత్)

ఉపజ్ఞా॥ స్త్రీ॥ ౧-ఆద్యంజ్ఞానమ్=ఉపదేశము లేక తనంతటనే మొదటఁ బుట్టిన జ్ఞానము పేరు, Untaught knowledge, उपज्ञा.

(జ్ఞాత్వాఽఽరమ్భ) ఉపక్రమః।

ఉపక్రమః॥ పు॥ ౧-జ్ఞాత్వా=ఇది యీలాగునసిద్ధించునని యుపాయము దెలిసి, ఆరమ్భః=ఆరంభించుటకు పేరు, Deliberate commencement, उपक्रम.

యజ్ఞ స్సవోఽధ్వరో యాగ స్సప్తతన్తు ర్మఖః క్రతుః॥౨౧౨॥

యజ్ఞః-సవః-అధ్వరః-యాగః-సప్తతన్తుః-మఘః (పా) మఖః-క్రతుః॥ పు॥ ౭-యజ్ఞము పేళ్లు, A sacrifice, यज्ञ.

(పాఠో హోమశ్చాతిథీనాం సపర్యా తర్పణం బలిః। ఏతే) పఞ్చమహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాది నామకాః॥౨౧౩॥

పాఠః=వేదపాఠము, Study of scripture, वेदपाठ. హోమః = వైశ్వదేవాది హోమము, Presenting of oblations to the gods, होम. అతిథీనాంసపర్యా = అతిథిపూజ, Hospitable reception of guests, अतिथि पूजा. తర్పణమ్ = పితృతర్పణము, Libation of water to the manes of ancestors, पितृ तर्पण. బలిః = భూతబలి, Casting of food on the ground for gods or mundane beings, बलि. ఏతే= అను నివి, పఞ్చమహాయజ్ఞాః = పంచమహాయజ్ఞము లనఁబడును. (Five daily sacrifices, पंच कर्म). ఇవే వరుసగా, బ్రహ్మయజ్ఞాదినామకాః = బ్రహ్మయజ్ఞము దేవయజ్ఞము మనుష్యయజ్ఞము పితృయజ్ఞము భూతయజ్ఞమని పేళ్లు గలవి.

సమజ్యా పరిషద్గోష్ఠీ సభా సమితి సంసదః। ఆస్థానీ (క్లీబ) మాస్థానం (స్త్రీనపుంసకయో) స్సదః॥ ౪౧౪॥

సమజ్యా-పరిషత్॥ ద్॥ గోష్ఠీ-సభా-సమితిః-సంసత్॥ద్॥ ఆస్థానీ॥సీ॥ఆస్థానమ్॥న॥ సదః॥ న్, స్న॥ ౯ - సామాన్యముగా సభ పేళ్లు, ఆస్థానీశబ్దము మొదలు 3 ను దొరలున్న సభపేళ్లని కొందఱందురు, An assembly or meeting, परिषत.

ప్రాగ్వంశః (ప్రాగ్ఘవిర్గేహాత్)

ప్రాగ్వంశః॥ పు॥ ౧ - హవిర్గేహాత్ = హవిస్సులను బెట్టియున్న గృహముకంటె, ప్రాక్ = పూర్వభాగమునందు యజమానుఁడు మొదలయినవారుండుటకొఱకు నిర్మింపఁబడిన గృహము పేరు, A room in front of the offerings, यज्ञ-मंटप का प्रांगण.

సదస్యా విధిదర్శినః।

సదస్యాః-విధిదర్శీ॥ న్, పు॥ ౨ - యజ్ఞమునందు హెచ్చుతక్కువలు రాకుండ కనిపెట్టియున్న ఋత్విక్కుల పేళ్లు, By-standers whose business it is to notice and correct mistakes, सदस्य.

సభాసదస్సభాస్తారా స్సభ్యా స్సామాజికా (శ్చతే)॥ ౪౧౫॥

సభాసత్॥ ద్॥ సభాస్తారః-సభ్యః-సామాజికః॥ పు॥ ౪ - సభయందుండువాని పేళ్లు, A member of the assembly, सभासद.

అధ్వర్యూద్గాతృహోతారో (యజుస్సామర్గ్విదః క్రమాత్)।

అధ్వర్యుః-ఉద్గాతా॥ ఋ॥ హోతా॥ ఋ, పు॥ ఈ 3 ను, క్రమాత్ = వరుసగా, యజుస్సామర్గ్విదః = యజుర్వేదమును సామవేదమును ఋగ్వేదమును నెఱిఁగిన ఋత్విక్కుల పేళ్లు, Reciters of the prayers, ऋत्विक्.

అగ్నీధ్రాద్యాధనైర్వార్యా) ఋత్విజో యాజకాశ్చ తే॥ ౪౧౬॥

ఋత్విక్॥ జ్॥ యాజకః॥ పు॥ ౨-ధనైః = యజ్ఞకర్తధనముచేత, వార్యాః = వరింపఁదగిన, అగ్నీధ్రాద్యాః = అగ్నీధ్రుఁడు మొదలయిన

	పదునార్వురకును పేళ్లు, Officiating Priest, ऋत्विक.
వేదిః పరిష్కృతా భూమిః	వేదిః (పా) వేదీ॥ స్త్రీ॥ ౧ - పరిష్కృతా = యజ్ఞముకొఱకు పరిష్కరింపఁబడిన, భూమిః = భూమిపేళ్లు, The altar.
(సమే)స్థణ్డిలచత్వరే।	స్థణ్డిలమ్-చత్వరమ్॥ న॥ ౨ - అగ్నిహోత్రమునుంచుకొఱకు సంస్కారము చేయఁబడిన స్థానముపేళ్లు, Sacrificial ground, वेदी.
చషాలో యూపకటకః	చషాలః-యూపకటకః॥ పు॥ ౨-యూపస్తంభమునందలి కొయ్యతోఁ జేసినకడియముపేళ్లు. A wooden ring on the sacrificial post, यूप काष्ठ.
కుమ్బా (సుగహనావృతిః)॥ ౪౧౭॥	కుమ్బా॥ స్త్రీ॥ ౧-యజ్ఞశాలచుట్టును బెట్టిన మిక్కిలి గహనమయిన వెలుగుపేరు, An enclosure round the place of sacrifice, कुंभा.
యూపాగ్రం తర్మ	యూపాగ్రం-తర్మ॥ న్, న॥ ౧-యూపము కొనపేరు, Top of the post, यूपाग्र.
(నిర్మన్థ్యదారుణి) త్వరణి (ర్ద్వయోః)।	అరణిః॥ ప్స॥ ౧-నిర్మన్థ్యదారుణి=అగ్నిని బుట్టించుటకై మథింపఁదగిన మ్రానిపేరు, Wood for producing fire by friction, अरणि.
దక్షిణాగ్ని ర్గార్హపత్యాఽఽహవనీయౌ (త్రయోఽగ్నయః)॥ ౪౧౮॥	దక్షిణాగ్నిః-గార్హపత్యః-ఆహవనీయః॥ పు॥ ఈ 3 ను ప్రత్యేకముగాఁ దమతమ పేళ్ల చేతఁ బ్రసిద్ధములయిన మూఁడగ్నులపేళ్లు.
(అగ్నిత్రయమిదం)	త్రేతా॥ స్త్రీ॥ ౧ - ఒకమాటచేత మూఁడ

త్రేతా — గ్నుల పేరు, The three sacred fires collectively, अग्नि त्रय.

ప్రణీత (స్సంస్కృతోఽనలః)। — ప్రణీతః॥ పు॥ ౧ - మంత్రముచేత సంస్కరింపబడిన అగ్ని పేరు, Fire consecrated by prayers, पुनीत अग्नि.

సమూహ్యః పరిచాయ్యోపచాయ్యా (వగ్నౌ ప్రయోగిణః॥ ౮౧౯॥ — సమూహ్యః - పరిచాయ్యః-ఉపచాయ్యః॥ పు॥ 3 - యజ్ఞాగ్ని పేళ్లు, Sacrificial fire, यज्ञाग्नि.

యో గార్హపత్యా దానీయ దక్షిణాగ్నిః ప్రణీయతే। తస్మి) న్నానాయ్యోఽ — ఆనాయ్యః॥ పు॥ ౧ - గార్హపత్యాత్ = గార్హపత్యాగ్నినుండి, ఆనీయ = తెచ్చి, యః = ఏ, దక్షిణాగ్నిః = దక్షిణాగ్ని, ప్రణీయతే = ప్రణయింపఁబడునో, తస్మిన్ = దాని పేరు.

థాగ్నాయీ స్వాహా చ హుతభుక్ప్రియా॥ ౮౨౦॥ — అగ్నాయీ-స్వాహా-హుతభుక్ప్రియా॥ స్త్రీ॥ 3-అగ్నిహోత్రుని పెండ్లాము పేళ్లు, अग्नायी.

(ఋక్) సామిధేనీ ధాయ్యా (చ యా స్యా దగ్నిసమిన్ధనీ)। — సామిధేనీ-ధాయ్యా॥ స్త్రీ॥ ౨-అగ్నిసమిన్ధనీ = అగ్నిని మొదటఁ బ్రజ్వలింపఁజేయు, ఋక్ = వేదఋక్కు, Prayer uttered to excite fire, सामिधेनी.

(గాయత్రీప్రముఖం) ఛన్దః — ఛన్దః॥ న॥ ౧-గాయత్రీ మొదలయిన యిరువదియాఱు ఛందస్సుల పేరు, Metre, छन्द.

(హవ్యపాకే) చరుః (పుమాన్)॥ ౮౨౧॥ — చరుః॥ పు॥ ౧-హవ్యపాకే = అగ్నియందు వేల్వఁదగిన పక్వాన్నము పేరు, A prepared oblation, चरु.

ఆమిక్షా (సాశృతోష్ణే — ఆమిక్షా॥ స్త్రీ॥ ౧ - శృతోష్ణే = కాఁచఁబడి

ష్ణేయా క్షీరే స్యా ద్దధియోగతః)।

వేడియైన, క్షీరే = పాలయందు, దధియోగతః = పెరుఁగుకూర్చుటవలన నైన వికారము పేరు, A mixture of boiled and coagulated milk, आमिक्षा.

ధవిత్రం (వ్యజనం తద్యద్రచితం మృగచర్మణా॥ ౪౨౨॥

ధవిత్రమ్ (పా) ధువిత్రమ్॥ న॥ ౧-యజ్ఞమునం దగ్ని ప్రజ్వాలనముకొఱకు, మృగచర్మణా = ఇఱ్ఱితోలుచేత, రచితమ్ = చేయఁబడిన, వ్యజనమ్ = విసనకఱ్ఱపేరు, A fan made of antelope's hide, मृग छाल का पंखा.

పృషదాజ్యం (సదధ్యాజ్యే)

పృషదాజ్యమ్॥ న॥ ౧-సదధ్యాజ్యే = పెరుఁగుతోఁ గూడిన నేతిపేరు, Oblation of butter and curds.

పరమాన్నంతు పాయసమ్।

పరమాన్నమ్॥ న॥ పాయసమ్॥ న॥ (పా) పు॥ ౨ - పాలుపోసి వండిన యన్నము పేళ్లు, पायस.

హవ్యకవ్యే (దైవపైత్రే అన్నే)

హవ్యమ్-కవ్యమ్॥ న॥ ౨-వరుసగా దేవతలకును పితృదేవతలకును యోగ్యమయిన అన్నముపేళ్లు, Food of the gods and manes, हव्य.

పాత్రం (స్రువాదికమ్)॥ ౪౨౩॥

పాత్రమ్॥ న॥ ౧ - స్రువాదికమ్ = స్రువము చమసము మొదలైన యజ్ఞపాత్రలకన్నిటికిని పేరు, A vessel, पात्र.

ధ్రువోపభృజ్జుహూ (ర్నాతు) స్రువో (భేదాః స్రుచః స్త్రియః)।

ధ్రువా-ఉపభృత్-జుహూః॥ స్త్రీ॥ స్రువః॥ పు॥ ౪-స్రుచః భేదాః = స్రుక్కు భేదముల పేళ్లు.

ఉపాకృతః (పశురసౌ యోఽభిమ

ఉపాకృతః॥ ౧ - క్రతౌ = యజ్ఞమునందు, యః = ఏపశువు, అభిమన్త్ర్య = అభిమంత్రించి,

స్త్రీ క్రతౌ హతః)॥ ౪౨౪॥

హతః = చంపఁబడినదో, అసౌపశుః = ఈ పశువు పేరు, A victim of sacrifice, **यज्ञ-पशु.**

పరమ్పరాకం శసనం ప్రోక్షణం (చ వధార్థకమ్)।

పరమ్పరాకమ్ - శసనమ్ (పా) శమనమ్- ప్రోక్షణమ్॥ న॥ 3 - వధార్థకమ్ = యజ్ఞమునందలి పశువధము పేళ్లు, Immolation, **यज्ञ-पशु का वध.**

(వాచ్యలిఙ్గాః) ప్రమీతోపసమ్పన్న ప్రోక్షితా (హతే)॥ ౪౨౫॥

ప్రమీతః - ఉపసమ్పన్నః - ప్రోక్షితః॥ త్రి॥ 3 - హతే = యజ్ఞమున హింసింపఁబడిన పశువు మొదలైనదాని పేళ్లు, Slain or immolated, **वधित यज्ञ पशु.**

సాన్నాయ్యం హవి

సాన్నాయ్యమ్-హవిః॥ స, న॥ ౨ - అగ్నియందు వేల్వఁదగిన హవిస్సు పేళ్లు. సాన్నాయ్యశబ్దము దధిపయోరూపమైన హవిస్సు పేళ్లని కొందఱు. The thing to be offered, **हविस.**

(రగ్నౌతు హుతం త్రిషు) వషట్కృతమ్।

వషట్కృతమ్॥ త్రి॥ అగ్నౌ = అగ్నియందు, హుతమ్ = వేల్వఁబడిన హవిస్సు పేళ్లు, Sacrificed in fire.

దీక్షాన్తోఽవభృథో (యజ్ఞే)

దీక్షాన్తః - అవభృథః॥ పు॥ ౨ - యజ్ఞే = యజ్ఞాంతమునందలి న్యూనాతిరిక్త దోషపరిహారముకొఱకు జేయు నిష్టి పేళ్లు, Supplemental sacrifice performed to atone for any defect in the principal one, **प्रायश्चित्त यज्ञ.**

(తత్కర్మార్హంతు) యజ్ఞియమ్॥ ౪౨౬॥ (త్రిష్వ)

యజ్ఞియమ్॥ త్రి॥ ౧ - తత్కర్మార్హమ్ = ఆ యజ్ఞకర్మమునకుఁ దగిన వస్తువు పేరు, Suitable to a sacrifice, **यज्ञार्ह.**

(థ క్రతుక) ర్మే
ష్టం

ఇష్టమ్॥ న॥ ౧-క్రతుకర్మ=క్రతువునందలి హోమదానాది క్రియ పేరు, Sacrificial presents, यज्ञके दान.

పూర్తం (ఖాతాది
కర్మయత్)।

పూర్తమ్॥ న॥ ౧ - ఖాతాదికర్మయత్ = గుంటలు గుళ్లు తోఁటలు మొదలయినవాని నిర్మించుటపేరు, An act of pious liberality.

అమృతం విఘసో
యజ్ఞ శేషభోజన శేష
యోః॥ ౪౨౭॥

అమృతమ్॥ న॥ విఘసః॥ పు॥ ఈ ౨ న వరుసగా, యజ్ఞశేషభోజనశేషయోః = జన్న మును జేయఁగా మిగిలిన యాజ్యాదులకును దేవబ్రాహ్మణులు భుజింపఁగా మిగిలిన యన్నా దులకును బేళ్లు, Remains of a sacrific or oblation, यज्ञ-शेष.

త్యాగోవిహాపితం
దాన ముత్సర్జన విసర్జ
నే। విశ్రాణనం వితర
ణంస్పర్శనం ప్రతిపాద
నమ్॥ ౪౨౮॥ ప్రాదేశ
నం నిర్వపన మపవర్జన
మంహతిః।

త్యాగః॥ పు॥ విహాపితమ్ (పా) విహాం తమ్-దానమ్-ఉత్సర్జనమ్-విసర్జనమ్ - విశ్రా నమ్ - వితరణమ్ - స్పర్శనమ్ - ప్రతిపాదనమ్ ప్రాదేశనమ్-నిర్వపనమ్-అపవర్జనమ్॥ న॥ (ప అపసర్జనమ్ - అంహతిః॥ సీ॥ ౧౩ - ఈవిపేళ్ల Gift or donation, त्याग.

(మృతార్థం తద
హార్దానం త్రిషుస్యా)
దౌర్ధ్వదైహికమ్॥
౪౨౯॥

ఔర్ధ్వదైహికమ్ (పా) ఔర్ధ్వదేహికః త్రి॥ ౧ - మృతార్థమ్ = మృతులయినవా గుఱించి, తదహర్దానమ్ = ఆ మృతదినము యందుఁ జేయఁబడు దానముపేరు, నెలమా కములకును బేరు, Obsequies of a deceased person, और्ध्व दैहिक.

పితృదానం నివా
ప(స్స్యాత్)

పితృదానమ్॥ న॥ నివాపః॥ పు॥ ౨-పిత నుద్దేశించి చేయఁబడు జలాంజల్యాది దాన

పేరు, Gifts in honour of the deceased, पितृ-दान.

శ్రాద్ధం (తత్కర్మ శాస్త్రతః)|

శ్రాద్ధమ్॥ న॥ ౧ - శాస్త్రతః = శాస్త్రోక్తమయిన దేశకాలాదిపాత్రాదినియమముచేత, తత్కర్మ = ఆ పితృదేవతలనుగూర్చి చేయఁబడు బ్రాహ్మణభోజనము మొదలయినదాని పేరు, తద్దినము, An obsequial oblation, श्राद्ध.

అన్వాహార్యం మాసికే

అన్వాహార్యమ్-మాసికమ్॥ న॥ ౨ - నెలనెలకుఁ జేయఁబడు పిండపితృయజ్ఞముపేరు, అమావాస్య శ్రాద్ధము, Monthly obsequies, मासिक श्राद्ध.

(ఽంశోఽష్టమో ఽహ్నః) కుతపో (ఽస్త్రియామ్)॥ ౪౩౦॥

కుతపః (పా) కుతుపః॥ పు॥ ౧-అహ్నః = పగటియొక్క, అష్టమోఽంశః = ఎనిమిదవ పాలు, అనఁగా పగలు ౧౫ పాళ్లలో ౭ పాళ్లు పోఁగా ౮ వ పాలనుట, Towards midday (the eighth muhurta of the day).

పర్యేషణాపరీష్టిశ్చాన్వేషణా చ గవేషణా|

పర్యేషణా - పరీష్టిః॥ స్త్రీ॥ ౨ - శ్రాద్ధాదులయందు ద్విజభక్తిశుశ్రూష, Homage, पर्येषण, అన్వేషణా-గవేషణా॥ స్త్రీ॥ ౨-ధర్మము నరయుట, Investigation, अन्वेषण, ఈ ౪ సామాన్యముగా వెదకుట పేళ్లనియును, Search, खोज.

సని స్త్వధ్యేషణా

సనిః-అధ్యేషణా॥ స్త్రీ॥ ౨-పూజ్యుల నొక ప్రయోజనమునందు సత్కారపూర్వకముగా నియోగించుట పేళ్లు, Request or solicitation, अध्येषण.

యాచ్ఞాఽభిశస్తి ర్యాచనాఽర్థనా॥ ౪౩౧॥ (షట్సు త్రి)

యాచ్ఞా-అభిశస్తిః-యాచనా-అర్థనా॥ స్త్రీ॥ ౪ - అడుగుట పేళ్లు, Asking or begging, याचना.

ముందు చెప్పఁగల అర్ఘ్యశబ్దము మొదలు ఆగంతుశబ్దమువఱకు నాలుశబ్దములును॥ త్రి॥

ష్వర్ఘ్య (మర్ఘార్థే)

అర్ఘ్యమ్॥ త్రి॥ ౧ - అర్ఘార్థే=పూజకొఱకైన జలాదులు, అర్ఘ్యోదకము, A respectful oblation of water, अर्घ्य.

పాద్యం (పాదాయ వారిణి)।

పాద్యమ్॥ త్రి॥ ౧-పాదాయ = పాదముకొఱకైన, వారిణి=ఉదకము పేరు, పాదోదకము, Water for ablution of the feet, पाद्य.

(క్రమా)దాతిథ్యాతిథేయే (అతిథ్యర్థేఽత్రసాధుని)॥ ౪౩౨॥

ఆతిథ్యమ్-ఆతిథేయమ్॥ త్రి॥ ౨-క్రమాత్ = వరుసగా, అతిథ్యర్థే = అతిథులకొఱకైన యన్నాదులకును, అత్రసాధుని = అతిథులయందు మంచిదైన భక్ష్యాదులకును పేళ్లు, Hospitality, आतिथ्य.

స్యాదావేశిక ఆగన్తురతిథి (ర్నాగృహాగతే)।

ఆవేశికః-ఆగన్తుః॥ త్రి॥ అతిథిః॥ పు॥ గృహాగతః-౪-ఇంటికివచ్చిన యతిథి పేళ్లు, A guest, अतिथि.

పూజా నమస్యాఽపచితిస్సపర్యాఽర్చాఽర్హణా (స్సమాః)॥ ౪౩౩॥

పూజా - నమస్యా - అపచితిః - సపర్యా- అర్చా-అర్హణా॥ స్త్రీ॥ ౬ - పూజించుట పేళ్లు, Worship, reverence, पूजा.

వరివస్యా తు శుశ్రూషా పరిచర్యా ప్యుపాసనమ్।

వరివస్యా-శుశ్రూషా-పరిచర్యా॥ స్త్రీ॥ ఉపాసనమ్॥ న॥ (పా) ఉపాసనా-ఉపాస్తిః॥ స్త్రీ॥ ౪-శుశ్రూష పేళ్లు, Service, propitiation, परिचर्या.

వ్రజ్యాఽటాఽట్యా పర్యటనం

వ్రజ్యా-అటా-అట్యా॥ స్త్రీ॥ పర్యటనమ్॥ న॥ ౪-భిక్షార్థమై పలుమారు దిరుగుట పేళ్లు, Wandering for alms, पर्यटन.

చర్యా(త్వీర్యాపథ స్థితిః)॥ ౪౩౫॥

చర్యా॥ స్త్రీ॥ ౧ - ఈర్యాపథస్థితిః = ధ్యానమౌనాది వ్రతములయందు స్థిరమైయుండుట, Perseverence in austerities, चर्या.

ఉపస్పర్శ స్త్వాచమన

ఉపస్పర్శః॥ పు॥ ఆచమనమ్॥ న॥ ౨-శుద్ధాచమనము పేళ్లు, Rinsing the mouth, आचमन.

(మథ) మౌన మభాషణమ్।

మౌనమ్-అభాషణమ్॥ న॥ ౨-మాటాడకుండుట పేళ్లు, Silence, taciturnity, मौन.

ఆనుపూర్వీ (స్త్రియాం వా) ఽవృత్పరిపాటీ అనుక్రమః॥ పర్యాయ

ఆనుపూర్వీ॥ స్న॥ ఆవృత్-పరిపాటిః (పా) పరిపాటీ॥ స్త్రీ॥ అనుక్రమః - పర్యాయః॥ పు॥ ౫ - స్వాధ్యాయక్రమము పేళ్లు, Order, method, परिपाटी.

శ్చాతిపాత (స్తు స్స్యా) త్పర్యయ ఉపాత్యయః।

అతిపాతః-పర్యయః-ఉపాత్యయః॥ పు॥ ౩-క్రమముదప్పుట పేళ్లు, Violation of the order, अतिपात.

నియమో వ్రత (మస్త్రీ తచ్చోపవాసాది) పుణ్యకమ్॥ ౪౩౬॥

నియమః-వ్రతమ్॥ ప్న॥ ౨-శాస్త్రోక్తనియమము పేళ్లు, A vow, व्रत. పుణ్యకమ్॥ న॥ ౧ - ఉపవాసాదిరూపమైన ఆ వ్రతము పేరు, A penance, व्रत.

ఉపవస్తం తూపవాసో

ఉపవస్తమ్ (పా) ఔపవస్తమ్॥ న॥ ఉపవాసః (పా) ఉపోషణమ్॥ పు॥ ౨-ఉపవాసము పేళ్లు, A fast, उपवास.

తా)।	ప్రకృతిపురుషులు వేఱని యెఱుంగుట పేళ్లు, Discriminating between matter and spirit. True knowledge, विवेक.
(స్యా) ద్బ్రహ్మవర్చసం వృత్తాధ్యయనర్ధి	బ్రహ్మవర్చసమ్॥ న॥ వృత్తాధ్యయనర్ధిః॥ సీ॥ ౨ - మంచినడత వేదపాఠములయు సమృద్ధి పేళ్లు, Holiness, ब्रह्म वर्चस.
(రథాఞ్జలిః॥ ౪౩౭॥ పాఠే) బ్రహ్మాఞ్జలిః	బ్రహ్మాఞ్జలిః॥ పు॥ ౧-వేదపాఠసమయమునందు ప్రణవోచ్చారణపూర్వకమైన యంజలి పేరు.
(పాఠే విప్రుషో) బ్రహ్మబిన్దవః।	బ్రహ్మబిన్దవః॥ పు॥ ౧ - పాఠే = వేదపాఠసమయమునందలి, విప్రుషః = నోటవెడలు తుంపరలపేళ్లు, Sanctified saliva, ब्रह्मबिन्दु.
(ధ్యానయోగాసనే) బ్రహ్మాసనం	బ్రహ్మాసనమ్॥ న॥ ౧-ధ్యానయోగాసనే= ధ్యానము చేయుటకొఱకు యోగమునందలి స్వస్తికము పద్మకము మొదలైన యాసనము పేరు, A holy posture, योगासन.
కల్పో విధిక్రమౌ॥ ౪౩౮॥	కల్పః-విధిః-క్రమః॥ పు॥ ౩ - ఇది యిట్లు చేయవలెననెడి వేదోక్తమయినవిధానముపేళ్లు, A sacred precept or rite prescribec by religion, कल्प.
ముఖ్య(స్స్యాత్ప్రథమః కల్పో)	ముఖ్యః॥ పు॥ ౧-ప్రథమః = మొదటచేయు కల్పః = వేదవిధానముపేరు, A chief injunction, कल्प.
ఽనుకల్ప (స్తతోఽధమః)।	అనుకల్పః॥ పు॥ ౧ - తతః=దానికంటె, అధమః=వెనుకఁ జెప్పఁబడు వేదవిధానము పేరు, A secondary or succedaneou injunction, अनुकल्प.

(సంస్కారపూర్వం గ్రహణంస్యా) దుపాకరణం (శ్రుతేః)॥ ౪౩౯॥	ఉపాకరణమ్॥ న॥ ౧-సంస్కారపూర్వమ్=ఉపనయనసంస్కారము మొదలుగా, శ్రుతేః గ్రహణమ్=వేదమును చదువ దొరకొనుట పేరు, Holy study of the vedas after initiation, उपाकरण.
(సమేతు) పాదగ్రహణ మభివాదన (మిత్యుభే)।	పాదగ్రహణమ్ - అభివాదనమ్॥ న॥ ౨-గోత్రనామములు చెప్పి మ్రొక్కుట పేళ్లు, A bow or prostration to a person addressed by name, अभिवादन.
భిక్షుఃపరివ్రాట్కర్మన్దీపారాశర్యపి మస్కరీ॥ ౪౪౦॥	భిక్షుః-పరివ్రాట్॥ జ్॥ కర్మన్దీ॥ న్॥ పారాశరీ॥ న్॥ మస్కరీ॥ న్, పు॥ ౫-సన్యాసిపేళ్లు, A mendicant.
తపస్వీ తాపసః పారికాఙ్క్షీ	తపస్వీ॥ న్॥ తాపసః-పారికాఙ్క్షీ॥ న్, పు॥ 3 - తపస్సుగలవాని పేళ్లు, An ascetic, सन्यासी.
వాచంయమో మునిః।	వాచంయమః-మునిః॥ పు॥ ౨-మౌనవ్రతి పేళ్లు, A holy sage practising rigid taciturnity, मुनि. ఈ ౧౦ సన్యాసిపేళ్లని కొందఱు.
(తపఃక్లేశసహో) దాన్తో	దాన్తః॥ పు॥ ౧ - తపఃక్లేశసహః=తపస్సువలనఁ గలుగు శ్రమనోర్చువాని పేరు, Patient of austerity, तापसी.
వర్ణినో బ్రహ్మచారిణః॥ ౪౪౧॥	వర్ణీ॥ న్॥ బ్రహ్మచారీ॥ న్, పు॥ ౨-బ్రహ్మచారిపేళ్లు, A religious student practising austerity; an unmarried man, ब्रह्मचारी.
ఋషయస్సత్యవ	ఋషిః (పా) రిషిః - సత్యవచాః॥ స్, పు॥

స్నాతక స్త్వాప్లుతో (వ్రతీ) ।

స్నాతకః-ఆప్లుతః॥పు॥ ౨-వ్రతీ= వేదమును చదివినమీఁద నాశ్రమాంతరము నొందక వ్రతముగలవాఁడై తీరస్నానశీలుఁడై యున్న బ్రహ్మచారిపేళ్లు.

(యే నిర్జి తేన్ద్రియ గ్రామా) యతినో యతయ (శ్చ తే)॥ ౪౪౨॥

యతీ॥ న్॥ యతిః॥ పు॥ ౨-నిర్జితేన్ద్రియ గ్రామాః=జయింపఁబడిన యింద్రియ సమూహముగలవాని పేళ్లు, A man with subdued senses, यती.

(యః స్థణ్డిలే వ్రతవ శాచ్ఛేతే) స్థణ్డిల శాయ్య (సౌ)। స్థాణ్డిల (శ్చ

స్థణ్డిలశాయీ॥ న్॥ స్థాణ్డిలః॥ పు॥ ౨-వ్రతవశాత్ = వ్రతాధీనత్వమువలన, స్థణ్డిలే = నేలను, యః=ఎవఁడు, శేతే=శయనించునో వాని పేళ్లు, One who sleeps on the bare ground by way of mortification, व्रती.

థ) విరజ స్తమస (స్స్యు)ర్ద్వయాతిగాః॥ ౪౪౩॥

విరజస్తమాః॥స్॥ ద్వయాతిగః॥పు॥ ౨-రజస్తమోగుణములను విడిచియున్న సాత్త్వికుల పేళ్లు, Men perfectly virtuous, सात्त्विक.

పవిత్రః ప్రయతః పూతః

పవిత్రః-ప్రయతః-పూతః॥ పు॥ ౩ - పవిత్రుఁడయినవాని పేళ్లు, Holy, pious, or sacred person, पुनीत.

పాషణ్డా స్సర్వలిఙ్గినః।

పాషణ్డః (పా) పాఖణ్డః-సర్వలిఙ్గీ॥ న్, పు॥ ౨ - వేదబాహ్యులైన బౌద్ధకాపాలికక్షపణకాదులపేళ్లు, Heretices, पाखंड.

[కౌపీనం ఖండితం వాస స్త్రిషుకన్థ్యా పుటీతథా। ప్రవ్రజ్యా తు పరివ్రజ్యా తపస్వీ తు తపస్విన్తః॥] అధికపాఠము.

(పాలాశో దణ్డ) ఆ

ఆషాఢః॥ పు॥ ౧-పాలాశః-దణ్డః=వ్రతము

షాఢో (వ్రతే)

నందుఁ బుట్టు మోదుగకోలపేరు, A student's staff, **पलाश.**

రామ్భ (స్తువైణ వః)॥ ౨౨౨॥

రామ్భః॥ పు॥ ౧ – వైణవః = వెదురుకోల పేరు.

(అస్త్రీ) కమణ్డలుః కుణ్డీ

కమణ్డలుః॥ పు॥ కుణ్డీ॥స్త్రీ॥ ౨-కమండలువు పేళ్లు, A wooden water pot of an ascetic, **कमंडलु.**

(వ్రతినామాసనం) బృసీ।

బృసీ (పా) బృషీ॥స్త్రీ॥ ౧-వ్రతినామ్ = వ్రతస్థులయొక్క, ఆసనమ్ = దర్భాదులచేతఁ జేయఁబడిన యాసనముపేళ్లు, **दर्भासन.**

అజినంచర్మకృత్తిః (స్త్రీ)

అజినమ్-చర్మ॥న॥కృత్తిః॥స్త్రీ॥ ౩-చర్మము పేళ్లు, Deer skin, **मृगछाल.**

భైక్షం భిక్షాకదమ్బకమ్॥ ౨౨౩॥

భైక్షమ్ - భిక్షాకదమ్బకమ్॥ న॥ ౨-బిచ్చమెత్తిన పదార్థములయొక్క గుంపుపేళ్లు, Aggregate of alms, **भिक्षा.**

స్వాధ్యాయ (స్స్యా) జ్జప

స్వాధ్యాయః-జపః (పా) జాపః॥ పు॥ ౨-తమ వేదమును జదువుటపేళ్లు, ఆవృత్తిచేత వేదమును జదువుట యని కొందఱందురు, Reading inaudibly, or muttering prayers, **वेदाध्ययन.**

స్సుత్యా ఽభిషవ స్సవనం (చసా)।

సుత్యా॥ స్త్రీ॥ అభిషవః॥ పు॥ సవనమ్॥ న॥ ౩-స్నానమునకును సోమలతను దంచుటకును పేళ్లు.

(సర్వైనసా మప ధ్వంసి జప్యం త్రిష్వ) ఘమర్షణమ్॥ ౨౨౪॥

అఘమర్షణమ్॥ త్రి॥ ౧ – సర్వైనసామ్ = సమస్తపాపములను, అపధ్వంసి = పోఁగొట్టు, జప్యమ్ = మంత్రముపేరు, An expiatory prayer, **मंत्र.**

దర్శశ్చ పౌర్ణమాసశ్చ (యాగౌ పక్షాన్తయోః పృథక్)।

దర్శః-పౌర్ణమాసః (పా) పూర్ణమాసః॥ పు॥ ఈ ౨ను పక్షాన్తయోః=అమావాస్యా పౌర్ణమాసులయందుఁ జేయఁబడు, పృథక్ యాగౌ=వేర్వేఱు యాగముల పేళ్లు, Half-monthly sacrifice, मासिक यज्ञ.

(శరీరసాధనాపేక్షం నిత్యం యత్కర్మ త)ద్యమః॥ ౨౨౭॥

యమః॥ పు॥ ౧-శరీరసాధనాపేక్షమ్=శరీరమునుమాత్రము సాధనముగా నపేక్షించునదై, నిత్యం యత్కర్మ=నిత్యముగాఁ జేయఁదగిన సత్యాహింసాదికర్మముల పేరు, A perpetual duty, यम.

నియమ (స్తుసయత్కర్మ నిత్యమాగన్తుసాధనమ్)।

నియమః॥ పు॥ ౧ - ఆగన్తుసాధనమ్=శరీరముకంటె బాహ్యములయిన మృజ్జలాదులను సాధనముగాఁ గలిగినదై, అనిత్యం యత్కర్మ=సమయవిశేషములయందుఁ గామనాదులచేతఁ జేయఁదగిన అనిత్యమైన స్నానోపవాసజపాదికర్మముల పేరు, A voluntary duty, नियम.

క్షౌరం తు భద్రాకరణం ముణ్డనం వపనం తథా॥ ౨౨౮॥

క్షౌరమ్ - భద్రాకరణమ్ - ముణ్డనమ్-వపనమ్॥ న॥ ౪-క్షౌరము పేళ్లు, Shaving, वपन.

ఉపవీతం యజ్ఞసూత్రం (ప్రోద్ధృతే దక్షిణే కరే)।

ఉపవీతమ్॥ న॥ ౧-దక్షిణే కరే=కుడిభుజము, ప్రోద్ధృతే సతి=తొడుగఁబడుచుండఁగా, యజ్ఞసూత్రమ్=ఎడమభుజముమీఁద జందెము పేరు, The sacred thread passed over the left shoulder, जनेऊ.

ప్రాచీనావీత (మన్యస్మిన్)

ప్రాచీనావీతమ్॥ న॥ ౧-అన్యస్మిన్=ఎడమభుజము, ప్రోద్ధృతే సతి = తొడుగఁబడుచుం

డఁగా, యజ్ఞసూత్రమ్ = కుడిభుజముమీఁది జందెముపేరు.

నివీతం (కణ్ఠలమ్బితమ్)॥ ౪౪౯॥

నివీతమ్॥ న॥ ౧ - కణ్ఠలమ్బితమ్ = మెడను హారమువలె వ్రేలాడు, యజ్ఞసూత్రమ్ = జందెముపేరు.

అఙ్గుల్యగ్రే తీర్థం దైవం స్వల్పాఙ్గుల్యోర్మూలే కాయమ్। మధ్యే ఽఙ్గుష్ఠాఙ్గుల్యోః పైత్రం మూలే త్వఙ్గుష్ఠస్య బ్రాహ్మమ్॥ ౪౫౦॥

దైవంతీర్థమ్ = దేవసంబంధమైన తీర్థము, అఙ్గుల్యగ్రే = వ్రేళ్లతుదయందును, కాయమ్ = ఋషిసంబంధమైన తీర్థము, స్వల్పాఙ్గుల్యోః = చిటికెనవ్రేలు దర్భవ్రేళ్లయొక్క, మూలే = మొదటను, పైత్రమ్ = పితృసంబంధమైన తీర్థము, అఙ్గుష్ఠాఙ్గుల్యోః = పెనువ్రేలు జుట్టనవ్రేళ్లయొక్క, మధ్యే = నడుమను, బ్రాహ్మమ్ = బ్రహ్మసంబంధమయినతీర్థము, అఙ్గుష్ఠస్య = పెనువ్రేలియొక్క, మూలే = మొదటను నుండును, అనఁగా నాయాప్రదేశములయందు వారి వారికిఁ దర్పణములు చేయవలయుననుట.

(స్యా) ద్బ్రహ్మభూయం బ్రహ్మత్వం బ్రహ్మసాయుజ్య (మిత్యపి)।

బ్రహ్మభూయమ్ - బ్రహ్మత్వమ్ - బ్రహ్మసాయుజ్యమ్॥ న॥ 3-బ్రహ్మస్వరూపమౌటపేళ్లు, Identification with Brahma, God-head, ब्रह्मस्वरूप.

దేవభూయాదికం (తద్వత్)

దేవభూయాదికమ్ = దేవభూయ శబ్దము మొదలయిన శబ్దజాతము అనగా దేవభూయమ్, దేవత్వమ్, దేవసాయుజ్యమ్ అను శబ్దములు, తద్వత్ = అట్లే దేవస్వరూపమౌట. ఈ 3 ను॥ న॥ Becoming identified with a god.

కృచ్ఛ్రం (సాన్త

కృచ్ఛ్రమ్॥ న॥ ౧ - సాన్తపనాదికమ్ =

పనాదికమ్)॥ ౪౫౧॥	సాంతపనచాంద్రాయణాది వ్రతముల పేరు, A penance, व्रत विशेष.
(సన్న్యసవత్య నశనే పుమాన్) ప్రాయో	ప్రాయః॥ పు॥ ౧-సన్న్యసవతి=సర్వసంగ పరిత్యాగముతోఁ గూడుకొని, అనశనే = ప్రాణపరిత్యాగపర్యంత మాహారము లేక యుండుట పేరు, Fasting to die, निरशन व्रत.
ఽథ వీరహా। నష్టాగ్నిః	వీరహా॥ న్॥ నష్టాగ్నిః॥ పు॥ ౨-ఉత్సర్గేష్టిఁ జేసి గార్హపత్యాగ్నిని విడిచినవాని పేళ్లు.
కుహనా (లోభాన్మిథ్యేర్యాపథకల్పనా)॥ ౪౫౨॥	కుహనా॥ స్త్రీ॥ ౧ - లోభాత్ = ఆశవలన, మిథ్యేర్యాపథకల్పనా = అసత్యభిక్షు ధర్మమార్గమును కల్పించుకొని తిరుగుట పేరు, Hypocrisy, practice of religious austerities through avarice, पाखंडी.
వ్రాత్య (స్సంస్కారహీన స్స్యా)	వ్రాత్యః॥ పు॥ ౧ - సంస్కారహీనః=ఉపనయనాది సంస్కారములు లేనివాని పేరు, An uninitiated person, संस्कारहीन.
దస్వాధ్యాయో నిరాకృతిః।	అస్వాధ్యాయః-నిరాకృతిః॥పు॥ ౨-వేదము చదువనివాని పేళ్లు, One who has not duly read the Vedas.
ధర్మధ్వజీ లిఙ్గవృత్తి	ధర్మధ్వజీ॥ న్॥ లిఙ్గవృత్తిః॥ పు॥ ౨-రిత్త వేషమున బ్రతుకువాని పేళ్లు, A hypocrite, पाखंडी.
రవకీర్ణి (క్షతవ్రతః)॥ ౪౫౩॥	అవకీర్ణి॥ న్॥ క్షతవ్రతః॥ పు॥ ౨-పరస్త్రీగమనాదులచేత నష్టమయిన వ్రతముగలవాని పేరు. A violator of his vow through incontinence, नष्टव्रती.

(సుప్తే యస్మిన్న స్తమేతి సుప్తే యస్మిన్ను దేతి చ। అంశుమా) నభి నిర్ముక్తాభ్యుదితౌ (తౌ యథాక్రమమ్)॥ ౪౨౪॥

యస్మిన్ = ఏ ద్విజుఁడు, సుప్తేసతి = నిద్రపోవు చుండఁగా, అంశుమాన్ = సూర్యుఁడు, అస్తమ్ = అస్తమయమును, ఏతి = పొందుచున్నాఁడో, యస్మిన్ = ఏ ద్విజుఁడు, సుప్తేసతి = నిద్రపోవు చుండఁగా, ఉదేతిచ = ఉదయించునో, తౌ = ఆ ద్విజులిద్దఱును, యథాక్రమమ్ = వరుసగా, అభినిర్ముక్తాభ్యుదితౌ = అభినిర్ముక్తుఁ డనియును (One who is asleep at sun-set, अभिनिर्मुक्त), అభ్యుదితుఁడనియును (At sun-rise, अभ्युदित).

పరివేత్తా౽(నుజో౽నూఢే జ్యేష్ఠే దార పరిగ్రహాత్)।

జ్యేష్ఠే = అన్న, అనూఢేసతి = పెండ్లియా డక యుండఁగా, అనుజః = తమ్ముఁడు, దారపరి గ్రహాత్ = తాను పెండ్లియాడుటవలన, పరి వేత్తా = పరివేత్త యనఁబడును, పరివేత్తా॥ ఋ, పు॥ परिवेत्ता.

పరివిత్తి (స్తు తజ్జ్యాయాన్)

పరివిత్తిః॥ పు॥ ౧–తజ్జ్యాయాన్ = పరివేత్త యొక్క యన్న పేరు, An unmarried elder brother, परिवित्ति.

వివాహోపయమౌ (సమౌ॥ తథా) పరిణయోద్వాహోపయామాః పాణిపీడనమ్।

వివాహః – ఉపయమః – పరిణయః–ఉద్వాహః–ఉపయామః॥ పు॥ పాణిపీడనమ్॥ న॥ ౬– పెండ్లి పేళ్లు, Marriage, विवाह, शादी.

వ్యవాయో గ్రామ్యధర్మో మైథునం నిధువనం రతమ్॥ ౪౨౬॥

వ్యవాయః–గ్రామ్యధర్మః॥పు॥ మైథునమ్– నిధువనమ్–రతమ్(పా)సురతమ్॥ ౫–స్త్రీసంగ మము పేళ్లు, Copulation; sexual intercourse, मैथुन.

త్రివర్గో (ధర్మకామార్థైః)

త్రివర్గః॥ పు॥ ౧ – ధర్మకామార్థైః = ధర్మ కామార్థములు మూఁటికి నొకపేరు. The

aggregate of the three ends of human life; viz. duty, love and wealth त्रिवर्गः धर्म, अर्थ, काम.

శ్చతుర్వర్గ (స్స మోక్షకైః)।

చతుర్వర్గః॥ పు॥ ౧-సమోక్షకైః=మోక్షముతోఁ గూడుకొనియున్న ధర్మకామార్థములు నాల్గును, The above three with final beatitude, पुरुषार्थः धर्म, अर्थ, काम, मोक्ष.

(సబలైస్తై) శ్చతుర్భద్రమ్

చతుర్భద్రమ్॥ న॥ ౧-సబలైః=బలవంతులైన, తైః = ఆ నాల్గింటికి నొకపేరు, The four ends of human life equally potent,

జన్యాః (స్స్నిగ్ధావరస్యయే)॥ ౪౫౭॥

జన్యాః॥ పు॥ ౧ - వరస్య = పెండ్లికొడుకుయొక్క, స్నిగ్ధాః = చెలికాండ్రపేరు, The bridegroom's friends.

ఇతి బ్రహ్మవర్గః.

బ్రాహ్మణులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

మూర్ధాభిషిక్తో రాజన్యో బాహుజః క్షత్త్రియోవిరాట్।

మూర్ధాభిషిక్తః - రాజన్యః - బాహుజః- క్షత్త్రియః (పా) క్షత్త్రః - విరాట్॥ జ్, పు॥ ౫-పట్టబద్ధుఁడయిన క్షత్త్రియునికిని ఆ వంశమునఁ బుట్టినవారికిని పేళ్లు, A man of the military tribe, क्षत्रिय.

రాజా రాట్పార్థివ క్ష్మాభృన్నృప భూప మహీక్షితః॥ ౪౫౮॥

రాజా॥న్॥ రాట్॥జ్॥ పార్థివః-క్ష్మాభృత్॥ త్॥ నృపః-భూపః-మహీక్షిత్॥ త్, పు॥ ౭- ప్రజలను పాలించు క్షత్త్రియునికిని ఆ కార్యమునుచేయు మఱియొకనికిని పేళ్లు, A king, a prince, राजा.

(రాజాతు ప్రణతాశేషసామన్తస్స్యా) దధీశ్వరః।

అధీశ్వరః॥ పు॥ ౧-ప్రణతాశేషసామన్తః= తనకు మ్రొక్కుచున్న సకలసామంతులుగల, రాజా=రాజుపేరు. సామంతు లనఁగా తన దేశము చుట్టునుండు రాజులు, An emperor paramount over all the neighbouring princes, अधीश्वर.

చక్రవర్తీ సార్వభౌమో

చక్రవర్తీ॥ న్॥ సార్వభౌమః॥ పు॥ ౨- సమస్తభూమి నేలు రాజు పేళ్లు, An universal monarch, चक्रवर्ती.

(నృపోఽన్యో) మణ్డలేశ్వరః॥ ౨౫౯॥

మణ్డలేశ్వరః॥ పు॥ ౧-సార్వభౌమునికంటె, అన్యః= వేఱై కొంతభూమి నేలు, నృపః=రాజు పేరు, A tributary prince, सामंत राजा.

(యేనేష్టం రాజసూయేన మణ్డలస్యేశ్వరశ్చ యః। శాస్తి యశ్చాజ్ఞయా రాజ్ఞస్స) సమ్రా

యేన = ఎవనిచేత, రాజసూయేన = రాజసూయమను యాగముచేత, ఇష్టమ్=యజింపఁబడెనో, యః=ఎవ్వఁడు, మణ్డలస్య=హిమవత్సేతుమధ్యభూమికి, ఈశ్వరః = ప్రభువై యున్నాఁడో, యః=ఎవఁడు, ఆజ్ఞయా=తన యాజ్ఞచేత, రాజ్ఞః=సకలరాజులను, శాస్తి= శిక్షించుచున్నాఁడో, సః = వారు ముగ్గురును సమ్రాట్టులనంబడుదురు. ఈ మూఁడు విధములుగల యొకఁడే సమ్రాట్టని కొందఱు, సమ్రాట్॥ జ్, పు॥ A paramount sovereign who has performed a Rajasuya sacrifice, सम्राट.

(డథ) రాజకమ్॥ ౨౬౦॥ రాజన్యకం (చ నృపతిక్షత్త్రి)యాణాం

రాజకమ్-రాజన్యకమ్॥న॥ ౨-క్రమాత్ = వరుసగా, నృపతిగణే = ప్రజల నేలురాజుల సమూహమునకును, An assemblage of

గణే క్రమాత్)।

princes, नृपतिगण, క్షత్రియాణాంగణే= క్షత్రియజాతివారి సమూహమునకును పేళ్లు, An assemblage of warriors, क्षत्रिय समूह.

మన్త్రీ ధీసచివోఽమాత్యోఽ

మన్త్రీ॥ న్॥ ధీసచివః - అమాత్యః॥ పు॥ 3-ఆలోచన చెప్పు మంత్రి పేళ్లు, A minister, a counsellor, मंत्री, वजीर.

(న్యే) కర్మసచివా (స్తతః)॥ ౭౬౧॥

కర్మసచివః॥ పు॥ ౧-తతః=ఆ మంత్రికంటె, అన్యే=వేఱైన చిల్లరపనులవారి పేరు, Other ministers, वजीर.

మహామాత్రాః ప్రధానాని

మహామాత్రః॥ పు॥ ప్రధానమ్॥ న॥ (పా) పు॥ ౨-అధికులును హీనులును గాక నడితరమైన సేనాపతి మొదలయినవాని పేళ్లు, The king's companions, सरदार.

పురోధాస్తు పురోహితః।

పురోధాః॥ స్॥ పురోహితః॥ ౨-పురోహితుని పేళ్లు, The priest or chaplain, पुरोहित.

(ద్రష్టరి వ్యవహారాణాం) ప్రాడ్వివాకాక్షదర్శకౌ॥ ౭౬౨॥

ప్రాడ్వివాకః-అక్షదర్శకః॥ పు॥ ౨-వ్యవహారాణాం ద్రష్టరి=వ్యవహారములను విచారించు ధర్మాధికారి పేళ్లు, The judge, न्यायाधीश.

ప్రతీహారో ద్వారపాల ద్వాఃస్థ ద్వాఃస్థితదర్శకాః।

ప్రతీహారః (పా) ప్రతిహారః-ద్వారపాలః-ద్వాఃస్థః-ద్వాఃస్థితః-దర్శకః॥ పు॥ ౫ - వాకిటి కాపలివాని పేళ్లు, ద్వాఃస్థితదర్శకః అని యొక పేరుగాఁ గొంద అందురు, Door-keeper, porter, प्रतीहारी.

రక్షివర్గ స్త్వనీకస్థో ఽ

రక్షివర్గః-అనీకస్థః॥ పు॥ ౨-అంగరక్షకుల సమూహము పేళ్లు, The royal body-guard, अंगरक्षक.

థాధ్యక్షాధికృతౌ (సమౌ)॥ ౮౬౩॥	అధ్యక్షః-అధికృతః॥ పు॥ ౨-ఎందునేని యొకదానియందు నధికారముగలవాని పేళ్లు, Officer, हाकिम.
స్థాయుకో౽(ధికృతో గ్రామే)	స్థాయుకః॥ పు॥ ౧-గ్రామే=ఒక గ్రామమునందు, అధికృతః = అధికారముగలవాని పేరు, An overseer of a village, पटेल.
గోపో (గ్రామేషు భూరిషు)।	గోపః॥ పు॥ ౧-భూరిషు గ్రామేషు=అనేక గ్రామములయందధికారముగలవాని పేరు, The superintendent of a district, तालुकदार.
భౌరికః (కనకాధ్యక్షో)	భౌరికః॥పు॥ ౧-కనకాధ్యక్షః=బంగారమునందలి యధికారముగలవాని పేరు, The treasurer, खजाँची.
రూప్యాధ్యక్షస్తు నైష్కికః॥ ౮౬౪॥	రూప్యాధ్యక్షః-నైష్కికః॥ పు॥ ౨-టంకసాల యధికారిపేళ్లు, The master of the mint, टंकसाल का अधिकारी.
(అన్తఃపురే త్వధికృతస్స్యా) దన్తర్వంశికో (జనః)।	అన్తర్వంశికః॥ పు॥ ౧-అన్తఃపురే=అంతఃపురమునందు, అధికృతః = అధికారియైన, జనః = జనుని పేరు, The chamberlain, राजमहल का अधिकारी.
సౌవిదల్లాః కఞ్చుకినః స్థాపత్యాస్సౌవిదా (శ్చ తే)॥ ౮౬౫॥	సౌవిదల్లః-కంచుకీ॥న్॥ స్థాపత్యః-సౌవిదః॥ పు॥ ౪-అంతఃపురమునందలి కావలివాని పేళ్లు, Attendants guarding the king's harem, कंचुकी.
షణ్ఢో వర్షవర (స్తుల్యౌ)	షణ్ఢః (పా) శణ్ఢః-వర్షవరః॥ పు॥ ౨-వృషణహీనులుగాని యన్యులుగాని స్త్రీస్వభావముగలవారి పేళ్లు, నపుంసకులు, A eunuch, हिजड़ा.

సేవకార్థ్యనుజీవినః।

సేవకః-అర్థీ॥ న్॥ అనుజీవీ॥ న్, పు॥ 3 - సేవకుని పేళ్లు, కొలువుగాఁడు, A servant, सेवक.

(విషయానన్తరో రాజా) శత్రుర్మిత్త్రి (మతఃపరమ్॥ ౪౬౬॥ ఉదాసీనః (పరతరః)

విషయానన్తరః=తన దేశమునకంటె చేరిన యావలి దేశమునందుండు, రాజా = రాజు, శత్రుః॥పు॥=శత్రువు, అతఃపరం=ఆ శత్రు దేశమునకు నావలి దేశమునందుండెడి రాజు, మిత్త్రమ్॥ న॥=మిత్త్రుఁడు, పరతరః॥ పు॥=ఆ మిత్త్రుని దేశమునకు నావలి దేశమునందుండు రాజు, ఉదాసీనః=ఉదాసీనుఁడు, Neutral, उदासीन.

పార్ష్ణిగ్రాహ(స్తుపృష్ఠతః)।

పార్ష్ణిగ్రాహః॥ పు॥ ౧-ఒకదిక్కును గెలువఁబోవు రాజునకు, పృష్ఠతః = వెనుకనుండు శత్రువుపేరు, An enemy in the rear, शत्रु.

రిపౌ వైరి సపత్నారి ద్విష ద్వేషణ దుర్హృదః॥౪౬౭॥ ద్విడ్విపక్షాహితామిత్త్రదస్యు శాత్రవశత్రవః। అభియాతిపరారాతి ప్రత్యర్థి పరిపన్థినః॥ ౪౬౮॥

రిపుః - వైరీ॥ న్॥ సపత్నః-అరిః-ద్విషత్॥ ద్॥ ద్వేషణః - దుర్హృత్॥ ద్॥ ద్విట్॥ ష్॥ విపక్షః-అహితః-అమిత్త్రః-దస్యుః-శాత్రవః-శత్రుః-అభియాతిః (పా) అభిఘాతిః (పా) అభిఘాతీ॥న్॥ పరః-అరాతిః-ప్రత్యర్థీ॥న్॥ పరిపన్థీ॥ పు॥ ౧౯ - శత్రువుపేళ్లు, An enemy; a hostile party, रिपु, शत्रु.

స్నిగ్ధోవయస్య స్సవయా

స్నిగ్ధః-వయస్యః-సవయాః॥ స్, పు॥ 3 - సమానవయస్సుగల చెలికాని పేళ్లు, A companion, समवयस्क.

(అథ) మిత్త్రంసఖా సుహృత్।

మిత్త్రమ్॥ న॥ సఖా॥ ఇ, పు॥ సుహృత్॥ ద్, పు॥ 3 - స్నేహితుని పేళ్లు, A friend, an ally, दोस्त.

సఖ్యం సాప్తపదీనం	సఖ్యమ్-సాప్తపదీనమ్॥న॥ ౨-చెలిమిపే Friendship, दोस्ती.
(స్యా) దనురోధోఽనువర్తనమ్॥ ౮౬౯॥	అనురోధః॥ పు॥ అనువర్తనమ్॥ న॥ . అనుకూలించుటపేళ్లు. Complian Serving, अनुरोध.
యథార్హవర్ణః ప్రణిధి రపసర్ప శ్చరః స్పశః। చారశ్చ గూఢపురుష	యథార్హవర్ణః-ప్రణిధిః-అపసర్పః-చర స్పశః-చారః-గూఢపురుషః॥ పు॥ ౭ - వే వానిపేళ్లు, A spy; a secret agent i disguise, गूढचार. ఇందులో మొదటి ౨-ను కృషీవల ధి కాదిరూపముచేతనుండు వేగులవాని పే కొందఱు.
శ్చాప్తః ప్రత్యయిత (స్త్రిషు)॥ ౮౭౦॥	ఆప్తః-ప్రత్యయితః॥ త్రి॥ ౨-ఆప్తుని పే Trusted, confidential, आप्त.
సాంవత్సరో జ్యౌతిషికో దైవజ్ఞ గణ కా (వపి। స్యు) ర్మౌహూర్తిక మౌహూర్త జ్ఞాని కార్తాన్తికా (అపి)॥ ౮౭౧॥	సాంవత్సరః-జ్యౌతిషికః-దైవజ్ఞః-గణ మౌహూర్తికః-మౌహూర్తః-జ్ఞానీ॥న్॥ కా న్తికః॥ పు॥ ౮-జ్యోస్యునిపేళ్లు, An as loger or an astronomer, ज्योतिषी.
తాన్త్రికో జ్ఞాతసిద్ధాన్త	తాన్త్రికః-జ్ఞాతసిద్ధాన్తః॥ పు॥ ౨-ఏ నొక శాస్త్రముయొక్క తత్త్వము దె వానిపేళ్లు, A man versed in science, तांत्रिक.
స్సత్త్రీ గృహపతి (స్సమౌ)।	సత్త్రీ॥ న్॥ గృహపతిః॥ పు॥ ౨ - దానముచేయువానిపేళ్లు, A gene house-holder, गृहस्थ.
లిపికారోఽక్షరచ	లిపికారః (పా) లిపింకరః - అక్షరచ

ర్నో౽క్షరచుఞ్చుశ్చ లేఖకే॥ ౪౭౨॥

అక్షరచుఞ్చుః-లేఖకః॥ పు॥ ౨-లేఖకుని పేళ్లు, లేకరి, A scribe, मुनीम.

లిఖితాక్షరసంస్థానే లిపిర్లిబి (రుభేస్త్రియా)।

లిఖితమ్-అక్షరసంస్థానమ్-లిపిః (పా) లిపీ-లిభిః (పా) లిబీ॥ స్త్రీ॥ ౪-వ్రాయఁబడిన యక్షరముల యాకారముపేళ్లు, 'అక్షరవిన్యాసే' అనెడి పాఠమునందు, లిఖితా-లిపిః-లిబిః॥ స్త్రీ॥ 3-వ్రాఁతపేళ్లు, A writing.

(స్యా) త్సందేశహరో దూతో

సందేశహరః-దూతః॥ పు॥ ౨-దూతపేళ్లు, A messenger, envoy, दूत.

దూత్యం (తద్భావకర్మణీ)॥ ౪౭3॥

దూత్యమ్ (పా) దౌత్యమ్॥ న॥ ౧-తద్భావకర్మణీ=ఆ దూతయొక్క భావకర్మములకు పేరు, An embassy or message, संदेश.

అధ్వనీనో౽ధ్వగో౽ధ్వన్యః పాన్థః పథిక (ఇత్యపి)।

అధ్వనీనః-అధ్వగః-అధ్వన్యః-పాన్థః-పథికః॥ పు॥ ౫-తెరువరిపేళ్లు, త్రోవనడచువాఁడు, A traveller, पथिक.

(స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలానిచ)॥ ౪౭౪॥ రాజ్యాఙ్గాని (ప్రకృతయః పౌరాణాం శ్రేణయో౽పిచ)।

స్వామిన్॥ న్॥=రాజు, राजा; అమాత్యః=మంత్రి, मंत्री; సుహృత్॥ ద్॥ = చెలికాఁడు, दोस्त; కోశః=భండారము, राज कोष; ౪ ను॥ పు॥ రాష్ట్రమ్=పట్టణములతోఁగూడిన దేశము, राष्ट्र; దుర్గమ్ = పర్వతాదులచేత పోశక్యముగాని పట్టణము, किला; బలమ్=సేన, सेना; 3 ను॥ న॥ ఈ ౭ ను, రాజ్యాఙ్గాని=రాజ్యాంగములు, ప్రకృతయః॥ స్త్రీ॥=ఇవి ప్రకృతులని చెప్పఁబడును, పౌరాణాం శ్రేణయో౽పిచ = ఒకఁడు ముఖ్యుఁడుగాఁ గలవారును సజాతీయులును నైన పురజనుల సమూహములు ప్రకృతు లనఁబడును. The requisites of regal administration, राज्यांग.

సన్ధి (ర్నా) విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః॥ ౮౭౫॥ షడ్గుణా

సన్ధిః॥ పు॥ = శత్రువుతో సంధి పొసఁగుట, Peace, संधि; విగ్రహః॥ పు॥=కలహించుట, War, युद्ध; యానమ్॥ న॥ = దండెత్తుట, Invading, आक्रमण; ఆసనమ్॥న॥=యుద్ధమునకు సమయముఁ జూచుట, Maintaining a post, समय की परख; ద్వైధమ్॥ న॥ = భేదము పుట్టించుట, A stratagem, कूटनीति; ఆశ్రయః॥ పు॥=బలవంతునిఁ జేపట్టుట, Recourse to help, आश्रय; ఈ ౬ ను, షడ్గుణాః=షడ్గుణము లనంబడును, Six expedients in foreign politics, राजनीति के अंग.

శ్శక్తయ (స్తిస్రః) ప్రభావోత్సాహ మన్త్రజాః)।

ప్రభావః = కోశదండములవలనఁ బుట్టిన తేజస్సు, Majesty, प्रभाव; ఉత్సాహః = ఎక్కుడైన పరాక్రమచేష్ట, Perseverance, उत्साह; మన్త్రః = సంధివిగ్రహాదులను తగినట్లు ప్రయోగించెడు నెఱుక, Counsel, मन्त्रणा; (వీనివలన) జాః=పుట్టిన, తిస్రః= మూఁడుబలములును, శక్తయః = శక్తులనఁబడును. అవి ప్రభుశక్తి, ఉత్సాహశక్తి, మంత్రశక్తి అని చెప్పఁబడును. శక్తిః॥ స్త్రీ॥ Power, शक्ति.

(క్షయః స్థానంచ వృద్ధిశ్చ) త్రివర్గో (నీతివేదినామ్)॥ ౮౭౬॥

క్షయః॥పు॥ = శత్రువుకంటె తాను తక్కువై యుండుట, Loss, नाश; స్థానమ్॥ న॥ = శత్రువును తానును సమముగా నుండుట, Equality, समानता; వృద్ధిః॥ స్త్రీ॥ = శత్రువుకంటె తా నెక్కువై యుండుట, Success,

	सफलता; ఈ 3 ను త్రివర్గః॥ పు॥ = నీతివేదులకు త్రివర్గము లనంబడును, The three states.
(స) ప్రతాపః ప్రభావ(శ్చ యత్తేజః కోశదణ్డజమ్)।	ప్రతాపః-ప్రభావః॥ పు॥ ౨-కోశదణ్డజమ్=భండారమువలనను దండువలనను పుట్టిన, యత్తేజః = తేజస్సు పేళ్లు, The dignity arising from treasure and forces: Majesty, तेज.
(సామదానే భేదదణ్డా వి) త్యుపాయ (చతుష్టయమ్)॥ ౪౭౭॥	సామ॥న్, న॥=ప్రియము చెప్పుట, దానమ్॥ న॥=దానమిచ్చుట, bribery, భేదః॥ పు॥ = కూడియున్నవారిని వేఱుపఱుచుట, దణ్డః॥ పు॥=పీడించుట, ఇతి, ఉపాయ చతుష్టయమ్=ఈ ౪ను ఉపాయములనంబడును, ఉపాయః॥పు Means of success, साम, दान, भेद, दण्ड चार उपाय.
సాహసం తు దమోదణ్డ	సాహసమ్॥ న॥ దమః-దణ్డః॥ పు॥ 3-దండోపాయము పేళ్లు, Subduing, punishment दण्ड.
స్సామసాన్త్వ (మథో	సామ॥ న్॥ సాన్త్వమ్॥ న॥ ౨ - సామోపాయము పేళ్లు, Conciliation, negotiation, समाधान.
సమౌ)। భేదోపజాపౌ	భేదః-ఉపజాపః॥పు॥ ౨-భేదోపాయము పేళ్లు Disunion, sowing of dissention, भेद.
వుపధా (ధర్మాద్యైర్యత్పరీక్షణమ్॥ ౪౭౮॥	ఉపధా॥ స్త్రీ॥ ౧-ధర్మాద్యైః=ధర్మార్థకామములచేత మంత్రులు మొదలైనవారిని, యత్ పరీక్షణమ్=పరీక్షించుట పేరు, Trial of test of honesty, उपधा.
(పఞ్చ త్రి))	పఞ్చ = ఈ ముందు చెప్పంబడు 'అప

క్షీణ వివిక్త విజన చ్ఛన్న నిశ్శలాక' శబ్ద
లైదును॥ త్రి॥

ష్వపడక్షీణో (య
స్తృతీయా ద్యగోచ
రః)।

అపడక్షీణః॥ త్రి॥ ౧ - తృతీయాద్య
చరః=మూఁడవవాఁడు మొదలైనవారికి
యనట్టుగా నిద్దఱాడుకొను, యః = ఏకా
మేదిగలదో దానిపేళ్లు, Secret unkno
to a third person, रहस्य.

వివిక్తవిజనచ్ఛన్న
నిశ్శలాకా (స్తథా) ర
హః॥ ౪౭౯॥ రహశ్చో
పాంశు(చాలిఙ్గే)

వివిక్తః - విజనః - ఛన్నః-నిశ్శలాకః॥
రహః॥ స్, న॥ రహస్ - ఉపాంశు॥ అవ్య॥
ఏకాంతమునకుఁ దగిన స్థలముపేళ్లు, Solitu
एकांत.

రహస్యం (తద్భవే
త్రిషు)।

రహస్యమ్॥ త్రి॥ ౧-తద్భవే=ఆ యేకా
స్థలమునందుఁ బుట్టినది, Occurring
private, रहस्य.

(సమౌ) విస్రమ్భ
విశ్వాసౌ

విస్రమ్భః (పా) విశ్రమ్భః-విశ్వాసః॥
౨-విశ్వాసముపేళ్లు, నమ్మిక, Trust, Co
dence, विश्वास.

భ్రేషో(భ్రంశో య
థోచితాత్)॥ ౪౮౦॥

భ్రేషః॥ పు॥ ౧-యథోచితాత్ =తనకు
మైన ధర్మమువలన, భ్రంశః=చలించుట
Falling from rectitude; betray
धोखा.

అభ్రేష న్యాయ
కల్పాస్తు దేశరూపం
సమఞ్జసమ్।

అభ్రేషః-న్యాయః-కల్పః॥పు॥ దేశరూ
సమఞ్జసమ్॥ న॥ ౫ - తనకుచితమైన ధర
వలనఁ జలింపకయుండుట పేళ్లు, Prop
fitness, न्याय.

యుక్తమౌపయికం
లభ్యం భజమా నాభి

యుక్తమ్-ఔపయికమ్-లభ్యమ్- భ
నమ్-అభినీతమ్-న్యాయ్యమ్॥ త్రి॥ ౬-న

నీత (వత్)॥ ౪౮౧॥ న్యాయ్యం (చ త్రిషు షట్)

ముతోఁ గూడినదాని పేళ్లు, Right, fit or proper, युक्त.

సంప్రధారణాతు సమర్థనమ్।

సంప్రధారణా॥ స్త్రీ॥ సమర్థనమ్॥ న॥ ౨-యుక్తాయుక్తములయందు నిది యుక్తమని సమర్థించుట పేళ్లు, Deliberation on the propriety or impropriety of any thing ; a determination thereon, समर्थन.

అపవాద స్తు నిర్దేశో నిదేశ శ్శాసనం (చసః)॥ ౪౮౨॥ శిష్టి శ్చాజ్ఞాచ

అపవాదః (పా) అపవాదః-నిర్దేశః-నిదేశః॥ పు॥ శాసనమ్॥ న॥ శిష్టిః-ఆజ్ఞా॥ స్త్రీ॥ ౬-ఆజ్ఞ పేళ్లు, An order or command, आज्ञा.

సంస్థాతు మర్యాదా ధారణా స్థితిః।

సంస్థా-మర్యాదా-ధారణా-స్థితిః॥ స్త్రీ॥ ౪-మర్యాద పేళ్లు, మేరదప్పకయుండుట, Continuance in the right path, मर्यादा.

ఆగోఽపరాధో మన్తుశ్చ

ఆగః॥ స, న॥ అపరాధః-మన్తుః॥ పు॥ ౩-అపరాధము పేళ్లు, Offence, fault, transgression, अपराध.

(సమేతూ) ద్దాన బన్ధనే॥ ౪౮౩॥

ఉద్దానమ్ - బన్ధనమ్॥ న॥ ౨-కట్టివైచుట పేళ్లు, Binding, बन्धन.

ద్విపాద్యో (ద్విగుణోదణ్డో)

ద్విపాద్యః॥ పు॥ ౧-ద్విగుణః = రెట్టింపగు, దణ్డః = దండుగగొనుట పేరు, Double penalty, दुगुन.

భాగధేయః కరో బలిః।

భాగధేయః-కరః-బలిః॥ పు॥ ౩-రాజునకు నీఁదగిన యుప్పనము పేళ్లు, Rents, tax, tribute, कर.

(ఘట్టాది దేయం)

శుల్కః॥ పు॥ ౧-ఘట్టాది దేయమ్ = సుంకపు

ల్కో — (ఽస్త్రీ)

చావడి మొదలైనచోట్ల రాజునకీఁదగిన ద్రవ్యముపేళ్లు, Toll, शुल्क.

ప్రాభృతంతు ప్రదేశనమ్॥ ౪౮౪॥

ప్రాభృతమ్-ప్రదేశనమ్॥ న॥ ౨-దేవతలకును, మిత్రులు మొదలగువారికి నియ్యఁబడు కానుకపేళ్లు, An oblation, or a present, भेंट.

ఉపాయనముపగ్రాహ్యముపహారస్తథో) పదా।

ఉపాయనమ్-ఉపగ్రాహ్యం॥ న॥ ఉపహారః॥ పు॥ ఉపదా॥ స్త్రీ॥ ౪-రాజదర్శనార్థమై తెచ్చు కానుకపేళ్లు, An humble offering to a king, उपहार.

యౌతకా (దితు పద్దేయం)సుదాయో హరణం (చతత్)॥ ౪౮౫॥

యౌతకమ్॥ న॥ సుదాయః॥ పు॥ హరణమ్॥ న॥ ౩-యత్=ఏది, దేయమ్=వివాహమునందల్లునికిని ఆఁడుబిడ్డకును నీఁదగినదో ఆ వస్తువు పేళ్లు, A nuptial present, A special present, विवाह का उपहार.

తత్కాల (స్తు) దాత్వం (స్యా)

తత్కాలః॥ పు॥ తదాత్వమ్॥ న॥ ౨-వర్తమానకాలముపేళ్లు, Present time, तत्काल.

(దుత్తరః కాల) యతిః।

ఆయతిః॥ స్త్రీ॥ ౧-ఉత్తరఃకాలః= రాఁగలకాలముపేరు, Future time, भावी.

సాందృష్టికం (ఫలం ద్య)

సాందృష్టికమ్॥ న॥ ౧-సద్యఃఫలమ్=తత్కాలమునందుఁ గలుగు ఫలముపేరు, Immediate consequence, सद्य फल.

ఉదర్కః ఫలముత్తరమ్)॥ ౪౮౬॥

ఉదర్కః॥ పు॥ ౧-ఉత్తరంఫలమ్=ముందు రాఁగల ఫలము పేరు, Future consequence, भावी फल.

అదృష్టం (వహ్ని

అదృష్టమ్॥ న॥ ౧-వహ్నితోయాది =

తో యాది)

అగ్ని జలము మొదలైనవానివలనఁ బుట్టిన భయము పేరు, Casual and unseen danger, अदृष्ट.

దృష్టం (స్వపరచ క్రజమ్)।

దృష్టమ్॥ న॥ ౧-స్వపరచక్రజమ్=తనవారి వలనను పగవారివలనను బుట్టిన భయము పేరు, Obvious danger, दृष्ट.

''దృష్టం త్వపరచక్రజమ్'' అనియు పాఠముగలదు.

(మహీంభుజా) మహింభయం (స్వపక్ష ప్రభవం భయమ్)॥ ౪౨౭॥

అహింభయమ్॥ న॥ ౧ - మహీంభుజామ్ = రాజులకు, స్వపక్షప్రభవమ్ = మూలబలము మొదలుగా నేడువిధములైన స్వపక్షముల వలనఁ బుట్టిన, భయమ్ = భయము పేరు, Latent danger from one's own party.

ప్రక్రియాత్వధికార

ప్రక్రియా॥ స్త్రీ॥ అధికారః॥ పు॥ ౨ - అధికారము పేళ్లు, Bearing of royal insignia, अधिकार.

(స్యా) చ్చామరం తు ప్రకీర్ణకమ్।

చామరమ్-ప్రకీర్ణకమ్॥ న॥ ౨-వింజామర పేళ్లు, The bushy tail of the Bos grunniens used as a fan, चामर.

నృపాసనం (తు య) ద్భద్రాసనం

నృపాసనమ్-భద్రాసనమ్॥ న॥ ౨-రాజులు కూర్చుండు నాసనము పేళ్లు, A throne, राजगद्दी.

సింహాసనం (తు తత్)॥ ౪౨౮॥ (హైమం)

సింహాసనమ్॥ న॥ ౧ - హైమమ్ = బంగారుతోఁ జేయఁబడిన, తత్ = ఆ రాజు కూర్చుండు నాసనము పేరు, A throne made of gold, सिंहासन.

ఛత్త్రంత్వాతపత్త్రం

ఛత్త్రమ్-ఆతపత్త్రమ్॥ న॥ ౨-గొడుగు పేళ్లు, A parasoli, छत्र.

(రాజ్ఞస్తు) నృప (తలక్ష్మ తత్) ।

నృపలక్ష్మ॥ న్, న॥ ౧ - రాజ్ఞః = రాజునకు పట్టెడు, తత్ = ఆ గొడుగు పేరు, A royal parasol, छत्र.

భద్రకుమ్భః పూర్ణ కుమ్భో

భద్రకుమ్భః-పూర్ణకుమ్భః॥ పు॥ ౨-రాజ ద్వారాదులయందుఁ బెట్టఁబడిన పూర్ణకలశముపేళ్లు, A golden jar filled with holy water, पूर्णकुंभ.

భృఙ్గారః కనకాలుకా॥ ౨౮౯॥

భృఙ్గారః॥ పు॥ కనకాలుకా॥ స్త్రీ॥ ౨ - బంగారుగిండిపేళ్లు, A golden vase, गड़ा.

నివేశ శ్శిబిరం (షడ్ఢే)

నివేశః॥ పు॥ శిబిరమ్॥ న॥ ౨ - దండుదిగియున్న తావుపేళ్లు, దండువిడిసిన పాళెము, A camp, शिबिर.

సజ్జనం తూపరక్షణమ్।

సజ్జనమ్-ఉపరక్షణమ్॥ న॥ ౨-దండుకావలికొఱకు చుట్టుఁ బెట్టిన వెలుగు మొదలైనదానిపేళ్లు, A sentry; an out-post.

(హస్త్యశ్వరథ పాదాతం) సేనాఙ్గం(స్యా చ్చతుష్టయమ్)॥ ౨౯౦॥

సేనాఙ్గమ్॥ న॥ ౧ - హస్త్యశ్వరథ పాదాతమ్ = ఏనుఁగులు గుఱ్ఱములు రథములు కాలుబలము ననెడి, చతుష్టయమ్ = ఈ ౪ ను, సేనాంగములనఁబడును, A component part of an army, हाथी, घोडे, रथ, पादचार, सेना के अंग.

దన్తీదన్తావలో హస్తీ ద్విరదో౽నేకపో ద్విపః। మతఙ్గజో గజో నాగః కుఞ్జరో వారణః కరీ॥ ౨౯౧॥ ఇభః స్తమ్బేరమః పద్మీ

దన్తీ॥ న్॥ దన్తావలః-హస్తీ॥ న్॥ ద్విరదః-అనేకపః-ద్విపః-మతఙ్గజః-గజః - నాగః - కుఞ్జరః-వారణః - కరీ॥ న్॥ ఇభః-స్తమ్బేరమః - పద్మీ॥ న్, పు॥ ౧౫-ఏనుఁగుపేళ్లు, An elephant, हाथी.

యూథనాథ (స్తు) యూథపః ।	యూథనాథః-యూథపః॥ పు॥ ౨ - ఏనుఁగుల గుంపులో ముఖ్యమయిన యేనుఁగు పేళ్లు, The leader of a herd of wild elephants, हाथियों का नेता.
మదోత్కటో మదకలః	మదోత్కటః - మదకలః॥ పు॥ ౨-మదము పట్టిన యేనుఁగు పేళ్లు, A rutting elephant, मस्त हाथी.
కలభః కరిశాబకః॥ ౪౨॥	కలభః-కరిశాబకః (పా) కరిపోతకః॥ పు॥ ౨-ఏనుఁగుగున్న పేళ్లు. A young elephant, हाथी का बच्चा; करभ.
ప్రభిన్నో గర్జితో మత్తః	ప్రభిన్నః-గర్జితః-మత్తః॥ పు॥ ౩ - మదము గాఱు నేనుఁగు పేళ్లు, A furious elephant in rut, मस्तहाथी.
(సమా) వుద్వాన్త నిర్మదౌ ।	ఉద్వాన్తః-నిర్మదః॥ పు॥ ౨ - మదమువిడిచిన యేనుఁగు పేళ్లు, An elephant out of rut.
హాస్తికం గజతా బృన్దే	హాస్తికమ్॥ న॥ గజతా॥ స్త్రీ॥ ౨ - బృన్దే= ఏనుఁగులగుంపు పేళ్లు, A herd of elephants, हाथियों का झुण्ड.
కరిణీ ధేనుకా వశా॥ ౪౩॥	కరిణీ-ధేనుకా-వశా॥ స్త్రీ॥ ౩-ఆఁడుఏనుఁగు పేళ్లు, A she-elephant, हथिनी.
గణ్డః కటో	గణ్డః-కటః॥ పు॥ ౨-ఏనుఁగుచెక్కిలి పేళ్లు, An elephant's temple, कनपटी.
మదో దానం	మదః॥ పు॥ దానమ్॥ న॥ ౨-మదము పేళ్లు, Rut, मद.
వమథుః (కరశీకరః)।	వమథుః॥ పు॥ ౧ - కరశీకరః=తొండము వలనఁ బుట్టిన తుంపర పేరు, Water emitted from the elephant's trunk, वमथु.

కుమ్భౌ (తు శిరసః పిణ్డౌ)	కుమ్భౌ॥ పు॥ ౧ – శిరసః పిణ్డౌ = ఏనుఁగు శిరస్సుమీఁదనుండు మాంసఖండముల పేరు, కుంభస్థలము, The frontal globes on the forehead of an elephant, कुंभ स्थल.
(తయోర్మధ్యే) విదుః (పుమాన్)॥ ౪౯౪॥	విదుః॥ పు॥ ౧–తయోః=ఆ కుంభస్థలముల యొక్క, మధ్యే=నడుము పేరు, The hollow between them, विदु.
అవగ్రహో (లలాటం స్యాత్)	అవగ్రహః॥ పు॥ ౧ – లలాటమ్=ఏనుఁగు నొసటి పేరు, Elephant's forehead, हाथी का ललाट.
ఈషికా (త్వక్షికూటకమ్)।	ఈషికా (పా) ఇషీకా॥ స్త్రీ॥ ౧ – అక్షికూటకమ్=ఏనుఁగు కనుగ్రుడ్డు పేరు, Elephant's eye-ball, उसकी आँख.
(అపాఙ్గదేశో) నిర్యాణం	నిర్యాణమ్॥ న॥ ౧ – అపాఙ్గదేశః=ఏనుఁగు కడకన్ను పేరు, Corner of his eye, उसका अपांग.
(కర్ణమూలంతు) చూలికా॥ ౪౯౫॥	చూలికా॥ స్త్రీ॥ ౧ – కర్ణమూలమ్=ఏనుఁగు చెవిమొదటి పేరు, Root of his ear, उसका कर्णमूल.
(అధః కుమ్భస్య) వాహిత్థం	వాహిత్థమ్॥ న॥ ౧ – కుమ్భస్య = ఏనుఁగు కుంభస్థలమునకు, అధః = దిగువనున్న ప్రదేశము పేరు, Part below the frontal globes, वाहित्थ.
ప్రతిమాన (మధో ఽస్య యత్)।	ప్రతిమానమ్॥ న॥ ౧ – అస్య = ఈవాహిత్థమునకు, అధః=దిగువనున్న, యత్ = ప్రదేశము పేరు, Part between the tusks, प्रतिमान.

సనం (స్కన్ధదే ృత్)	ఆసనమ్॥ న॥ ౧ - స్కన్ధదేశః = ఏనుఁగు యొక్క మూఁపు పేరు, Elephant's withers, आसन,
ద్మకం (బిన్దుజాల ॥ ౪౯౬॥	పద్మకమ్॥ న॥ ౧ - బిన్దుజాలకమ్ = ఏనుఁగునకు యౌవనమున దేహములోఁ బుట్టిన బొట్ల పేరు, ఏనుఁగు సిబ్బెము, Marks on his body, पद्मक.
క్షభాగః (పా భాగో)	పక్షభాగః॥ పు॥ ౧-పార్శ్వభాగః = ఏనుఁగు యొక్క యుభయపార్శ్వముల పేరు, His flank, उसके पार्श्व.
న్తభాగ (స్తుయో తః)।	దన్తభాగః॥ పు॥ ౧-అగ్రతః యః = ఏనుఁగు యొక్క ముందుభాగము పేరు, His front, उसका दन्त भाग.
ద్వాపూర్వపశ్చా దిదేశౌ) గాత్రా (క్రమాత్)॥ ౪౯౭॥	పూర్వపశ్చాజ్జఙ్ఘాదిదేశౌ = ముందఱను వెనుకనున్న మోఁకాళ్ల క్రిందిప్రదేశములు రెండును, క్రమాత్ = వరుసగా, గాత్రావరే = గాత్రమ్ (Shoulder), అవరమ్ (పా) అపరమ్ (Thigh, अवर) అని చెప్పఁబడును.
తోత్త్రం వైణుక	తోత్త్రమ్-వైణుకమ్ (పా) వేణుకమ్॥ న॥ ౨-ఏనుఁగును శిక్షించు కోలపేళ్లు, అంకుశము, A pike to drive an elephant, अंकुश.
ఆలానం బన్ధస్త (౨ థ)	ఆలానమ్॥ న॥ బన్ధస్తమ్భః॥ పు॥ ౨-ఏనుఁగును కట్టు స్తంభము పేళ్లు, Post to which he is tied, आलान.
శృఙ్ఖలే। అన్దుకో లో (౨ స్త్రీస్యా	శృఙ్ఖలమ్॥ త్రి॥ అన్దుకః॥ పు॥ నిగలః (పా) నిగడః॥ పు॥ ౩-ఏనుఁగునుగట్టు గొలుసుపేళ్లు,

అఙ్కుశో (ఽస్త్రీ) సృణిః (స్త్రియామ్)॥ ౪౯౮॥	అఙ్కుశః॥ప్న॥సృణిః॥సీ॥ ౨_అంకుశము పేళ్లు, The goad of an elephant, अंकुश.
దూష్యా కక్ష్యా వరత్రా	దూష్యా (పా) చూషా-కక్ష్యా (పా) కక్షా-వరత్రా॥ సీ॥ ౩-ఏనుఁగు నడుమునఁ గట్టు తోలు మోకు పేళ్లు, Leathern girt.
(స్యా) త్కల్పనా సజ్జనా (సమే)।	కల్పనా-సజ్జనా॥ సీ॥ ౨-ఏనుఁగును శృంగారించుట పేళ్లు, Equipping an elephant, हाथी की सजावट.
ప్రవేణ్యాస్తరణం వర్ణః పరిస్తోమః కుథో (ద్వయోః)॥ ౪౯౯॥	ప్రవేణీ॥ సీ॥ ఆస్తరణమ్॥ న॥ వర్ణః - పరిస్తోమః॥పు॥ కుథః॥ ప్న॥ (పా) త్రి॥ ౫-ఏనుఁగు మీఁదఁ బఱచు రత్నకంబళి పేళ్లు, His trappings, प्रवेणी.
వీతం (త్వసారం హస్త్యశ్వం)	వీతమ్॥ న॥ ౧-అసారమ్ = బలము లేని, హస్త్యశ్వమ్ = ఏనుఁగునకును గుఱ్ఱమునకును పేరు, An elephant or horse unfit for riding, वीत.
వారీతు (గజబన్ధనే)।	వారీ॥ సీ॥ ౧-గజబన్ధనే=ఏనుఁగును పట్టుట కొఱకుఁ జేయఁబడిన యోదము లేక, గజశాల, A hole or trap for catching elephants, वारी.
ఘోటకే వీతి తురగ తురఙ్గాశ్వతురఙ్గమాః॥ ౫౦౦॥ వాజివాహార్వగన్ధర్వహయసైన్ధవసప్తయః।	ఘోటకః (పా) ఘోటః-వీతిః (పా) వీతిః (పా) వీతీ॥న్॥ తురగః - తురఙ్గః-అశ్వః-తురఙ్గమః-వాజీ॥ న్॥ వాహః - అర్వా॥ న్॥ (పా) అర్వన్॥ త్॥ గన్ధర్వః-హయః-సైన్ధవః-సప్తిః॥పు॥ ౧౩-గుఱ్ఱము పేళ్లు, A horse, घोड़ा.
ఆజానేయాః కులీనా	ఆజానేయః॥ పు॥ ౧-కులీనాః=మంచిజాతి

గుఱ్ఱములపేరు, Horses of a good breed, आजानेय.

(స్స్యు) ర్వినీతా (స్సాధువాహినః)॥ ౫౦౧॥

వినీతాః॥ పు॥ ౧ - సాధువాహినః = లెస్సగ మోయ నేర్చిన గుఱ్ఱముల పేరు, Horses trained for the manege, विनीता.

వనాయుజాః పారసీకాః కామ్భోజా బాహ్లికా (హయాః)।

వనాయుజః (పా) వానాయుజః-పారసీకః-కామ్భోజః-బాహ్లికః॥ పు॥ ఈ ౪ను వరుసగా వానాయుజము, పారసీకము, కాంభోజము, బాహ్లికము అను నాల్గు దేశములలోఁ బుట్టిన, హయాః=గుఱ్ఱములు, कांभोज, पारस आदि के घोड़े.

యయు (రశ్వో౽శ్వమేధీయో)

యయుః॥ పు॥ ౧ - అశ్వమేధీయః = అశ్వమేధయాగమునకుఁ దగిన, అశ్వః=గుఱ్ఱమునకు పేరు, A horse fit for sacrifice, यज्ञ का घोड़ा.

జవన (స్తు జవాధికః)॥ ౫౦౨॥

జవనః॥ పు॥ ౧ - జవాధికః = వేగముచేత నధికమైన గుఱ్ఱముపేరు, A fleet horse, coarser, जवन.

పృష్ఠ్యః స్థౌరీ

పృష్ఠ్యః-స్థౌరీ॥ న్॥ (పా) స్థూరీ॥ న్, పు॥ ౨-మోఁపుమోయు గుఱ్ఱముపేళ్లు, A pack horse.

(సితః) కర్కో

కర్కః॥ పు॥ ౧-సితః=తెల్లగుఱ్ఱముపేరు, A white horse, सफेद घोड़ा.

రథ్యో (వోఢా రథస్య యః)।

రథ్యః॥ పు॥ ౧-రథస్యవోఢాయః = రథమును వహించు గుఱ్ఱముపేరు, A chariot-horse, रथ का घोड़ा.

(బాలః) కిశోరో

కిశోరః॥ పు॥ ౧ - బాలః=గుఱ్ఱపుపిల్ల పేరు, A colt, घोड़े का बछड़ा.

వామ్యశ్వాబడబా

వామీ - అశ్వా - బడబా॥ స్త్రీ॥ 3-గోడిగ పేళ్లు, ఆఁడుగుఱ్ఱము, A mare, घोडी.

బాడబం (గణే)॥ ౫౦౩॥

బాడబమ్॥ న॥ ౧ - గణే=గోడిగలగుంపు పేరు, A stud, घोडियों का झुंड.

(త్రిష్వా) శ్వీనం (యదశ్వేన దినేనైకేన గమ్యతే)।

అశ్వేన=గుఱ్ఱముచేత, ఏకేనదినేన=ఒకదినముచేత, యత్ = ఏత్రోవ, గమ్యతే = పొందఁబడుచున్నదో, తత్ =ఆత్రోవ, ఆశ్వీనమ్॥ త్రి॥ = ఆశ్వీనమనంబడును, A day's journey for a horse.

కశ్యం (తు మధ్యమశ్వానాం)

కశ్యమ్॥ న॥ ౧ - అశ్వానామ్=గుఱ్ఱముల యొక్క, మధ్యమ్=నడుముపేరు, A horse's flank, घोडे का तंग.

హేషా హ్రేషా (చ నిస్వనః)॥ ౫౦౪॥

హేషా-హ్రేషా॥ స్త్రీ॥ ౨ - నిస్వనః = గుఱ్ఱములు సకిలించుట పేళ్లు, గుఱ్ఱముల ధ్వని, Neighing, हिनहिनाहट.

నిగాలస్తు (గలోద్దేశే)

నిగాలః॥ పు॥ ౧-గలోద్దేశే=గుఱ్ఱపుమెడ దగ్గఱిచోటుపేరు, అచట దేవమణి యుండును, His throat, निगाल.

(బృన్దే) త్వశ్వీయమాశ్వ (వత్)।

ఆశ్వీయమ్-ఆశ్వమ్॥ న॥ ౨ - బృన్దే=గుఱ్ఱములగుంపుపేళ్లు, A multitude of horses, अश्वीय.

ఆస్కన్దితం ధౌరితకం రేచితం వల్గితం ప్లుతమ్॥ ౫౦౫॥ (గతయోఽమూః పఞ్చ) ధారా

ఆస్కన్దితమ్॥ న॥ = సమమైన నడపు, Walk. ధౌరితకమ్॥ న॥ = అధికమైన చతురమైన నడపు, Trot, उसकी चाल. రేచితమ్॥ న॥ = తాళగతితో పేరెముగాఁ దిరుగుట, Sidling. వల్గితమ్॥ న॥ = వేగము

చేత విడువఁబడి మీఁదికి కాళ్లు కదలించుట, Gallop, वल्गित. ప్లుతమ్॥ న॥ = వేగముచేత నంతమేరయును సమముగాఁ బోవుట, Vaulting, प्लुत. ఈ 5ను ధారాః॥ స్త్రీ॥ గుఱ్ఱపుగతివిశేషముల పేళ్లు, Paces of a horse, घोडे की चालें.

ఘోణా (తు) ప్రోథ (మస్త్రియామ్)।

ఘోణా-ప్రోథమ్॥ న॥ 2-గుఱ్ఱపుముక్కు-పేళ్లు, The nostrils of a horse, घोडे की नाक.

కవికాతు ఖలీనో (౭ స్త్రీ)

కవికా॥ స్త్రీ॥ ఖలీనః (పా) ఖలీనమ్॥ న॥ 2-కళ్లెముపేళ్లు, The bit of a bridle, वागडोर.

శఫం (క్లీబే) ఖురః (పుమాన్)॥ 50౬॥

శఫమ్॥ న॥ ఖురః॥ పు॥ 2-గొరిసెల పేళ్లు, A horse's hoof, टाप.

పుచ్ఛో (౭ స్త్రీ) లూమలాఙ్గూలే వాలహస్తశ్చ వాలధిః।

పుచ్ఛః॥ న॥ లూమ॥ న్॥ (పా) లూమమ్-లాఙ్గూలమ్॥ న॥ 3-గుఱ్ఱము మొదలయినవాని తోఁకపేళ్లు, Tail. వాలహస్తః-వాలధిః॥ పు॥ 2-కేశయుక్తమైన తోఁకపేళ్లు, A bushy tail, पूँछ.

(త్రిషూ) పావృత్తలుఠితౌ (పరావృత్తే ముహుర్భువి)॥ 50౭॥

ఉపావృత్తః-లుఠితః॥ త్రి॥ 2-భువి = భూమి యందు, ముహుః = పలుమాఱును, పరావృత్తే = పొర్లాడిన గుఱ్ఱము పేళ్లు, A horse rolling himself, घोडेका लोटना.

(యానేచక్రిణి యుద్ధార్థే) శతాఙ్గ స్య

శతాఙ్గః-స్యన్దనః-రథః॥ పు॥ 3-యుద్ధార్థే = యుద్ధముకొఱకైన, చక్రిణి = బండికండ్లుగల

న్దనో రథః।	గూడిన, యానే = వాహనము, రథః A war-chariot, स्यन्दन.
(అసౌ) పుష్యరథ (శ్చక్రయానం న సమరాయ యత్)॥ ౫౦౭॥	పుష్యరథః (పా) పుష్పరథః॥ పు॥ యచ్చక్రయానం = ఏ రథము, సమరాం యుద్ధముకొఱకు, న = కాదో, అసౌ = A car for travelling or for pleasu पुष्परथ.
కర్ణీరథః ప్రవహణం డయనం(చ సమం త్ర యమ్)।	కర్ణీరథః (పా) కర్ణీరథః॥ పు॥ ప్రవహణ డయనమ్॥ న॥ 3-మనుష్యులు మోయు విమ మను రథము పేళ్లు, A covered litter women, कर्णीरथ.
(క్లీబే) ఽనశ్శకటో (ఽస్త్రీస్యా) ద్గన్త్రీ) కమ్బలి వా హ్యకమ్॥ ౫౦౯॥	అనః॥ న్, న॥ శకటః॥ పు॥ ౨-బండి పే A cart, गाडी. గన్త్రీ॥ స్త్రీ। కమ్బలివాహ్యకమ్॥ న॥ ౨-ఎ యెద్దులు దీయు బండి పేళ్లు, A carri drawn by oxen, बेल गाडी.
శిబికా యాప్యయా నం (స్యాత్)	శిబికా॥ స్త్రీ॥ యాప్యయానమ్॥ న॥ ౨- లము పేళ్లు, పల్లకియు, A palanq पालकी.
డోలా ప్రేఙ్ఖా(ఽది కాస్త్రియాం)।	డోలా-ప్రేఙ్ఖా॥ స్త్రీ॥ ౨ - ఉయ్యాల పే ఆదిశబ్దముచే మంచాదులకును డోల అ పేరు కలదు, A hammock or sw झोली.
(ఉభౌతు) ద్వైప వైయాఘ్రౌ (ద్వీపి చర్మావృతే రథే)॥ ౫౧౦॥	ద్వైపః-వైయాఘ్రః॥ త్రి॥ ౨-ద్వీపిచ వృతే=పులితోలుచే కప్పఁబడిన, రథే=రథ పేళ్లు, A car covered with tiger s रथविशेष.

(పాణ్డుకమ్బల సంవీతస్స్యన్దనః) పాణ్డుకమ్బలీ।

పాణ్డుకమ్బలీ॥ న్, త్రి॥ ౧-పాణ్డుకమ్బలసంవీతస్స్యన్దనః = తెల్లకంబళిచేతఁ గప్పఁబడిన రథముపేరు, **रथविशेष.**

(రథే) కామ్బలవాస్త్రాద్యాః (కమ్బలాదిభిరావృతే)॥ ౫౧౧॥ (త్రిషు ద్వైపాదయో)

కామ్బలమ్॥ త్రి॥ వాస్త్రమ్॥ త్రి॥ = ఇవి మొదలయినవి వరుసగా, కంబళము వస్త్రము మొదలైనవానిచేత కప్పఁబడిన రథముపేళ్లు, ద్వైపాదయః = ద్వైపశబ్దము మొదలుకొని వాస్త్రశబ్దమువఱకు ౫ శబ్దములును॥ త్రి॥

రథ్యా రథకడ్యా (రథవ్రజే)।

రథ్యా-రథకడ్యా॥ సీ॥ ౨-రథవ్రజే=రథసమూహముపేళ్లు, A multitude of cars, **रथ समूह.**

ధూః (స్త్రీ క్లీబే) యానముఖం

ధూః॥ ర్, సీ॥ యానముఖమ్॥న॥ ౨-రథము మొదలయిన వాహనముల ముందుదిక్కుపేళ్లు, Fore-part of a carriage.

(స్యా) ద్రథాఙ్గమపస్కరః॥ ౫౧౨॥

రథాఙ్గమ్-అపస్కరః (పా) అవస్కరః॥పు॥ ౨-బండికన్ను కాఁడినొగ మొదలైన రథావయవములపేళ్లు, Any part of a carriage.

చక్రం రథాఙ్గం

చక్రమ్-రథాఙ్గమ్॥న॥ ౨-బండికంటిపేళ్లు, A wheel, **पहिया.**

(తస్యాన్తే) నేమిః (స్త్రీ స్యాత్) ప్రధిః (పుమాన్)।

నేమిః॥ సీ॥ (పా) నేమీ - ప్రధిః॥ పు॥ ౨-తస్యాన్తే=ఆ బండికంటికడకమ్మిపేళ్లు, Tyre, **पहिये की हाल.**

పిణ్డికా నాభి

పిణ్డికా-నాభిః॥ సీ॥ ౨-బండికంటి నడిమితూముపేళ్లు, Nave, **पहिये की नाह.**

(అక్షాగ్రకీలకేతు

అణిః॥పు॥ ౧-అక్షాగ్రకీలకే=ఇరుసుకడపట

ద్వయో) రణిః॥ ౫౧౩॥	బండికండ్లు జాఱకుండనుంచిన చీలపేరు, The pin of the axle, धुरे की कील.
రథగుప్తిర్వరూథో (నా)	రథగుప్తిః - వరూథః॥ పు॥ ౨-రథమును రక్షించుకొఱకు పైగప్పిన లోహమయమై కవచముపేళ్లు, The fender of a carriag वरूथ.
కూబరస్తు యుగంధరః।	కూబరః - యుగంధరః॥ పు॥ ౨-కాడికట్టె నొగపేళ్లు, The pole to which the yok is fixed.
అనుకర్షో (దార్వధస్థం)	అనుకర్షః॥ పు॥ (పా) అనుకర్షా॥ న్॥ ౧ దార్వధఃస్థమ్=ఆ నొగదిగువనుండు కోడిపీట యను మ్రానిపేరు, Axle-tree or bottom of a carriage, सुगन.
ప్రాసఙ్గో (నాయుగాద్యుగః)॥ ౫౧౪॥	ప్రాసఙ్గః॥ పు॥ ౧-యుగాత్ =కాడికంటె యుగః = రెండవకాడిపేరు, A separa yoke, जुआठ.
(సర్వం స్యాద్వాహనం) యానంయుగ్యం పత్త్రంచధోరణమ్।	యానమ్ - యుగ్యమ్ - పత్త్రమ్-ధోరణమ్ న॥ ౪-సర్వమ్=సకలమయిన, వాహనమ్ వాహనములకును పేళ్లు, Any vehic horse &c. वाहन.
పరంపరావాహనం (యత్తు) ద్వైనీతక (మస్త్రియామ్)॥ ౫౧౫॥	పరంపరావాహనమ్॥ న॥ వైనీతకమ్॥ పు ౨ - తేరుమోఁకుపేళ్లు, A mediate vehic as a porter carrying a litter or horse dragging a carriage, रस्ता.
ఆధోరణా హస్తిపకా	ఆధోరణః - హస్తిపకః॥ పు॥ ౨-ఏనుఁ మావటివానిపేళ్లు, An elephant drive महावत.

హస్త్యారోహానిషా దినః।

హస్త్యారోహాః-నిషాదీ॥న్,పు॥ ౨-ఏనుఁగు నెక్కు_ దొరపేళ్లు, A warrior riding an elephant, हाथी सवार.

నియన్తా ప్రాజితా యన్తా సూతః క్షత్తా చ సారథిః॥ ౫౧౬॥ సవ్యేష్ఠ దక్షిణస్థౌ (చ సంజ్ఞా రథకుటుమ్బినః)।

నియన్తా॥ ఋ॥ ప్రాజితా॥ ఋ॥ యన్తా॥ ఋ॥ సూతః-క్షత్తా॥ ఋ॥ సారథిః - సవ్యేష్ఠః (పా) సవ్యేష్ఠా॥ఋ॥ (పా) సవ్యేష్ఠా॥న్॥ దక్షిణస్థః॥ పు॥ ఈ ౮ యు, రథకుటుమ్బినః = సారథికి, సంజ్ఞాః = పేళ్లు, A charioteer, सारथी.

రథినస్స్యన్దనారోహాః

రథీ॥ న్॥ స్యన్దనారోహః॥ పు॥ ౨ - రథికుని పేళ్లు, రథమునెక్కు_దొర, A warrior in chariot, रथी.

అశ్వారోహాః (స్తు) సాదినః॥ ౫౧౭॥

అశ్వారోహః - సాదీ॥ న్, పు॥ ౨-గుఱ్ఱపు రాతుపేళ్లు, A horseman, घुड सवार.

భటా యోధాశ్చ యోద్ధార

భటః - యోధః - యోద్ధా॥ ఋ, పు॥ 3 - యుద్ధముచేయువానిపేళ్లు, A warrior, योद्धा.

స్సేనారక్షాః (స్తు) సైనికాః।

సేనారక్షాః-సైనికాః॥ పు॥ ౨-దండుకాచు తలారుల పేళ్లు, Guards or sentinels, सैनिक.

(సేనాయాం సమవేతా యే) సైన్యా (స్తే) సైనికా (శ్చ తే)॥ ౫౧౮॥

సైన్యాః-సైనికాః॥ పు॥ ౨-సేనాయామ్ = సేనయందు, యే = ఎవరు, సమవేతాః = కూడి యున్నారో, తే = ఆ చతురంగబలము పేళ్లు, Arrayed troops, सैनिक.

(బలినో యే సహస్రేణ) సాహస్రా (స్తే) సహస్రిణః।

సాహస్రః-సహస్రీ॥ న్, పు॥ ౨-యే = ఎవరు, సహస్రేణ = వేయింటిలెక్కను, బలినః = గుఱ్ఱములు మొదలయిన బలముగలవారో, తే = వారిపేళ్లు, A thousand strong.

పరిధిస్థః పరిచరః	పరిధిస్థః - పరిచరః॥ పు॥ ౨ - సేనచుట్టును కాచువాని పేళ్లు, A guard.
సేనానీ ర్వాహినీపతిః॥ ౫౧౯॥	సేనానీః॥ ఈ॥ వాహినీపతిః॥ పు॥ ౨ - సేనాధిపతి పేళ్లు, దళవాయి, A commander or general, सेनापति.
కఞ్చుకో వారవాణో (ఽస్త్రీ)	కఞ్చుకః॥ పు॥ వారవాణః (పా) బాణవారః॥ పు॥ ౨-కుబుసమువలె మేనికి మఱుగయినదాని పేళ్లు, బొందలము, Breast-plate; hawberk, कवच.
(యత్తు మధ్యే సకఞ్చుకాః। బధ్నన్తి త) త్సారసన మధికాఙ్గో	సారసనమ్॥ న॥ అధికాఙ్గః॥ పు॥ ఈ ౨ను, సకఞ్చుకాః = కంచుకము తొడిగినవారు, యత్తు = దేనిని, మధ్యే = నడుమున, బధ్నన్తి = కట్టుదురో, తత్ = దాని పేళ్లు, త్రాడు దట్టి మొదలయినవి, A girdle, कमर बन्द.
(ఽథ) శీర్షకమ్॥ ౫౨౦॥ శీర్షణ్యంచ శిరస్త్రే (ఽథ)	శీర్షకమ్-శీర్షణ్యమ్-శిరస్త్రమ్॥ న॥ 3-తల బొమిడికము పేళ్లు, A helmet, लोहे का टोप.
తనుత్రం వర్మ దంశనమ్। ఉరశ్ఛదః కఙ్కటకో జాగరః కవచో (ఽస్త్రియామ్)॥ ౫౨౧॥	తనుత్రమ్-వర్మ॥ న్॥ దంశనమ్ (పా) దంసనమ్॥ న॥ ఉరశ్ఛదః-కఙ్కటకః-జాగరః॥ పు॥ కవచః॥ పు॥ ౭ - జోడు పేళ్లు, జీరా పేళ్లు, Armour coat of mail, कवच.
ఆముక్తః ప్రతిముక్తశ్చ పినద్ధశ్చాపినద్ధ (వత్)। సన్నద్ధో వర్మితస్సజ్జో దంశితో వ్యూఢకఙ్కటః॥ ౫౨౨॥ (త్రిష్వాము	ఆముక్తః - ప్రతిముక్తః - పినద్ధః-అపినద్ధః॥ ౪ - కట్టఁబడిన వస్త్రము మొదలయినదాని పేళ్లు, Clothed or accoutred. సన్నద్ధః-వర్మితః-సజ్జః-దంశితః-వ్యూఢకఙ్కటః॥ ౫ - జోడు తొడిగిన వాని పేళ్లు, Armed or mailed. ఆముక్తాదయః = ఆముక్తశబ్దము

(వర్మభృతాం)కావచికం (గణే)।

కావచికమ్॥ న॥ ౧-వర్మభృతామ్=జోడు దొడిగినవారియొక్క, గణే = సమూహము పేరు, Multitude of armed soldiers, कवच पहने सैनिक.

పదాతి పత్తిపదగ పాదాతిక పదాజయః॥ ౫౨౩॥ పద్గ శ్చ పదిక (శ్చాథ)

పదాతిః-పత్తిః-పదగః-పాదాతికః - పదాజిః - పద్గః - పదికః॥ పు॥ ౭-కాలిబంటుపేళ్లు, A foot soldier, प्यादी.

పాదాతం (పత్తిసంహతిః)।

పాదాతమ్॥ న॥ ౧ - పత్తిసంహతిః=కాలిబంట్లగుంపుపేరు, Infantry, प्यादी.

శస్త్రాజీవే కాణ్డపృష్ఠా యుధీయాయుధికా(స్సమాః)॥ ౫౨౪॥

శస్త్రాజీవః-కాణ్డపృష్ఠః (పా) కాణ్డస్పృష్టః (పా) స్పృష్టకాణ్డః - ఆయుధీయః-ఆయుధికః॥ ౪-ఆయుధమును ధరించి జీవనముచేయువాని పేళ్లు, A soldier by profession, सैनिक.

కృతహస్త స్సుప్రయోగవిశిఖః కృతపుఙ్ఖ (వత్)।

కృతహస్తః-సుప్రయోగవిశిఖః-కృతపుఙ్ఖః॥ ౩-అమ్ములు గురిదప్పక వేయనేర్చినవాని పేళ్లు, Skilled in archery, तीरंदाज.

అపరాద్ధ పృషత్కో౽ (సౌ లక్ష్యాద్య శ్చ్యుతసాయకః)॥ ౫౨౫॥

అపరాద్ధ పృషత్కః॥ ౧ - యః=ఎవఁడు, లక్ష్యాత్ =గుఱివలన, చ్యుతసాయకః=జాఱిపోయిన బాణముకలవాఁడో,అసౌ=వాని పేరు, Unskilled; missing the butt.

ధన్వీధనుష్మాన్ ధానుష్కో నిషఙ్గ్యస్త్రీ ధనుర్ధరః।

ధన్వీ॥ న్॥ ధనుష్మాన్॥ త్॥ ధానుష్కః- నిషఙ్గీ॥ న్॥ అస్త్రీ॥ న్॥ ధనుర్ధరః॥ ౬ - విలుకాని పేళ్లు, An archer or bow-man, धनुर्धर.

(స్యా) త్కాణ్డవాం స్తు కాణ్డీర

కాణ్డవాన్॥ త్॥ కాణ్డీరః॥ ౨ - అమ్ములే యాయుధముగాగలవాని పేళ్లు, One fighting only with arrows, बाणधारी.

శ్శాక్తీక శ్శక్తిహేతికః॥　　౫౨౬॥

శాక్తీకః-శక్తిహేతికః॥ ౨-శక్తియే యాయుధముగాఁ గలవాని పేళ్లు, A spearman, भालेसे लडने वाला.

యాష్టీక పారశ్వధికౌ (యష్టి స్వధితి హేతికౌ)।

యాష్టీకః=Armed with a club, लठधारी. పారశ్వధికః = Armed with a battle-axe. ఈ రెండును వరుసగా యష్టి స్వధితి హేతికౌ=దుడ్డుకఱ్ఱయును గండ్రగొడ్డలియు నాయుధముగాఁ గలవారి పేళ్లు.

నైస్త్రింశికో౽ (సి హేతి స్స్యాత్)

నైస్త్రింశికః॥ ౧-అసిహేతిః=అడ్డకత్తియే యాయుధముగాఁ గలవాని పేరు, Armed with a sword.

(సమౌ) ప్రాసిక కౌన్తికౌ॥　　౫౨౭॥

ప్రాసికః-కౌన్తికః॥ ౨ - ఈఁటెవాని పేళ్లు, A lancer, भालावर्दार.

చర్మీ ఫలకపాణి (స్స్యాత్)

చర్మీ॥ న్॥ ఫలకపాణిః॥ ౨-అరిగవాని పేళ్లు, కేడెము గలవాఁడు, A shield-bearer, ढाल-धारी.

పతాకీ వైజయన్తికః।

పతాకీ॥ న్॥ వైజయన్తికః॥ ౨-పడగగలవాని పేళ్లు, టెక్కెముగలవాఁడు, A flag-bearer, झंडा-धारी.

అనుప్లవ స్సహాయ శ్చానుచరో౽భిచర (స్సమాః)॥　　౫౨౮॥

అనుప్లవః - సహాయః-అనుచరః-అభిచరః (పా) అభిసరః॥ ౪ - తోడువచ్చినవాని పేళ్లు, A companion or follower, अनुचर.

పురోగాగ్రేసర ప్రష్ఠాగ్రతస్సర పురస్సరాః। పురోగమః పురోగామీ

పురోగః - అగ్రేసరః-ప్రష్ఠః-అగ్రతస్సరః - పురస్సరః-పురోగమః-పురోగామీ॥ న్॥ ౭ - ముందరనడచువాని పేళ్లు, A leader, नेता.

మన్దగామీతు మ

మన్దగామీ॥ న్॥ మన్థరః॥ ౨ - మెల్లగా

న్థరః॥ ౨౯॥

నడచువాని పేళ్లు, Marching slow, मन्द-गामी.

జఙ్ఘాలోఽతిజవ

జఙ్ఘాలః-అతిజవః॥ ౨ - వడిగానడచువాని పేళ్లు, Marching fast, शीघ्रगामी.

(స్తుల్యౌ) జఙ్ఘాకరిక జాఙ్ఘికౌ।

జఙ్ఘాకరికః-జాఙ్ఘికః॥ ౨ - దూరముగాఁబోయి యక్కడి వార్తల నెఱింగించుచు బ్రదుకువాని పేళ్లు, A runner or express.

తరస్వీ త్వరితో వేగీ ప్రజవీ జవనో జవః॥ ౩౦॥

తరస్వీ॥ న్॥ త్వరితః-వేగీ॥ న్॥ ప్రజవీ॥ న్॥ జవనః - జవః॥ ౬ - వేగముగలవాని పేళ్లు, Expeditious.

జయ్యో (యశ్శక్యతే జేతుం)

జయ్యః॥ ౧-యః జేతుం శక్యతే=అవశ్యము గెలువ శక్యమయినవాని పేరు, Conquerable, जेय.

జేయో (జేతవ్యమాత్రకే)।

జేయః॥ ౧ - జేతవ్యమాత్రకే=సామాన్యముగ గెలువఁదగినవాని పేరు, Fit for conquest, जीतने योग्य.

జైత్ర (స్తు) జేతా

జైత్రః-జేతా॥ ఋ॥ ౨-గెలుచువాని పేళ్లు, A conqueror, विजेता.

(యోగచ్ఛత్యలం విద్విషతః ప్రతి॥ ౩౧॥ సో) ఽభ్యమిత్ర్యోఽభ్యమిత్రీయో ఽప్యభ్యమిత్రీణ (ఇత్యపి)।

అభ్యమిత్ర్యః - అభ్యమిత్రీయః - అభ్యమిత్రీణః॥ ౩-యః=ఎవఁడు, విద్విషతః ప్రతి=శత్రువులనుగుఱించి, అలమ్ = మిక్కిలియు, గచ్ఛతి=యుద్ధమునకుఁబోవుచున్నాఁడో, సః=వాని పేళ్లు, One who ably faces the foe, अभ्यमित्र्य.

ఊర్జస్వల (స్స్యా) దూర్జస్వీ (య ఊర్జోఽతిశయాన్వితః)॥ ౩౨॥ (స్యా)

ఊర్జస్వలః - ఊర్జస్వీ॥ న్॥ ౨ - ఊర్జః అతిశయాన్వితః=బలాధిక్యముతోఁ గూడినవాని పేళ్లు, Strong; powerful; energetic, बलवान, प्रतापी.

దురస్వా నురసిలో | ఉరస్వాన్ ॥ త్ ॥ ఉరసిలః॥ ౨-ఘనమం ఱొమ్ముగలవానికిని ఱొమ్ముబలముగలా కిని పేళ్లు, Broad-chested, strong, उरf

రథికో రథిరో రథీ। | రథికః-రథిరః (పా) రథినః-రథీ॥ న్ ॥ రథముమీఁదనుండువాని పేళ్లు, A per riding in a car, रथी.

(కామంగా) మ్యను కామీనో | అనుకామీనః॥ ౧-కామంగామీ=(యు దులయందు) యథేష్టముగా పోవువాని One who goes or acts as he li अनुकामीन.

హ్యత్యన్తీన (స్త థాభృశమ్)॥ ౫౩౩॥ | అత్యన్తీనః॥ ౧ - తథాభృశమ్ = మి యుం బోవు స్వభావముగలవానిపేరు, who moves much, अत्यन्तीन.

శూరోవీరశ్చ విక్రా న్తో | శూరః-వీరః-విక్రాన్తః॥ ౩-శూరుని A hero.

జేతాజిష్ణుశ్చజిత్వ రః॥ | జేతా॥ ఋ॥ జిష్ణుః-జిత్వరః॥ ౩ - గె స్వభావముగలవానిపేళ్లు, Victorious; to conquer, शूर.

సాంయుగీనో (రణే సాధు) | సాంయుగీనః॥ ౧ - రణే = యుద్ధమున సాధుః= నేర్పరియైనవానిపేరు, Skille war, युद्धकशल.

(శ్శస్త్రాజీవాదయ(స్త్రి షు)॥ ౫౩౪॥ | శస్త్రాజీవాదయః=శస్త్రాజీవశబ్దము మొ సాంయుగీనశబ్దమువఱకు నన్నిశబ్దములున

ధ్వజినీ వాహినీ సేనా పృతనా ఽనీకినీ చమూః। వరూథినీ | ధ్వజినీ - వాహినీ - సేనా-పృతనా-అ చమూః-వరూథినీ॥ ౭ - చతురంగముల గూడిన సేనపేళ్లు, An army or fo सेना.

బలంసైన్యంచక్రం చానీక (మస్త్రియామ్)॥ ౫౩౫॥	బలమ్-సైన్యమ్-చక్రమ్॥న॥ అనీకమ్॥ప్న॥ రథ-గజాది సేనాంగములకును సేనకును పేళ్లు, Part of an army, An army, सेना.
వ్యూహస్తు బలవిన్యాసో	వ్యూహః - బలవిన్యాసః॥ పు॥ ౨ - సేన యొడ్డుటపేళ్లు, Array of troops, व्यूह.
(భేదా) దణ్డాదయో (యుధి)।	యుధి=యుద్ధకాలమునఁ జేయఁబడు, దణ్డాదయః=దండభోగమండలాసంహతములు మొదలయినవి, భేదాః=వ్యూహభేదములు. బలము నడ్డముగా నిలుపుట దండము, In line. ఒకటికి వెనుక నొకటి నిలుపుట భోగము, In column. గుండ్రముగా నిలుపుట మండలము, In a circle. వేఱు వేఱుగా నిలుపుట అసంహతము, In seperate order. Different forms of a ray, व्यूह भेद.
ప్రత్యాసారో (వ్యూహపార్ష్ణిః)	ప్రత్యాసారః॥ పు॥ ౧ - వ్యూహపార్ష్ణిః=వ్యూహమునకు వెనుకనుండు సేనపేరు, The rear, प्रत्यासार.
(సైన్యపృష్ఠే)ప్రతిగ్రహః॥ ౫౩౬॥	ప్రతిగ్రహః॥ పు॥ ౧-సైన్యపృష్ఠే=సేనకు వెనుక నన్నాలువిండ్లపట్టున నుండు ప్రత్యేకమైన సేనపేరు, Reserve, प्रतिग्रह.
(ఏకేభైకరథత్ర్యశ్వా) పత్తిః (పఞ్చపదాతికా)।	పత్తిః॥ స్త్రీ॥ ౧-ఏకేభైకరథత్ర్యశ్వా=ఒక యేనుఁగు నొకరథమును మూఁడుగుఱ్ఱములును గలిగి, పఞ్చపదాతికా=ఐదుగురు కాలిబంట్లును గల సేనపేరు, A platoon, चतुरंगिणी सेना.
(పత్త్యఙ్గైః త్రిగుణైస్సర్వైః క్రమా	పత్త్యఙ్గైః=పత్త్యవయవములయిన, యథోత్తరమ్ = ఉత్తరోత్తరమును, త్రిగుణైః =

దాఖ్యా యథోత్తరమ్)॥ ౫౩౭॥ సేనాముఖం గుల్మగణౌ వాహినీ పృతనా చమూః। అనీకినీ

ముమ్మడింపఁబడిన, సర్వైః=సమస్తములయిన, గజ రథ తురగ పదాతులతోఁ గూడియున్న యేడుసేనలకు, క్రమాత్=వరుసగా, సేనాముఖము మొదలయిన యేడును, ఆఖ్యాః=పేళ్లు, అనఁగా, ౩ పత్తులు = సేనాముఖము, ౩ సేనాముఖములు=గుల్మము, ౩ గుల్మములు=గణము, ౩ గణములు=వాహిని, ౩ వాహినులు=పృతన, ౩ పృతనలు=చమువు, ౩ చమువులు=అనీకిని అని యర్థము. సేనాముఖమ్॥ న॥ గుల్మః - గణః॥ పు॥ వాహినీ - పృతనా - చమూః-అనీకినీ॥ స్త్రీ॥

(దశానీకి) న్యక్షౌహిణ్యా

అక్షౌహిణీ॥ స్త్రీ॥ ౧-దశ=పది, అనీకిన్యః=అనీకినులుగూడిన పేరు, అనగా ౨౧౮౭౦ ఏనుఁగులు, అన్నిరథములు, ౬౫౬౧౦ గుఱ్ఱములు, ౧౦౯౩౫౦ కాలిబంట్లును గల సేన పేరు, అక్షౌహిణి, A complete army.

(థ)సంపది॥ ౫౩౮॥ సంపత్తిః(శ్రీ)(శ్చ)లక్ష్మీశ్చ

సంపత్॥ ద్॥ సంపత్తిః-శ్రీః-లక్ష్మీః॥ స్త్రీ॥ ౪-సంపదపేళ్లు, Success or prosperity, **संपत्ति.**

విపత్త్యాంవిపదాపదా।

విపత్తిః-విపత్॥ ద్॥ ఆపత్॥ ద్, స్త్రీ॥ ౩-ఆపదపేళ్లు, Adversity; poverty, **विपत्ति.**

ఆయుధం(తు) ప్రహరణం శస్త్రమస్త్ర

ఆయుధమ్ - ప్రహరణమ్ - శస్త్రమ్ - అస్త్రమ్॥ న॥ ౪-ఆయుధము పేళ్లు, A weapon, **हथियार.**

(మథా స్త్రియా)॥ ౫౩౯॥ ధను శ్చాపౌ

ధనుః॥ స్, న॥ (పా) ధనుః॥ ఉ, పు॥ (పా) ధనూః॥ స్త్రీ॥ చాపః॥ పు॥ ధన్వ॥ న్॥ శరాస

శరాసన కోదణ్డ
ర్ముకమ్। ఇష్వాసో
(ఉ పృథకర్ణస్య)
పృష్ఠం (శరాస
। ౫౪౦॥

నమ్-కోదణ్డమ్-కార్ముకమ్॥ న॥ ఇష్వాసః॥ పు॥ ౭-వింటి పేళ్లు, A bow, धनु.

కాలపృష్ఠమ్॥ న॥ ౧ - కర్ణస్య = కర్ణుని యొక్క, శరాసనమ్=వింటిపేరు, The bow of Karna, कर्ण का शरासन.

కపిధ్వజస్య) గాణ్డీ
ణ్డివౌ (పున్నపుం
।

గాణ్డీవః-గాణ్డివః॥ పు॥ ౨ - కపిధ్వజస్య = అర్జునునియొక్క, శరాసనమ్ = వింటిపేరు, गाण्डीव.

టి రస్యా) టనీ

కోటిః-అటనీ (పా) అటనిః॥ స్త్రీ॥ ౨-అస్య = ఈ వింటికొప్పుపేరు, Notched extremity of a bow, अटनी.

గోధా తలం (జ్యా
వారణే)॥ ౫౪౧॥

గోధా॥ స్త్రీ॥ తలమ్॥ న॥ ౨ - జ్యాఘాతవారణే = వింటినారిదెబ్బ తప్పించుటకై చేతం గట్టుకొను తోలుపేళ్లు, Leathern fence for the arm.

లస్తక (స్తుధను
్యం)

లస్తకః॥ పు॥ ౧ - ధనుర్మధ్యమ్ = వింటి నడుముపేరు, Middle of the bow, धनु का मध्य भाग.

మౌర్వీ జ్యా శిఞ్జినీ
।

మౌర్వీ - జ్యా - శిఞ్జినీ॥ స్త్రీ॥ గుణః॥ పు॥ ౪- వింటినారిపేళ్లు, The bow-string, गुण.

స్యా) త్ప్రత్యా
ఆలీఢ (మిత్యా
న పఞ్చకమ్)॥
౫౪౨॥

ప్రత్యాలీఢమ్-ఆలీఢమ్॥ న॥ ౨ ను, ఇత్యాది అన్నందుచేత, సమపదమ్, విశాఖమ్, మణ్డలమ్॥ న॥ 3 ను, స్థానపఞ్చకమ్ = ఈ ౫ ను అయిదువిధములైన విలుకాండ్ర నిలుకడపేళ్లు. ఎడమకాలు ముందరికి చాఁచి నిలుచుట ప్రత్యాలీఢము. కుడికాలు ముందరికి చాఁచి నిలుచుట యాలీఢము, రెండుకాళ్లు సమముగా

నిలుచుట సమపదము. రెండుకాళ్ల నడుమ జానెడు ఎడముగలిగి నిలుచుట విశాఖము. రెండుకాళ్లను మండలాకారముగ నిలుచుట మండలము, Five attitudes in shooting.

లక్ష్యంలక్షంశరవ్యం (చ)

లక్ష్యమ్-లక్షమ్-శరవ్యమ్॥న॥3-గుఱిపేళ్లు, A butt or mark, लक्ष्य, निशान.

శరాభ్యాస ఉపాసనమ్॥

శరాభ్యాసః॥ పు॥ ఉపాసనమ్॥ న॥ ౨-విలువిద్య నేర్చుకొనుట పేళ్లు, Archery, धनुर्विद्या.

పృషత్క బాణ విశిఖాః అజిహ్మగ ఖగాశుగాః॥ ౫౮౩॥ కలమ్బమార్గణ శరాః పత్త్రీ రోపఇషు (ర్ద్వయోః)।

పృషత్కః - బాణః - విశిఖః-అజిహ్మగః-ఖగః-ఆశుగః-కలమ్బః-మార్గణః-శరః (పా॰) సరః - పత్త్రీ॥ న్॥ రోపః॥ పు॥ ఇషుః॥ ప్స॥ ౧౨ - అమ్ము పేళ్లు, An arrow, शर, बाण, तीर.

ప్రక్ష్వేడనా (స్తు) నారాచాః

ప్రక్ష్వేడనః-నారాచః॥ పు॥ ౨-నారసము పేళ్లు, An iron arrow, लोहे का शर.

పక్షో వాజ (స్త్రిషూత్తరే)॥ ౫౮౪॥

పక్షః - వాజః॥ పు॥ ౨ - గఱుల పేళ్లు, ఱెక్కలు, Feathers of an arrow. ముందు చెప్పఁగల నిరస్తదిగ్ధలిప్తకశబ్దములు 3 త్రి॥ शर के पंख.

నిరస్తః (ప్రహితే బాణే)

నిరస్తః॥ ౧ - ప్రహితే = వేయఁబడిన, బాణే= బాణముపేరు, Shot, as an arrow, छोड़ा हुआ तीर.

(విషాక్తే) దిగ్ధలిప్తకౌ।

దిగ్ధః-లిప్తకః॥ ౨ - విషాక్తే=విషముచేతఁ బూయఁబడిన బాణము పేళ్లు, Poisoned arrow, विषबुझे तीर.

తూణోపాసఙ్గతూణీరనిషఙ్గా ఇషుధిర్ద్వయోః॥ ౫౮౫॥ తూణ్యాం	తూణః-ఉపాసఙ్గః-తూణీరః-నిషఙ్గః॥ పు॥ ఇషుధిః॥ ప్న॥ తూణీ॥ స్త్రీ॥ ౬-అమ్ములపొది పేళ్లు, A quiver, तरकस.
ఖడ్గే(తు) నిస్త్రింశచన్ద్రహాసాసిరిష్టయః। కౌక్షేయకో మణ్డలాగ్రః కరవాలః (కృపాణవత్)॥ ౫౮౬॥	ఖడ్గః-నిస్త్రింశః-చన్ద్రహాసః-అసిః-రిష్టిః-కౌక్షేయకః-మణ్డలాగ్రః-కరవాలః (పా) కరపాలః-కృపాణః॥పు॥ ౯-ఖడ్గము పేళ్లు, పెద్దకత్తి, A scimitar, तलवार.
త్సరుః (ఖడ్గాదిముష్టౌ స్యాత్)	త్సరుః॥ పు॥ ౧ - ఖడ్గాదిముష్టౌ = ఖడ్గము జముదాడి మొదలయిన యాయుధముల పిడి పేరు, పరుంజు, A hilt or handle, मूठ.
మేఖలా (తన్నిబన్ధనమ్)।	మేఖలా॥ స్త్రీ॥ ౧-తన్నిబన్ధనం = ఆ యాయుధము జాఱకుండ మణికట్టునఁ గట్టు కట్టుపేరు, A sword knot, करधनी.
ఫలకో (౽స్త్రీ) ఫలం చర్మ	ఫలకః॥ప్న॥ ఫలమ్-చర్మ॥న్,న॥ ౩-అరిగ పేళ్లు, కేడెము, A shield, ढाल.
సంగ్రాహో (ముష్టిరస్య యః)॥ ౫౮౭॥	సంగ్రాహః॥ పు॥ ౧ - అస్య యః ముష్టిః = ఈ యరిగపట్టు పిడి పేరు, The grip of a shield, ढाल की मूठ ; संग्राह.
ద్రుఘణో ముద్గరఘనౌ	ద్రుఘణః-ముద్గరః-ఘనః॥ పు॥ ౩ - ఇనుపగుదిపేరు, A mallet, मुँगरी.
(స్యా) ఈలీ కరవాలికా।	ఈలీ (పా) ఈలిః - కరవాలికా (పా) కరపాలికా॥ స్త్రీ॥ ౨-తులువకత్తిపేళ్లు, A short sword, कटार.
భిన్దిపాలస్సృగ	భిన్దిపాలః (పా) భిణ్డిపాలః - సృగః॥ పు॥

(స్తు) ల్యా ౨-హస్తగ్రహణమైన విడిచివాటుగుదియపేళ్లు, A short arrow.

పరిఘః పరిఘాతనః॥ ౫౪౮॥

పరిఘః-పరిఘాతనః॥ పు॥ ౨-ఇనుపకట్లగుదియపేళ్లు, A bludgeon, लाठी

(ద్వయోః) కుఠార స్స్వధితిః పరశు (శ్చ) పరశ్వధః।

కుఠారః॥ పు॥ స్వధితిః-పరశుః-పరశ్వధః॥ పు॥ ౪-గండ్రగొడ్డలిపేళ్లు, An axe, फरसा.

(స్యా) చ్ఛస్త్రీచాసిపుత్త్రీ (చ) చ్ఛురికా చాసిధేనుకా॥ ౫౪౯॥

శస్త్రీ-అసిపుత్త్రీ-ఛురికా-అసిధేనుకా॥ స్త్రీ॥ ౪-సురియకత్తిపేళ్లు, చూరకత్తి, A knife, चाकू.

(వాపుంసి) శల్యం శఙ్కు (ర్నా)

శల్యమ్॥ న॥ శఙ్కుః॥ పు॥ ౨-వసిపేళ్లు, సెలకట్టె, A javelin, the pointed end of an arrow, शर की अनी.

సర్వలాతోమరో (౽స్త్రియామ్)।

సర్వలా (పా) శర్వలా॥ స్త్రీ॥ తోమరః॥ న॥ ౨-నేజాపేళ్లు, చిల్లకోల, An iron crow, तोमर.

ప్రాస (స్తు) కున్తః

ప్రాసః-కున్తః॥ పు॥ ౨-ఈటెపేళ్లు, బల్లెము, A bearded dart, भाला.

కోణ(స్తుస్త్రియః) పాళ్యశ్రికోటయః॥ ౫౫౦॥

కోణః॥ పు॥ పాళిః-అశ్రిః-కోటిః॥ స్త్రీ॥ ౪-అంచుపేళ్లు, కొన, Sharp edge of a sword, तलवार की धार.

సర్వాభిసార స్సర్వౌఘ స్సర్వసన్నహనా (ర్థకః)।

సర్వాభిసారః-సర్వౌఘః-సర్వసన్నహనః॥ పు॥ ౩-సకలసేనయు యుద్ధమునకు నాయత్తపడుట పేళ్లు, Assembling of a complete army, युद्धसन्नाह.

లోహాభిసారో౽ (స్త్రభృతాం రాజ్ఞాం

లోహాభిసారః॥ పు॥ ౧-యుద్ధప్రయాణాదులయందు, అస్త్రభృతామ్ = ఆయుధమును

నీరాజనావిధిః)॥ ౫౫౧॥

ధరించిన, రాజ్ఞామ్ = రాజులయొక్క, నీరాజనావిధిః = ఆయుధముల నివాళింపు పేరు, Lustration of arms, शस्त्र प्रदर्शन.

(యత్సేన యాఽభిగమన మరౌ త) దభిషేణనమ్।

అభిషేణనమ్॥ న॥ ౧-సేనయా = సేనతో, అరౌ = పగవానికి, అభిగమనంయత్ తత్ = ఎదురుగాఁబోవుట పేరు, March to repel an army, शत्रु पर चढाई.

యాత్రా వ్రజ్యాఽభినిర్యాణం ప్రస్థానం గమనం గమః॥ ౫౫౨॥

యాత్రా - వ్రజ్యా॥ స్త్రీ॥ అభినిర్యాణమ్- ప్రస్థానమ్ - గమనమ్॥ న॥ గమః॥ పు॥ ౬ - గెలువనిశ్చయించిన రాజులయొక్క పయనము పేళ్లు, March of an assailant, युद्ध यात्रा.

(స్యా) దాసారః ప్రసరణం

ఆసారః॥ పు॥ ప్రసరణమ్॥ న॥ (పా) ప్రసరణీ॥ స్త్రీ॥ ౨ - అంతట సేనవ్యాపించుట పేళ్లు, Surrounding a foe, घेरा.

ప్రచక్రం (చలితార్థకమ్)।

ప్రచక్రమ్॥ ౧-చలితమ్ = కదలిన సేన పేరు, ఇది అమరమాలోక్తిచేత An army in motion, सेना का चलन.

(అహితాన్ప్రత్యభీతస్య రణే యాన) మభిక్రమః॥ ౫౫౩॥

అభిక్రమః (పా) అతిక్రమః॥ పు॥ ౧-అహితాన్ ప్రతి = శత్రువులనుగూర్చి, అభీతస్య = భయములేని పురుషునియొక్క, రణే = యుద్ధవిషయమై, యానమ్ = పోవుట పేరు, A gallant attack, धावा.

వైతాళికా బోధకరాః

వైతాళికః-బోధకరః॥ పు॥ ౨ - వేకువను రాజుల మేలుకొలుపు పాఠకుల పేళ్లు, Minstrels that awaken kings at dawn, वैतालिक.

చాక్రికా ఘాంటికా

చాక్రికః-ఘాంటికః॥ పు॥ ౨-అనేకులుగాఁ

(ర్థకాః)।

గూడి స్తోత్రముచేయువారిపేళ్లు, Bards in throngs, who chant in chorus, भाट. ఘంటావాద్యముచేత నిద్రమేలుకొలుపువారిపేళ్లని కొందఱు.

(స్యు) ర్మాగధా స్తు మగధా

మాగధః - మగధః (పా) మధుకః॥ పు॥ ౩-వంశావళిని జదువువారిపేళ్లు, A bard by birth, मागध.

వన్దినః స్తుతిపాఠకాః॥ ౯౯౮॥

వన్దీ॥ న్॥ స్తుతిపాఠకః॥ పు॥ ౨-పరాక్రమాదులను స్తుతించువారిపేళ్లు, A panegyrist, वन्दी.

సంశప్తకా (స్తు సమయాత్సంగ్రామా దనివర్తినః)।

సంశప్తకః॥ పు॥ ౧-సమయాత్ = ఒట్టుబెట్టుకొనుటవలన, సంగ్రామాత్ = యుద్ధమునుండి, అనివర్తినః = మరలనివారిపేరు, Chosen soldiers sworn not to recede, चुने हुए वीर.

రేణు (ర్ద్వయోః స్త్రియాం) ధూలిః పాంసు (ర్నా నద్వయో) రజః॥ ౯౯౯॥ చూర్ణే క్షోద

రేణుః॥ ప్న॥ ధూలిః॥ సీ॥ పాంసుః (పా) పాంశుః॥ పు॥ రజః॥ స్, న॥ ౪ - ధూళిపేళ్లు, Dust, धूल. చూర్ణః॥ ప్న॥ క్షోదః॥ పు॥ ౨-ఒకవస్తువును గొట్టిన పొడిపేళ్లు, Powder. మొరముతోఁ గూడిన ధూళిపేళ్లని కొంద అందురు. ఈ ౬ ను ధూళిపేళ్లని కొందఱు.

స్సముత్పిఞ్జ పిఞ్జలౌ (భృశ మాకులే)।

సముత్పిఞ్జః - పిఞ్జలః॥ పు॥ ౨-భృశమ్ = మిక్కిలి. ఆకులే కలఁగిన సేన మొదలయిన వస్తువుపేళ్లు, An army &c. in great disorder, गड़बड़.

పతాకా వైజయన్తీ

పతాకా - వైజయన్తీ॥ సీ॥ కేతనమ్॥ న॥

(స్యా) త్కేతనం ధ్వజ (మస్త్రియామ్)॥ ౫౫౭॥

ధ్వజమ్॥ న్న॥ ౨-టెక్కెముపేళ్లు, A flag or banner, झंडा.

(సా) వీరాశంసనం (యుద్ధభూమి ర్యాఽతి భయప్రదా)।

వీరాశంసనమ్॥ న॥ ౧ - అతిభయప్రదా=మిక్కిలి భయంకరమైన, యా=ఏ యుద్ధభూమి కలదో, సా=ఆ యుద్ధభూమిపేరు, The post of danger, भयप्रद युद्धभूमि.

(అహంపూర్వమహం పూర్వమి)త్యహం పూర్వికా(క్రియా)॥ ౫౫౮॥

అహంపూర్వికా॥ సీ॥ ౧-అహంపూర్వమ్=నేను ముందుచేసెద, అహంపూర్వమ్=నేను ముందుచేసెదనని ముందు చొచ్చు, క్రియా=క్రియపేరు, Emulation for precedence.

ఆహోపురుషికా (దర్పా ద్యాస్స్యా త్సంభావనాత్మని)।

ఆహోపురుషికా॥సీ॥ ౧-దర్పాత్=గర్వమువలన, ఆత్మని = తనయందు, సంభావనా = అడ్డములేని సామర్థ్యముగలదనితలంచుటపేరు, Self-exultation, अहंभाव.

అహమహమికా (తు సా స్యా త్పరస్పరం యోఽభవ త్యహంకారః)॥ ౫౫౯॥

అహమహమికా॥ సీ॥ ౧-పరస్పరమ్=నేనె సమర్థుఁడను, నేనె సమర్థుఁడ నని వీరులకొకరికొకరికి, యః అహంకారః=ఏ యహంకారము, గలదో, సా=దానిపేరు, Military vaunting, अहंकार.

ద్రవిణం తర స్సహో బల శౌర్యాణి స్థామ శుష్మం చ। శక్తిః పరాక్రమః ప్రాణో

ద్రవిణమ్-తరః॥ న్॥ సహః॥ న్॥ బలమ్-శౌర్యమ్-స్థామ॥ న్॥ శుష్మమ్॥ న॥ శక్తిః॥ సీ॥ పరాక్రమః - ప్రాణః॥ పు॥ ౧౦ - బలిమిపేళ్లు, Strength, bravery, पराक्रम.

విక్రమ స్త్వతిశక్తి

విక్రమః॥ పు॥ అతిశక్తితా॥ సీ॥ ౨ - అధిక

త్రా॥ ౧౧౧౧॥

మైన బలిమిపేళ్లు, Heroic valour, Extraordinary prowess, विक्रम.

వీరపాణం (తు యత్పానం వృత్తే భావి నివా రణే)।

వీరపాణమ్॥ న॥ ౧ - రణే = యుద్ధము, వృత్తేవా = నడచియుండఁగానయిన, భావినివా = నడవఁబోవుచునుండఁగానయిన, పానమ్ = వీరులు చేయు మద్యపానముపేరు, Drink of warriors, वीर सुरापान.

యుద్ధమాయోధనంజన్యం ప్రధనం ప్రవిదారణమ్॥ ౧౬౦॥ మృధమాస్కన్దనం సఙ్ఖ్యం సమీకం సాంపరాయికమ్। (అస్త్రియాం) సమరానికరణాః కలహ విగ్రహా॥ ౧౬౧॥ సంప్రహారాభిసంపాతకలిసంస్ఫోట సంయుగాః। అభ్యామర్ద సమాఘాత సంగ్రామాభ్యాగమా ఽహవాః॥ ౧౬౨॥ సముదాయః (స్త్రియ) స్సంయత్సమి త్యాజిసమిద్యుధః।

యుద్ధమ్-ఆయోధనమ్-జన్యమ్-ప్రధనమ్-ప్రవిదారణమ్ - మృధమ్ - ఆస్కన్దనమ్ - సఙ్ఖ్యమ్ - సమీకమ్ - సాంపరాయికమ్ (పా) సంపరాయికమ్॥ న॥ సమరః - అనీకః - రణః॥ పు॥ కలహః-విగ్రహః-సంప్రహారః-అభిసంపాతః-కలిః-సంస్ఫోటః-సంయుగః-అభ్యామర్దః - సమాఘాతః - సంగ్రామః - అభ్యాగమః-ఆహవః - సముదాయః॥ పు॥ సంయత్ - సమితిః - ఆజిః - సమిత్॥ త్॥ యుత్॥ ధ్, స్త్రీ॥ ౩౧ - యుద్ధముపేళ్లు. సంయచ్ఛబ్దమును ఆజిశబ్దమును పుల్లింగములును గలవు, War, battle, combat, युद्ध.

నియుద్ధం బాహుయుద్ధే (౭థ)

నియుద్ధమ్-బాహుయుద్ధమ్॥ న॥ ౨ - భుజయుద్ధము పేళ్లు, పెనఁగులాడుట, Close fight, struggle, घोर युद्ध.

తుములం (రణసంకులే)॥ ౧౬౩॥	తుములమ్॥ న॥ ౧ - రణసంకులే = రెండు సేనలు దొమ్మిగాఁ దాఁకుట పేరు, దొమ్మి యుద్ధమును, A confused combat, तुमुल युद्ध.
క్ష్వేడా (తు)సింహనాద (స్స్యాత్)	క్ష్వేడా (పా) క్ష్వేళా॥ స్త్రీ॥ సింహనాదః॥ పు॥ ౨ - శత్రువును భంగపెట్టుటకై చేయఁబడు బొబ్బరింత పేళ్లు, War-whoop, सिंहनाद.
(కరిణాం) ఘటనా ఘటా।	ఘటనా-ఘటా॥ స్త్రీ॥ ౨-ఏనుఁగులయొక్క గుంపు పేళ్లు, Troop of elephants, हाथियों का झुंड.
క్రన్దనం యోధసంరావో	క్రన్దనమ్॥ న॥ యోధసంరావః॥ పు॥ ౨-యుద్ధమున భటుల మ్రోఁత పేళ్లు, వీరాలాపము లని కొందఱు, Mutual denance of combatants, क्रन्दन.
బృంహితం కరిగర్జితమ్॥ ౧౬౪॥	బృంహితమ్॥ న॥ కరిగర్జితమ్॥ న॥ ౨ - ఏనుఁగుల మ్రోఁత పేళ్లు, Roaring of elephants, हाथियों का चिंघाडना.
విస్ఫారో (ధనుషః స్వనః)	విస్ఫారః॥ ౧ - ధనుషః = వింటియొక్క, స్వనః = మ్రోఁత పేరు, Twang of a bow, धनुष्टंकार.
పటహాఽడమ్బరౌ (సమౌ)।	పటహః-ఆడమ్బరః॥ పు॥ ౨-యుద్ధమునందలి సంరంభము పేళ్లు, యుద్ధమునందలి నిస్సాణపు మ్రోఁత యని కొందఱు, Drum used in battle, भेरी.
ప్రసభం (తు)బలాత్కారో హఠో	ప్రసభమ్॥ న॥ బలాత్కారః-హఠః॥ పు॥ ౩-బలాత్కారము పేళ్లు, Violence, force, बलात्कार.

(ఉఛ)స్ఖలితంఛలమ్)॥ ౫౬౫॥	స్ఖలితమ్ - ఛలమ్॥ న॥ ౨ - యుద్ధమున మర్యాదతప్పుటపేళ్లు, Fraud; stratagem; circumvention, छल.
అజన్యం (క్లీబ) ఉత్పాత ఉపసర్గ (స్స మంత్రయమ్)।	అజన్యమ్॥ న॥ ఉత్పాతః - ఉపసర్గః॥ పు॥ 3 - ఉత్పాతము పేళ్లు, A portent, any unusual phenomenon boding calamity; उत्पात,
మూర్ఛా (తు) కశ్మలంమోహోఽ	మూర్ఛా॥ స్త్రీ॥ కశ్మలమ్॥ న॥ మోహః॥ పు॥ 3 - సొమ్మసిలుట పేళ్లు, మెయిమఱచుట, Fainting, मूर्छा.
ప్యవమర్ద(స్తు)పీడనమ్॥ ౫౬౬॥	అవమర్దః॥ పు॥ పీడనమ్॥ న॥ ౨-పరచక్రముచేతనైన దేశముయొక్క రాయిడిపేళ్లు, ఒరసికొనుట, Devastation, पीडन.
అభ్యవస్కన్దనం త్వభ్యాసాదనం	అభ్యవస్కన్దనమ్ - అభ్యాసాదనమ్॥ న॥ ౨-మోసముచే బరచక్రము నాక్రమించుట పేళ్లు, దోఁపుడు, Striking to disable the foe, assault.
విజయో జయః।	విజయః - జయః॥ పు॥ ౨ - గెలుపుపేళ్లు, Victory; विजय.
వైరశుద్ధిః ప్రతీకారో వైరనిర్యాతనం (చసా)॥ ౫౬౭॥	వైరశుద్ధిః॥ స్త్రీ॥ ప్రతీకారః॥ పు॥ వైరనిర్యాతనమ్॥ న॥ 3 - పగదీర్చికొనుట పేళ్లు, Revenge, प्रतीकार.
ప్రద్రావోద్ద్రావ సంద్రావ సందావా విద్రవోద్రవః। అపక్రమోఽపయానం (చ)	ప్రద్రావః - ఉద్ద్రావః-సంద్రావః-సందావః-విద్రవః-ద్రవః - అపక్రమః॥ పు॥ అపయానమ్॥ న॥ ౮ - పాఱిపోవుట పేళ్లు, Flight; retreat, हटाव, पलटाव.
(రణేభఙ్గః) పరా	పరాజయః॥ పు॥ ౧-రణే=యుద్ధమునందలి,

జయః॥ ౧౬౮॥	భఙ్గః=ఓటమిపేరు, ఓడుట, Defeat, पराजय, हार.
పరాజిత పరాభూతౌ	పరాజితః–పరాభూతః॥ త్రి॥ ౧–ఓడినవాని పేళ్లు, Defeated; vanquished, पराजित.
(త్రిషు) నష్టతిరోహితౌ।	నష్టః–తిరోహితః॥ త్రి॥ ౧ – ఓడి దాఁగిన వానిపేళ్లు, Missing; having disappeared, गायब.
ప్రమాపణం నిబర్హణం నికారణం నిశారణమ్॥ ౧౬౯॥ ప్రవాసనం పరాసనం నిషూదనం నిహింసనమ్। నిర్వాపణం సంజ్ఞపనం నిర్గ్రన్థనమపాసనమ్॥ నిస్తర్హణం నిహననం క్షణనం పరివర్జనమ్। నిర్వాసనం విశసనం మారణం ప్రతిఘాతనమ్॥ ఉద్వాసన ప్రమథన క్రథనోజ్జాసనానిచ। ఆలమ్భపిఞ్జ విశర ఘాతోన్మాథ వధా (అపి॥ ౧౭౦॥ స్యాత్)	ప్రమాపణమ్ – నిబర్హణమ్–నికారణమ్ – నిశారణమ్ (పా) విశారణమ్ – ప్రవాసనమ్ – పరాసనమ్ – నిషూదనమ్–నిహింసనమ్–నిర్వాపణమ్ – సంజ్ఞపనమ్–నిర్గ్రన్థనమ్–అపాసనమ్–నిస్తర్హణమ్–నిహననమ్–క్షణనమ్–పరివర్జనమ్–నిర్వాసనమ్–విశసనమ్–మారణమ్ – ప్రతిఘాతనమ్– ఉద్వాసనమ్ - ప్రమథనమ్ – క్రథనమ్ – ఉజ్జాసనమ్॥న॥ ఆలమ్భః–పిఞ్జః–విశరః–ఘాతః–ఉన్మాథః (పా) ఉన్మంథః–వధః॥ పు॥ ఈ ౩౦యు చంపుట పేళ్లు, Slaughter; killing; destroying, वध, घात, नाश.
పఞ్చతా కాలధర్మోదిష్టాన్తః ప్రలయో	పఞ్చతా॥స్త్రీ॥ (పా) పఞ్చత్వమ్–కాలధర్మః–దిష్టాన్తః – ప్రలయః – అత్యయః–అన్తః–నాశః॥

ఉత్యయః। అన్తో నాశో (ద్వయో) ర్మృత్యుర్మరణం నిధనోఽ (స్త్రియామ్)॥ ౫౭౩॥

పు॥ మృత్యుః॥ ప్స॥ మరణమ్॥ న॥ నిధనః॥ ప్న॥ ౧౦-చావుపేళ్లు, Death, मृत्यु, मौत.

పరాసు ప్రాప్తపఞ్చత్వ పరేత ప్రేత సంస్థితాః। మృత ప్రమీతౌ (త్రిష్వేతే)

పరాసుః - ప్రాప్తపఞ్చత్వః-పరేతః-ప్రేతః-సంస్థితః - మృతః - ప్రమీతః॥ త్రి॥ ౭-చచ్చినవానిపేళ్లు, Dead, perished, मृतक.

చితా చిత్యా చితిః (స్త్రియామ్)॥ ౫౭౪॥

చితా - చిత్యా - చితిః॥ సీ॥ ౩-సొదపేళ్లు, A funeral pile, चिता.

కబన్ధో (౽ స్త్రీ క్రియాయుక్త మపమూర్ధకలేబరమ్)।

కబన్ధః॥ ప్న॥ ౧-క్రియాయుక్తమ్=నర్తనక్రియతోఁ గూడిన, అపమూర్ధకలేబరమ్ = తలపోయినశరీరముపేరు, A headless trunk retaining life, धड़.

శ్మశానం (స్యా) త్పితృవనం

శ్మశానమ్-పితృవనమ్॥ న॥ ౨-శ్మశానముపేళ్లు. ఒలికిమిట్ట, Cemetery; cremation ground, श्मशान.

కుణపశ్శవ (మస్త్రియామ్)॥ ౫౭౫॥

కుణపః॥ పు॥ శవమ్॥ ప్న॥ ౨-పీనుఁగుపేళ్లు, Corpse, लाश.

ప్రగ్రహో పగ్రహౌ బన్ద్యాం

ప్రగ్రహః-ఉపగ్రహః॥ పు॥ బన్దీ॥ సీ॥ ౩-చెఱసాలనున్న మనుష్యాదుల పేళ్లు, A prisoner, a man or beast confined, कैदी.

కారా (స్యా) ద్బన్ధనాలయే।

కారా॥ సీ॥ బన్ధనాలయః॥ పు॥ ౨ - చెఱసాలపేళ్లు, A prison or jail, कैद.

(పుంసి భూ)మ్న్యసవః

అసవః॥ ఉ, బ॥ ప్రాణాః॥ అ, బ, పు॥ ౨-

సవః ప్రాణా(శ్చైవం)	ప్రాణముల పేళ్లు, Inspiration and respiration of five sorts, उच्छ्वास, प्रश्वास.
జీవోఽసుధారణమ్॥ ౫౭౬॥	జీవః॥ పు॥ అసుధారణమ్॥ న॥ ౨- ప్రాణముల ధరించుట పేళ్లు, Life, जीव, प्राण.
ఆయుర్జీవితకాలో (నా)	ఆయుః॥ స్, న॥ జీవితకాలః॥ పు॥ ౨- ఆయుస్సు పేళ్లు, బ్రతికియుండు కాలము, Age; duration of life, उम्र, आयु.
జీవాతుర్జీవనౌషధమ్।	జీవాతుః॥ పు॥ జీవనౌషధమ్॥ న॥ ౨- బ్రతికించు మందు పేళ్లు, A drug to revive the dead, दवा
ఇతి క్షత్రియవర్గః	క్షత్రియులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.

ఊరవ్యా ఊరుజా అర్యా వైశ్యా భూమిస్పృశో విశః॥ ౫౭౭॥	ఊరవ్యః-ఊరుజః-అర్యః-వైశ్యః-భూమిస్పృక్॥ శ్॥ విట్॥ పు॥ ౬ - వైశ్యుల పేళ్లు, A man of the agricultural or mercantile tribe, वैश्य.
మూషితం ముషితా (ర్థకం)॥ ౯౧॥	మూషితమ్ - ముషితమ్॥ ౨-దొంగిలిం బడినదాని పేళ్లు, Stolen, चुराया हुआ.
ప్రవృద్ధ ప్రసృతే	ప్రవృద్ధమ్ - ప్రసృతమ్॥ ౨ - కొనసా పెరుఁగుదాని పేళ్లు, Expanded; disperse प्रवृद्ध.
న్యస్తనిసృష్టే	న్యస్తమ్-నిసృష్టమ్॥ ౨-ఉంపఁబడినదా పేళ్లు, Deposited, रखा हुआ.
గుణితాహతే।	గుణితమ్ - ఆహతమ్॥ ౨ - గుణింపఁబడి సంఖ్య పేళ్లు, Multiplied, गुणित.

నిదిగ్ధోపచితే	నిదిగ్ధః-ఉపచితః॥ ౨-లేపాదులచేత చేరిన దాని పేళ్లు, Plastered, निदिग्ध.
గూఢ గుప్తే	గూఢమ్-గుప్తమ్॥ ౨ - దాపఁబడిన దాని పేళ్లు, Hidden, गूढ.
గుణ్ఠితరూషితే॥ ౮౯॥	గుణ్ఠితమ్ (పా) గుణ్డితమ్ - రూషితమ్॥ ౨ - ధూళ్యాదులచేతఁ గప్పఁబడినదాని పేళ్లు, Overspread, ढका हुआ.
ద్రుతావదీర్ణే	ద్రుతమ్-అవదీర్ణమ్॥ ౨-కరఁగించిన దాని పేళ్లు, Melted, गलाया हुआ.
ఉద్గూర్ణోద్యతే	ఉద్గూర్ణమ్-ఉద్యతమ్॥ ౨-పొడవుగా నెత్తఁబడినదాని పేళ్లు, Raised, held up, ऊपर उठाया हुआ.
కాచిత శిక్యితే।	కాచితమ్ - శిక్యితమ్॥ ౨ - ఉట్టియందుఁ బెట్టఁబడినదాని పేళ్లు, "కారితశిక్షితే" అను పాఠమున లౌకిక వైదికకర్మములయందు కృతాభ్యాసుని పేళ్లు, Suspended in a swing.
ఘ్రాణ ఘ్రాతే	ఘ్రాణమ్-ఘ్రాతమ్॥ ౨-మూర్కొనఁబడిన దాని పేళ్లు, Smelt, सूंघा हुआ.
దిగ్ధలిప్తే	దిగ్ధమ్-లిప్తమ్॥ ౨ - పూయఁబడినదాని పేళ్లు, Smeared, annointed, लिप्त.
సముదక్తోద్ధృతే (సమే)॥ ౯౦॥	సముదక్తమ్ - ఉద్ధృతమ్॥ ౨-చేదఁబడినదాని పేళ్లు, Drawn; raised from a deep place, उद्धृत.
వేష్టితం (స్యా) ద్వ	వేష్టితమ్-వలయితమ్-సంవీతమ్-రుద్ధమ్ -

లయితం సంవీతం రుద్ధ మావృతం।	ఆవృతమ్॥ ౫ - నద్యాదులచేతఁ జుట్టఁబడిన పట్టణాదులపేళ్లు, Encompassed; secured from access, surrounded, घिरा हुआ.
రుగ్ణ భుగ్నే ౨.(థ)	రుగ్ణమ్-భుగ్నమ్॥ ౨ - విఱువఁబడినదాని పేళ్లు, Bent, crooked, मोड़ा हुआ.
నిశిత క్ష్ణుత శాతాని తేజితే॥ ౯౧॥	నిశితమ్-క్ష్ణుతమ్-శాతమ్ - తేజితమ్॥ ౪- వాఁడిగాఁ జేయఁబడినదానిపేళ్లు, Sharpened, whetted, तेज किया हुआ.
(స్యా ద్వినాశో న్ముఖం) పక్వం	పక్వమ్॥ ౧ - వినాశోన్ముఖమ్ = నశింపనాయత్తమయినదాని పేరు, పండినది, Mature, पका हुआ.
హ్రీణ హ్రీతౌ (తు) లజ్జితే।	హ్రీణః-హ్రీతః-లజ్జితః॥ ౩-సిగ్గుపడినదాని పేళ్లు, Ashamed, लज्जित.
వృతే (తు) వృత్త వావృత్తౌ	వృతః-వావృత్తః - వృత్తః॥ ౩ - కన్యాదులచే వరింపఁబడిన వరుఁడు మొదలయినవాని పేళ్లు, Chosen, वर.
సంయోజిత ఉపాహితః॥ ౯౨॥	సంయోజితః - ఉపాహితః॥ ౨-మఱియొక పదార్థముతోఁ గూర్పఁబడినదానిపేళ్లు, Annexed, संयोजित.
ప్రాప్యం గమ్యం సమాసాద్యం	ప్రాప్యమ్ - గమ్యమ్ - సమాసాద్యమ్॥ ౩- పొందఁదగిన వస్తువు పేళ్లు, Attainable, प्राप्य.
స్యన్నం రీణం స్రుతం స్నుతం।	స్యన్నమ్ - రీణమ్ - స్రుతమ్-స్నుతమ్॥ ౪- కాఱిననీళ్లు మొదలయినవాని పేళ్లు, Flowing, dropping, dripping, चूना.
సంగూఢ (స్స్యా)	సంగూఢః - సంకలితః॥ ౨ - కూర్పఁబడిన

త్సంకలితో౽	సంఖ్యాపేళ్లు, Arranged; heaped; added, संकलित.
వగీతః ఖ్యాతగర్హ్యాణః॥ ౯౩॥	అవగీతః-ఖ్యాతగర్హ్యణః॥ ౨-నిందింపఁబడిన దానిపేళ్లు, Detested, निन्दनीय.
వివిధ (స్స్యా) ద్బహువిధో నానారూపః పృథగ్విధః।	వివిధః - బహువిధః - నానారూపః - పృథగ్విధః॥ ౪-పెక్కువిధములయిన వస్తువుపేళ్లు, Various, multiform, विविध.
అవరీణో ధిక్కృత (స్స్యా)	అవరీణః-ధిక్కృతః॥ ౨-ధిక్కరింపఁబడిన దానిపేళ్లు, Censured, blamed, धिक्कारित.
దపధ్వస్తో౽వచూర్ణితః॥ ౯౪॥	అపధ్వస్తః - అవచూర్ణితః॥ ౨-పొడిగాఁగొట్టఁబడినదానిపేళ్లు, Coarsely pounded, कूटा हुआ.
(అనాయాసకృతం) ఫాణ్టం	ఫాణ్టమ్॥ ౧ - అనాయాసకృతమ్ = ఆయాసములేక చేయఁబడిన కషాయాదుల పేరు, Easily prepared.
స్వనితం ధ్వనితం (సమే)।	స్వనితమ్ - ధ్వనితమ్॥ ౨ - మ్రోయుదానిపేళ్లు, Making a noise, ध्वनि करने वाला.
బద్ధే సన్దానితం మూతముద్దితం సన్దితం సితం॥ ౯౫॥	బద్ధమ్ - సన్దానితమ్ - మూతమ్-ఉద్దితమ్-సన్దితమ్ - సితమ్॥ ౬ - కట్టఁబడినదానిపేళ్లు, Bound, बंधा हुआ.
నిష్పక్వం క్వథితం	నిష్పక్వమ్-క్వథితమ్॥ ౨-ఎనిమిదవపాలు మిగులునట్లు కాచఁబడిన కషాయాదులపేళ్లు, Decocted, well-cooked, क्वथित.
(పాకే క్షీరాజ్యహవిషాం) శృతం।	శృతం॥ ౧ - పాలు, నెయ్యి, హవిస్సుల యొక్క పాకముపేరు, Boiled (milk etc.)

నిర్వాణో (మునివహ్న్యాదౌ)

నిర్వాణః॥ ౧-మునివహ్న్యాదౌ=శాంతుఁడైన ముని, అగ్ని మొదలయినవి, Attained, beatitude (as saint), put out (as a fire) शान्त मुनि, या बुझी आग.

నిర్వాత (స్తుగతేఽనిలే)॥ ౯౬॥

నిర్వాతః॥ ౧-గతే అనిలే=సంచారముడిగిన వాయువుపేరు, Wind no longer blowing, become calm, निश्चल समीर.

పక్వం పరిణతే

పక్వమ్-పరిణతమ్॥ ౨-కాలవశమునఁ బరిపాకమును బొందిన బుద్ధి మొదలయినదాని పేళ్లు, Ripe, पक्का.

గూనం హన్నే

గూనం - హన్నం॥ ౨-విడువఁబడిన విష్ఠ పేళ్లు, Passed (as ordure).

మీఢం (తు) మూత్రితే।

మీఢం - మూత్రితం॥ ౨ - విడువఁబడిన మూత్రముపేళ్లు, Passed (as urine).

పుష్టే (తు) పుషితం

పుష్టం-పుషితం॥ ౨ - పోషింపఁబడిన పక్షిమృగాదులపేళ్లు, Nourished, पोषित.

సోఢే క్షాన్త

సోఢం - క్షాన్తం॥ ౨ - ఓర్వఁబడిన తిట్టు కొట్టు మొదలయినవాని పేళ్లు, Borne, endured, क्षान्त.

ముద్వాన్తముద్గతే॥ ౯౭॥

ఉద్వాన్తమ్ - ఉద్గతమ్॥ ౨-క్రక్కఁబడిన దాని పేళ్లు, Vomited, वमन.

దాన్త (స్తు) దమితే

దాన్తః - దమితః॥ ౨ - ఆచార్యులచేత శిక్షింపఁబడిన శిష్యాదుల పేళ్లు. భారక్లేశాదులను సహించిన దాని పేళ్లని కొందఱు, Trained, endured.

శాన్తశ్శమితే

శాన్తః-శమితః॥ ౨ - అడఁపఁబడిన రా
దులపేళ్లు, Pacified, Cured, Allaye
शान्त.

ప్రార్థితేఽర్థితః।

ప్రార్థితః-అర్థితః॥ ౨-అడుగఁబడిన వస్తు
పేళ్లు, Asked, प्रार्थित.

జ్ఞప్త (స్తు) జ్ఞాపితే

జ్ఞప్తః-జ్ఞాపితః॥ ౨-గురూపదేశాదులచే
నెఱిఁగింపఁబడినదానిపేళ్లు, Made know
ज्ञप्त.

ఛన్నశ్ఛాదితే

ఛన్నః-ఛాదితః॥ ౨-కప్పఁబడినదానిపే
Covered, ढका हुआ.

పూజితేఽఞ్చితః॥
౯౦॥

పూజితః - అఞ్చితః (పా) అర్చితః॥ ౨
పూజింపఁబడినదానిపేళ్లు, Worshippe
revered, पूजित.

పూర్ణ (స్తు) పూరి
తే

పూర్ణః-పూరితః॥ ౨-జలాదులచే నిం
పఁబడిన కలశాదులపేళ్లు, Filled; full, पू

క్లిష్టః క్లిశితే

క్లిష్టః-క్లిశితః॥ ౨-పీడింపఁబడిన మనుప
దులపేళ్లు, Tired; fatigued, क्लिष्ट.

ఽవసితే సితః।

అవసితః - సితః॥ ౨ - ముగిసినదానిపే
Finished, समाप्त किया हुआ.

ప్రుష్టప్లుష్టోషితా
దగ్ధే

ప్రుష్టః-ప్లుష్టః-ఉషితః-దగ్ధః॥ ౪ - కా
బడినదానిపేళ్లు, Burnt, दग्ध.

తష్టత్వష్టౌ తనూ
కృతే॥ ౯౧॥

తష్టః-త్వష్టః-తనూకృతః॥ 3-చెక్కఁబ
కాష్ఠాదులపేళ్లు, Pared, छिला हुआ.

వేధితచ్ఛిద్రితౌ
విద్ధే

వేధితః-ఛిద్రితః-విద్ధః॥ 3-బెజ్జము వే
బడిన రత్నాదులపేళ్లు, Pierced, विद्ध.

విన్నవిత్తౌ విచారి తే।	విన్నః - విత్తః - విచారితః॥ 3-విచారింబడిన కార్యాదుల పేళ్లు, Judged; discussed, विचार किया हुआ.
నిష్ప్రభే విగతా రోకౌ	నిష్ప్రభః-విగతః (పా) విరతః - ఆరోక 3 - కాంతిలేని దివాచంద్రాదుల పేళ్లు Gloomy; obscured, कान्ति हीन.
విలీనే విద్రుతద్రుతౌ॥ ౧౦౦॥	విలీనః-విద్రుతః-ద్రుతః॥ 3-కరఁగిన ఘృతాదుల పేళ్లు, Liquified; melted, पिघला हुआ.
సిద్ధే నిర్వృత్త నిష్పన్నౌ	సిద్ధః-నిర్వృత్తః-నిష్పన్నః॥ 3 - సిద్ధించినదాని పేళ్లు, Accomplished, सिद्ध.
దారితే భిన్నభేదితౌ।	దారితః-భిన్నః-భేదితః॥ 3 - వ్రక్కలింపఁబడినదాని పేళ్లు, Split, भेदित.
ఊతం స్యూత ముతం (చేతి త్రితయం తన్తుసన్తతే)॥ ౧౦౧॥	ఊతమ్-స్యూతమ్-ఉతమ్॥ 3-తన్తుసన్తతే పోగులచే నేయఁబడిన వస్త్రాదుల పేళ్లు Woven, बुना हुआ.
(స్యా) దర్హితే నమస్యిత నమసిత మపచాయితార్చి తాపచితం।	అర్హితమ్-నమస్యితమ్-నమసితమ్ - అపచాయితమ్-అర్చితమ్-అపచితమ్॥ ౬ - నమస్కరింపఁబడిన దేవతాదుల పేళ్లు, Honoured; saluted, अर्चित.
వరివసితే వరివస్యితముపాసితం చోపచరితం (చ)॥ ౧౦౨॥	వరివసితమ్-వరివస్యితమ్-ఉపాసితమ్ - ఉపచరితమ్॥ ౪ - సేవింపఁబడిన యుపాధ్యాయుల పేళ్లు, Served; adored, उपासित.
సన్తాపిత సన్తప్తౌ ధూపిత ధూపాయితౌ (చ) దూన (శ్చ)।	సన్తాపితః - సన్తప్తః - ధూపితః - ధూపాయితః-దూనః॥ ౫ - తపింపఁబడినదాని పేళ్లు Suffering pain, सन्तप्त.

హృష్టో మత్త స్తృప్తః ప్రహ్లన్నః ప్రముదితః ప్రీతః॥ ౧౦౩॥

హృష్టః-మత్తః-తృప్తః-ప్రహ్లన్నః-ప్రముదితః - ప్రీతః॥ ౬ - సంతోషించినవాని పేళ్లు, Pleased; content, तृप्त.

ఛిన్నం ఛాతం లూనం కృత్తం దాతం దితం ఛితం వృక్ణం।

ఛిన్నమ్ - ఛాతమ్ - లూనమ్-కృత్తమ్ - దాతమ్-దితమ్-ఛితమ్-వృక్ణమ్॥ ౮ - కోయఁబడిన తృణాదులపేళ్లు, Cut, छात.

స్రస్తం ధ్వస్తం భ్రష్టం స్కన్నం పన్నం చ్యుతం గలితం॥ ౧౦౪॥

స్రస్తమ్ - ధ్వస్తమ్ - భ్రష్టమ్-స్కన్నమ్-పన్నమ్ - చ్యుతమ్ - గలితమ్॥ ౭-జాఱిపడినదాని పేళ్లు, Fallen, गलित.

లబ్ధం ప్రాప్తం విన్నం భావిత మాసాదితం (చ) భూతం (చ)।

లబ్ధమ్-ప్రాప్తమ్-విన్నమ్-భావితమ్-ఆసాదితమ్-భూతమ్। ౬ - పొందఁబడినదాని పేళ్లు, Obtained, प्राप्त.

అన్వేషితం గవేషిత మన్విష్టం మార్గితం మృగితం॥ ౧౦౫॥

అన్వేషితమ్-గవేషితమ్-అన్విష్టమ్-మార్గితమ్-మృగితమ్॥ ౫ - వెదకఁబడినదాని పేళ్లు, Sought, अन्वेषित.

ఆర్ద్రం సార్ద్రం క్లిన్నం తిమితం స్తిమితం సమున్న ముత్తం చ।

ఆర్ద్రమ్-సార్ద్రమ్-క్లిన్నం-తిమితం-స్తిమితం-సమున్నం-ఉత్తం॥ ౭-తడిసినవస్తువుపేళ్లు, Wet, moistened, गीला.

త్రాతం త్రాణం రక్షిత మవితం గోపాయితం (చ) గుప్తం (చ)॥ ౧౦౬॥

త్రాతం-త్రాణం-రక్షితం-అవితం - గోపాయితం-గుప్తం॥ ౬ - రక్షింపఁబడినదాని పేళ్లు, Preserved; saved; guarded, रक्षित.

అవగణిత మవమతా వజ్ఞాతే అవమానితం (చ) పరిభూతే।

అవగణితం - అవమతం - అవజ్ఞాతం-అవమానితం-పరిభూతం॥ ౫ - తిరస్కరింపఁబడినదాని పేళ్లు, Disregarded, despised, तिरस्कृत.

త్యక్తం హీనం విధుతం సముజ్ఝితం ధూత ముత్సృష్టం॥ ౧౦౭॥	త్యక్తం - హీనం - విధుతం-సముజ్ఝితం-ధూతం - ఉత్సృష్టం॥ ౬ - విడువఁబడినదాని పేళ్లు, Abandoned; left, त्यक्त.
ఉక్తం భాషిత ముదితం జల్పిత మాఖ్యాత మభిహితం లపితం।	ఉక్తం-భాషితం-ఉదితం-జల్పితం-ఆఖ్యాతం-అభిహితం-లపితం॥ ౭ - పలుకఁబడినదాని పేళ్లు, Spoken; said, उक्त.
బుద్ధం బుధితం మనితం విదితంప్రతిపన్న మవసి తావగతే॥ ౧౦౮॥	బుద్ధం - బుధితం - మనితం - విదితం-ప్రతిపన్నం-అవసితం-అవగతం॥ ౮-ఎఱుఁగఁబడినదానిపేళ్లు, Known; understood, विदित
ఊరీకృత మురరీకృత మఙ్గీకృత మాశ్రుతం ప్రతిజ్ఞాతం। సంగీర్ణ విదిత సంశ్రుత సమాహిత ముపశ్రు తోపగతం। ౧౦౯॥	ఊరీకృతం (పా) ఉరీకృతం - ఉరరీకృతం-అఙ్గీకృతం - ఆశ్రుతం - ప్రతిజ్ఞాతం - సంగీర్ణం-విదితం - సంశ్రుతం - సమాహితం-ఉపశ్రుతం-ఉపగతం॥ ౧౧ - అంగీకరింపఁబడినదానిపేళ్లు, Accepted; promised, माना गया.
ఈడిత శస్త పణాయిత పనాయితప్రణుత పణిత పనితాని। అవగీర్ణ వర్ణితాభిష్టు తేలితాని స్తుతా (ర్థాని)॥	ఈడితం-శస్తం-పణాయితం-పనాయితం - ప్రణుతం - పణితం - పనితం - అవగీర్ణం (పా) గీర్ణం - వర్ణితం - అభిష్టుతం - ఈలితం-స్తుతం॥ ౧౨ - పొగడఁబడిన దేవతాదుల పేళ్లు, Praised, वर्णित.
భక్షిత చర్విత లిప్త ప్రత్యవసిత గిలిత ఖాదిత ప్సాతం। అభ్యవహృతాన్న జగ్ధ గ్రస్త గ్లస్తాశితం భుక్తే॥ ౧౧౦॥	భక్షితం - చర్వితం - లిప్తం (పా) లీడం-ప్రత్యవసితం-గిలితం-ఖాదితం-ప్సాతం - అభ్యవహృతం - అన్నం - జగ్ధం - గ్రస్తం-గ్లస్తం-అశితం-భుక్తం॥ ౧౩-భుజింపఁబడిన యన్నాదులపేళ్లు, Eaten, खाया हुआ.

క్షేపిష్ఠ క్షోదిష్ఠ ప్రేష్ఠ వరిష్ఠ స్థవిష్ఠ బంహిష్ఠాః। (క్షిప్రక్షుద్రాభీప్సిత పృథుపీవర బహుప్రకర్షార్థాః)॥ ౧౧౨॥

క్షేపిష్ఠం = మిక్కిలి వేగముగలది, Most quick, तेज. క్షోదిష్ఠం=మిక్కిలి క్షుద్రమయినది, Most small, बहुत छोटा. ప్రేష్ఠం = మిక్కిలి ప్రియమయినది, Most dear, बहुत महंगा, వరిష్ఠం=మిక్కిలి విరివియైనది, Most large, बहुत बडा. స్థవిష్ఠం=మిక్కిలి బలిసినది, Most corpulent, बहुत मोटा. బంహిష్ఠం = మిక్కిలి తఱచైనది, Most numerous, बहुत ज्यादा.

సాధిష్ఠ ద్రాఘిష్ఠ స్ఫేష్ఠ గరిష్ఠ హ్రసిష్ఠ బృన్దిష్ఠాః।(బాఢ వ్యాయత బహు గురు వామన బృన్దారకాతిశయే)॥ ౧౧౩॥

సాధిష్ఠం=మిక్కిలి పదిలమయినది, Most hard, बहुत कडा. ద్రాఘిష్ఠం=మిక్కిలి నిడుపయినది, Most long, बहुत लंबा. స్ఫేష్ఠం= మిక్కిలియధికమయినది, Most abundant, largest, बहुत अधिक. గరిష్ఠం = మిక్కిలి భారమయినది, Most heavy, बहुत भारी, హ్రసిష్ఠం = మిక్కిలి కుఱుచైనది, Most short, बहुत छोटा. బృన్దిష్ఠం=మిక్కిలి మనోహరమయినది, Most handsome, बहुत मनोहर.

ఇతి విశేష్యనిఘ్న వర్గః

విశేషణములగు పదముల సమూహము ముగిసెను.

గ్రంథకర్త తానింతకుముందుఁ జెప్పిన రూపభేదములచేతను, ప్రకృతి ప్రత్యయార్థములచేతను నీ సంకీర్ణ వర్గయందు లింగము నెఱుఁగవలయునని చెప్పుచున్నాఁడు.

మూ॥ ప్రకృతిప్రత్యయార్థాద్యైః సంకీర్ణే లిఙ్గమున్నయేత్ ॥

టీక. సంకీర్ణే = ఈ సంకీర్ణ వర్గమందు, ప్రకృతిప్రత్యయార్థాద్యైః = నామార్థ ప్రత్యయార్థ రూపభేద సాహచర్యములచేతను,

లిఙ్గమ్ = స్త్రీపున్నపుంసకలింగములను, ఉన్నయేత్ = ఊహింపవలెను. నామార్థముచే నెట్లనఁగా ''అపరస్పరాః పురుషాః, అపరస్పరాః - స్త్రియః, అపరస్పరాణికులాని''; ప్రత్యయార్థముచేత నెట్లనిన 'శాన్తిః - దాన్తిః' ఇవి 'స్త్రియాం క్తిన్' అను సూత్రముచేత స్త్రీలింగ బోధకమయిన తిప్రత్యయాంతములు గనుక స్త్రీలింగములని యెఱుఁగవలయును. రూపభేదసాహచర్యములచే మునుపటిరీతిగా నెఱుఁగవలయు.

కర్మక్రియా	కర్మన్॥ న॥ (పా) పు॥ క్రియా॥ స్త్రీ॥ ౨-చేయుట పేళ్లు, Action, act, कर्म.
(తత్సాతత్యే గమ్యేస్యు) రపరస్పరాః॥ ౧౧౪॥	అపరస్పరః॥ త్రి॥ ౧-తత్సాతత్యే గమ్యే= ఎడతెగని గమనాదిక్రియ గల స్థానాదుల పేరు, Continual (in respect of action)
(సాకల్యాసఙ్గవచనే) పారాయణపరాయణే)।	పారాయణం॥ న॥ పరాయణం (పా) తురాయణం॥ త్రి॥ ౨-సాకల్యాసఙ్గవచనే = వరుసగా అంతయు నను నర్థమునకును (Totality, पूर्ण), ఒకవస్తువునందాసక్తికిని (Adherence, attachment) పేళ్లు.
యదృచ్ఛా స్వైరితా	యదృచ్ఛా-స్వైరితా॥ స్త్రీ॥ ౨-విచ్చలవిడి వర్తించుట పేళ్లు, Wilfulness, independence, स्वेच्छाचार.
(హేతుశూన్యాత్వాస్యా) విలక్షణం॥ ౧౧౫॥	విలక్షణం॥ న॥ ౧-హేతుశూన్యా=నిష్కారణమయిన, ఆస్యా=ఉనికిపేరు, Causeless state, विलक्षण.
శమథ (స్తు) శమశ్శాన్తిః।	శమథః-శమః॥ పు॥ శాన్తిః॥ స్త్రీ॥ 3-కామక్రోధాదులులేకయుండుట పేళ్లు, Absence of passion, शम.

దాన్తి (స్తు) దమథోదమః।	దాన్తిః॥ సీ॥ దమథః - దమః॥ పు॥ 3 - బ్రహ్మచర్యాది క్లేశమును సహించుట పేళ్లు, Endurance of the pain of austerities, Self-command.
అపదానం కర్మ వృత్తం)	అపదానం॥ న॥ ౧ - వృత్తం=పూర్వము నడిచిన, కర్మ = పరిశుద్ధ వ్యాపారము పేరు, An act accomplished, an approved occupation, पूरा किया हुआ शुद्ध व्यापार.
(కామ్యదానం) ప్రవారణం॥ ౧౧౬॥	ప్రవారణం (పా) ప్రహారణం॥ న॥ ౧- కామ్యదానం = కోరినవస్తువును తానొక్క ఫలము నపేక్షించి యిచ్చుట పేరు, A gift made with an object, प्रवारण, कामना सहित दान.
(వశక్రియా) సంవననం	సంవననమ్ (పా) సంవదనమ్॥ న॥ ౧- మణిమంత్రౌషధాదులచే వశముగాఁ జేసికొనుట, Subduing by charms, drugs or incantations, वशीभूत करना.
మూలకర్మ (తు) కార్మణమ్।	మూలకర్మ॥ న్॥ కార్మణం॥ న॥ ౨- మూలికలచేతనైన స్తంభన వశీకరణాదుల పేళ్లు, Magic, witch-craft, वशीकरण.
విధూననం విధువనం	విధూననం-విధువనం॥ న॥ ౨-విదిలించుట పేళ్లు, Tremour, झटकना.
తర్పణం ప్రీణనావనే॥ ౧౧౭॥	తర్పణం-ప్రీణనం-అవనం॥ న॥ 3-తృప్తిఁ బొందించుట పేళ్లు, Satisfaction, तृप्तिकरना.
పర్యాప్తి (స్స్యా) త్పరిత్రాణం హస్తధా	పర్యాప్తిః॥ సీ॥ పరిత్రాణం-హస్తధారణం (పా) హస్తవారణం॥ న॥ 3 - చంపెదనని

రణ (మిత్యపి)।	వచ్చినవాని నడ్డగించుట పేళ్లు, Warning off a blow, हाथ से रक्षा करना.
సేవనం సీవనం స్యూతిః	సేవనం - సీవనం॥ న॥ స్యూతిః॥ సీ॥ 3 - కోకలు మొదలైనవి కుట్టుటపేళ్లు, Sewing, सीना.
ర్విదరః స్ఫుటనం భిదా॥ ౧౧౮॥	విదరః॥ పు॥ స్ఫుటనం॥ న॥ భిదా॥ సీ॥ 3- వ్రక్కలౌటకును వ్రక్కలించుటకును పేళ్లు, Tearing, rending, फाड़ना.
ఆక్రోశన మభీషఙ్గః	ఆక్రోశనం॥ న॥ అభీషఙ్గః॥ పు॥ ౨-తిట్టుట పేళ్లు, Curse; imprecation, कोसना.
సంవేదో వేదనా (ననా)।	సంవేదః॥ పు॥ వేదనా॥ స్త్రీ॥ ౨-సుఖదుఃఖాద్యనుభవము పేళ్లు, Sensation; perception, संवेद.
సమ్మూర్ఛన మభివ్యాప్తిః	సమ్మూర్ఛనం॥ న॥ అభివ్యాప్తిః॥ సీ॥ అంతట వ్యాపించుట పేళ్లు, Pervading, सर्वत्र व्याप्ति.
యాఞ్చా భిక్షా ఽర్థనా ఽర్దనా॥ ౧౧౯॥	యాఞ్చా - భిక్షా - అర్థనా - అర్దనా॥ సీ॥ ౪-అడుగుటపేళ్లు, Begging, भिक्षा.
వర్ధనం ఛేదనేఽ	వర్ధనమ్-ఛేదనమ్॥ న॥ ౨-నఱకుట పేళ్లు, Cutting, छेदना.
(థ ద్వే) ఆనన్దన సభాజనే। ఆప్రచ్ఛన	ఆనన్దనమ్ (పా) ఆమన్త్రణమ్ - సభాజనమ్ - ఆప్రచ్ఛనమ్॥ న॥ 3 - బాంధవాదులనాలింగనస్వాగతాదులచేత సంతోషపెట్టుట పేళ్లు, Courtesy, civility, welcome, आनंदन.

(మథా) మ్నాయ స్సమ్ప్రదాయః	ఆమ్నాయః - సమ్ప్రదాయః॥ పు॥ ౨- శిష్యపరంపరాగతమైన యుపదేశము పేళ్లు, Traditional doctrine, संप्रदाय.
క్షయే క్షియా॥ ౧౨౦॥	క్షయః॥ పు॥ క్షియా॥ స్త్రీ॥ ౨-చెడుట పేళ్లు, Loss, क्षय.
గ్రహే గ్రాహో	గ్రహః - గ్రాహః॥ పు॥ ౨-పుచ్చుకొనుట పేళ్లు, Seizure, acceptance, ग्रहण करना.
వశః కాన్తౌ	వశః॥ పు॥ కాన్తిః॥ స్త్రీ॥ ౨ - ఇచ్ఛగించుట పేళ్లు, Wish, चाहना.
రక్షణస్త్రాణే	రక్షణః- త్రాణః॥ పు॥ ౨ - రక్షించుట పేళ్లు, Protection, defence, रक्षा करना.
రణః క్వణే।	రణః - క్వణః॥ పు॥ ౨ - మ్రోగుట పేళ్లు, Sound, noise, ध्वनि.
వ్యధో వేధే	వ్యధః-వేధః॥ పు॥ ౨-బెజ్జము వేయుట పేళ్లు, Perforation, छेद करना.
పచా పాకే	పచా॥ స్త్రీ॥ పాకః॥ పు॥ ౨ - వండుట పేళ్లు, Cooking, पकाना.
హవో హూతౌ	హవః॥ పు॥ హూతిః॥ స్త్రీ॥ ౨-పిలుచుట పేళ్లు, Calling, बुलाना.
వరో వృతౌ॥ ౧౨౧॥	వరః॥ పు॥ వృతిః। స్త్రీ॥ ౨-వరించుట పేళ్లు, Engaging, वरण करना.
ఓషః ప్లోషే.	ఓషః-ప్లోషః (పా) ప్రోషః॥ పు॥ ౨-కాల్చుటకును, కాలుటకును పేళ్లు, Combustion, burning, जलना.
నయో నాయే	నయః - నాయః॥ పు॥ ౨ - పొందించుట

పేళ్లు, నీతియు, Guiding, policy, course of conduct, नीति.

జ్యాని ర్జీర్ణా

జ్యానిః - జీర్ణిః॥ సీ॥ ౨ - ముదిమి పేళ్లు, Wearing out, growing old, बूढाहोना.

భ్రిమోభ్రిమా।

భ్రమః॥ పు॥ భ్రమిః (పా) భ్రమీ॥ సీ॥ ౨- తిరుగుట పేళ్లు, Whirling, going round, भ्रम.

స్ఫాతి ర్వృద్ధా

స్ఫాతిః - వృద్ధిః॥ సీ॥ ౨ - పెరుఁగుట పేళ్లు, Growth, वृद्धि.

ప్రిథా ఖ్యాతౌ

ప్రథా - ఖ్యాతిః॥ సీ॥ ౨ - ప్రసిద్ధి పేళ్లు, Fame, ख्याति.

స్పృష్టిః పృక్తౌ

స్పృష్టిః-పృక్తిః॥ సీ॥ ౨ - ముట్టుట పేళ్లు, Touch, छूना.

స్నవ స్స్రివే॥౧౨౨॥

స్నవః - స్రవః॥ పు॥ ౨-కరియుట పేళ్లు, Dripping, चूना.

విధా సమృద్ధా

విధా (పా) ఏధా-సమృద్ధిః॥ సీ॥ ౨-సమృద్ధి పేళ్లు, Thriving, समृद्धि.

స్ఫురణం స్ఫురణే

స్ఫురణమ్-స్ఫురణమ్॥న॥ ౨-అదురుట పేళ్లు, Throbbing, फडकना.

ప్రిమితౌ ప్రిమా।

ప్రమితిః-ప్రమా॥ సీ॥ ౨-నిజముగా నెఱుఁగుట పేళ్లు, True knowledge, सच्चा ज्ञान पाना.

ప్రిసూతిః ప్రిసవే

ప్రసూతిః॥ సీ॥ ప్రసవః॥ పు॥ ౨ - బిడ్డను గనుట పేళ్లు, Bringing forth, प्रसव.

శ్చ్యోతే ప్రాఘారః

శ్చ్యోతః-ప్రాఘారః॥పు॥ ౨-కాఱుట పేళ్లు, Pouring forth, बहना.

క్లమథః క్లమే॥ ౧౨౩॥	క్లమథః-క్లమః। పు॥ ౨ - బడలుట పేళ్లు, Fatigue, थकान.
ఉత్కర్షో౽తిశయే	ఉత్కర్షః-అతిశయః॥ పు॥ ౨-దొడ్డతనము పేళ్లు, Excellence, अतिशय.
సన్ధిః శ్లేషే	సన్ధిః - శ్లేషః॥ పు॥ ౨ - కదియుట పేళ్లు, Union, Junction, संधि.
విషయ ఆశ్రయే।	విషయః - ఆశ్రయః (పా) ఆశయః॥ పు॥ ౨-నిత్యముగానుండు తావు పేళ్లు, Refuge, Asylum, आश्रय.
క్షిపాయాం క్షేపణం	క్షిపా-క్షేపణమ్॥ న॥ ౨-ప్రేరేచుట పేళ్లు, Throwing, Directing, फेंकना.
గీర్ణి ర్గిరౌ	గీర్ణిః - గిరిః॥ స్త్రీ॥ ౨ - మ్రింగుట పేళ్లు, Swallowing, निगलना.
గురణ ముద్యమే॥ ౧౨౪॥	గురణమ్ (పా) గూరణమ్॥ న॥ ఉద్యమః॥ పు॥ ౨ - యత్నము పేళ్లు, Effort, exertion, उद्यम.
ఉన్నాయ ఉన్నయే	ఉన్నాయః - ఉన్నయః॥ పు॥ ౨-మీఁదికి నెత్తుటకుఁగాని యూహించుటకుఁగాని పేళ్లు, Raising, Inference, ऊपर उठाना.
శ్రాయ శ్శ్రయణే	శ్రాయః॥ పు॥ శ్రయణమ్॥ న॥ ౨ - ఆశ్రయించుట పేళ్లు, Reliance, Taking refuge, आश्रय लेना.
జయనే జయః।	జయనమ్॥ న॥ జయః॥ పు॥ ౨-గెలుచుట పేళ్లు, Conquest, victory, जीतना.
నిగాదో నిగదే	నిగాదః - నిగదః॥ పు॥ ౨ - స్పష్టముగాఁ బలుకుట పేళ్లు, Discourse, speech, चर्चा.

మాదో మద	మాదః - మదః॥ పు॥ ౨ - గర్వము పేళ్లు, Pride, Joy, मद.
ఉద్వేగ ఉద్భ్రమౌ॥ ౧౨౫॥	ఉద్వేగః-ఉద్భ్రమః॥ పు॥ ౨ - అవ్యవస్థిత చిత్తత్వము పేళ్లు, Agitation; regret, उद्वेग.
విమర్దనం పరిమలో	విమర్దనమ్॥ న॥ పరిమలః॥ పు॥ ౨ - కుంకుమాదుల మెదుపుట పేళ్లు, Trituration of perfumes, परिमल से शरीर मर्दन.
ఽభ్యుపపత్తి రనుగ్రహః।	అభ్యుపపత్తిః॥ స్త్రీ॥ అనుగ్రహః॥ పు॥ ౨- దానాద్యనుగ్రహము పేళ్లు, Conferring a benefit, अनुग्रह करना.
నిగ్రహ (స్తద్విరుద్ధస్స్యాత్)	నిగ్రహః॥ పు॥ ౧ - తద్విరుద్ధః = ఆ యనుగ్రహమునకు విరుద్ధమయిన యపకారము పేరు, Disfavour, तिरस्कार करना.
	"నిగ్రహస్తు నిరోధస్స్యాత్" అను పాఠమున ౨ ను నిగ్రహించుట పేళ్లు, Restraint, निग्रह.
అభియోగ (స్త్వభిగ్రహః॥ ౧౨౬॥	అభియోగః-అభిగ్రహః॥ పు॥ ౨ - యుద్ధాదులయం దెదురుగా నుద్యోగించుట పేళ్లు, Attack, కలహమునకు పిలుచుటయనియు, Challenge to fight, ललकारना.
ముష్టిబన్ధ (స్తు)సంగ్రాహో	ముష్టిబన్ధః-సంగ్రాహః॥ ౨ - గట్టిగా పిడికిలించుట పేళ్లు, పిడికిలి వేళ్లని కొందఱందురు, Clinching of the fist, मुट्ठी बांधना.
డిమ్బే డమర విప్లవౌ।	డిమ్బః - డమరః - విప్లవః॥ పు॥ 3 - కొల్లమొదలయిన దేశోపద్రవము పేళ్లు, Devastation, Assault, Irregular war, विप्लव.

బన్ధనం ప్రసితిశ్చా రః	బన్ధనమ్॥ న॥ ప్రసితిః॥ స్త్రీ॥ చారః॥ పు॥ 3-కట్టుసాధనములకు పేళ్లు, Fetters, Ligaments, बन्धन.
స్పర్శః స్ప్రష్టోపత ప్తరి॥ ౧౨౭॥	స్పర్శః-స్ప్రష్టా॥ ఋ॥ ఉపతప్తా॥ ఋ, పు॥ 3-తపింపఁజేయు రోగాదుల పేళ్లు, Morbid heat, तप.
వికారో విప్రకార (స్స్యాత్)	వికారః - విప్రకారః॥ పు॥ ౨ - చెడుపనిఁ జేసినని యొకని దుర్జనునిగాఁజేయుట పేళ్లు, Malice, అపకారమాత్రము పేళ్లని కొందఱు, Injury, अपकार.
ఆకార స్త్విఙ్గ ఇఙ్గితమ్।	ఆకారః-ఇఙ్గః॥ పు॥ ఇఙ్గితమ్॥ న॥ 3-అభిప్రాయమును ప్రకటించు చేష్ట పేళ్లు, Indication of sentiment, Hint, हावभाव.
పరిణామో వికారో	పరిణామః-వికారః॥ పు॥ ౨ - పాలు పెరుఁగాటవలె వేరురూపమునుబొందు వికార విశేషము పేళ్లు, Change of form, विकार.
(ద్వే సమే) వికృతి విక్రియే॥ ౧౨౮॥	వికృతిః-విక్రియా॥ స్త్రీ॥ ౨ - పరిణామరూపమైనట్టికాని వేఱైనట్టికాని వికారము పేళ్లు, Temporary change, विकृति.
అపహార స్త్వపచయ	అపహారః-అపచయః॥ పు॥ ౨-హాని పేళ్లు, Stealing, Removing, हानि.
స్సమాహార స్సముచ్చయః।	సమాహారః - సముచ్చయః॥ పు॥ ౨-చెదరిన వస్తువులను ప్రోగు చేయుట పేళ్లు, Gathering together, इकट्ठा करना.
ప్రత్యాహార ఉపాదానం।	ప్రత్యాహారః॥ పు॥ ఉపాదానమ్॥ న॥ ౨-విషయమువలన నింద్రియములను మరలిం

	చుట పేళ్లు, Restraining the organs of sense, प्रत्याहार.
విహార (స్తు) పరిక్రమః॥ ౧౨౯॥	విహారః - పరిక్రమః॥ పు॥ ౨ - ఉద్యానాదులయందుఁ గ్రీడార్థమై తిరుగుట పేళ్లు, A pleasure walk, विहार.
అభిహారోఽభిగ్రహణం	అభిహారః॥ పు॥ అభిగ్రహణమ్॥ న॥ ౨ - ఎదురుగా దొంగిలించుట పేళ్లు, Seizure in one's presence, Robbery, छीनना.
నిర్హారోఽభ్యవకర్షణమ్।	నిర్హారః॥ పు॥ అభ్యవకర్షణమ్॥ న॥ ౨ - నాటినముల్లు మొదలయినవి తీయుట పేళ్లు, Extraction, खीचना.
అనుహారోఽనుకార	అనుహారః-అనుకారః॥ పు॥ ౨-సరిపోవుట పేళ్లు, Imitation, अनुकरण.
(స్స్యా దర్థ స్యాపగమే) వ్యయః॥ ౧౩౦॥	వ్యయః॥ పు॥ ౧-అర్థస్య=అర్థముయొక్క అపగమే = వ్యయముపేరు, Expenditure व्यय.
ప్రవాహ (స్తు) ప్రవృత్తి (స్స్యాత్)	ప్రవాహః॥ పు॥ ప్రవృత్తిః॥ స్త్రీ॥ ౨ - ఎడతెగకవచ్చు జలాదిపరంపర పేళ్లు, Continuous flow, प्रवाह.
ప్రవహో (గమనం బహిః)।	ప్రవహః॥ పు॥ ౧ - బహిర్గమనమ్=గృహదులనుండి వెలుపలికి నడచుటపేరు, Going forth, Issuing, गमन.
వియామో వియమో యామో యమస్సంయామ సంయమౌ॥ ౧౩౧॥	వియామః-వియమః॥ పు॥ ౨ - పరపీడాదలను చాలించుటపేళ్లు, యామః-యమః॥ పు ౨-చాలించుటమాత్రమునకు పేళ్లు, సంయామః-సంయమః॥ పు॥ ౨ - అన్నియు లెస్సగ చాలించుటపేళ్లు, ఈ ౬ ను పర్యాయముల

కొందరందురు, Restraint, Forbearance, संयम.

హింసా కర్మాభిచార (స్స్యాత్)

హింసాకర్మ॥ న॥ అభిచారః॥ పు॥ ౨ - చంపుటకుఁ జేసిన హోమాదిక్రియ పేళ్లు, Incarnation to destroy, हिंसा.

జాగర్యా జాగరా (ద్వయోః)।

జాగర్యా॥ స్త్రీ॥ జాగరా॥ స్త్రీ॥ ౨ - మేలుకొనియుండుట పేళ్లు, Waking, Watching, जागना.

విఘ్నోఽన్తరాయః ప్రత్యూహః

విఘ్నః - అన్తరాయః - ప్రత్యూహః॥ పు॥ ౩ - విఘ్నము పేళ్లు, Obstacle; impediment, विघ्न.

(స్యా) దుపఘ్నోఽన్తికాశ్రయే॥ ౧౩౨॥

ఉపఘ్నః-అన్తికాశ్రయః॥ పు॥ ౨-సమీపమునందుండు నాధారము పేళ్లు, Contiguous support, आधार.

నిర్వేశ ఉపభోగ (స్స్యాత్)

నిర్వేశః - ఉపభోగః॥ పు॥ ౨-భోగించుట పేళ్లు, Enjoyment, उपभोग.

పరిసర్పః పరిక్రియా।

పరిసర్పః॥ పు॥ పరిక్రియా॥ స్త్రీ॥ ౨- చుట్టువాఱుట పేళ్లు. Surrounding; encompassing.

విధురం (తు) ప్రవిశ్లేషో

విధురమ్॥ న॥ ప్రవిశ్లేషః॥ పు॥ ౨ - ఎడఁబాయుట పేళ్లు, Separation, वियोग.

ఽభిప్రాయ శ్ఛన్ద ఆశయః॥ ౧౩౩॥

అభిప్రాయః-ఛన్దః॥ (పా) ఛన్దః॥ న॥ ఆశయః॥ పు॥ ౩-అభిప్రాయము పేళ్లు, Meaning; intention, आशय.

సంక్షేపణం సమసనం

సంక్షేపణమ్-సమసనమ్॥ న॥ ౨-గొప్పను కొంచెము సేయుట పేళ్లు, Abridgment, संक्षेपण.

పర్యవస్థా విరోధనమ్।	పర్యవస్థా॥ సీ॥ విరోధనమ్॥ న॥ ౨-విరోధించుట పేళ్లు, Contradiction, विरोध करना.
పరిసర్యా పరీసారః	పరిసర్యా॥ సీ॥ పరీసారః॥ పు॥ ౨-అంతట తిరుగుట పేళ్లు, Moving about, घूमना.
(స్యా) దాస్యా త్వాసనా స్థితిః॥ ౧౩౪॥	ఆస్యా-ఆసనా-స్థితిః॥ సీ॥ ౩ - ఉనికి పేళ్లు, Stay, स्थिति.
విస్తారో విగ్రహో వ్యాసః	విస్తారః-విగ్రహః-వ్యాసః॥ పు॥ ౩ - విరివి పేళ్లు, Diffusion, expansion, विस्तार.
(సతుశబ్దస్య) విస్తరః।	విస్తరః॥పు॥ ౧-శబ్దస్య=శబ్దసంబంధియైన, సతు = ఆ విరివి పేరు, Lengthy discourse, Prolixity.
సంవాహనం మర్దనం (స్యాత్)	సంవాహనమ్-మర్దనమ్॥ ౨-ఒడలు పిసుకుట పేళ్లు, Shampooing, मर्दन.
వినాశ (స్స్యా)దదర్శనమ్॥ ౧౩౫॥	వినాశః॥ పు॥ అదర్శనమ్॥ న॥ ౨-అగపడకుండుట పేళ్లు, Disappearance, गायब होना.
సంస్తవ (స్స్యా) త్పరిచయః	సంస్తవః - పరిచయః॥ పు॥ ౨ - చిరకాలము ఒక వస్తువుతోఁ గూడియుండుట పేళ్లు, Acquaintance, परिचय.
ప్రసర (స్తు) విసర్పణమ్।	ప్రసరః॥ పు॥ విసర్పణమ్॥ న॥ ౨ - తైలబింద్వాదులు జలాదులయందు నెరయుట పేళ్లు, Spreading, फैलाव.
నీవాక (స్తు) ప్రయామ (స్స్యాత్)	నీవాకః-ప్రయామః॥ పు॥ ౨-ధాన్యాదులయందలి యాదరాతిశయము పేళ్లు, Increased demand for grain in times of scarcity, अनाज की माँग.

సన్నిధి స్సన్నికర్షణమ్॥ ౧౩౬॥

సన్నిధిః॥ పు॥ సన్నికర్షణమ్॥ న॥ ౨-సమీపమౌట పేళ్లు, Proximity, समीप होना.

లవోఽభిలావో లవనే

లవః - అభిలావః॥ పు॥ లవనమ్॥ న॥ 3 - పైరు మొదలైనవి కోయుట పేళ్లు, Reaping, खेत काटना.

నిష్పావః పవనే పవః।

నిష్పావః॥ పు॥ పవనం॥ న॥ పవః॥ పు॥ 3 - ధాన్యాదులను తూర్పెత్తుట పేళ్లు, Winnowing; cleaning, पछोरना.

ప్రస్తావ (స్స్యా) దవసరః

ప్రస్తావః-అవసరః॥ పు॥ ౨-అవసరము పేళ్లు, Occasion; opportunity, अवसर, मौका.

త్రిసర స్సూత్రవేష్టనమ్॥ ౧౩౭॥

త్రసరః (పా) తసరః॥ పు॥ సూత్రవేష్టనం॥ న॥ ౨-సాలెవాఁడు నూలుచుట్టు పంటెపెండె పేళ్లు, A shuttle, त्रसर.

ప్రజన (స్స్యా) దుపసరః

ప్రజనః-ఉపసరః॥ పు॥ ౨-ఆఁబోతు పసులను చూలుచేయఁ బ్రవర్తించుట పేళ్లు, The impregnation of a cow by the bull, చూలగుకాలమును, The season of impregnation, उपसर.

ప్రసర ప్రణయా (సమా)।

ప్రసరః (పా) ప్రశ్రయః - ప్రణయః॥ పు॥ ౨-ప్రీతిచేతఁ బ్రార్థించుట పేళ్లు, Affectionate solicitation, प्रणय.

ధీశక్తిర్నిష్క్రమో

ధీశక్తిః - నిష్క్రమః॥ పు॥ ౨-శుశ్రూషాశ్రవణములు మొదలైన బుద్ధిసామర్థ్యము పేళ్లు, Intellectual faculty, धी शक्ति.

(ఽస్త్రీ తు) సంక్రమో దుర్గసఞ్చరః॥

సంక్రమః॥ పు॥ దుర్గసఞ్చరః॥ పు॥ ౨-పోరాని జలప్రవాహములయందుఁ బోవుటకుఁ

గట్టిన కట్ట మొదలయినవాని పేళ్లు, A difficult passage, दुर्गम.

ప్రత్యుత్క్రమః ప్రయోగార్థః

ప్రత్యుత్క్రమః (పా) ప్రత్యుత్క్రాన్తిః- ప్రయోగార్థః (పా) ప్రయుద్ధార్థః॥ పు॥ ౨ - యుద్ధముకొఱకు భటులయొక్క యుద్యోగము పేళ్లు, Preparations for war.

ప్రక్రమ (స్స్యా) దుపక్రమః।

ప్రక్రమః - ఉపక్రమః। పు॥ ౨-ప్రథమారంభమునకు పేళ్లు, A first beginning, उपक्रम.

(స్యా) దభ్యాదాన ముద్ఘాత ఆరమ్భ

అభ్యాదానం॥ న॥ ఉద్ఘాతః-ఆరమ్భః॥ పు॥ ౩ - ఆరంభమాత్రమునకు పేళ్లు, Commencement, आरंभ.

స్సమ్భ్రమ స్త్వరా॥ ౧౩౯॥

సమ్భ్రమః॥ పు॥ త్వరా॥ స్త్రీ॥ ౨ - వేగిరపడుటపేళ్లు, Haste, hurry, जल्दी.

ప్రతిబన్ధః ప్రతిష్టమ్భో

ప్రతిబన్ధః - ప్రతిష్టమ్భః॥ పు॥ ౨ - కార్యవిఘాతము పేళ్లు, Impediment, रुकावट.

ఽవనాయ (స్తు) నియాతనమ్।

అవనాయః॥ పు॥ నియాతనమ్ (పా) నిపాతనమ్॥ న॥ ౨ - దిగువ ద్రోయుట పేళ్లు, Causing to descend, गिराना.

ఉపలమ్భ స్త్వను భవ

ఉపలమ్భః - అనుభవః॥ పు॥ ౨ - సాక్షాత్కారము పేళ్లు, Direct perception, साक्षात्कार.

స్సమాలమ్భో విలేపనమ్॥ ౧౪౦॥

సమాలమ్భః॥ పు॥ విలేపనమ్॥ న॥ ౨-నలుగిడుట పేళ్లు, Smearing with sandalwood, &c. विलेपन.

విప్రలమ్భో విప్ర

విప్రలమ్భః - విప్రయోగః॥ పు॥ ౨-ఎడఁ

యోగో | వ్రాసిన స్త్రీ పురుషుల శృంగారము పేళ్లు, Separation of lovers, वियोग.

విలమ్భ స్త్వతిసర్జనమ్। | విలమ్భః॥ పు॥ అతిసర్జనమ్॥ న॥ ౨-ఇచ్చుట పేళ్లు, Liberality, भेंट.

విశ్రావ(స్తు) ప్రవిఖ్యాతి | విశ్రావః॥ పు॥ ప్రవిఖ్యాతిః (పా) ప్రతిఖ్యాతిః॥ స్త్రీ॥ ౨ - మిక్కిలి ప్రసిద్ధి పేళ్లు, Celebrity, ख्याति.

రవేక్షా ప్రతిజాగరః॥ ౧౮౧॥ | అవేక్షా॥ స్త్రీ॥ ప్రతిజాగరః॥ పు॥ ౨-ఎచ్చరిక పేళ్లు, Attention, जगरूकता.

నిపాఠ నిపఠౌ పాఠే | నిపాఠః-నిపఠః-పాఠః॥ పు॥ 3 - చదువుట పేళ్లు, Reading, पठन.

తేమ స్తేమౌ సమున్దనే। | తేమః - స్తేమః॥ పు॥ సమున్దనమ్॥ న॥ 3-తడియుట పేళ్లు, Wetness, तर.

ఆదీనవాస్రవౌ క్లేశే | ఆదీనవః-ఆస్రవః-క్లేశః॥ పు॥ 3-క్లేశము పేళ్లు, Distress, क्लेश.

మేలకేసఙ్గ సఙ్గమౌ॥ | మేలకః-సఙ్గః-సఙ్గమః॥పు॥3-కూడుట పేళ్లు, Union, संगम.

అన్వేషణం విచయనం మార్గణం మృగణామృగః। | అన్వేషణమ్ (పా) అన్వేషణం, గవేషణమ్-విచయనమ్ - మార్గణం॥ న॥ మృగణా॥ స్త్రీ॥ మృగః॥పు॥ ౫-వెదకుట పేళ్లు, Searching; research, अन्वेषण.

పరిరమ్భః పరిష్వఙ్గ స్సంశ్లేష ఉపగూహనమ్॥ ౧౮3॥ | పరిరమ్భః-పరిష్వఙ్గః-సంశ్లేషః॥ పు॥ ఉపగూహనమ్॥ న॥ ౪ - కౌఁగిలించుట పేళ్లు, Embrace, आलिंगन.

నిర్వర్ణనంతు నిధ్యానం దర్శనాలోకనేక్షణమ్। | నిర్వర్ణనమ్ - నిధ్యానమ్-దర్శనమ్-ఆలోకనమ్ - ఈక్షణం॥ న॥ ౫ - చూచుట పేళ్లు, Sight; seeing, दर्शन.

ప్రత్యాఖ్యానం నిరసనం ప్రత్యాదేశో నిరాకృతిః॥ ౧౪౪॥

ప్రత్యాఖ్యానం-నిరసనం॥న॥ ప్రత్యాదేశః పు॥ నిరాకృతిః॥ స్త్రీ॥ ౪-తిరస్కరించుట పేళ్లు. Rejection; disallowance, तिरस्कार.

ఉపశాయో విశాయశ్చ(పర్యాయ శయనార్థకౌ)।

ఉపశాయః-విశాయః॥ పు॥ ౨-పర్యాయశయనార్థకౌ = ప్రహరిదిరుగువాండ్రు వరుస పెట్టుకొని నిద్రపోవుట పేళ్లు, Watching alternately, विशाय.

అర్తనం (చ) ఋతీయా (చ) హృణీయా (చ) ఘృణా (ర్థకాః)॥ ౧౪౫॥

అర్తనమ్॥ న॥ ఋతీయా-హృణీయా-ఘృణా॥ ౪-రోయుట పేళ్లు, Censure reproach, घृणा.

(స్యా) ద్వ్యత్యాసో విపర్యాసో వ్యత్యయ (శ్చ) విపర్యయే।

వ్యత్యాసః-విపర్యాసః-వ్యత్యయః-విపర్యయః॥ పు॥ ౪-తడఁబడుట పేళ్లు, Contrariety; opposition, विपर्यय.

పర్యయోఽతిక్రమ(స్తస్మి)న్నతిపాత ఉపాత్యయః। ౧౪౬॥

పర్యయః-అతిక్రమః-అతిపాతః-ఉపాత్యయః॥ పు॥ ౪-క్రమముదప్పిపోవుట పేళ్లు, Transgression, अतिक्रमण.

(ప్రే)షణం యత్సమాహూయ తత్ర స్యాత్) ప్రతిశాసనమ్।

ప్రతిశాసనమ్॥ ౧-భృత్యులను బిలిచి పనులకుఁ బంపుట పేరు, Sending of a servant on an errand after calling him, प्रतिशासन.

(స) సంస్తావః(క్రతుషు యా స్తుతిభూమిర్ద్విజన్మనామ్॥ ౧౪౭॥

సంస్తావః॥ పు॥ ౧-క్రతుషు=యజ్ఞముల యందు, ద్విజన్మనామ్=ఉద్గాత మొదలయిన బ్రాహ్మణులయొక్క, స్తుతిభూమిః = స్తోత్రముచేయు భూమి పేరు, A place where the priests stand reciting hymns and prayers, संस्ताव. ఆస్తోత్రము పేరని కొందఱందురు.

నిధాయ (తక్ష్యతే
యత్ర) కాష్ఠే కాష్ఠం
(స) ఉద్ఘనః।

ఉద్ఘనః॥ పు॥ ౧-యత్ర కాష్ఠే=ఏ కొయ్య మీఁద, కాష్ఠమ్ = మఱొక కొయ్యను, నిధాయ = పెట్టి, తక్ష్యతే = చెక్కఁబడునో, సః = ఆ మ్రాని పేరు, A carpenter's work-bench, उद्घन.

స్తమ్బఘ్న (స్తు)
స్తమ్బఘనః (స్తమ్బో
యేన నిహన్యతే)॥
౧౮౮॥

స్తమ్బఘ్నః-స్తమ్బఘనః॥ పు॥ ౨-యేన = దేనిచేత, స్తమ్బః = కసవుగంటలు, నిహన్యతే=పెల్లగింపఁబడునో, సః=ఆ గుద్దలి పేళ్లు, A sickle for cutting grass, A hoe, हँसिया.

ఆవిధో (విధ్యతే
యేన తత్))

ఆవిధః॥ పు॥ ౧-యేన = దేనిచేత, విధ్యతే = రత్నాదులు బెజ్జము వేయబడుచున్నవో, తత్ = బెజ్జము వేయు వజ్రముపోఁగరు మొదలయినదాని పేరు, An auger.

(విష్వక్సమే) నిఘః।

నిఘః॥ పు॥ ౧ - విష్వక్సమే = వెడల్పు నిడుపు సరియయిన వేదికాదుల పేరు, Circular round.

ఉత్కార (శ్చ) ని
కార (శ్చ ద్వౌ ధా
న్యోత్క్షేపణార్థకౌ)॥
౧౮౯॥

ఉత్కారః-నికారః॥ పు॥ ౨ - ధాన్యోత్క్షేపణార్థకౌ=ధాన్యము పొడవుగాఁ గుప్ప చేయుటకుఁగాని తూర్పెత్తుటకుఁగాని పేళ్లు, Piling up corn or winnowing, पछोरना.

నిగారోద్గార విక్షా
వోద్గ్రాహా (స్తు గర
ణాదిషు)।

నిగారః, Swallowing, निगलना; ఉద్గారః, Vomiting, उगलना; విక్షావః, Cough, a sound, खाँसी; ఉద్గ్రాహః, Talking up, replying in argument. పు॥ ౪-గరణాదిషు=వరుసగా మ్రింగుటకును, క్రక్కుటకును, క్రాయుటకును, ఎగుర వేసిపట్టుటకును

పేళ్లు, ఉద్గారశబ్దము స్త్రీపుంసకం బేరని కొందఱు.

ఆరత్యవరతి విరత యుపరామే

ఆరతిః - అవరతిః - విరతిః॥ స్త్రీ॥ ఉపరామః (పా) ఉపరమః॥ పు॥ ౪-చాలించుటకుపేళ్లు, Ceasing, विराम.

(వాస్త్రియాంతు) నిష్ఠేవః ॥ ౧౫౦॥ నిష్ఠ్యూతి ర్నిష్ఠీవనని ష్ఠేవన (మిత్యభిన్నాని)।

నిష్ఠేవః॥ పు॥ నిష్ఠ్యూతిః॥ స్త్రీ॥ నిష్ఠీవనమ్- నిష్ఠేవనమ్। న॥ ౪ - ఉమియుట పేళ్లు, Spitting, थूकना.

జవనే జూతిః

జవనం-జూతిః॥ స్త్రీ॥ ౨-వేగముగఁ బోవుట పేళ్లు, Speed, तेजी.

సాతి స్త్వవసానే (స్యాత్)

సాతిః॥ స్త్రీ॥ అవసానమ్। న॥ ౨-క్రియాంతము పేళ్లు, Conclusion, End of action, अवसान.

(దథ) జ్వరే జూర్తిః॥ ౧౫౧॥

జ్వరః॥ పు॥ జూర్తిః ॥స్త్రీ॥ ౨-జ్వరముపేళ్లు, Fever, बुखार.

ఉదజ (స్తు పశుప్రేరణ)

ఉదజః॥ పు॥ ౧ - పశుప్రేరణమ్ = పసులఁ దోలుటపేళ్లు, Driving of cattle, पशुओं का हाँकना.

మకరణి (రిత్యాదయశ్శాపే)।

అకరణిః - అజననిః॥ స్త్రీ॥ అవగ్రాహః-ఇవి మొదలయినవి శపించుటయందు వర్తించును, Curse, शाप.

గోత్రాన్తేభ్య స్తస్య బృన్ద మి) త్యౌపగవకా (దికమ్)॥ ౧౫౨॥

గోత్రాన్తేభ్యః=అపత్య ప్రత్యయాంతము లయిన ఔపగవగార్గ్య దాక్ష్యాది శబ్దముల మీఁదను, తస్యబృన్ద మితి=వాని సమూహ మను నర్థమునందు, ఔపగవకాదికమ్=ఔప

గవకమ్, గార్గకమ్, దాక్షకమ్॥ న॥ అనునవి మొదలైన శబ్దరూపములు పుట్టుచున్నవి. ఉపగుయొక్క అపత్యములు ఔపగవములు; ఔపగవములయొక్క సమూహము ఔపగవకము. ఇట్లన్యంబు లూహ్యములు. A multitude of descendants of Upagu.

ఆపూపికం శాష్కులిక (మేవ మాద్య మచేతసామ్)।

అచేతసామ్ = ప్రాణివ్యతిరిక్తములయిన యపూపములు శష్కులులు మొదలయినవాని సమూహములయందు వరుసగా "ఆపూపికమ్, శాష్కులికమ్" ఇవి మొదలయినవి వర్తించును. అవి॥ న॥ A multitude of loaves and pies.

(మాణవానాంతు) మాణవ్యం

మాణవ్యమ్॥ న॥ ౧ - మాణవానామ్ = పిన్నవాండ్రసమూహముపేరు, A multitude of boys, लड़कों का समूह.

(సహాయానాం) సహాయతా॥ ౧౫౩॥

సహాయతా॥ స్త్రీ॥ ౧ - సహాయానామ్ = తోడువచ్చినవారి సమూహముపేరు,—of coadjutors, सहायकों का समूह.

హల్యా (హలానాం)

హల్యా॥ స్త్రీ॥ ౧ - హలానామ్ = నాఁగేళ్ల గుంపుపేరు,—of ploughs, हलों का समूह.

బ్రాహ్మణ్య బాడబ్యే (తు ద్విజన్మనామ్)।

బ్రాహ్మణ్యమ్-బాడబ్యమ్॥ న॥ ౨-బ్రాహ్మణుల సమూహముపేళ్లు,—of priests, ब्राह्मणों का समूह.

(ద్వే పర్శుకానాం పృష్ఠానాం) పార్శ్వం పృష్ఠ్య (మనుక్రమాత్)॥ ౧౫౪॥

పార్శ్వమ్ - పృష్ఠ్యమ్॥ న॥ ఈ ౨ ను, అనుక్రమాత్ = వరుసగా, పర్శుకానామ్ = ప్రక్కటెముకల సమూహమునకును, A multitude of ribs, पसलियों का समूह.

	పృష్ఠములనెడి యజ్ఞసంబంధులయిన స్తోత్ర విశేషముల సమూహమునకును పేళ్లు A collection of hymns, श्लोक समूह.
(ఖలానాం) ఖలినీ ఖల్యా (పృథ)	ఖలినీ-ఖల్యా॥ సీ॥ ౨ - ఖలానామ్=కళ్లా సమూహము పేళ్లు, A multitude of threshing floors, खलिहानों का समूह.
మానుష్యకం (నృణామ్)।	మానుష్యకమ్॥ న॥ ౧ - నృణామ్=మనుష్యుల సమూహము పేళ్లు, —of men, मनुष्यों का समूह.
గ్రామతా జనతా ధూమ్యా పాశ్యా గళ్యా (పృథక్పృథక్॥) ౧౫౫॥	గ్రామతా, - of villages, गावों का समूह; జనతా, —of people, लोगों का समूह; ధూమ్యా, Accumulation of smoke, धुआँ; పాశ్యా, Abundance of fetters; గళ్యా, —of reeds. ఈ ౫ న పృథక్పృథక్ = వేఱువేఱుగా, గ్రామములు, జనులు, ధూమములు, పాశములు, తెల్లుకసవులు ఈ యైదింటి గుంపులపేళ్లు, గళ్యా అనునది కంఠముల సమూహమని కొందఱు, —of throats.
(అపి) సాహస్రకారీష వార్మణాథర్వణాదికమ్।	సాహస్రమ్, A multitude of thousands, हजारों; కారీషమ్, —of pieces of dry cow-dung, गोवर; వార్మణమ్, Abundance of armour; ఆథర్వణమ్, Collection of incantations. ఈ ౪ ను, ఆదిశబ్దముచేత, ఆఙ్గారమ్, —of burning coals; చార్మణమ్, —of shields, ढालों का समूह; మొదలయిన శబ్దములును వేఱు

వేలుగా సహస్రములు, పిడకలు, కవచములు, అథర్వమంత్రములు, అంగారములు, కేడెములు మొదలైనవాని సమూహముల పేళ్లు.

ఇతి సంకీర్ణ వర్గః

ప్రకృతి ప్రత్యయార్థాదులచేత లింగభేదము నొందియుండు నానావిధ శబ్దముల సమూహము ముగిసెను.

గ్రంథకర్త యనేకపర్యాయములకు నొకయర్థము గలుగునట్లుగ నన్నివర్గములనుజెప్పి యిపుడొకపదమునకు ననేకార్థంబులు గలుగునట్లుగా నానార్థవర్గమును జెప్ప నారంభించి యీశబ్దములు పూర్వవర్గలయందుఁ జెప్పినవో చెప్పనివో యను శంక రాగా దానిని నివర్తించుచున్నాఁడు.

మూ॥ నానార్థాః కేఽపి కాన్తాదివర్గే ష్వేవాత్రకీర్తితాః॥
భూరిప్రయోగా యే యేషు పర్యాయే ష్వపి తేషు తే।

టీక. అత్ర = ఈకోశమందు, నానార్థాః = అనేకార్థములుగల, కేఽపి = ఏయర్థమునందును ప్రసిద్ధప్రయోగములేని కొన్ని శబ్దములు, కాన్తాది వర్గేష్వేవ = కాంతగాంతాదివర్గలయందే, కీర్తితాః = చెప్పఁబడినవి. అనఁగాఁ బర్యాయపదములయందుఁ జెప్పఁబడలేదనుట. యే = ఏ శబ్దములు, యేషుపర్యాయేషు = ఏ పర్యాయార్థములయందు, భూరిప్రయోగాః = ప్రచురప్రయోగముగలవో, తే = ఆ శబ్దములు, తేషు అపి = ఆ పర్యాయార్థములయందును, (అపిశబ్దముచే) ప్రసిద్ధముగాని యర్థమును జెప్పుటకొఱకు కాంతాదివర్గములయందును, కీర్తితాః = చెప్పఁబడినవి. అనఁగా నీవర్గయందుఁ జెప్పఁగలశబ్దములలోఁ గొన్ని పర్యాయములయందుఁ జెప్పనివియుఁ, గొన్ని చెప్పినవియు నుండునని తాత్పర్యము.

(ఆకాశే త్రిదివే) నాకో

నాకః॥ పు॥ ఆకాశే = ఆకాశమునకును, Sky, आकाश; త్రిదివే=స్వర్గమునకును పేరు, Ether; Heaven, स्वर्ग.

లోకస్తు (భువనే జనే)॥ ౧౫౭॥

లోకః॥ పు॥ భువనే = స్వర్గాదిలోకములకును, World, दुनियाँ; జనే = జనులకును, (పా) జనసమూహమునకును పేరు, People, लोग.

(పద్యే యశసి చ) శ్లోకః

శ్లోకః॥ పు॥ పద్యే = నాలుగు పాదములుగల పదసమూహమునకును, Verse, पद्य; యశసిచ=కీర్తికిని పేరు, Glory, यश.

(శరే ఖడ్గే చ) సాయకః।

సాయకః॥ పు॥ శరే = బాణమునకును, Arrow, शर; ఖడ్గే=ఖడ్గమునకును పేరు, Sword, तलवार.

జమ్బుకౌ (క్రోష్టువరుణౌ)

జమ్బుకః॥ పు॥ క్రోష్టు = నక్కకును, Jackal, लोमड़ी; వరుణౌ=వరుణదేవునికిని పేరు, God of water, वरुण.

పృథుకౌ (చిపిటార్భకౌ)॥ ౧౫౮॥

పృథుకః॥ పు॥ చిపిట = అటుకులకును, Fried paddy flattened, चिउड़ा; అర్భకౌ = పిన్నవానికిని పేరు, Infant, बच्चा.

ఆలోకౌ (దర్శనోద్యోతౌ)

ఆలోకః॥ పు॥ దర్శన = చూచుటకును, Sight, नज़र; ఉద్యోతౌ = ప్రకాశమునకును పేరు, Light, रोशनी.

(భేరీపటహౌ) వానకౌ।

ఆనకః॥ పు॥ భేరీ = భేరికిని, A double drum, भेरी; పటహమ్=తప్పెటకును పేరు, A drum, पटह.

(ఉత్సఙ్గచిహ్నయో) రఙ్కః

అఙ్కః॥ పు॥ ఉత్సఙ్గ = తొడకును, Flank, जांघ; చిహ్నయోః=గురుతునకును

పేరు, Mark, चिह्न.

కలఙ్కో(ఽఙ్కాపవాదయోః)॥ ౧౫౯॥

కలఙ్కః॥ పు॥ అఙ్క = గుఱుతునకును, Sign, निशान; అపవాదయోః = నిందకును పేరు, Slur, निन्दा.

తక్షకో (నాగవర్ధక్యోః)

తక్షకః॥ పు॥ నాగ = తక్షకుఁడను సర్పమునకును, Chief of snakes, एक साँप; వర్ధక్యోః = వడ్లవానికిని పేరు, Carpenter, बढ़ई.

అర్కః (స్ఫటికసూర్యయోః)।

అర్కః॥ పు॥ స్ఫటికమునకును, Crystal, स्फटिक; సూర్యయోః = సూర్యునికిని పేరు, The sun, सूरज.

(మారుతే వేధసి బ్రధ్నే పుంసి)కః కం (శిరోఽమ్బునోః)॥ ౧౬౦॥

కః॥ పు॥ మారుతే = వాయువు, Wind, हवा; వేధసి = బ్రహ్మ, Brahma, ब्रह्मा; బ్రధ్నే = సూర్యుఁడు, The sun, सूर्य; ఆత్మ, Soul, आत्म.

కమ్॥ న॥ శిరః = శిరస్సు, Head, सिर; అమ్బునోః = ఉదకమునకును పేరు, Water, पानी.

(స్యా)త్పులాక(స్తుచ్ఛధాన్యే సంక్షేపే భక్తసిక్థకే)।

పులాకః॥ పు॥ తుచ్ఛధాన్యే = క్షుద్రధాన్యమునకును (పా) పొల్లువడ్లకును, Shrivelled grain, नीवार; సంక్షేపే=సంక్షేపమునకును, Brevity, संक्षेप; భక్తసిక్థకే= మెతుకునకును పేరు, Boiled rice, चावल का कण.

(ఉలూకే కరిణః పుచ్ఛమూలోపాన్తే చ) పేచకః॥ ౧౬౧॥

పేచకః॥ పు॥ ఉలూకే = గుడ్లగూబకును, Owl, उल्लू; కరిణః పుచ్ఛమూలోపాన్తే = ఏనుఁగుయొక్క తోఁక మొదటనుండు మాంస

విశేషమునకును (పా) తోక మొదటికిని పేరు, Root of an elephant's tail, हाथी का पूंछ का एक भाग.

(కమణ్డలౌ చ) కరకః

కరకః॥ పు॥ కమణ్డలౌ = కమండలువు, Water pot, कमंडलु; చకారమువలన పక్షి విశేషము, Curlew; వడగండ్లు, Hail, ओले; దానిమ్మ, Pomegranate, अनार.

(సుగతే చ) వినాయకః।

వినాయకః॥ పు॥ సుగతే = బుద్ధదేవర, చకారమువలన విఘ్నేశ్వరుడు, Ganesh, गणेश; గరుత్మంతుడు, Garuda; గురువు, A spiritual teacher, गुरु.

కిష్కు (ర్హస్తే వితస్తౌ చ)

కిష్కుః॥ పు॥ హస్తే = మూరం, Cubit, हाथ; వితస్తౌ = జేన, Span, चौंडाई; (చ) ముంజేయి, Fore arm, हाथ; కుత్సితుడు, Vile man, कुत्सित.

(శూకకీటే చ) వృశ్చికః॥ ౧౬౨॥

వృశ్చికః॥ పు॥ శూకకీటే = కణుదురు, Wasp, a caterpillar, ततैय; (చ) తేలు, Scorpion, बिच्छू; తేలుకొండి, Vangueria Spinosa; వృశ్చికరాశి, The sign Scorpion of the Zodiac, वृश्चिक राशि.

(ప్రతికూలే) ప్రతీక (స్త్రి ష్వేకదేశే తు పుంస్యయం)।

ప్రతీకః॥ ప్రతికూలే = ప్రతికూలమునకు పేరయినపుడు॥ త్రి॥ Contrary, प्रतिकूल. ఏకదేశే = అవయవమునకు పేరయినపుడు॥ పు॥ A limb, एक अंग.

(స్యా) ద్భూతికం

భూతికమ్॥ న॥ భూనిమ్బే = నేలవేము;

(తుభూనిమ్బే కత్తృణే భూస్తృణేఽపి చ)॥ ౧౬౩॥

కను, Gentian, కత్తృణే = కామంచికసవునకును, భూస్తృణే = నిప్పకసవునకును పేరు, Fragrant grass, घास.

(జ్యోత్స్నికాయాం చ ఘోషే చ) కోశాతక్యౌ

కోశాతకీ॥ స్త్రీ॥ జ్యోత్స్నికాయామ్ = పొట్ల చెట్టునకును, चचींडा; ఘోషే = ఆవడ చెట్టునకును పేరు, घोषक.

(అథ కట్ఫలే సితేచ ఖదిరే) సోమవల్క (స్స్యాత్)

సోమవల్కః॥ పు॥ కట్ఫలే = కుమ్ముడు చెట్టునకును, कायफल; సితేఖదిరేచ = తెల్ల చండ్ర చెట్టునకును పేరు.

(దథ సిల్హకే॥౧౬౪॥ తిలకల్కే చ) పిణ్యాకో

పిణ్యాకః॥ పు॥ సిల్హకే = అందుగుబంక మొదలయిన సుగంధ ద్రవ్యములచేతఁ జేసిన ధూపము, Incense, धूप; తిలకల్కే = గానుగ పిండి, Oil-cake, खली.

బాహ్లీకం (రామఠే ఽపిచ)।

బాహ్లికమ్ (పా) బాహ్లీకమ్॥ న॥ రామఠే = ఇంగువకును, Asafoetida, हींग; (అపి) బాహ్లీక దేశమునఁ బుట్టిన గుఱ్ఱమునకును, A horse bred in Bahlik, एक घोड़ा विशेष; కుంకుమపువ్వునకును పేరు, Saffron, केशरी.

(మహేన్ద్రే) గుగ్గులూలూక వ్యాలగ్రాహిషు) కౌశికః॥౧౬౫॥

కౌశికః॥ పు॥ మహేంద్ర = దేవేంద్రునికిని, Indra, इन्द्र; గుగ్గులు = గుగ్గిలపు చెట్టునకును, Bdellium, गुग्गुल; ఉలూక = గుడ్లగూబకును, Owl, उल्लू; వ్యాలగ్రాహిషు = పాములవానికిని పేరు, Snake catcher, सँपेरा.

(రుక్తాప శఙ్కా-స్వా) తఙ్కః

ఆతఙ్కః॥ పు॥ రుక్ = రోగమునకును, Disease, रोग; తాప = తాపమునకును, Pain, दर्द; శఙ్కాసు = భయమునకును, Fear, डर; మద్దెల మ్రోఁతకును పేరు, Sound of a drum, टनक.

(స్వల్పేఽపి) క్షుల్లక (స్త్రిషు)।

క్షుల్లకః॥ త్రి॥ స్వల్పే = కొంచెమయిన దానికిని, Small, स्वल्प; అపిశబ్దముచేత మలుకనయిన దానికిని, క్షుద్రునికిని పేరు, Low, poor, अनवाचक.

జైవాతృక (శ్శశాఙ్కేఽపి)

జైవాతృకః॥ పు॥ శశాఙ్కేఽపి = చంద్రునికిని, The moon, चन्द्र; ఆయుష్మంతునికిని పేరు, Long-lived, चिरायु

(ఖురేఽప్యశ్వస్య) వర్తకః॥ ౧౬౬॥

వర్తకః॥ పు॥ అశ్వస్యఖురే = గుఱ్ఱపు గొరిజకును, A horse's hoof, टाप; అపిశబ్దముచేత వెలిచెపిట్టకును పేరు, A quail, लवा.

(వ్యాఘ్రేఽపి) పుణ్డరీకో (నా)

పుణ్డరీకః॥ పు॥ వ్యాఘ్రే = పులి, A tiger, बाघ; (అపి) దిగ్గజము, The elephant posted in the S. E, हाथी; తెల్లదామర, A white lotus, सफेद कमल; పుణ్డరీకమ్॥ న॥ తెల్లగొడుగు, A white parasol, एक सफेद छतरी.

(యవాన్యామపి) దీపకః।

దీపకః॥ పు॥ యవాన్యామపి = ఓమమునకును, జీలకఱ్ఱకును, An aromatic seed, जीरा; దీపమునకును, A lamp, चिराग; అలంకారవిశేషమునకును పేరు, A certain elegance of construction.

శాలావృకాః (కపిక్రోష్టుశ్వానః)	శాలావృకః॥ పు॥ కపి = కోఁతి, Ape, बन्दर; క్రోష్టు = నక్క, Jackal, लोमड़ी; శ్వానః=కుక్కకును పేరు, Dog, कुत्ता.
(స్వర్ణేఽపి) గైరికమ్। ౧౬౭॥	గైరికమ్॥ న॥ స్వర్ణే = బంగారమునకును, Gold, सोना; (అపి) జేగురునకును పేరు, Red chalk, गेरू.
(పీడార్థేఽపి) వ్యలీకం (స్యాత్)	వ్యలీకమ్॥ న॥ పీడార్థే = దుఃఖమునకును, Pain, दर्द; (అపి) అప్రియమునకును, Displeasing, अप्रिय; అకార్యమునకును పేరు, An improper act, अप्रिय काम.
అలీకం (త్వప్రియేనృతే)।	అలీకమ్॥ న॥ అప్రియే = అప్రియమునకును, Displeasing, अप्रिय; అనృతే = అసత్యమునకును, Falsehood, झूठ; లలాటమునకును పేరు, Forehead, ललाट.
(శీలాన్వయా) వనూకే (ద్వే)	అనూకమ్॥ న॥ శీల = స్వభావమునకు, Disposition, शील; అన్వయా=వంశమునకును, Race, वंश; పూర్వజన్మమునకును పేరు, A former state of existence, पूर्वजन्म.
శల్కే (శకలవల్కలే)॥ ౧౬౮॥	శల్కమ్॥ న॥ శకల = తునకకును, Part, भाग; వల్కలే = నారకును, Bark, वल्कल; మత్స్యకవచమునకును పేరు, Scale of a fish.
(సాష్టేశతే సువర్ణానాం హేమ్న్యురోభూషణే పలే। దీనా	నిష్కః॥ పు॥ సువర్ణానామ్ = సువర్ణములయొక్క, సాష్టే శతే = ౧౦౮ కిని, హేమ్ని=బంగారు సూత్రమునకును, Gold,

రే ఽపి చ) నిష్కోఽ (ఽస్త్రీ)	सोना; ఉరోభూషణే=ఱొమ్మున వ్రేలుభూషణమునకును, Ornament worn on the breast, आभूषण; పలే = పలమునకును, A weight, पलम; పైఁడిటంకమునకును పేరు. సువర్ణమనఁగా ౮౦ గురిగింజలయెత్తు బంగారము, పలమనగా ౩౨౦ గురిగింజల యెత్తు.
కల్కోఽ (ఽస్త్రీ శమలైనసోః ॥ ౧౬౯॥ దమ్భే) (ఽపృథ)	కల్కః॥ పుం॥ శమల = విష్ఠ, Ordure, विष्टा; ఏనసోః=పాపము, Sin, पाप; దమ్భే = దంభము, Fraud, दंभ.
పినాకో(ఽస్త్రీ)శూల శఙ్కరధన్వనోః)।	పినాకః॥ పుం॥ శూల = శూలమునకును, Trident, शूल; శఙ్కరధన్వనోః=శివుని వింటికిని, Siva's bow, शिव का धनु.
ధేనుకా (తు కరేణ్వాంచ)	ధేనుకా॥ స్త్రీ॥ కరేణ్వామ్ చ = ఆఁడు ఏనుఁగునకును, A female elephant, हथिनी; లేగటావునకును పేరు, Milch cow, छोटी गाय.
(మేఘజాలే చ) కాలికా॥ ౧౭౦॥	కాలికా॥ స్త్రీ॥ మేఘజాలే = మేఘసమూహమునకును, A succession of clouds, बादलों का समूह; (చ) పార్వతీదేవికిని, నలుపునకును, Blackness, कालापन; స్వర్ణాదిధాతుదోషమునకును పేరు, Flaw in gold, सोने का दोष.
కారికా (యాతనా కృత్యోః)	కారికా॥ స్త్రీ॥ యాతనా = తీవ్రవేదనకును, Agony, यातना; కృత్యోః = చేయుటకును పేరు, Action. "యాతనా వృత్త్యోః" అను

పాఠమున వృత్తి యనగా సూత్రార్థము నేర్పడఁ జెప్పు వాక్యము, Explanatory verse, टीका.

కర్ణికా (కర్ణభూష ణే। కరిహస్తాఙ్గులౌ ప ద్మబీజ కోశ్యాం) (త్రిషూత్తరే)॥ ౧౭౦॥

కర్ణికా॥ సీ॥ కర్ణభూషణే = కర్ణభూషణ మునకును, An ear-ring, बालियाँ; కరిహస్తాఙ్గులౌ = ఏనుఁగు తొండముకొనకును, The tip of an elephant's trunk, सूँड का सिरा; పద్మబీజకోశ్యామ్ = తామరపువ్వు లోని దుద్దునకును పేరు, The pericarb of a lotus, कमल नाभि. ముందుఁ జెప్పఁగల బృందారకశబ్దము మొదలు కాంతశబ్దములు ముగియునటుకు నన్నియు॥ త్రి॥

బృన్దారకౌ (రూపి ముఖ్యౌ)

బృన్దారకః॥ త్రి॥ రూపి = చక్కని దాని కిని, Handsome, सुन्दर; ముఖ్యౌ = గుంపులో ముఖ్యుఁడయిన వానికిని, Chief, मुखिया.

ఏకే (ముఖ్యాన్య కేవలాః)।

ఏకః॥ త్రి॥ ముఖ్య = ప్రధానునికిని, Chief, प्रधान; అన్య = ప్రకృతముకంటె వేఱయినవానికిని, Another; కేవలాః = తోడు లేనివానికిని పేరు, Alone, one, एकाकी.

(స్యాద్దామ్భికః) కౌక్కుటికో (య శ్చాదూరేరితేక్షణః)॥ ౧౭౧॥

కౌక్కుటికః॥ త్రి॥ దామ్భికః = డంబము గలవానికిని, యశ్చ = ఎవఁడు, అదూరే = సమీపప్రదేశమునందు, ఈరితేక్షణః = ప్రేరే పఁబడిన చూపుకలిగినవాఁడో అట్టి భిక్షు వునకును పేరు, A mendicant who walks always fixing his eyes on the ground

for fear of treading upon worms; (hence) a hypocrite, अदूर दर्शी.

లాలాటికః (ప్రభోర్భావదర్శీ కార్యాక్షమశ్చ యః)।

లాలాటికః॥ త్రి॥ యః = ఎవఁడు, ప్రభోః = ప్రభువుయొక్క, భావ = భావమును, దర్శీ = తెలిసికొనువాఁడో వానికిని, Watchful of his master's look, वफादार; కార్యే = కార్యమునందు, అక్షమః = అసమర్థుఁడైనవాని కిని పేరు, Incapable of work, असमर्थ.

(భూభృన్నితమ్బవలయ చక్రేషు) కటకో (ఽస్త్రియామ్)॥ ౧౭౩॥

కటకః॥ పు॥ భూభృన్నితమ్బ = కొండ నడిమికిని, Side of a hill, तराई; వలయ = కడియమునకును, Bracelet, कड़ा; చక్రేషు = రాష్ట్రమునకును, Metropolis, राष्ट्र; (ప) మూఁకకును పేరు, An army, सेना.

(సూచ్యగ్రే క్షుద్రశత్రౌ చ లోమహర్షే చ) కణ్టకః।

కణ్టకః॥ పు॥ సూచ్యగ్రే = సూదికొన, The point of a needle, सूई की नाक; క్షుద్రశత్రౌ = అల్పశత్రువు, A paltry foe, कमजोर शत्रु; లోమహర్షే = రోమాంచము, Horripilation, रोमांच; (చ) ముల్లు, A thorn, काँटा. ఇచట 'భూభృన్నితమ్బ' యనునది మొదలు ప్రక్షిప్తము.

ఇతి కాన్తాః

కాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

మయూఖ (స్త్విట్కర జ్వాలా)

మయూఖః॥ పు॥ త్విట్ = కాంతికిని, Brightness, कान्ति; కర = కిరణమునకును, Ray of light, किरण; జ్వాలాసు = మంటకును పేరు, Flame, ज्वाला.

ప్యలిబాణౌ) శిలీ ం॥　　౧౭౪॥	శిలీముఖః॥ పు॥ అలి = తుమ్మెదకును, A bee, भ्रमर; బాణౌ = బాణమునకును పేరు, An arrow, शर.
ఙ్ఖో (నిధౌ లలా ట కమ్బౌ న(స్త్రీ)	శఙ్ఖః॥ పు॥ నిధౌ = నిధివిశేషమునకును, A hundred billions, शंख; లలాటాస్థ్ని = నొసటి యెముకకును, The bone on the fore-head, ललाट की हड्डी; కమ్బౌ = శంఖమునకును పేరు, The conch-shell, शंख.
ంద్రియేఽపి)ఖమ్।	ఖమ్॥ న॥ ఇన్ద్రియే = ఇంద్రియము, Organ of sense, इन्द्रिय; (అపి) ఆకాశము, Sky, आसमान.
ఘృణిజ్వాలే అపి)	శిఖా॥ స్త్రీ॥ ఘృణి = కిరణమునకును, Ray of light, किरण; జ్వాలే = మంటకును, Flame, ज्वाल; (అపి) సిగకును పేరు, Lock of hair on the head, चोटी.
ఇతి ఖాన్తాః	ఖాన్త నానార్థకశబ్దములు ముగిసెను.
శైల వృక్షౌ)నగా ౧౭౫॥	నగః-అగః॥ పు॥ ఈ రెండును, శైల = పర్వతమునకును, A mountain, पहाड़; వృక్షౌ = చెట్టునకును పేళ్లు, A tree, पेड़.
శుగో (వాయువి	ఆశుగః॥ పు॥ వాయు = వాయువునకును, Wind, वायु; విశిఖౌ = బాణమునకును పేరు, An arrow, शर.
రార్క విహగాః) ।	ఖగః॥ పు॥ శర = బాణము, An arrow, शर; అర్క = సూర్యుడు, The sun, सूर्य; విహగః = పక్షిపేరు, A bird, पक्षी.

పతఙ్గౌ (పక్షిసూర్యౌచ)	పతఙ్గః॥ పు॥ పక్షి = పక్షికిని, సూర్యః సూర్యునికిని, (చ) మిడుతకును పేరు A grasshopper, पतंग.
పూగః (క్రముకబృన్దయోః)॥ ౧౭౬॥	పూగః॥ పు॥ క్రముక = పోఁకచెట్టు Areca, सुपारी; బృన్దయోః = సమూహము Multitude, समूह.
(పశవోఽపి) మృగా	మృగః॥ పు॥ పశవః = పశువులకును Cattle, पशु; (అపి) లేళ్లకును, Deer, हिरण మృగశీర్ష నక్షత్రమునకును, A constellation, मृगशीर; ఏనుఁగుజాతి విశేషమునకును, A kind of elephant, एक हाथी వెదకుటకును పేరు, Search, खोज.
వేగః (ప్రవాహజవయో రపి)।	వేగః॥ పు॥ ప్రవాహ = ప్రవాహమునకును, Stream, प्रवाह; జవయోః = వేగమునకును, Speed, चाल; (అపి) మలమూత్రాప్రవృత్తికిని పేరు, Call of nature, मलमूत्र.
పరాగః (కౌసుమే రేణౌ స్నానీయాదౌ రజస్యపి)॥ ౧౭౭॥	పరాగః॥ పు॥ కౌసుమే రేణౌ = పుష్పా కిని, Pollen of flowers, पराग; స్నానీయాదౌ = స్నానసాధనమయిన పిండి మొదలయినవానికిని, Fragrant powder, लेपन రజస్యపి = ధూళికిని పేరు, Dust, धूल.
(గజేఽపి) నాగమాతఙ్గౌ	నాగః॥ పు॥ గజే = ఏనుఁగునకును Elephant, हाथी; (అపి) సర్పమునకును Snake, साँप; సీసమునకును, Lead, सीस

మాతఙ్గః॥ పు॥ గజే = ఏనుఁగునకును, Elephant, हाथी; (అపి) చండాలునికిని పేరు, A race of mountaineers, पहाड़ी जाति.

అపాఙ్గ (స్తిలకేఽపి చ)।

అపాఙ్గః॥ పు॥ తిలకే = బొట్టు, A circlet on the forehead, तिलक; (అపి) కడకన్ను, Corner of the eye, आँख का कोना.

సర్గ (స్స్వభావనిర్మోక్ష నిశ్చయాధ్యాయ సృష్టిషు)॥ ౧౭౮॥

సర్గః॥ పు॥ స్వభావ = స్వభావము, Nature, प्रकृति; నిర్మోక్ష = విడచుట, Relinquishment, त्याग; నిశ్చయ = నిశ్చయము, Certainty, निश्चय; అధ్యాయ = కావ్యపరిచ్ఛేదము, Chapter, अध्याय; సృష్టిషు = నిర్మాణము, Creation, सृष्टि.

యోగ (స్సన్నహనోపాయ ధ్యాన సంగతి యుక్తిషు)।

యోగః॥ పు॥ సన్నహన = కవచాదులు, Armour, कवच; ఉపాయ = సామాద్యుపాయములు, Means, उपाय; ధ్యాన = ధ్యానము, Meditation, ध्यान; సంగతి = కూటమి, Junction, संधि; యుక్తిషు = కూర్చుట, Union, ऐक्य.

భోగ (స్సుఖే స్త్ర్యాదిభృతావహేశ్చ ఫణకాయయోః)॥ ౧౭౯॥

భోగః॥ పు॥ సుఖే = సుఖము, Enjoyment, सुख; స్త్ర్యాదిభృతౌ = స్త్రీలు ఏనుఁగులు మొదలయినవాని పోషణము, Hire; అహేఃఫణకాయయోః = పాముపడగ, Expanded hood of a serpent, फण; పాము

శరీరము, Body of a serpent, साँप का शरीर; భోజనము, Eating, भोजन.

(చాతకే హరిణే పుంసి) సారఙ్గ (శ్శబలే త్రిషు)।

సారఙ్గః॥ పు॥ చాతకే = వానకోయిల, A sort of bird, चातक; హరిణే = ఇఱ్ఱి, Deer, हिरण; శబలే = నానావర్ణములుగల వస్తువు॥ త్రి॥ Variegated, नानारंग की चीज.

(కపౌచ) ప్లవగ

ప్లవగః॥ పు॥ కపౌ = కోతి, An ape, वन्दर; (చ) కప్ప, A frog, मेंढक; అనూరుఁడు, The dawn, प्रभात.

(శాపే)త్వభిషఙ్గః (పరాభవే)॥ ౧౮౦॥

అభిషఙ్గః॥ పు॥ శాపే = శాపము, Curse, शाप; పరాభవే = తిరస్కారము, Defeat, तिरस्कार; లేనియపవాదము, Groundless imputation, अव्याजनिन्दा; ఆలింగనం, Embrace, आलिंगन.

(యానాద్యఙ్గే) యుగః (పుంసి) యుగం (యుగ్మే కృతాదిషు)।

యుగః॥ యానాద్యఙ్గే = కాఁడికి పేరైనవుడు॥ పు॥ A yoke, जूआ; యుగ్మే = రెంటికిని, A pair, जोडी; కృతాదిషు = నాలుగు యుగములకు పేరైనపుడు॥ న॥ An age, युग.

(స్వర్గేషు పశు వాగ్వజ్రదిఙ్నేత్ర ఘృణి భూ జలే॥ ౧౮౧॥ లక్ష్య దృష్ట్యా స్త్రి

గౌః॥ పు॥ స్త్రీ॥ స్వర్గే = స్వర్గము, Heaven, स्वर्ग; ఇషు = బాణము, An arrow, वाण; పశు = పసువు, A bull, वैल; వాక్ = వాక్కు; Speech, वाणी; వజ్ర = వజ్రాయుధము, The

A region, दिशा; నేత్ర=కన్ను, An eye, आँख; ఘృణి = కిరణము, A ray of light, किरण; భూ = భూమి, The earth, जमीन; జలే=నీళ్లు, Water, पानी. ఈ శబ్దము "స్వర్గే వజ్రేచ రశ్మౌచ బలీవర్దేచ గాః పుమాన్। స్త్రీ బాణ రోహిణీ దృగ్దిగ్వాగ్భూమి ష్వప్సు భూమ్నిచ" అని త్రికాండశేషమునందుఁ జెప్పినట్లు, లక్ష్యదృష్ట్యా = ప్రయోగానుసారముచే, స్త్రియాం పుంసి=స్త్రీలింగ పుల్లింగములం దూహింపవలెను.

లిఙ్గం (చిహ్న శేఫసోః)।

లిఙ్గమ్॥ న॥ చిహ్నే = గుఱుతు, Mark, चिह्न; శేఫసః = శిశ్నమునకును పేరు, Membrum virile, शिश्न.

శృఙ్గం (ప్రాధాన్య సాన్వోశ్చ)

శృఙ్గమ్॥ న॥ ప్రాధాన్య = ప్రభుత్వము, Sovereignty, प्रभुत्व; సాన్వోః=పర్వతశిఖరము, Summit of a mountain, शिखर; (చ) కొమ్ము, A horn, सींग; జీవకమను గంధద్రవ్యము, A sort of plant, सुगंधी पोधा.

వరాఙ్గం (మూర్ధ గుహ్యయోః)।౧౮౨॥

వరాఙ్గమ్॥ న॥ మూర్ధ = శిరస్సు, The head, सिर; గుహ్యయోః=యోని, Pudendum muliebre, योनि; ఏనుఁగు, Elephant, हाथी.

భగం (శ్రీకామ మాహాత్మ్య వీర్య య

భగమ్। న॥ (ప) పు॥ శ్రీ = ఐశ్వర్యము, Prosperity, ऐश्वर्य; కామ=కోరిక, Love;

త్నార్క కీర్తిషు)।

మాహాత్మ్యే = దొడ్డతనము, Excellence, महत्त्व; వీర్యే=శక్తి, Strength, शक्ति; యత్నే = ప్రయత్నము, Attempt, प्रयत्न ; అర్కే = సూర్యుఁడు, One of the twelve suns, सूर्य; కీర్తిషు=కీర్తి, Glory, कीर्ति.

ఇతి గాన్తాః

గాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

పరిఘః (పరిఘాతేఽస్త్రేఽప్యో)

పరిఘః॥ పు॥ పరిఘాతే = హింస, Destruction, हिंसा; అస్త్రే = ఇనుపకట్లగుదియ, An iron club, गदा; (అపి) పరిఘయోగము, One of the Yogas in astrology, योग.

ఘో (బృన్దేఽమ్భసాంరయే)॥ ౧౮౩॥

ఓఘః॥ పు॥ బృన్దే = సమూహము, Multitude, समूह ; అమ్భసాంరయే = నీటివేగము, A current of water, प्रवाह.

(మూల్యే పూజావిధా) వర్ఘో

అర్ఘః॥ పు॥ మూల్యే = వెల, Price, मूल्य; పూజావిధౌ=పూజచేయుట, Mode of adoration, पूजा विधान.

(ఽంహో దుఃఖవ్యసనే) ష్వఘమ్।

అఘమ్॥ న॥ అంహః = పాపము, Sin, पाप ; దుఃఖ=దుఃఖము, Pain, दुःख ; వ్యసనేషు = జూదము మొదలైన వ్యసనము, Passion, व्यसन.

(త్రిష్విష్టేఽల్పే) లఘుః

లఘుః॥ త్రి॥ ఇష్టే = ఇష్టమయినది, Pleasing, प्रिय ; అల్పే = చులుకనయినది, Small, light, अल्प.

ఇతి ఘాన్తాః

ఘాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

కాచా(శ్శిక్య మృద్భేదదృగ్రుజః)॥ ౧౮౪॥	కాచః॥ పు॥ శిక్య = ఉట్టి, A swing for suspending a load, छीक; మృద్భేద= గాజు, Glass, काच; దృగ్రుజః = కంటిరోగము, A disease of the eye, नेत्र रोग.
(విపర్యాసే విస్తరే చ) ప్రపఞ్చః	ప్రపఞ్చః॥ పు॥ విపర్యాసే = వైపరీత్యము, Reverse, विपरीत, విస్తరేచ = విస్తారము, Copiousness, विस्तार.
(పావకే) శుచిః (మాస్యమాత్యే చాత్యుపధే పుంసి మేధ్యే సితే త్రిషు)॥ ౧౮౫॥	శుచిః॥ పు॥ పావకే = అగ్నికిని, Fire, अग्नि; మాసి = ఆషాఢమాసమునకును, Name of a month, असाढ; అత్యుపధే= ధర్మాది పరీక్షలచేతఁ బరిశుద్ధుఁడయిన, అమాత్యే=మంత్రికిని, A tried minister, मंत्री; శుచిః॥ త్రి॥ మేధ్యే = పవిత్రమయిన వస్తువునకును, Pure, पवित्र; సితే = తెల్లని వస్తువునకును పేరు, White, सफेद.
(అభిష్వఙ్గే స్పృహాయాం చ గభస్తౌ చ) రుచిః (స్త్రియామ్)।	రుచిః॥ స్త్రీ॥ అభిష్వఙ్గే = అత్యాసక్తికిని, Passion, रुचि; స్పృహాయాంచ=ఇచ్ఛకును, Desire, इच्छा; గభస్తౌచ = కాంతికిని పేరు, Splendour, कान्ती.
ఇతి చాన్తాః	చాన్తనానార్థకశబ్దములు ముగిసెను.
[(ప్ర)సన్నే భల్లుకే ఽ)ప్యచ్ఛో	అచ్ఛః॥ పు॥ ప్రసన్నే=నిర్మలమయినదానికిని, Clear, निर्मल; భల్లుకే=ఎలుఁగుగొడ్డునకును పేరు, A bear, भालू.
టీ. సమన్తతః-పరితః-సర్వతః-విష్వక్ ॥అ॥ ఈ ౪ ను, ఇత్యపి అన్నందున విశ్వతః-సమంతాత్ అనునవియు అంతటను అను నర్థమునందు వర్తించును, ఉ॥ సమన్తతో వర్షతి మేఘసఙ్ఘః, ఆయాన్తి పరితః శ్రియః, త్వం సర్వతోగామి చ సాధకం చ, విష్వక్తతేషు పతతి స్ఫుట మన్తరిక్షమ్, All around, Every way.

(అకామానుమతౌ) కామమ్

టీ. కామమ్ ॥అ॥ అకామ=మనసు రాక, అనుమతౌ=అంగీకరించుటయందు వర్తించును, ఉ॥ కామం నృపాః సన్తు సహస్రశోఽన్యే, Acquiescing with reluctance. కొందఱు 'ఆకామానుమతౌ' అను పాఠము నంగీకరించి మిక్కిలి యంగీకరించుటయందు వర్తించుననిరి, Willing compliance.

(అసూయోపగమే) ఽస్తు (చ)

టీ. అస్తు-చకారమువలనభవతు ॥అ॥ ఈ ౨ను, అసూయా=ఓర్వమిచేత, ఉపగమే=పొందుటయందు, అనఁగాఁ గోపముచే నంగీకరించుటయందు వర్తించును. ఉ॥ ధావ న్నైవ దశాననః ప్రహరతే మత్ప్రేయసీ మస్తు వా, భవతు భవ త్వసుహృజ్జన స్సకామః, Be it so (implying regret in the acquiescence).

నను చ (స్యాద్విరోధోక్తౌ)

టీ. ననుచ ॥అ॥ విరోధ=ఒకఁడు పలికినందులకు విరుద్ధముగా, ఉక్తౌ=పలుకుటయందు వర్తించును, ఉ॥ నను చాత్ర తుగాగమః కథం భవతి, Indicating contradiction.

కచ్చి (త్కామప్రవేదనే)॥ ౨౨౬॥

టీ. కచ్చిత్ ॥అ॥ కామ=ఇష్టార్థమును, ప్రవేదనే=తెలియఁజేయుటయందు, అనఁగా నిష్టార్థప్రశ్నయందు వర్తించును, ఉ॥ కచ్చిజ్జీవతి మే మాతా, I hope.

నిష్షమం దుష్షమం (గర్హ్యే)

టీ. నిష్షమమ్-దుష్షమమ్ ॥అ॥ ఈ ౨ను, గర్హ్యే=నిందింపఁదగినదానియందు వర్తించును, ఉ॥ నిష్షమం వక్తి మూర్ఖః, దుష్షమం వర్తతే వధూః, Improperly, unseasonably.

యథాస్వం (తు) యథాయథమ్।

టీ. యథాస్వమ్-యథాయథమ్ ॥అ॥ ఈ ౨ను, తమతమ వస్తువులను నర్థమునందును, తామువా మను నర్థమునందును వర్తించును, ఉ॥ యథాస్వ మాశ్రమైశ్చక్రే, యథాయథం పలాయన్తః, As thereto appertaining.

మృషా మిథ్యా (చ వితథే)

టీ. మృషా-మిథ్యా ॥అ॥ ఈ ౨ను, వితథే=అసత్యమునందు

వ_ర్తించును, ఉ॥ ఉచ్చ్వాస్త్రియసౌన్దర్యగుణా మృషోద్యాః, మిథ్యా వాదిని దూతి బాన్ధవజన స్యాజ్ఞాతపీడాగమః, Falsely, मिथ्या.

యథార్థం (తు) యథాతథమ్॥ ౪౨౭॥

టీ. యథార్థమ్-యథాతథమ్ ॥అ॥ ఈ ౨ ను సత్యమునందు వ_ర్తించును, ఉ॥ యథార్థ ము_క్త్వా న్నాన్యత్, గురు ర్వ_క్తి యథా తథమ్, Properly, suitably.

(స్యు) రేవం తు పునర్వై వే (త్యవధారణవాచకాః)।

టీ. ఏవం-తు-పునః-వా-ఏవ ॥అ॥ ఈ ౫ ను, అవధారణ వాచకాః=ఇదియ యను నియమార్థమునందు వ_ర్తించును, ఉ॥ ఏవ మేత ద్యథా ప్రాహ విష్ణు స్తు జగతాంపతిః, రావణంతు దురాత్మా నమ్, భవద్భి ద్రాఘవః పునః, వ్యాసో వా సర్వధర్మజ్ఞః, త్వమేవ సాక్షా త్కరణీయ ఇత్యతః, ఇచట "స్యు రేవంతు పునర్వై వే త్యవ ధారణవాచకాః" అను పాఠము గలదు, Indeed.

ప్రా (గతీతార్థకం)

టీ. ప్రాక్ ॥అ॥ అతీత=జరిగినకార్యముయొక్క, అర్థకమ్= అర్థముగలది, అనఁగా పోయినకాలమందు వ_ర్తించును, ఉ॥ ప్రపేదిరే ప్రా_క్తనజన్మవిద్యాః, Before, anterior.

నూన మవశ్యం (నిశ్చయే ద్వయమ్)॥ ౪౨౮॥

టీ. నూనమ్-అవశ్యమ్ ॥అ॥ ద్వయమ్=ఈ ౨ ను, నిశ్చయే= నిశ్చయార్థమునందు వ_ర్తించును, ఉ॥ నూనం హ న్తాస్మి రావణమ్, అవశ్యం యాతార శ్చిరతరముషిత్వాపి విషయాః, Certainly, necessarily.

సంవ (ద్వర్షే)

టీ. సంవత్ ॥అ॥ వర్షే = సంవత్సరమందు వ_ర్తించును, ఉ॥ రామః పఞ్చదశే సంవ దయోధ్యాం ప్రవివేశ హ, A year, संवत.

(ఉపరే) త్వర్వాక్

టీ. అర్వాక్ ॥అ॥ అవరే=మేరగాఁజెప్పు వస్తువునకుఁ గ్రిందటి దైనకాలమునందును, దేశమునందును వర్తించును, ఉ॥ యామా దర్వా ఙ్నభుఞ్జీత, గ్రామా దర్వా ఙ్నదీ, Former, prior,

ఆ మేవం

టీ. ఆమ్-ఏవమ్ ॥అ॥ ఈ ౨ ను, ఒకఁడు చెప్పినదాని నంగీకరించుటయందు వర్తించును, ఉ॥ ఆం కరోమి తవ ప్రియమ్, ఏవం కుర్మః, Assent, consent, promise.

స్వయ (మాత్మనా)।

టీ. స్వయమ్ ॥అ॥ ఆత్మనా=తనంత నను నర్థమునందు వర్తించును, ఉ॥ స్వయం కృత ప్రసాదస్య, Self, of himself, स्वयम्.

(అల్పే) నీచై

టీ. నీచైః ॥అ॥ అల్పే=కొంచెమందు వర్తించును, ఉ॥ తథాపి నీచై ర్వినయా దదృశ్యత, Little, low.

(ర్మహ) త్యుచ్చైః

టీ. ఉచ్చైః ॥సీ॥ మహతి=అధికమందు వర్తించును, ఉ॥ శృఙ్గ ముచ్చై ర్గిరే రిదమ్, Great, high, उच्च.

ప్రాయో (భూ)

టీ. ప్రాయః ॥అ॥ భూమ్ని = తఱచుగా నను నర్థమునందు వర్తించును, ఉ॥ ప్రాయో నవవధూః కాన్తమ్, Frequently, generally, प्राय.

(మ్న్యద్రుతే) శనైః॥　　　౭౫॥

టీ. శనైః ॥అ॥ అద్రుతే=మెల్లఁగా నను నర్థమునందు వర్తించును, ఉ॥ ఆలిఙ్గతి శనై శ్శనైః, Slowly.

సనా (నిత్యే)

టీ. సనా ॥అ॥ నిత్యే=నిత్యమునందు వర్తించును, ఉ॥ సనాతనః, Perpetually, ever.

బహి (ర్బాహ్యే)

టీ. బహిః ॥అ॥ బాహ్యే=వెలుపల నను నర్థమునందు వర్తించును, ఉ॥ దాసీకుమ్భం బహి గ్గ్రామాత్, External, out.

స్మా (తీతే)

టీ. స్మ ॥అ॥ అతీతే = కడచె నను నర్థమునందు వర్తించును, సేవతేస్మ శయనం పరాఙ్ముఖీ, Formerly.

ఉ_స్త (మదర్శనే)।

టీ. అస్తమ్ ॥అ। అదర్శనే = కానరాకుండుటయందు వర్తించును, ఉ॥ అస్తంగతో రావణః, అస్తంగతో భాస్కర ఇతి, Disappearance.

అస్తి (సత్త్వే)

టీ. అస్తి ॥అ॥ సత్త్వే = కలదనుటయందు వర్తించును, ఉ॥ అస్తిక్షీరా గౌః, Present, now.

(రుషోక్తా) వు

టీ. ఉ ॥అ॥ రుషా = కోపముచేత, ఉక్తౌ = పలుకుటయందు వర్తించును, ఉ॥ ఉ ఆగత శ్శత్రుః, రుషోక్తౌ హుమ్ అనియు పాఠము, ఉ॥ వృథా స్తేన విచారణీయచరితా స్తిష్ఠస్తు హుం వర్తతామ్, Interjection expressing wrath.

ఊం (ప్రశ్నే)

టీ. ఊమ్ ॥అ॥ ప్రశ్నమందు వర్తించును, ఉ॥ ఆగత శ్శత్రురూమ్.

(ఉనునయే) త్వయి॥ ౪౩౦॥

టీ. అయి ॥అ॥ అనునయే=ఊఱడించుటయందు వర్తించును, ఉ॥ అయి ముగ్ధే, Encouraging vocative.

(తర్కే) ను (స్యాత్)

టీ. ను ॥అ॥ తర్కే=ఊహాయందు వర్తించును, ఉ॥ అస్తశైలగహనం ను వివస్వా నావివేశ జలధిం ను మహీం ను, తర్కేతు స్యాత్ అను పాఠమునందు స్యాత్ అనునది యూహా యందు వర్తించునని యర్థము, ఉ॥ స్యాత్కిఞ్చి న్నోపపద్యతే, Indicating reflection.

ఉషా (రాత్రేరవసానే)

టీ. ఉషా ॥అ॥ రాత్రేః=రాత్రియొక్క, అవసానే=అంతమునందు, అనఁగా ప్రాతఃకాలమునందు వర్తించును, ఉ॥ ఉషా జనాః ప్రబుధ్యన్తే, ఉషా తనో హాయు రుపైతి మన్దం, Close of the night, morning, break of day, ऊषा

నమో (నతౌ)।

టీ. నమః ॥అ॥ నతౌ = నమస్కారమునందు వర్తించును, ఉ॥ నమో విష్ణవే, Hail, salutation, bow.

(పునరర్థే) ఽఙ్గ

టీ. అఙ్గ ॥అ॥ పునః=మఱియునను, అర్థే=అర్థమునందు వర్తించును, ఉ॥ మూర్ఖస్తు నావమన్తవ్యః కి మఙ్గ విద్వాన్, Again, rather.

(నిన్దాయాం) దుష్ఠు

టీ. దుష్ఠు ॥అ॥ నిన్దాయామ్ = చెడ్డది యను నర్థమునందు వర్తించును, ఉ॥ దుష్ఠువృత్తి ర్దుర్జనస్స్యాత్, Ill.

సుష్ఠు (ప్రశంసనే)॥ ౪౩౧॥

టీ. సుష్ఠు ॥అ॥ ప్రశంసనే = మంచిది యనుటయందు వర్తించును, ఉ॥ సుష్ఠు భుక్తం మయా గృహే, Well.

ఆమా (ఉనుగుణ్యే)

టీ. ఆమ్ ॥అ॥ ఆనుగుణ్యే = అనుకూలార్థమునందు వ
చును ఉ॥ ఆమ్ జ్ఞాతమ్, Oh; I see it now, Oh; yes.

(స్మరణే) ఉయే

టీ. అయే ॥అ॥ స్మరణే = స్మరణమునందు వర్తించు
ఉ॥ అయే పూర్వం కృతం మయా, Ah (showing recollectic

ఫ (డ్విఘ్ననిరాకృతౌ)।

టీ. ఫట్ ॥అ॥ విఘ్న = విఘ్నముయొక్క, నిరాకృతౌ
పోఁగొట్టుటయందు వర్తించును, ఉ॥ అస్త్రాయ ఫట్, A w
used in uttering spells to ward off evil.

(అఙ్గీకృతౌ స్యా) దథకిం

టీ. అథకిమ్ ॥అ॥ అఙ్గీకృతౌ = అంగీకారమునం
స్యాత్ = వర్తించును, ఉ॥ దేవదత్త కిం భోక్ష్యసి; అథకిమ్, Y
quite so.

(హీనసంబోధనేతు) రే॥ ౮ః

టీ. రే ॥అ॥ హీన = హీనునియొక్క, సంబోధనే =
చుటయందు వర్తించును, ఉ॥ రే రే పాప మమాన్తికా దప
(Used in addressing menials). 'ఆమానుగుణ్యే' అన్నది వె
లిదివలుకుఁ బ్రక్షిప్తమని కొందఱు.

సాయం (సాయే)

టీ. సాయమ్ ॥అ॥ సాయే = సాయంకాలమునందు వ
చును, ఉ॥ సాయంతన మల్లికాసు, Evening.

ప్రగే ప్రాతః (ప్రభాతే)

టీ. ప్రగే-ప్రాతః ॥అ॥ ఈ ౨ ను, ప్రభాతే = ప్రాతఃకాల
నందు వర్తించును, ఉ॥ ప్రగే నృపాణా మథ తోరణా ద్బహిః, ;
సన్ధ్యాముపాసీత, Morning.

నికషా (ఽన్తికే)।

టీ. నికషా ॥అ॥ అన్తికే = సమీపమునందు వర్తించును, ఉ॥ విలఙ్ఘ్య లఙ్కాం నికషా హనిష్యతి, Near.

పరుత్పరార్యైషమః (ఽబ్దే పూర్వే పూర్వతరే యతి)॥

టీ. పరుత్-పరారి-ఐషమః ॥అ॥ ఈ 3 ను వరుసగా, పూర్వే అబ్దే=పోయినయేఁటియందును, Last year; పూర్వతరే అబ్దే = అంతకు మున్నేటియందును, Year before the last ; యతి = నడచుచున్న యేటియందును వర్తించును, Current year ; ఉ॥ పరారిసఞ్చితం విత్తం పరున్నష్ట మభోగతః, ఐషమశ్చీయతే యత్నా త్తతః కింవా భవిష్యతి.

అద్య (త్రాహ్ని)

టీ. అద్య ॥అ॥ అత్రఅహ్ని=నడచుచున్న పగటియందు వర్తించును, ఉ॥ నరలోకేఽద్య దుర్లభః, Today.

(ధపూర్వేఽహ్నిత్యాదా) పూర్వోత్తరాపరాత్।

తథాఽధరాన్యాన్యత రేతరాత్పూర్వేద్యు రాదయః॥

టీ. పూర్వోత్తరాపరాత్-అధరాన్యాన్యతరేతరాత్-పూర్వ ఉత్తర అపర అధర అన్య అన్యతర ఇతర అను శబ్దములవలనఁ బుట్టిన, పూర్వేద్యురాదయః, పూర్వేద్యుః = నిన్న, Yesterday, कल; ఉత్తరేద్యుః=రేపు, To-morrow, कल; అపరేద్యుః=ఎల్లుండి, The day after to-morrow, परसों ; అధరేద్యుః = మొన్న, The day before yesterday, परसों ; అన్యేద్యుః - ఇతరేద్యుః = మఱియొకనాడు, Another day, दूसरे दिन ; అన్యతరేద్యుః=రెండు దినములలో నొకనాఁడు, One of two days అను నర్థములయందు వర్తించును, ఉ॥ నిమన్త్రయత పూర్వేద్యుః, నాన్దీముఖా దుత్తరేద్యు ర్వివాహః పరికీర్తితః, ఆగతా నపరేద్యుస్తాన్, అధరేద్యుస్సమాగతాః, అన్యేద్యు రాత్మానుచరస్య భావమ్, పఞ్చమీషష్ఠ్యో

రన్యతరేద్యుః పితరం ద్రక్ష్యసి, కష్టదినా దితరేద్యుః ప్రియో ద్రష్టవ్యః.

ఉభయద్యు శ్చోభయేద్యుః

టీ. ఉభయద్యుః-ఉభయేద్యుః ॥అ॥ ఈ ౨ ను, రెండుదినములను నర్థమునందు వర్తించును, ఉ॥ ఉభయద్యు రుత్సవః, Both days, दोनो दिन.

(పరేత్వహ్ని) పరేద్యవి।

టీ. పరేద్యవి ॥అ॥ పరేత్వహ్ని = మఱునాఁటియందు వర్తించును, ఉ॥ ద్రష్టాస్మి పరేద్యవి సఖాయమ్, Next day, दूसरे दिन.

హ్యో (గతే)

టీ. హ్యః ॥అ॥ గతే = పోయిన దినమందు, అనఁగా నిన్నయను నర్థమునందు వర్తించును, ఉ॥ హ్యః స్సర్వ మభవ త్కార్యమ్, Yesterday, कल.

(అనాగతేఽహ్ని) శ్వః

టీ. శ్వః ॥అ॥ అనాగతే= రానట్టి, అహ్ని=దినమందు, అనఁగా రేపను నర్థమునందు వర్తించును, ఉ॥ శ్వః కార్య మద్య కుర్వీత, To-morrow, कल.

పరశ్వ (స్తత్పరేఽహని)॥ ౮౩౫॥

టీ. పరశ్వః ॥అ॥ తత్పరే = అవతలి, అహని = దినమందు, అనఁగా నెల్లుండి యను నర్థమందు వర్తించును, ఉ॥ పరశ్వో వా భవిష్యతి, The day after to-morrow, परसों.

తదా తదానీం

టీ. తదా-తదానీమ్ ॥అ॥ ఈ ౨ ను, అప్పుడను నర్థమునందు వర్తించును, ఉ॥ తదా చక్షుష్మతాం ప్రీతిః, యదా స్యా త్ప్రియయా సఙ్గః తదానీ మేవ మే సుఖమ్, Then, at that time, तब.

యుగప దేకదా

టీ. యుగపత్-ఏకదా ॥అ॥ ఈ ౨ ను, ఒక్కకాలమం దను నర్థమందు వర్తించును, ఉ॥ యుగప ద్వ్యాఖ్యన శేదిశః, ఏకదా మిళితాః ద్విజాః, At once, at the same time, एकक्षण.

సర్వదా సదా।

టీ. సర్వదా-సదా ॥అ॥ ఈ ౨ ను, ఎల్లప్పు డను నర్థమందు వర్తించును, ఉ॥ సర్వదా సర్వదోఽసీతి, యాచతే యాచక స్సదా, Always, At all times, सर्वदा, सदा,

ఏతర్హి సమ్ప్రతీదానీ మధునా సామ్ప్రతం (తథా)॥ ౪౩౬॥

టీ. ఏతర్హి-సమ్ప్రతి-ఇదానీమ్ - అధునా - సామ్ప్రతమ్ ॥అ॥ ఈ ౫ ను, ఇప్పుడను నర్థమునందు వర్తించును, ఉ॥ భవన్త మేతర్హి మనస్వి గర్హితే, సమ్ప్రతి త్యసామ్ప్రతం వక్తుమ్, ఇదానీ మస్మి సంవృత్తః, బలావలేపా దధునాఽపి పూర్వవత్, కో న్వస్మిన్ సామ్ప్రతం లోకే, Now, at this time, अभी.

(దిగ్దేశకాలే పూర్వాదౌ) ప్రాగుద క్ప్రత్యగాదయః।

టీ. ప్రాగుద క్ప్రత్యగాదయః=ప్రాగుద క్ప్రత్య గాద్యవ్యయములు, పూర్వాదౌ=పూర్వాదులయిన, దిగ్దేశకాలే=దిగ్దేశకాలముల యందు వర్తించును, ప్రాక్ ॥అ॥ ఇది పూర్వదిక్కునకును, East, पूर्व; పూర్వదేశమునకును, Eastern, पूर्वी; పూర్వకాలమునకును, Prior time, పేరు. ఉ॥ ప్రాఙ్ముఖోఽన్నాని భుఞ్జీత, ప్రాగ్భాగతః పతది హేంద ముహ్యత్యకాసు, ప్రాక్సృష్టేః కేవలాత్మనే. ఉదక్ ॥అ॥ ఇది ఉత్తరదిక్కునకు, North, उत्तर; ఉత్తరదేశమునకును, Northern, उत्तरी; ఉత్తరకాలమునకును, Subsequent, పేరు. ప్రత్యక్ ॥అ॥ ఇది పడమటిదిక్కునకును, West, पश्चिम; పడమటి దేశమునకును, Western, पश्चिमी; పేరు. ఆదిశబ్దముచేత, అవాక్ =

South, दक्षिण; Southern, दक्षिणी; or former; దక్షిణాత్-దక్షిణతః-దక్షిణేన = Southward, दक्षिण की तरफ; ఉత్తరాత్-ఉత్తరతః-ఉత్తరేణ=Northward, उत्तर की तरफ; అధరాత్-అధరతః-అధరేణ-అధరస్తాత్ = Underneath, नीचे; పురస్తాత్ = Before, पहले; ఉపరి-ఉపరిష్టాత్ = Above, ऊपर; అధస్తాత్ = Behind, पीछे; మొదలయినవి గ్రహింపఁబడును.

ఇత్యవ్యయవర్గః = అవ్యయములయొక్క పదసమూహము ముగిసెను.

గ్రంథకర్త తాను గ్రంథాదియందుఁ జేసిన 'సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలిఙ్గానుశాసనమ్' అను ప్రతిజ్ఞ చొప్పున లింగములతోడ నామముల కనుశాసనముకొఱకు వర్గాంతరమును బ్రారంభించుచున్నాఁడు.

సలిఙ్గశాస్త్రై స్సన్నాదికృత్తద్ధితసమాసజైః॥ ౮౩౭॥
అనుక్తై స్సఙ్గ్రహే లిఙ్గం సంకీర్ణవది హోన్నయేత్।

టీ. ఇహసఙ్గ్రహే = ఈ లింగాది సంగ్రహవర్గయందు, సలిఙ్గశాస్త్రైః = పాణిని వరరుచి మొదలైనవారిచేతఁ జెప్పఁబడిన లింగలక్షణములుగల, 'స్త్రియామీదూ ద్విరామైకాచ్' అనునవి మొదలయిన వాక్యములతోఁ గూడినట్టి, సన్నాదికృత్తద్ధితసమాసజైః=సనాద్యంత ధాతువులమీఁది అప్రత్యయము మొదలయిన కృత్ప్రత్యయములవలనను, కేవలధాతువులమీఁది కృత్ప్రత్యయముల వలనను, తద్ధితప్రత్యయములవలనను, సమాసములవలనను బుట్టిన అనుక్తైః=పూర్వవర్గలయందుఁ జెప్పఁబడని, 'స్త్రీభావాదా వనిక్తిః' మొదలయిన కృత్ప్రత్యయములతోఁ గూడిన వాక్యములచేతను 'తల్బృన్దే యేని కద్యచ్ త్రా' ఇవి మొదలయిన తద్ధితప్రత్యయములతోఁ గూడిన వాక్యములచేతను, 'అదన్తై ర్ద్విగు రేకార్థః' ఇ

మొదలయిన సమాసములతోఁ గూడిన వాక్యములచేతను, లిఙ్గమ్= స్త్రీపుం నపుంసకలింగములను, ఉన్నయేత్ = తెలిసికోవలయును. మరియు దృష్టాంతముచేతను లింగము నెఱుగు నుపాయమును జెప్పు చున్నాఁడు. సంకీర్ణవత్ =సంకీర్ణవర్గయందువలెఁ బ్రకృతి ప్రత్యయార్థా దులచేతను లింగమును తెలిసికొనవలెను.

ఈ వర్గయందుఁ జెప్పునట్టి లింగలక్షణములకుఁ బూర్వవర్గల యందుఁ జెప్పిన విశేషవిధులతో విరోధము వచ్చినప్పు డేలక్షణము వర్తించు నను సందేహమును పరిహరించుచున్నాఁడు.

లిఙ్గశేషవిధి ర్వ్యాపీ విశేషైర్య ద్యబాధితః॥ ౪౩౮॥

టీ. లిఙ్గశేషవిధిః = ఈ వర్గయందుఁ జెప్పఁబడు సామాన్య మయిన లింగలక్షణము, విశేషైః=ఈ శాస్త్రమున నక్కడక్కడఁ జెప్పఁబడిన విశేషవిధులచేత, అబాధితోయది = బాధింపఁబడని దైనచో, వ్యాపీ=తాను ప్రవర్తించునది యగును. అనఁగా నీ వర్గ యందుఁ జెప్పు లింగలక్షణము పూర్వవర్గయందుఁ జెప్పిన విశేష విధిని విడిచిపెట్టి కడమదిక్కుననే ప్రవర్తించునని తాత్పర్యము. అది యెట్లన, నీ వర్గయందు స్వర్గపర్యాయములు పుంలింగములౌను అను విధి "ద్యోదివౌద్వే స్త్రియామ్" అను విశేషవిధిచోట బ్రవ ర్తింపదు.

స్త్రియామ్

టీ. స్త్రియాం అను పదము 'పుంస్త్వేనభేదానుచరాః' అను పుంలింగాధికారపర్యంత మనువర్తించి వచ్చును. కావున నదివఱకుఁ జెప్పు శబ్దములు స్త్రీలింగములు.

ఈ దూ ద్వీరా మైకాచ్

టీ. ఏకాచ్ =ఒకయచ్చు గలిగిన, ఈదూద్వీరామాం=ఈకా రాంత ఊకారాంత శబ్దములు సీ॥, శ్రీః, ధీః, భూః, భ్రూః.

సయోని ప్రాణి నామచ।

టీ. యోని కలిగిన ప్రాణులకుఁ బేరయిన శబ్దములు స్త్రీలింగమునందు వర్తించును, ఉ॥ మాతా, యోషిత్, సురభిః, కరేణుః.

నామ విద్యు న్నిశా వల్లీ వీణా ది గ్భూ నదీహ్రియామ్॥

టీ. విద్యుత్ = మెఱపు, నిశా = రాత్రి, వల్లీ = తీఁగె, వీణా = వీణె, దిక్ = దిక్కు, భూ = భూమి, నదీ = నది, హ్రీ = సిగ్గు, ఈ ౮ వస్తువులయొక్క, నామ = పేళ్లు, విశేషవిధిబాధ లేనివి స్త్రీ॥, ఇచట వీణా పర్యాయములకును, హ్రీ పర్యాయములకును, 'జ్యాబూజన్తమ్-ఈదూద్విరామైకాచ్' అను విధులచేత స్త్రీలింగము సిద్ధించినను విస్పష్టార్థముగాఁ జెప్పినాఁడు. కొందఱు వాణీదిగ్భూనదీధియామ్ అని పాఠము గలదనిరి. మొదటి పక్షమునందు హ్రీ పర్యాయములయిన మందాక్షవ్రీడశబ్దములు విశేషవిధిబాధ కలవి గనుక నక్కడ స్త్రీ విధి లేదు.

అదన్తై ర్ద్విగు రేకార్థో

టీ. అదన్తైః = అకారాంతము లయిన యుత్తరపదములతోఁ గూడుకొనియున్న, ఏకార్థోద్విగుః = సమాహారమునందలి ద్విగుసమాసము స్త్రీ, ద్విగుసమాస మన సంఖ్యాపూర్వపదమైన సమాసము, ఉ॥ పఞ్చానాం మూలానాం సమాహారః = పఞ్చమూలీ, దశమూలీ, త్రిలోకీ.

న స పాత్రయుగాదిభిః।

టీ. పాత్రయుగాదిభిః = ఉత్తరపదము లయిన పాత్రయుగాది శబ్దములతోఁ గూడియున్న, సః = ఆ ద్విగుసమాసము, న = స్త్రీలింగము కాదు, ఉ॥ పఞ్చపాత్రమ్, చతుర్యుగమ్, త్రిభువనమ్.

తల్

టీ. భావార్థమునందును, సమూహార్థమునందును, స్వార్థమునందును విధింపఁబడిన తల్ ప్రత్యయ మంతముగాఁ గల శబ్దములు

, ఉ॥ భావార్థమున, పురుషస్య భావః పురుషతా, అశ్వతా; సమూహార్థమున, గ్రామాణాం సమూహః గ్రామతా; జనతా; ...తా; సహాయతా; స్వార్థమున, దేవ ఏవ దేవతా.

బృన్దే యేనికడ్యచ్ త్రా

టీ. బృన్దే = సమూహార్థమునందు విధింపఁబడిన య, ఇని, ...డ్యచ్ (పా) కట్యచ్, త్ర అను ప్రత్యయము లంతముగాఁగల ...ములు స్త్రీ॥, ఉ॥ య ప్రత్యయాంతమునకు, పాశానాం సమూహః ...శ్యా, ఈలాగే ఇని ప్రత్యయాంతమునకు ఖలినీ, కడ్యచ్ ప్రత్య ...యాంతమునకు రథకడ్యా (పా) రథకట్యా, త్ర ప్రత్యయాంతమునకు ...త్రా.

వైర మైథుని కాది వున్॥   ౮౮౦॥

టీ. వైర = విరోధమునందును, మైథునిక = వివాహమునందును, ...శబ్దము చేత వీప్సయందును దండమునందును దానమునందును ...ంపఁబడిన వున్ అను ప్రత్యయ మంతముగాఁగల శబ్దములు స్త్రీ॥, ...విరోధమున, అశ్వమహిషయోర్విరోధః అశ్వమహిషికా; కాకో ...కికా; వివాహమున, అత్రిభరద్వాజయోర్వివాహః; అత్రిభర ...ద్వాజికా, వసిష్ఠకుశికికా; వీప్సయందు, ద్వౌ ద్వౌ పాదౌ దదాతి ద్విప ...దికాం దదాతి; ద్విశతికాం దదాతి; దండమునందు, ద్వౌ పాదౌ ...తః ద్విపదికాం దణ్డితః, ద్విశతికాం దణ్డితః; దానమునందు, ...ద్వౌ పాదౌ వ్యవసృజతి ద్విపదికాం వ్యవసృజతి, ద్విశతికాం వ్యవ ...సృజతి, వున్ ప్రత్యయము వుఞ్ ప్రత్యయమునకు నుపలక్షణము ...క వుఞ్ ప్రత్యయాంతములకును కొన్నియెడల స్త్రీలింగము ...ను, ఉ॥ శిష్యోపాధ్యాయయో ర్భావః శైష్యోపాధ్యాయికా, ...ద్యాదులు.

స్త్రీభావాదావని క్తిన్ణ్వుల్ణజ్ణ్వచ్క్యప్ఖ్యుజ జే ఞ్శాః।

టీ. స్త్రీభావాదౌ = స్త్ర్యధికారమందలి భావాద్యర్థముల ...ందు విధింపఁబడిన అని- క్తిన్-ణ్వుల్-ణచ్-ణ్వుచ్-క్యప్-యుచ్-

భజ్-అ-ఇఞ్-ని-శ అను ప్రత్యయము లంతముగాఁగల శబ్దములు స్త్రీ॥, ఉ॥ అజననిః, అకరణిః - ఇచట నాక్రోశమునం దనిప్రత్యయము. కృతిః, భృతిః - భావార్థమునందు క్తిన్ ప్రత్యయము. ప్రవాహికా, ప్రచ్ఛర్దికా - ఇచట రోగాఖ్యయందు ణ్వుల్. కారికా, జీవికా-ఇచట ధాత్వర్థమునందు ణ్వుల్. వ్యావక్రోశీ - ఒకరినొకరు తిట్టుకొనుట, వ్యాత్యుక్షీ - ఒకరిపై నొకరు నీళ్లు చల్లుకొనుట - ఇచట కర్మ వ్యతిహారమునందు ణచ్. భవతః శాయికా, భవతః ఆసికా - ఇచట పర్యాయార్థమునందు ణ్వుచ్. భవానర్హతి ఇక్షుభక్షికామ్, పయః పాయికామ్ - ఇచట అర్హార్థమునందు ణ్వుచ్. ఇక్షుభక్షికాం మే ధారయసి, ఓదనభక్షికామ్ - ఇచట ఋణార్థమునందు ణ్వుచ్. ఇక్షుభక్షికా మే ఉదపాది ఓదనభక్షికా - ఇచట నుత్పత్తియందు ణ్వుచ్. వ్రజ్యా, ఇజ్యా-ఇచట భావార్థమునందు క్యప్. సమజ్యా, నిషద్యా-ఇచట సంజ్ఞయందు క్యప్. మణ్డనా, ఆసనా-ఇచట భావార్థమునందు యుచ్. పచా, ఛిదా, మృజా - ఇచట భావార్థమునందు అఙ్. చికీర్షా, జిహీర్షా - ఇచట సన్ ప్రత్యయముమీఁద భావార్థమునందు అప్రత్యయము. కాంకారిమకార్షీః, ఇమాంకారిమకార్షమ్ - ఇచట ప్రశ్నాఖ్యానములయందు ఇఞ్. జ్యానిః, గ్లానిః - ఇచట భావార్థమునందు నిప్రత్యయము. శప్రత్యయాంతమునకు క్రియా, ఇచ్ఛా ఇత్యాదులు.

ఉణాదిషు నిరూరీశ్చ

టీ. ఉణాదులయందలి నిః ఊః ఈః అను నీమూఁడు ప్రత్యయములు నంతముగాఁగల శబ్దములు స్త్రీలింగమునందు వర్తించును. ఉ॥ ని ప్రత్యయమునకు శ్రేణిః, శ్రోణిః. ఊ ప్రత్యయమునకు ఖర్జూః, కణ్డూః, చమూః. ఈ ప్రత్యయమునకు తన్త్రీః, లక్ష్మీః ఇత్యాదులు. అగ్ని వహ్ని యోని పార్ష్ణిశబ్దములు నిప్రత్యయాంతములయినను పుంలింగములను విశేషవిధి యున్నది.

జ్యాబూజ న్తం చలం స్థిరమ్॥ ౨౨౧॥

టీ. జీ-అనఁగా జీప్-జీష్-జీన్ అను ప్రత్యయములు. ఆప్-

అనఁగా టాప్-డాప్-చాప్ అను ప్రత్యయములు. ఈ యాఱును, ఊఙ్ అను ప్రత్యయమును నంతముగాఁగల శబ్దములు, చలమ్ = విశేష్య నిఘ్నములు అయినవియు, స్థిరమ్=నియతలింగము లయినవియు స్త్రీ॥, ఉ॥ విశేష్యనిఘ్నములయిన ఙ్యంతములకు పుంసః ఇయమ్ పౌంస్నీ, ఉపగో రియమ్ ఔపగవీ. నియతలింగములయిన ఙ్యంతములకు కరిణీ, స్త్రీ-ఇచట జీప్. దాక్షాయణీ, గౌరీ - ఇచట ఙీష్. శార్ఙ్గరవీ, బైదీ- ఇచట ఙీన్. అజా, ఏడకా, రమా - ఇచట టాప్. సురాజా, బహురాజా - ఇచట డాప్. కారీషగన్ధ్యా, వారాహ్యా - ఇచట చాప్. వామోరూః, కరభోరూః - ఇచట ఊఙ్ ఇత్యాదులు.

తత్క్రీడాయాం ప్రహరణంచేన్మౌష్టా పాల్లవా ణదిక్।

టీ. తత్ = ఆముష్టిపల్లవాదులు, క్రీడాయామ్ = ఈ క్రీడయందు, ప్రహరణంచేత్ = ఆయుధమాఁయెనేని, ఆ యర్థమునందు విధింపఁబడిన ణ ప్రత్యయాంతశబ్దములు స్త్రీలింగమునందు వర్తింపను, ఉ॥ ముష్టిః ప్రహరణ మస్యాం క్రీడాయామ్ మౌష్టా, ఈలాగున పాల్లవా. ణదిక్ అన్నందున దాండాదులును తెలియవలెను.

ఘఞో ఞః సా క్రియాఽస్యాం చే ద్దాణ్డపాతా హి ఫాల్గునీ॥
శ్యైనంపాతాహి మృగయా తైలంపాతా స్వధేతి దిక్।

టీ. సా క్రియా = ఆదండపాతాదిక్రియ, అస్యాంచేత్ = ఈ ఫాల్గున్యాదులయందు కలిగినయెడ, ఆ యర్థమునందు, ఘఞః=ఘఞంతముమీఁద విధింపఁబడిన, ఞః = ఞ ప్రత్యయాంతము స్త్రీ॥, ఉ॥ దణ్డపాతోఽస్యాంఫాల్గున్యా మితి దాణ్డపాతా ఫాల్గునీ, శ్యేనపాతోఽస్యాం మృగయాయా మితి శ్యైనంపాతా మృగయా, తిలపాతోఽస్యాం స్వధాయా మితి తైలంపాతా స్వధా, దిక్ఛబ్దమువలన సౌసలపాతాదులు నీలాగున తెలియవలెను.

స్త్రీ స్యా త్కాచి న్మృణాళ్యాది ర్వివక్షాఽపచయే యది॥

టీ. అల్పార్థమునందు వివక్ష కలిగినయెడ మృణాలీ
మొదలయిన కొన్నిశబ్దములు స్త్రీలింగములౌను. ఉ॥ అల్పం
శమ్ మృణాలీ, అల్పోఘటః ఘటీ; ఇట్లే శస్త్రీ, విషాణీ
ఖర్జూరీ అనునివి మొదలయినవి తెలియవలయు. కొన్ని యన్న
అల్పోవృక్షః వృక్షకః ఇత్యాదులు స్త్రీలింగములు కావు.
గొందఱు స్త్రీత్వమని చెప్పి స్త్రీత్వ వివక్షయందు మృణ
శబ్దములు స్త్రీలింగము లందురు.

ఈ ప్రకారముగా లక్షణముచేత లింగనిర్ణయమును
యింకను కకారాంతాదిక్రమమున లింగనిర్ణయమును జెప్పుచున

లఙ్కా శేఫాలికా టీకా ధాతకీ పఞ్జికాఽఽఢకీ।
సిధ్రకా శారికా హిక్కా ప్రాచి కోల్కా పిపీలికా॥
తిన్దుకీ కణికా భఙ్గిః సురఙ్గా సూచి మాఢయః।
పిచ్ఛా వితణ్డా కాకిణ్యశ్చూర్ణి శ్శాణీ ద్రుణీ దరత్॥
సాతిః కన్థా కథాఽఽగన్ది నాభీ రాజసభాఽపిచ।
ఝల్లరీ చర్చరీ పారీ హోరా లట్వాచ సిధ్మలా॥
లాక్షా లిక్షాచ గణ్డూషా గృధ్రసీ చమసీ మసీ।

టీ. లంకాశబ్దము మొదలు మసీశబ్దపర్యంతము 53 శ
స్త్రీలింగములు. ఈ శబ్దముల కర్థము, లఙ్కా = రావణపట్ట
శేఫాలికా=వావిలి, టీకా=విషమపదవ్యాఖ్యానము, ధాత
మ్రాను, పఞ్జికా=నిశ్శేషపదవ్యాఖ్యానము, ఆఢకీ=తువరి
సిధ్రకా=బిల్లుమ్రాను, శారికా=గోరువంకపిట్ట, హిక్కా=
ప్రాచికా=అడవియీఁగ, ఉల్కా=కొఱివి, పిపీలికా=చీమ,
తుమ్మికిచెట్టు, కణికా=పరమాణువు, వ్రీహిభేదమును, గోధ
యని కొందఱు, భఙ్గీ = రచనాప్రకారము, సురఙ్గా = క
సూచిః=సూది, మాఢిః=చిగురాకు, వీచి యని కొందఱు,
గంజియు బూరుగబంకయు, వితణ్డా = స్వపక్షస్థాపనములేని
కాకిణీ = కర్ష మెత్తులో నాలవపాలు, పలములో నాల

కొందఱు, చూర్ణిః=గద్యభేదము, శాణీ=సాన, ద్రుణీ=చెవిఁదూరు పాము, తాఁబేలని కొందఱు, దరత్=మ్లేచ్ఛజాతి, చఱియ యని కొందఱు, సాతిః = దానము, తీవ్రవేదన యని కొందఱు, కన్థా = బొంత, కథా=చరిత్ర, ఆసన్దీ=పెండ్లిపీఁట, శవవాహనమని కొందఱు, నాభిః=బొడ్డు, రాజసభా=రాజుకొలువుకూటము, ఝల్లరీ=వాద్య విశేషము, చర్చరీ=నృత్తవిశేషము, పారీ=ఏనుఁగు కాలిగొలుసు, హోరా=లగ్నాంశము, లట్వా=ఊరఁబిచ్చుక, సిధ్మలా=పూతిమత్స్య క్షోదము, సిబ్బెముగలదియు, లాక్షా = లత్తుక, లిక్షా = పేనుగ్రుడ్డు, గణ్డూషా = పుక్కిలించుట, గృధ్రసీ = రొండిలోని వాతవ్యాధి, చమసీ=సోమపానపాత్రము, మసీ=మసి.

ఇతి స్త్రీలిఙ్గసఙ్గ్రహః.

పుంస్త్వే

టీ. ముందు నపుంసకే అనువఱకుఁ జెప్పఁబడు శబ్దములు పుంలింగమందు వర్తించుననుట.

సభేదానుచరా స్సపర్యాయా స్సురాసురాః॥ ౨౨౭॥

టీ. సపర్యాయాః = అమర నిర్జరాది పర్యాయములతోడను, దైత్యదైతేయాది పర్యాయములతోడను కూడుకొనియున్న, సురాసురాః = సురశబ్దమును, అసురశబ్దమును, సభేదానుచరాః = తమ తమలో విశేషములయిన యింద్రాగ్న్యాది దేవతలపేళ్లతోను, నముచి శంబర రావణాది రాక్షసులపేళ్లతోను, తమతమ యనుచరులయిన హాహా హూహూ మాతరపింగళాదులపేళ్లతోను, చండముండప్రహస్తాదులపేళ్లతోను పుంలింగములౌను. ఈశబ్దములలో విశేషవిధిగల శబ్దములందీ విధి ప్రవర్తింపదు.

స్వర్గయాగాద్రి మేఘాబ్ధి ద్రు కాలాసి శ రారయః।
కర గణ్డోష్ఠ దోర్దన్త కణ్ఠ కేశ నఖ స్తనాః॥ ౨౨౮॥

టీ. స్వర్గ = స్వర్గము, యాగ = యజ్ఞము, అద్రి = పర్వతము, మేఘ = మేఘము, అబ్ధి = సముద్రము, ద్రు = వృక్షము, కాల = కాలము, అసి = ఖడ్గము, శర = బాణము, అరి = శత్రువు, కర = హస్తమును, అప్ప నమును, కిరణమును, గణ్డ = కపోలము, ఓష్ఠ = అధరము, దోః = బాహువు, దన్త = దంతములు, కణ్ఠ = కంఠము, కేశ = కేశములు, నఖ = గోళ్లు, స్తన = స్తనములు, ఈ ౨౨ వస్తువుల పేళ్లు సంభవించిన దిక్కున వీని విశేషముల పేళ్లును పు॥ వీనిలో దేనికి విశేషవిధి యున్నదో యక్కడ నీ విధి ప్రవర్తింపదు. అది యేలాగన, స్వర్గ వాచకములయిన ద్యో దివ్ శబ్దములును, వృక్షవిశేషవాచకము లయిన హరిచందన శింశుపాశబ్దములును, కాలవిశేషవాచకము లయిన తిథిప్రతిపదాదులును, బాణవాచకమయిన ఇషుశబ్దమును, కిరణవాచకములయిన దీధిత్యాదులును, ఓష్ఠవాచకమయిన దశన వాసశ్శబ్దములును, బాహువాచకములయిన భుజబాహువులును, దంత విశేషవాచకములయిన దంష్ట్రాశీర్విషాణశబ్దములును, కేశవిశేషవాచ కములయిన జటాసటాశబ్దములును, నఖవాచకములయిన నఖనఖర శబ్దములును విశేషవిధి కలిగియున్నవి కనుక నక్కడ నీ విధి ప్రవ ర్తింపదు.

అహ్నాహాన్తాః

టీ. అహ్నాంతములయిన పూర్వాహ్ణాపరాహ్ణాది శబ్దములును, అహాంతములయిన ద్వ్యహత్ర్యహాది శబ్దములును పు॥, అత్యహ్నో భోజనమ్, నిరహ్నో వేళా, అను దిక్కుల నన్యపదార్థము నపుంసక మయినను స్త్రీలింగమయినను అహ్నాంతశబ్దములు పుంలింగములే యని కొందఱు.

క్ష్వేడభేదా

టీ. విషవిశేషవాచకములయిన సౌరాష్ట్రిక శౌక్లికేయాది శబ్దములు ॥పు॥, కాకోల కాలకూటాదిశబ్దములకు విశేషవిధి యున్నం దున నచ్చట నీ విధి ప్రవర్తింపదు.

రాత్రాన్తాః ప్రాగసఙ్ఖ్యకాః।

టీ. ప్రాగసఙ్ఖ్యకాః=సంఖ్యాపూర్వపదములుగాని, రాత్రాన్తాః= త్రాంతములయిన పూర్వరాత్ర అపరరాత్ర అర్ధరాత్రాది శబ్ద ు ॥పు॥ రాత్రాంతమయినను సమాహారమునందు 'అహో త్రమ్' అని కలదు. అతిరాత్రః అను దిక్కున నన్యపదార్థము లింగమయినను ॥పు॥ అని కొందఱు. సఙ్ఖ్యాపూర్వపదమయి ను గణరాత్రమ్, పఞ్చరాత్రమ్ అని ॥న॥

(శ్రీ)వేష్టా (ద్యాశ్చ) నిర్యాసా

టీ. (శ్రీ)వేష్ట - (శ్రీ)వాస - సరళద్రవ అనునవి మొదలయినవి, ్యసాః=మ్రానిబంక పేళ్లు ॥పు॥

అసన్నన్తా అబాధితాః॥ ౪౪౯॥

టీ. అబాధితాః = విశేషవిధులచేత బాధింపఁబడని, అస న్తాః – అఙ్గిరస్, పురోధస్ మొదలయిన యసంతములును, సుప ్, ప్లీహన్ మొదలయిన యన్నంతములును ॥పు॥, అబాధితాః ందున 'యశస్, పయస్, నామన్' అను దిక్కుల నీవిధి ప్రవ పదు.

కశేరు జతు వస్తూని హిత్వా తు రు విరామకాః।

టీ. కశేరుజతువస్తూని=కశేరు జతు వస్తు అను శబ్దములను, ్వా=విడిచి, తురువిరామకాః=తు అను వర్ణము నంతముగాఁగల ు సేతు మొదలైన శబ్దములును, రు అను వర్ణము నంతము ఁల చరు గురు మొదలైన శబ్దములును ॥పు॥, కశేరుజతువస్తు ులు ॥న॥ ఇది యుపలక్షణము గనుక దారు శ్మశ్రు కుస్తుమ్బురు ు శబ్దములును ॥న॥

కషణభమరోపాన్తా యద్య దన్తా అమీ అథ॥ ౪౫౦॥

పథనయసటోపాన్తా

టీ. క-ష-ణ-భ-మ-ర-ప-థ-న-య-స-ట ఈ ౧౨ వర్ణములు నుపాంతములుగాను అకారమంతముగాను గలిగిన శబ్దములు ॥పు॥, వరుసగా ఉ॥ అర్కః, స్ఫటికః, వృషః, నికషః, గణః, గుణః, కుమ్భః, కలభః, వ్యామః, గ్రామః, హారః, సారః, ధూపః, సూపః, అర్థః, శపథః, స్తనః, జనః, కులాయః, తన్తువాయః, రసః, దాసః, ఘటః, పటః ఇత్యాదులు.

గోత్రాఖ్యాశ్చరణాఽహ్వయాః।

టీ. గార్గ్యః, వాసిష్ఠః అనునవి మొదలైన గోత్రాపత్యమును జెప్పు పేళ్లును, కఠః, బహ్వృచః, ఛన్దోగః అనునవి మొదలయిన వేదశాఖాధ్యేతల పేళ్లును ॥పు॥

నామ్న్యకర్తరి భావేచ ఘఞజబ్నఙ్ఘాథుచః॥ ౭౫౧॥

టీ. నామ్ని=సంజ్ఞయందును, అకర్తరి=కర్తృవ్యతిరిక్త కారకమునందును, భావేచ=ధాత్వర్థమాత్రమునందును, యథాసంభవముగా విధింపఁబడిన ఘఞ్ అచ్ అప్ నఙ్ ణ ఘ అథుచ్ అనునీ యేడు ప్రత్యయము లంతముగాఁగల శబ్దములు విశేషవిధిలేనిచోట ॥పు॥, ఉ॥ సంజ్ఞయందు ఘఞ్ఞునకు పాదః, రోగః, వేశః. కర్తృవ్యతిరిక్తకారకమునందు ఘఞ్ఞునకు ప్రక్రియత ఇతి ప్రాకారః, ప్రసీదన్త్యస్మిన్నితి ప్రాసాదః, రజ్యతే అనేనేతి రాగః. భావార్థమునందు ఘఞ్ఞునకు త్యాగః, భోగః. అచ్ప్రత్యయమునకు నయః, జయః, చయః. అప్ప్రత్యయమునకు కరః, గరః, లవః. నఙ్ ప్రత్యయమునకు యజ్ఞః, యత్నః. ణ ప్రత్యయమునకు న్యాదః. ఘ ప్రత్యయమునకు ఉరశ్ఛదః, దన్తచ్ఛదః. అథుచ్ప్రత్యయమునకు వమథుః, వేపథుః ఇత్యాదులు.

ల్యుః కర్తరి

టీ. కర్తరి=కర్త్రర్థమునందు విధింపఁబడిన, ల్యుః=ల్యు ప్రత్యయాంతములైన, నన్దనః-రమణః-దహనః అనునవి మొదలయిన శబ్దములు ॥పు॥

ఇమని జ్వాభావే

టీ. భావే=భావార్థమునందు విధింపఁబడిన, ఇమనిచ్=ఇమనిచ్ప్రత్యయాంతములయిన ప్రథిమన్ అనునివి మొదలయిన శబ్దములు ॥పు॥

ఘో ఘో కిః ప్రాదితోఽన్యతః।

టీ. కః=భావార్థమునందు విధింపఁబడిన క ప్రత్యయాంతములయిన, ప్రస్థః-విఘ్నః-ఆఖూర్థః-శ్యేనోర్థః అనునవి మొదలయిన శబ్దములును, ప్రాదితః-ప్ర, పరా అనునవి మొదలయిన యుపసర్గలకంటె, అన్యతః = వేఱయిన సుబంతమును కర్మపదముగాఁగల, ఘోః = ఘు సంజ్ఞిక ధాతువుమీఁద నధికరణార్థమునందు విధింపఁబడిన, కిః = కి ప్రత్యయాంతములయిన అమ్బుధిః-ఇషుధిః అనునివి మొదలయిన శబ్దములు ॥పు॥

ద్వన్ద్వేఽశ్వబడబా వశ్వబడబానసమాహృతే॥ ౨౫౨॥

టీ. సమాహారవ్యతిరిక్తమయిన అశ్వబడబా అను ద్వంద్వసమాసరూపమయిన శబ్దము ॥పు॥, ఇచట "పూర్వవదశ్వబడబా" అను సూత్రమునందు ద్వివచనము వివక్షితము గాదని తెలియఁజేయుటకై అశ్వబడబాః అని బహువచనమును ప్రయోగించినాఁడు. సమాహారమునందు ॥న॥

కాన్తసూర్యేన్దుపర్యాయ పూర్వోఽయః పూర్వకోఽపిచ।

టీ. సూర్యపర్యాయశబ్దములును చంద్రపర్యాయశబ్దములును అయశ్శబ్దమును పూర్వములుగాఁగల కాంతశబ్దము ॥పు॥, ఉ॥ సూర్యకాన్తః, రవికాన్తః, ఇన్దుకాన్తః, చన్ద్రికాన్తః, అయస్కాన్తః. అపిచ అన్నందున లోహకాన్తశబ్దమును ॥పు॥ అని కొందఱు.

వటక శ్చానువాకశ్చ రల్లకశ్చ కుడఙ్గకః॥ ౨౫౩॥

పుఙ్ఖోన్యూఙ్ఖస్సముద్గశ్చ విటపట్టధటాః ఖటః।

కోట్టాఽరఘట్ట హట్టాశ్చ పిణ్డ గోణ్డ పిచణ్డవత్॥ ౪౫౪॥
గడుః కరణ్డో లగుడో వరణ్డశ్చ కిణో ఘుణః।
దృతి సీమన్త హరితో రోమన్థోద్గీథ బుద్బుదాః॥ ౪౫౫॥
కాసమర్దోఽర్బుదః కున్దః ఫేన స్తూపౌ సయూపకౌ।
ఆతపః క్షత్త్రియే నాభిః కణప క్షుర కేదరాః॥ ౪౫౬॥
పూర క్షురప్ర చుక్రాశ్చ గోల హిఙ్గుల పుద్గలాః।
వేతాళ మల్ల భల్లాశ్చ పురోడాశోఽపి పట్టిసః॥ ౪౫౭॥
కుల్మాషో రభస శ్చైవ సకటాహః పతద్గ్రహః।

టీ. వటకశబ్దము మొదలుకొని పతద్గ్రహశబ్దపర్యంతము లయిన శబ్దములన్నియు ॥పు॥, ఈ శబ్దములలోఁ గొన్నిటికి నర్థము— కుడఙ్గకః=పొద, న్యూఙ్ఖః=ఎడతెగక యుచ్చరించిన యాఱు ఓంకారములు, ఘటః=తక్కెడ, ఖటః=తృణవిశేషము, కోట్టః=దుర్గవిశేషము, ఆరఘట్టః=దొడ్డబావి, హట్టః=అంగడివీథి, గోణ్డః=దేశవిశేషము, వరణ్డః=ముఖరోగము, దృతిః=తోలుతిత్తి, ఉద్గీథః=సామవేదప్రణవము, కాసమర్దః=కసింద, స్తూపః=మన్ను మొదలయినవాని దిన్నె, కణపః=ఆయుధవిశేషము, కేదరః=వృక్షవిశేషము, పశువిశేషమును, పూరః=ప్రవాహము, క్షురప్రః=శరవిశేషము, చుక్రః=పుల్లప్రబ్బలి, గోళః = వర్తులాకారమైన మృత్పిండము మొదలగునవి, ఇంద్రియాధారావయవ విశేషమును, విధవాపుత్త్రుఁడును, హిఙ్గులః=ఇంగిలీకము, పుద్గలః=జీవుఁడు, పరమాణువును, కుల్మాషః=అర్ధపక్వములైన ముద్గగోధూమాదులు, రభసః = త్వర, కటాహః=బహుద్రవ్యాధారమైన మృణ్మయాది భాండవిశేషము, పతద్గ్రహః=తమ్మపడిగ. తక్కినవానియర్థంబు లూహ్యంబులు.

ఇతి పుంలిఙ్గశేషః.

నపుంసకేఽన్యత్

టీ. అన్యత్ = స్త్రీలింగ పుంలింగములకంటె వేఱయిన, ముందు స్పు శబ్దరూపమంతయు, నపుంసకే = నపుంసకమున వర్తించును, హీనేఽన్యచ్చ అను పాఠమున నిదియ యర్థము.

ఖారణ్య పర్ణశ్వభ్రహిమోదకమ్॥ ౪౫౮॥

శీతోష్ణ మాంస రుధిర ముఖాక్షి ద్రవిణం బలమ్।

ఫలహేమశుల్బలోహం సుఖదుఃఖ శుభాశుభమ్॥ ౪౫౯॥

జలపుష్పాణి లవణం వ్యఞ్జనా న్యనులేపనమ్।

టీ. ఖ = ఆకాశమును, ఇంద్రియమును. తక్కిన శబ్దముల ర్థము సుబోధ్యము. ఈ యాకాశాదివస్తువుల పేళ్లను సంభవించిన ్కన వీని విశేషముల పేళ్లను విశేషవిధి బాధితములు కానివి ॥న॥

[భయామృత శకృద్వస్త్ర చాపాభరణ లాఞ్ఛనమ్॥ ౪౬౦॥

దార్వౌషధమృధాపత్య హ్రద యోదర కాకుదమ్।

పత్తనాజిర శృఙ్గార్మ ద్వారబర్హోడు మానసమ్॥ ౪౬౧॥

ధ్వాన్తంచా

టీ. ఈ ౨ శ్లోకము లధికములని కొందఱు చెప్పిరి. ఇందు ము-భయము మొదలైన ౨౩ వస్తువుల పేళ్లు విశేషవిధిచే బాధిం ుడనివి ॥న॥

ఽవ్యక్తలిఙ్గస్య భణితౌ యత్ప్రయుజ్యతే।]

టీ. అవ్యక్తలిఙ్గస్య = స్త్రీయనిగాని పురుషుఁడనిగాని యెఱుఁగఁ ని వస్తువుయొక్క, భణితౌ = చెప్పుటయందు, యత్ప్రయుజ్యతే = బ్దము ప్రయోగింపఁబడుచున్నదో అది ॥న॥ ఇందుకు "స్త్రీ వా ంనాప్యకింతస్య జాతం తదప్రాహిపణ్డిత" అని ॥ఉ॥

కోట్యాశ్శతాదిసఙ్ఖ్యాఽన్యా

టీ. కోట్యాః = కోటిశబ్దముకంటె, అన్యా = వేఱైన, శతాది సఙ్ఖ్యా=శతసహస్రాది సంఖ్యావాచకములు ॥న॥, కోటిశబ్దము ॥సీ॥

వా లక్షా నియుతం చ తత్ ॥ ౨౬౨॥

టీ. లక్షా=లక్షశబ్దము, వా=వికల్పముగా ॥న॥, పక్షమునందు సీ॥, తత్=ఆ లక్షయే, నియుతమ్=నియుత మనిపించుకొనును.

ద్వ్యచ్కం మసిసుసన్నన్తం

టీ. ద్వ్యచ్కమ్=రెండచ్చులుగలిగిన, అసిసుసన్నన్తమ్—అస్, ఇస్, ఉస్, అన్ అనునివి యంతముగాఁగల శబ్దములు ॥న॥, ఉ॥ అసంతమునకు యశః, పయః. ఇసంతమునకు సర్పిః, హవిః. ఉసంతమునకు వపుః, ధనుః. అన్నంతమునకు నామ, రోమ ఇత్యాదులు.

య దనాన్త మకర్తరి।

టీ. అకర్తరి = కర్త్రర్థ వ్యతిరిక్తము లయిన కరణాధికరణ భావాద్యర్థములయందు విధింపఁబడిన ల్యుట్ప్రత్యయము మొదలయిన ప్రత్యయములకు నాదేశమగు, అనాన్తంయత్=అన అనునది యంతముగాఁగల శబ్దములు ॥న॥, కరణార్థమునందు, సాధ్యతే అనేనేతి సాధనమ్, అధికరణార్థమునందు, అధిక్రియతే అస్మిన్నితి అధికరణమ్, భావార్థమునందు, పచనమ్ ఇత్యాదులు.

త్రాన్తం సలోపధం శిష్టం

టీ. త్రాన్తమ్ = త్ర అను నక్షరము అంతముగాఁగల పత్ర గాత్రకళత్రాదిశబ్దములును, సలోపధమ్=లకారోపధములైన కుల ఫల బలాదిశబ్దములును, శిష్టమ్ = విశేషవిధిబాధితములు గానివి ॥న॥, కొందఱు సలోపధమను దానికి సకారోపధములును లకారోపధములును నని యర్థము చెప్పి యవస బిసాదులును ॥న॥ అందురు. కొందఱు 'త్రాన్తంసనోపధం' అని పాఠము చెప్పి కేవలత్రాంతములైన పాత్ర కళత్రాదులును సకారోపధములై త్రాంతములైన వస్త్రశస్త్రాదులును నకారోపధములై త్రాంతములైన ఆన్త్రతన్త్రాదులును ॥న॥ అందురు.

రాత్రం ప్రాక్సఙ్ఖ్యయాఽన్వితమ్॥ ४८३॥

టీ॥ సఙ్ఖ్యయాప్రాక్ = సంఖ్యావాచక మయిన పూర్వపద ముతో, అన్వితమ్=కూడిన, రాత్రమ్ = రాత్రశబ్దము, ॥న॥ ఉ॥ గణ రాత్రమ్, త్రిరాత్రమ్ ఇత్యాదులు.

పాత్రాద్యదన్తై రేకార్థో ద్విగు ర్లక్ష్యానుసారతః।

టీ॥ పాత్రాద్యదన్తైః = పాత్రశబ్దము మొదలుగాఁగల అకారాంతములయిన యుత్తరపదములతోఁ గూడినదై, ఏకార్థః = సమాహారార్థమునందు వర్తించిన, ద్విగుః = ద్విగుసమాసము, లక్ష్యానుసారతః = ప్రయోగానుసారమువలన, ॥న॥ ఉ॥ పఞ్చపాత్రమ్, త్రిభువనమ్, చతుర్యుగమ్ ఇత్యాదులు.

ద్వన్ద్వైకత్వావ్యయీభావౌ

టీ. ద్వన్ద్వైకత్వ = సమాహారార్థమునందు వర్తించిన ద్వంద్వసమాసమును, అవ్యయీభావౌ = అవ్యయీభావసమాసమును, ॥న॥ ఉ॥ సమాహారద్వంద్వమునకు పాణిపాదమ్, అశ్వబలీవర్దమ్. అవ్యయీభావమునకు ఉపకుమ్భమ్, యథావిధి.

పథ స్సఙ్ఖ్యాఽవ్యయా త్పరః॥ ४८४॥

టీ. సఙ్ఖ్యా=సంఖ్యనుజెప్పు శబ్దములు, అవ్యయాత్ =అవ్యయపదములు వీనికంటె, పరః = పరమై కృతసమాసాంతమయిన, పథః=పథశబ్దము విశేషవిధిబాధితము గానిది, ॥న॥ ఉ॥ సంఖ్యాపూర్వకమునకు త్రిపథమ్, చతుష్పథమ్. అవ్యయపూర్వకమునకు విపథమ్, సుపథమ్.

షష్ఠ్యా శ్ఛాయా బహూనాంచే ద్విచ్ఛాయం

టీ. షష్ఠ్యాః అను నీపదము 'కన్థోశీనరనామసు' అనుపర్యంతమనువర్తించును. షష్ఠ్యాః=షష్ఠ్యంతముకంటెఁ బరమైన, ఛాయా=ఛాయా శబ్దమంతముగాఁగల తత్పురుషసమాసము, బహూనాం

చేత్ = ఆఛాయ బహువస్తువుల సంబంధియైన ॥న॥, విచ్ఛాయమ్ అనునది యుదాహరణము. వీనాం పక్షిణాం ఛాయా విచ్ఛాయమ్ అని విగ్రహము.

సంహతౌ సభా ।
శాలార్థాఽపిపరా రాజాఽమనుష్యార్థా దరాజకాత్ ॥ ౪౬౭॥
దాసీసభం నృపసభం రక్షస్సభ మిమాదిశః ।

టీ. షష్ఠ్యంతముకంటెం బరమయిన, సంహతౌ = సమూహార్థమునందు వర్తించిన, సభా=సభాశబ్ద మంతముగాఁగల తత్పురుష సమాసము ॥న॥, షష్ఠ్యంతములయి, అరాజకాత్ = రాజశబ్దవ్యతిరిక్తములైన, రాజాఽమనుష్యార్థాత్ = రాజపర్యాయములకంటెను రక్షఃపిశాచాది వాచకముల కంటెను, పరా=పరమై, శాలార్థాఽపి= శాలార్థకమునైన, సభా = సభా శబ్దమంతముగాఁగల తత్పురుష సమాసమును ॥న॥, దాసీసభ మనునది మొదలు 3 ను క్రమముగా నుదాహరణములు. ఇమాదిశః అన్నందున నీలాగే యుదాహరణాంతరములు తెలియవలెను.

ఉపజ్ఞోపక్రమాన్తశ్చ తదాదిత్వ ప్రకాశనే॥ ౪౬౮॥
కోపజ్ఞ కోపక్రమాఽది

టీ. ఉపజ్ఞోపక్రమాన్తః = ఒకరుచెప్పకయే తనచేత నెఱుఁగబడిన వస్తువు ఉపజ్ఞా అనఁబడును. ఒకరు చెప్పకయే తనచేత నారంభింపఁబడిన వస్తువు ఉపక్రమః అనఁబడును. ఇట్టి యుపజ్ఞోపక్రమ శబ్దము లంతములుగాఁగల షష్ఠీతత్పురుషసమాసములు, తదాదిత్వ ప్రకాశనే=ఆయుపజ్ఞోపక్రమములకు మొదలు తోఁచునపుడు ॥న॥, ఉ॥ కోపజ్ఞమ్, కోపక్రమమ్. ఇచట కస్య ఉపజ్ఞా కోపజ్ఞమ్, కస్య ఉపక్రమః కోపక్రమమ్ అని విగ్రహములు. ఇందుకు క అనఁగా బ్రహ్మ - అతనిచేత నొకరుచెప్పకయే మొదట నెఱుఁగఁబడినది యనియు, నతనిచేతనే యొకరుచెప్పకయే మొదట నారంభింపఁబడినది యనియు నర్థము. ఆ రెంటికిని వరుసగా వేదమును సర్గమును

)శేష్యములు. ఆదిశబ్దముచేత ప్రాచేతసోపజ్ఞం రామాయణమ్)త్యాదులు తెలియవలెను.

కన్థోశీనర నామసు।

టీ. ఉశీనర = ఉశీనరదేశమునందలి, నామసు = సంజ్ఞవిషయ ౦యినపుడు, కన్థా=కన్థాశబ్ద మంతముగాఁగల షష్ఠీతత్పురుషసమా ము ॥న॥, సౌశమీనాం కన్థా సౌశమికన్థమ్, ఆహ్వారకన్థమ్ ఇత్యా ౦ లుదాహరణములు.

భావే న ణ క చిద్భ్యోఽన్యే సమూహే భావకర్మణోః॥
అదన్తప్రత్యయాః

టీ. నణకచిద్భ్యః = నప్రత్యయ ణప్రత్యయ కప్రత్యయ కారే త్ప్రత్యయములకంటె, అన్యే=ఇతరములైన, భావే=ధాత్వ ముునందు విధింపఁబడిన కృత్ప్రత్యయములు, సమూహే = సమూ ర్థమునందును, భావ కర్మణోః = భావకర్మార్థములయందును విధిం బడిన, అదన్తప్రత్యయాః = అకారాంత తద్ధితప్రత్యయములును తముగాఁగల శబ్దములు ॥న॥, ఉ॥ కృత్ప్రత్యయములకు భావా ునందు వస్తవ్యమ్, ఇచట తవ్యప్రత్యయము. జేయమ్, ఇచట త్. బ్రహ్మభూయమ్, ఇచట క్యప్. సాంరావిణంవర్తతే, ఇచట ుణ్, అకారాంత తద్ధితములకు సమూహార్థమునందు, భిక్షాణాం మూహో భైక్షమ్. గార్భిణమ్, యౌవతమ్, ఇచట అణ్. భావ ర్మార్థములయందు శుక్లస్యభావః కర్మవాశౌక్ల్యమ్, బ్రాహ్మణ్యమ్, ట ష్యఞ్, యత్నః, నాద్యః, ఆఖూత్థః, జయః, ఇవి మొదలయిన కచిత్ప్రత్యయాంతములు ॥పు॥

పుణ్యసుదినాభ్యాం త్వహః పరః।

టీ. పుణ్యసుదినాభ్యామ్=పుణ్యసుదినశబ్దములకంటె, పరః= మైయుండు కృతసమాసాంతమైన, అహః = అహశ్శబ్దము ॥న॥, పుణ్యాహమ్, సుదినాహమ్. ఇచట సుదినశబ్దము శోభనమాత్ర చకము.

క్రియాఽవ్యయానాం భేదకా న్యేకత్వే

టీ. క్రియాఽవ్యయానామ్=క్రియలకును అవ్యయములకును, భేదకాని=విశేషములయిన శబ్దములు ॥న॥, అవి ఏకత్వేఽపి అన్నం దున నేకవచనాంతములును, ఉ॥ క్రియావిశేషణములకు మన్దం పచతి, మృదుపచతి. అవ్యయవిశేషణములకు శ్వశ్శోభనం, శ్వోర మణీయమ్.

ఇకను గొన్ని నపుంసకములను స్వరూపముచేఁ జెప్పుచున్నాఁడు.

ఉక్థతోటకే॥ ౪౬౭॥
చోచం బర్హం గృహస్థూణం తిరీటం మర్మయోజనమ్।
రాజసూయం వాజపేయం గద్యపద్యే కవేః కృతౌ॥ ౪౬౮॥
మాణిక్య భాష్య సిన్దూర చీర చీవర పఞ్జరమ్।
లోకాయతం హరితాలం విదలం స్థాల బాహ్లికమ్॥ ౪౭౦॥

టీ. ఉక్థశబ్దము **మొదలు** బాహ్లికశబ్దపర్యంతమైన శబ్దములు ॥న॥, వీనిలోఁ గొన్నిటి కర్థములు—ఉక్థమ్=సామవిశేషము, తోటకమ్=వృత్తవిశేషము, చోచమ్=తాటిపండు, తిరీటమ్=చుట్టుటు, లోకాయతమ్ = చార్వాకశాస్త్రము, విదలమ్ = దాడిమవిత్తులు, పెసలు మొదలైనవాని బేడలని కొందఱు, స్థాలమ్=భోజనపాత్రము.

ఇతి నపుంసకలిఙ్గశేషః.

పున్నపుంసకయోః శేషోఽ

టీ. ఇది స్త్రీపుంసాధికారమువలె ననువర్తించును, శేషః= పున్నపుంసక వివరణములయందుఁ జెప్పబడు అర్ధర్చాదిశబ్దములు॥పు్న॥

ఽర్ధర్చ పిణ్యాక కణ్టకాః।
మోదక స్తణ్డక ష్టఙ్క శ్శాటకః ఖర్వటోఽర్బుదః॥ ౪౭౧॥
పాతకోద్యోగచరక తమాలామలకా నడః।

కుష్ఠం ముణ్డం శీధు పుస్తం క్ష్వేడితం క్షేమ కుట్టిమమ్॥ ౪౭౨॥
సఙ్గమం శతమానార్మ శమ్బ లావ్యయ తాణ్డవమ్।
కవికం కన్దకార్పాసం పారావారం యుగన్ధరమ్॥ ౪౭౩॥
పూయం ప్రగ్రీవ పాత్రీవే యూషం చమస చిక్కసే।

టీ. ఇందులోఁ గొన్నిటి కర్థము-అర్ధర్చః = ఋక్కులోసగము, ...ః=భూషణము (పా) దణ్డకః, శాటకః=అల్పవస్త్రము, ఖర్వటః= ...మశతమధ్యమునందుండు ప్రధానగ్రామము (ప) ఉపగ్రామము కంటకావృత గ్రామము (పా) కర్పటః = చిన్నపంచ, చరకః = ...గ్రంథము, పుస్తమ్ = పూయుట మొదలయినక్రియ, పుస్తక ... (పా) బుస్తమ్ = మాంసవిశేషము, శతమానమ్ = పలిమోఁడు ..., తూమెఁడు ధాన్యము మొదలయినవి యని కొందఱు, అర్మ = ...రోగము, నకారాంతము, అకారాంతమని కొందఱు, శమ్బలమ్ = ...ము, అవ్యయమ్=అవ్యయశబ్దములు, కవికమ్ (పా) కవియమ్ కవీయమ్ = కళ్లెము, యుగన్ధరమ్ = రథము నొగలు, పర్వత మని కొందఱు, పూయమ్ = చీము, ప్రగ్రీవమ్ = కిటికి, మదన ...ని కొందఱు, పాత్రీవమ్=యజ్ఞోపకరణము, యూషమ్= పెసలు ...లయినదానికట్టు, చమసమ్ = యజ్ఞపాత్రము, చిక్కసమ్ = ...దుల పిష్టము.

అర్ధర్చాదౌ ఘృతాదీనాంపుంస్త్వం యద్వైదికం ధ్రువమ్॥
తన్నోక్త మిహ లోకేఽపి తచ్చేద స్త్యస్తు శేషవత్।

టీ. అర్ధర్చాదౌ = అర్ధర్చాదిగణమునందు, ఘృతాదీనామ్ = ...రాదిశబ్దములకు, యత్ పుంస్త్వమ్ = ఏ లింగము చెప్పఁ... అది ధ్రువమ్=నిశ్చయముగా, వైదికమ్= వేదసిద్ధము, తత్ = ఇహ = ఇక్కడ, నోక్తమ్ = చెప్పఁబడలేదు, లోకేఽపి = ...నందును, తత్ =ఆ పుంలింగప్రయోగము, అస్తిచేత్ = కలిగిన శేషవదస్తు= శేషమువలె నగును. అనగా 'శేషం తు జ్ఞేయం ...యోగతః' అని ముందు జెప్పుచున్నాఁడు; అక్కడ శేష ... నీశాస్త్రమునందుఁ దాను జెప్పని నామలింగనిర్ణయములు

ఏలాగున శిష్టప్రయోగమువలనఁ దెలియఁదగినవో యాలాగున నిక్కడను తెలియవలెనని యర్థము.

ఇతి పున్నపుంసకలిఙ్గశేషః

స్త్రీపుంసయోః

టీ. ఇది స్త్రీనపుంసకాధికారమువరకు కనువర్తించును.

అపత్యాన్తాః

టీ. అపత్య=అపత్యార్థమునందు విధింపఁబడిన అణ్ ఇఞ్ యఞ్ మొదలయిన ప్రత్యయములు, అన్తాః = అంతముగాఁగల శబ్దములు ప్స॥ ఉ॥ ఔపగవః, ఔపగవీ; దాక్షిః, దాక్షీ; గార్గ్యః, గార్గీ.

ద్విచతుష్షట్పదోరగాః॥ ౪౭౫॥

జాతిభేదాః

టీ. ద్విచతుష్షట్పద = ద్విచతుష్షట్పదజాతులఁజెప్పు శబ్దములును, ఉరగాః = సర్పవాచకశబ్దములును ప్స॥ ఉ॥ ద్విపదజాతికి-పురుషః, పురుషీ; కుక్కుటః, కుక్కుటీ, చతుష్పదజాతికి-మృగః, మృగీ, షట్పదజాతికి-భ్రమరః, భ్రమరీ, సర్పవాచకములకు-ఉరగః, ఉరగీ, ద్విపదజాతు లుపలక్షణము కనుక, మత్స్యః, మత్సీ ఇత్యాదులును ప్స॥

పుమాఖ్యాశ్చ స్త్రీయోగై స్సహ

టీ. పుమాఖ్యాః=పురుషవాచకము లయిన ప్రష్ఠగోపాలగణకాది శబ్దములు, స్త్రీయోగైస్సహ=పురుషసంబంధమువలన స్త్రీలను జెప్పు ప్రష్ఠీ గోపాలీ గణకీ ఇత్యాదిశబ్దములతోడ ప్స॥ ఇచట మరియొక వ్యాఖ్యానము స్త్రీ=స్త్రీవ్యక్తి, యోగైః = పురుష సంబంధములచేత, పుమాఖ్యాః=ప్రష్ఠగోపాలాది పురుషనామములను పొందునని. ఈ ౨ వ్యాఖ్యానములయందును ప్రష్ఠగోపాలాది ప్రాతిపదికములు పురుషులను స్త్రీలను జెప్పి ద్విలింగము లౌననుట. రెండవ వ్యాఖ్యానమునందు 'సహ' అను పదము ముందటి మల్లకపథముతోఁ జేరుచున్నది.

మల్లకః।
యోని ర్వరాటక స్స్వాతిర్వర్ణకో ఝాటలో మనుః॥
మూషా సృపాటీ కర్కన్ధూ ర్యష్టి శ్శాటిః కటీ కుటీ।

టీ. మల్లకశబ్దము మొదలు కుటీశబ్దము పర్యంతము లయిన
ములు ప్స॥ ఇందులోఁ గొన్నిటికి నర్థము - మల్లకః = ప్రమిద,
కః=నీలి మొదలయిన వన్నెలు. (పా) వల్లకః=వీణె, ఝాటలః=
ర్కపుచెట్టు, ఇయంమనుః = మనువు పెండ్లాము (పా) ఇయం
ః = తపస్విని, సృపాటీ = పరిమాణ విశేషము, నదీవిశేషమును,
= గుడిసె.

ఇతి స్త్రీపుంలిఙ్గ శేషః

స్త్రీనపుంసకయోః
టీ. ఈపదము త్రిలింగాధికారమువర కనువర్తించును.
భావక్రియయోష్ష్యఞ్ క్వచిచ్చవుఞ్॥ ౪౭౭॥
ఔచిత్య మౌచితీ మైత్య్రం మైత్రీ వుఞ్ ప్రాగుదాహృతః।

టీ. భావక్రియయోః = భావార్థకర్మార్థములయందు విధింపఁ
ష్యఞ్ =ష్యఞ్ప్రత్యయాంతములును, వుఞ్ =వుఞ్ప్రత్యయాం
ును, క్వచిత్ =ఒకానొకదిక్కున స్న॥. ష్యఞ్ప్రత్యయాంతము
ఉదాహరణములు. ఔచిత్యమ్, ఔచితీ; మైత్య్రమ్, మైత్రీ,
ఇది దిక్ప్రదర్శనము కనుక వైదగ్ధ్యమ్, వైదగ్ధీ; ఆను
మ్, ఆనుపూర్వీ ఇవి మొదలయినవి తెలియవలెను. క్వచిచ్చ
నన బ్రాహ్మ్యమ్, దార్ఢ్యమ్, శౌక్ల్యమ్, మొదలయినవి నపుం
లేను. వుఞ్ = వుఞ్ప్రత్యయాంతములు, ప్రాక్ =మునుపే,
మనుష్యవర్గాదులయందు, ఉదాహృతః=చెప్పఁబడియున్నవి.
ట్లన, చోరికా ఆహోపురుషికా వార్ధకమ్ అని క్వచిచ్చ
ంన వుఞ్ ప్రత్యయాంతములు కొన్ని స్త్రీలింగములే కొన్ని
లింగములే కొన్ని రెండులింగములును కాఁబట్టి ప్రయోగ
న తెలిసికొనఁ దగినది.

షష్ఠ్యన్తప్రాక్పదా స్సేనా ఛాయా శాలా సురా నిశాః॥
స్యుర్వా నృసేనం శ్వనిశం గోశాల మితరేచదిక్।

టీ. షష్ఠ్యంతపూర్వపదముగాఁ గల సేనా ఛాయా సురా నిశా శబ్దములు స్న॥, స్యుః = ఔను, నృసేనమిత్యాద్యుదాహరణములు. ఇతరేచ అన్నందున వృక్షచ్ఛాయమ్, యవ అనునవియుఁ దెలియవలెను. ఇచట వా అన్నందున నృసేనా, చ్ఛాయా, గోశాలా-యవసురా-శ్వనిశా అని స్త్రీలింగోదాములును తెలియవలెను. శ్వనిశ మనఁగా కృష్ణచతుర్దశి.

ఆబన్నన్తోత్తరపదో ద్విగు శ్చాపుంసినశ్చ లుప్॥
త్రిఖట్వంచ త్రిఖట్వీచ త్రితక్షంచ త్రితక్ష్యపి।

టీ. ఆబన్నన్తం=ఆబంతమును అన్నంతమును, ఉత్తః ఉత్తరపదముగాఁగల, ద్విగుశ్చ=ద్విగుసమాసము, అపుంసినశ్చ అనఁగా అన్నంతనకారములకు లోపము వచ్చునని యర్థము త్రిఖట్వమ్, త్రిఖట్వీ మొదలయినవి.

ఇతి స్త్రీనపుంసకశేషః.

త్రిషు పాత్రీ పుటీ పేటీ వాటీ కువల దాడిమాః॥

టీ. పాత్రీశబ్దము మొదలాఱుశబ్దములు మూఁడు లియందు వర్తించును.

ఇతి త్రిలిఙ్గశేషః.

పరలిఙ్గం స్వప్రధానే ద్వన్ద్వే తత్పురుషేఽపిచ।

టీ. స్వప్రధానే ద్వన్ద్వే=ఇతరేతర యోగద్వంద్వముః తత్పురుషేఽపిచ=తత్పురుష సమాసమునందును, పరలిఙ్గ పదముయొక్క లింగము వచ్చును, ॥ఉ॥ ఇతరేతర యోగద్వనకు ఉ॥ కుక్కుటమయూర్యౌ, మయూరీకుక్కుటౌ; తత్పురుష అర్ధపిప్పలీ, కరకిసలయమ్.

ఇతి పరవల్లిఙ్గశేషః.

అర్థాన్తాః ప్రాద్యలం ప్రాప్తాఽపన్న పూర్వాః పరోపగాః॥

టీ. అర్థాన్తాః = అర్థశబ్దమంతముగాఁగల సమాసములును, ప్రాద్యలంప్రాప్తాఽపన్నపూర్వాః = ప్రాద్యుపసర్గలును అలంశబ్దమును ప్రాప్తశబ్దమును ఆపన్నశబ్దమును పూర్వముగాఁగల సమాసములును, తత్పురుషము లయినవను, పరోపగాః=విశేష్యలింగము గలవి, అర్థాంతములకు॥ఉ॥ బ్రాహ్మణాయాయమ్, బ్రాహ్మణార్థస్సూపః, బ్రాహ్మణార్థా యవాగూః, బ్రాహ్మణార్థం పయః. ప్రాదులకు ॥ఉ॥ అతిక్రాన్తః ఖట్వామ్=అతిఖట్వః పురుషః, అతిఖట్వా స్త్రీ, అతిఖట్వం కులమ్ ఇత్యాదులు. అలంపూర్వమునకు ॥ఉ॥ అలంజీవికాయై అలంజీవికః, అలంజీవికా, అలంజీవికమ్; ఈలాగున ప్రాప్తజీవికః, ఆపన్నజీవికః అనునవియు.

తద్ధితార్థే ద్విగుః

టీ. తద్ధితార్థే=తద్ధితార్థమునందు విధింపఁబడిన, ద్విగుః=ద్విగు సమాసము విశేష్యలింగముగలది. ॥ఉ॥ పఞ్చసుకపాలేషు సంస్కృతః పఞ్చకపాలః పురోడాశః, పఞ్చకపాలా యవాగూః, పఞ్చకపాలం హవిః.

సఙ్ఖ్యా సర్వనామ తదన్తకాః।

టీ. సఙ్ఖ్యా=సంఖ్యావాచకశబ్దములు, సర్వనామ=సర్వనామ శబ్దములును, తదన్తకాః=అవి యంతముగాఁగల శబ్దములును, విశేష విధిలేనివి విశేష్యలింగముగలవి, ॥ఉ॥ సంఖ్యావాచకములకు – ఏకః పురుషః, ఏకా స్త్రీ, ఏకం కులమ్ ఇత్యాదులు. సర్వనామములకు – సర్వః, సర్వా, సర్వమ్ ఇత్యాదులు. సంఖ్యాంతములకు – పరమైకః, పరమైకా, పరమైకమ్ ఇత్యాదులు. సర్వనామాంతములకు – పరమ సర్వః, పరమసర్వా, పరమసర్వమ్ ఇత్యాదులు.

బహువ్రీహి రదిఙ్నామ్నా మున్నేయం త దుదాహృతమ్॥

టీ. అదిఙ్నామ్నామ్ = దిగ్వాచకశబ్దములకంటె వేఱయినశబ్ద ములకు వచ్చిన, బహువ్రీహిః = బహువ్రీహిసమాసము విశేష్య

లింగము గలదియౌను, తదుదాహృతమ్ = దానికి నుదాహరణ:
ఉన్నేయమ్=ఊహింపఁదగినది. ఎట్లనఁగా, చిత్రా పటా యస్య చి
పటః పురుషః, చిత్రపటా స్త్రీ, చిత్రపటం కులమ్ ఇత్యాదులు.

గుణ ద్రవ్య క్రియా యోగోపాధయః పరగామినః।

టీ. గుణ=గుణమును, ద్రవ్య=ద్రవ్యమును, క్రియా=క్రి
యును, యోగోపాధయః = ప్రవృత్తినిమిత్తముగాఁగల శబ్దము
పరగామినః=విశేష్యలింగము గలవి, ॥ఉ॥ గుణోపాధులకు – శ
శాటిః, శుక్లః పటః, శుక్లం వస్త్రమ్; ద్రవ్యోపాధులకు–దణ్డీ పురు
దణ్డినీ స్త్రీ, దణ్డికులమ్. క్రియోపాధులకు–పాచకః పురుషః, పా
స్త్రీ, పాచకం కులమ్ ఇత్యాదులు.

కృతః కర్తర్యసంజ్ఞాయాం

టీ. అసంజ్ఞాయామ్=సంజ్ఞావ్యతిరిక్తమయిన, కర్తరి=కర్త్ర
నందు విధింపఁబడిన, కృతః=కృత్ప్రత్యయాంతశబ్దములు విశేష్య
ములు గలవి. ఉ॥ కర్తా, కర్త్రీ, కర్తృ; కుమ్భకారః, కుమ్భకారీ, కు
కారమ్ ఇత్యాదులు. సంజ్ఞయందు సింహః, వ్యాఘ్రః అని ॥ష

కృత్యాః కర్తరి కర్మణి॥ ౪

టీ. కర్తరి=కర్త్రర్థమునందును, కర్మణి = కర్మార్థమునం
విధింపఁబడిన, కృత్యాః=కృత్యప్రత్యయము లంతముగాఁగల శబ్ద
విశేష్యలింగములు గలవి, ॥ఉ॥ కర్త్రర్థమునందు – భవ్యస్తరుః, భ
లతా, భవ్యం ఫలమ్; కర్మార్థమునందు – వక్తవ్యః, వక్త
వక్తవ్యమ్; భావార్థమునందు – స్థాతవ్యమ్ అని ॥న॥

అణాద్యన్తాస్తేనరక్తాద్యర్థే నానార్థభేదకాః।

టీ. తేనరక్తాద్యర్థే=దానిచేత నిది చాయవేయఁబడినది
నది మొదలైన యర్థములయందు విధింపఁబడిన, అణాద్యన్తాః=అ
త్యయము మొదలైన తద్ధితప్రత్యయము లంతముగాఁగల శబ్దమ
నానార్థభేదకాః=నానార్థములకు విశేషణములై విశేష్యలింగము
యౌను. ఉ॥ కుసుమ్భేనరక్తః కౌసుమ్భః పటః, కౌసుమ్భా శ

కౌసుమ్భం వస్త్రమ్, ఇన్ద్రో దేవతాఽస్య ఐన్ద్రః పురోడాశః, ఐన్ద్రీ ఋక్, ఐన్ద్రం హవిః. కొందఱు "నానార్థభేదకాః" అనునది ప్రత్యేకముచేసి నానార్థవాచకములైన శబ్దములు విశేష్యలింగములు గలవియౌనని యర్థముచెప్పి యందులకు నుదాహరణములుగ శివో రుద్రః, శివా గౌరీ, శివం భద్రమ్ అని చెప్పుదురు.

ఇతి వాచ్యలిఙ్గశేషః.

షట్సంజ్ఞకా స్త్రిషు సమా యుష్మ దస్మ త్తి ఙవ్యయమ్॥

టీ. షట్సంజ్ఞకాః = షట్సంజ్ఞ శబ్దములును, యుష్మత్ = యుష్మచ్ఛబ్దమును, అస్మత్ = అస్మచ్ఛబ్దమును, తిఙ్ = తిఙంతములును, అవ్యయమ్ = అవ్యయమును, త్రిషుసమాః = మూఁడులింగములయందు నేకరూపములై యుండును. షట్సంజ్ఞము లనఁగా షకారాంత నకారాంత సంఖ్యావాచకములును, కతిశబ్దములును. ॥ఉ॥ షకారాంతసంఖ్యకు – షడిమే, షడిమాః, షడిమాని; నకారాన్తసంఖ్యకు – పఞ్చప్రాణాః, పఞ్చస్త్రియః, పఞ్చఇన్ద్రియాణి; కతిశబ్దమునకు – కతిపురుషాః, కతిస్త్రియః, కతికులాని; యుష్మచ్ఛబ్దమునకు – త్వంపుమాన్, త్వంస్త్రీ, త్వంనపుంసకమ్; అస్మచ్ఛబ్దమునకు – అహంపుమాన్, అహంస్త్రీ, అహంనపుంసకమ్; తిఙన్తమునకు – పచతిపుమాన్, పచతిస్త్రీ, పచతి నపుంసకమ్; అవ్యయమునకు – ఉచ్చైర్గిరిః, ఉచ్చైశ్శాలా, ఉచ్చైర్గృహమ్.

ఇత్యలిఙ్గప్రకరణమ్.

పరం విరోధే

టీ. విరోధే = విరోధమనఁగా నన్యత్ర చరితార్థములైన రెండు లక్షణము లేక యుదాహరణమందు ప్రాప్తించుట. అట్టి విరోధము లింగాదిసంగ్రహవర్గయందుఁ జెప్పిన లక్షణములకు సంభవించినచోట, పరమ్ = పరమైన లక్షణముచేత విధింపఁబడు లింగమే నిర్ణయింపఁదగినది. అది యెట్లన, అసురపర్యాయములు పుంలింగము

లని పుంలింగశేషమునందుఁ జెప్పిన లక్షణము రాక్షసాదిశబ్ద యందుఁ జరితార్థము. అసంతములు నపుంసకము లని నపుంసక శేషమందుఁ జెప్పిన లక్షణము యశశ్శబ్దాదులయందుఁ జరితార్థ ఈ రెండులక్షణములును రక్షశ్శబ్దమందు ప్రాప్తములయ్యెను గ నిచట పరమైన ద్వ్యచ్కమసిసుసన్నంత మను లక్షణముచే విధ బడిన నపుంసకలింగమే నిర్ణయింపఁదగినది. ఈలాగున నక్కడక నూహించునది.

శేషంతు జ్ఞేయం శిష్టప్రయోగతః।

టీ. శేషమ్=ఈ శాస్త్రమునందుఁ జెప్పబడని నామముః లింగములును, శిష్టప్రయోగతః = మహాకవి ప్రయోగముచ జ్ఞేయమ్=తెలియఁదగినది.

ఇతి లిఙ్గాదిసఙ్గ్రహవర్గః.

ఇ త్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే।
తృతీయకాణ్డ స్సామాన్య స్సాఙ్గఏవ సమర్థితః॥

టీ. ఇతి=పూర్వోక్తమైన, నామలిఙ్గానుశాసనే=నామలిం శాసన మను, అమరసింహకృతౌ=అమరసింహునియొక్క గ్రం నందు, తృతీయః=మూఁడవదయిన, సామాన్యకాణ్డః = సామ కాండము, సాఙ్గఏవ = సమగ్రముగానే, సమర్థితః = నెఱ బడియెను.

సటీకమగు నామలింగానుశాసనమునందు
తృతీయకాండము సంపూర్ణము.
శ్రీకృష్ణార్పణమస్తు.

THE JUPITER PRESS, LTD., 16, SEMBUDOSS STREET, MADRAS—1.